Sanskrit Academy Series No-128
In Public domain. Digitization Muthulakshmi Research Academy

త్రివిక్రమభట్టవిరచితా

నలచమ్పూః

(ప్రథమోచ్ఛ్వాసము, తెలుగు వ్యాఖ్యా-సహితము)

వ్యాఖ్యాతా

జోశ్యుల గంగాధరప్రసాదరావః

సంపాదకః

ఆచార్య కే. నీలకంఠః

నిదేశకులు

సంస్కృత అకాడమీ

(కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయము,

న్యూఢిల్లీ ద్వారా మాన్యతపొందిన ఆదర్శశోధసంస్థ)

ఉస్మానియా విశ్వవిద్యాలయము, హైదరాబాద్

2023

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సంస్కృత అకాడమీ గ్రంథమాలా - 126
In Public domain. Digitization Muthulakshmi Research Academy

త్రివిక్రమభట్టవిరచితా

నలచమ్పూః

(ప్రథమోచ్ఛ్వాసము, తెలుగు వ్యాఖ్యా-సహితము)

వ్యాఖ్యాతా
జోశ్యుల గంగాధరప్రసాదరావః
M.Sc., Post M.Sc. Dip.,
M.A(Sociology), M.A(Sanskrit)

సంపాదకః
ఆచార్య కే. నీలకంఠః
Director, Sanskrit Academy,
Osmania University, Hyd

సంస్కృత అకాడమీ
కేంద్రీయసంస్కృతవిశ్వవిద్యాలయేన మానితా ఆదర్శశోధసంస్థా
ఉస్మానియా విశ్వవిద్యాలయః, హైదరాబాద్.
2023

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Sanskrit Academy Granthamālā 126

Nalacampūḥ

Publisher

Director, Sanskrit Academy

Copies can be had from:

Director

Sanskrit Academy

Adarsha Shodha Sanstha

Osmania University Campus,

Hyderabad – 500 007

Phone & Fax:

8331021001

Email:

sanskritacademyhyd@gmail.com

Web:

https://sanskritacademy.net/

Printed at

Karshak Art Printers,

Vidyanagar, Hyderabad

Nalacampūḥ

ISBN – 978-93-80171-80-7

© Sanskrit Academy

Year	:	2023
Pages	:	xxxii+196
Copies	:	200
Price	:	Rs 300

Sanskrit Academy Granthamala - 126

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Trivikramabhaṭṭa's

Nalacampūḥ

Telugu Commentary

by

Josyula Gangadhara Prasadarao

M.Sc., Post M.Sc. Dip.,

M.A(Sociology), M.A(Sanskrit)

Editor

Prof. K. Neelakantham

Director, Sanskrit Academy,

Osmania University, Hyd

Sanskrit Academy

Adarsha Shodha Sanstha

(Recognised by Central Sanskrit University, New Delhi)

Osmania University Campus,

Hyderabad – 500 007

2023

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Sanskrit Academy Granthamālā 126

Nalacampūḥ

Publisher
Director, Sanskrit Academy

Copies can be had from:
Director
Sanskrit Academy
Adarsha Shodha Sanstha
Osmania University Campus,
Hyderabad – 500 007

Phone & Fax:
8331021001

Email:
sanskritacademyhyd@gmail.com

Web:
https://sanskritacademy.net/

Printed at
Karshak Art Printers,
Vidyanagar, Hyderabad

Nalacampūḥ
ISBN – 978-93-80171-80-7

© Sanskrit Academy

Year : 2023
Pages : xxxii+196
Copies : 200
Price : Rs 300

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రస్తావనా

ఓమ్ శ్రీ గురుభ్యో నమః

।।శ్రీశఙ్కరభగవత్పాదాః విజయన్తే।।

పద్యం హృద్యమపీహ గద్యరహితం ధత్తే న హృద్యాస్పదం
గద్యం పద్యవివర్జితం చ భజతే నాస్వాధతాం మానసే
సాహిత్యం హి తయోర్ద్వయోరపి సుధామాధ్వీకయోర్యోగవత్
సంతోషం హృదయాంబుజే వితనుతే సాహిత్యవిద్యావిదామ్[1]

సంస్కృతవాఙ్మయంలోని సమస్తకావ్యప్రక్రియలకు వలె చంపూకావ్య ప్రక్రియ మూలములు మనకు వైదికవాఙ్మయం లోనే కనిపిస్తాయి. ఋగ్వేదానికి సంబంధించిన ఐతరేయబ్రాహ్మణంలోని హరిశ్చంద్రోపాఖ్యానం గద్యపద్య మిశ్రితమై చంపూప్రక్రియలోనే కూర్చబడింది. కృష్ణయజుర్వేదంలోని తైత్తిరీయ, మైత్రాయణి, కఠసంహితలలో గద్యపద్యమిశ్రరచన కనిపిస్తున్నది. అట్లే ఉపనిషత్తుల్లో ప్రశ్న-ముండక-కఠోపనిషత్తులు చంపూ పద్ధతిలోనే ఉన్నాయి. శ్రీమద్రామాయణ-మహాభారతములు, భాగవతాదిమహాపురాణములు పద్యాత్మకములే అయినప్పటికిని అక్కడక్కడ గద్యం ప్రయోగింపబడి చంపూశైలిని గుర్తు చేస్తున్నాయి.

అయితే కళాత్మకమైన, పరిణత పొందిన, సుందరమైన చంపూ శైలిని అనుసరించి ప్రప్రథమంగా హరిషేణుడనే కవి రచించినట్లు తెలుస్తున్నది. క్రీ. శ. 305 ప్రాంతందైన సముద్రగుప్తుని అలహాబాదు శాసనంలో హరిషేణుడు పద్యములను చక్కని వైదర్భీరీతిలో, గద్యములను ఓజోగుణభూయిష్ఠంగానూ రచించి తదనన్తర చంపూకావ్యరచయితలందరికి మార్గదర్శి అయినట్లు సంస్కృతసాహిత్యేతిహాసగ్రంథాలద్వారా తెలుస్తున్నది. అటుతర్వాత చంపూ కావ్యరచన క్రీ. శ. 10 వ శతాబ్దం నుండి జరిగినట్లు లబ్ధాధారములను బట్టి

---

[1] శరభోజికృతే కుమారసమ్భవచమ్పూకావ్యే 1-6

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

స్పష్టమౌతున్నది. తత్పూర్వం కూడ మహాకవులు చంపూరచనలు చేసి ఉండవచ్చు కాని అవేవీ లభ్యం కాలేదు.

కాళిదాసాది మహాకవుల పద్యకావ్యాలలోని సరసత్వాన్ని, బాణమహాకవీత్యాదుల గద్యకావ్యాలలోని గంభీరత్వాన్ని చంపూశైలిలో చూడ వచ్చును. అందుకేనేమో భోజరాజు **గద్యానుబంధరసమిశ్రితపద్యసూక్తిః, హృద్యా హి వాద్యకలయా కలితేవ గీతిః** అని స్వచంపూరామాయణారంభంలో ఉద్ఘోషించాడు. **చమత్కృత్య పునాతి సహృదయాన్ విస్మితీకృత్య ప్రసాదయతి ఇథి చంపూః** అని చంపూశబ్దవ్యుత్పత్తిని హరిదాసభట్టాచార్యడు తెలిపాడు.[2] అందుకేనేమో మహాకవిపండితుడు అనేకచంపూకావ్యాలు రచించిన దాక్షిణాత్యుడు మేల్పత్తూర్ నారాయణభట్టతిరి **గద్యావలీ పద్యపరమ్పరా చ ప్రకృష్టమేవావహతి ప్రమోదమ్, హర్షప్రకర్షం తనుతే మిలిత్వా** అని చంపూకావ్య ప్రయోజనాన్ని స్పష్టం చేశాడు. **గద్యపద్యోభయమయం చమ్పూరిత్యభిధీయతే** అని ఈ కావ్యలక్షణమును లాక్షణికులంతా వివరించారు.

గద్యపద్యమయీ సాంకా సోఛ్ఛ్వాసా కవిగుంఫితా చంపూ అని హేమచంద్రుడు ఈ కావ్యాలు ఉచ్ఛ్వాసాలుగా విభజించాలని సూచించినా చంపూకావ్యరచయితలు ఆశ్వాస, ఉల్లాస, కాండ, తరంగ, సర్గ, విలాస, లంబక, పరిచ్ఛేద ఇత్యాదిగా నానావిధాల పేర్లతో స్వకావ్యాలను విభజించారు. ఇక ఇతివృత్తవిషయానికి వస్తే కవులు శ్రీమద్రామాయణం, మహాభారతం, పురాణాలు, జైనగ్రంథాలు, మహాపురుషజీవితాలు, యాత్రాప్రబంధాలు, వివిదదేవతావిషయకాలు, మహోత్సవాలు, దార్శనికములు, మొదలగునవే కాక కాల్పనికములైన కథలతో కూడ చంపూకావ్యాలు రచించారు. **నగరార్ణవశైలర్తుచంద్రార్కోదయవర్ణనమ్** అని మహాకావ్యములకు వర్ణ్యమాన విషయనియమములుట్టంకించినట్లు లాక్షణికులు చంపూకావ్యాలకు వర్ణ్య

---

[2] సంస్కృతసాహిత్యచరిత్ర ముదిగంటి గోపాల్ రెడ్డి పుటసంఖ్య- 2

In Public domain. Digitization Muthulakshmi Research Academy
మానాంశములు తెలుపకపోయినప్పటికి చంపూకవులు సందర్భోచితముగా స్వకావ్యాలలో ఆయా అంశములను యథోచితంగా వర్ణించారు, అంతే కాకుండా రస-భావ-అలంకారాదులను కూడ హృదయాహ్లాదకరంగా పోషించి వాఙ్మయంలో చంపూసాహిత్యమునకు ఔన్నత్యమును కల్పించారు.

పండిత ఛవినాథ్ త్రిపాఠీ మహాశయుని ప్రకారం 245 చంపూకావ్యాలలో 190 కావ్యాలు దక్షిణభారతదేశపు కవులు రచించినవే. దీనిని బట్టి చంపూవాఙ్మయానికి దాక్షిణాత్యకవులే ఎక్కువగా ఆదరించినట్లు స్పష్టమౌతున్నది. వైదికసాహిత్యమును మొదలుకోని చంపూశైలి ఉన్నప్పటికి, ఐదు, ఆఱు శతాబ్దాలకు చెందిన దండి, భామహాది లాక్షణికులు చంపూకావ్య లక్షణములను వివరించియుండుటవలన ఆకాలం నుండే ఈ కావ్యాలు రచింపబడి ఉండవచ్చుని సాహిత్యేతిహాసగ్రంథకారులు తెలుపుతున్నప్పటికి, పదవశతాబ్దానికి చెందిన త్రివిక్రమభట్టు రచించిన నలచంపూ కావ్యమే ముద్రితచంపూకావ్యాలలో ప్రప్రథమచంపూకావ్యమని పండితులంతా అంగీకరించిన విషయమే. నలచంపూకావ్యానన్తరం సోమప్రభసూరి యశస్తిలకచంపూ, భోజరాజు విరచిత చంపూరామాయణం, హరిచంద్రరచిత జీవంధరచంపూ, అబినవకాళిదాసుని భాగవతచంపూ, అనంతభట్టుని భారతచంపూ, వెంకటాధ్వరిపండితుని విశ్వగుణాదర్శచంపూ, వరదాభ్యుదయచంపూ, ఉత్తరచంపూ కావ్యాలు, కవయిత్రి తిరుమలాంబా రచిత వరదాంబికాపరిణయచంపూ, నీలకంఠదీక్షితుల నీలకంఠవిజయచంపూ ఇత్యాద్యనేకచంపూకావ్యాలు సంస్కృతవాఙ్మయంలో చాలా ప్రసిద్ధి పొందినవి.

ఈ సంప్రదాయమునను సరించి తెలుగునేలలోని సంస్కృతకవులెంతో మంది చంపూకావ్యాలు రచించారు. వాటిలో చాలా కావ్యాలు తెలుగులిపిలో ముద్రింపబడియున్నందున తెలుగుభాషేతరసంస్కృతజ్ఞుల దృష్టిలో పడలేదనే విషయాన్ని ఆలోచించి సంస్కృత అకాడమీ శ్రీరామకృష్ణయుధిష్ఠిరచంపూ,

In Public domain. Digitization Muthulakshmi Research Academy
యుధిష్ఠిరాశ్వమేధచంపూ, శ్రీవేంకటేశచంపూప్రబంధం, శ్రీనివాసవిలాసచంపూ, రఘునాథాభ్యుదయచంపూ ఇత్యాది తెలుగులిపిలోనున్న కావ్యాలను సంశోధించి దేవనాగరిలో ముద్రించింది.

ప్రస్తుత నలచంపూకావ్యవిషయానికి[3] వస్తే అత్యంతవిలక్షణమైన ప్రసాదగుణగుంభితమైన రమణీయమైన ఏడు ఉచ్ఛ్వాసాల మహోన్నతకావ్యం ఇది. చంపూరామాయణం తర్వాత అధ్యయనాధ్యాపనములలో అంతటా నిలిచియున్న కావ్యం. ఈ కావ్యానికి సంస్కృతంలో అనేకవాఖ్యానాలున్నాయి, అలాగే హిందీభాషలో కూడ ఉత్తరదేశపండితులు వ్యాఖ్యలు రచించారు కాని ఇటువంటి ఉత్కృష్టకావ్యానికి తెలుగులో వ్యాఖ్యానం కనబడలేదు. ఇప్పుడు శ్రీమాన్ జె గంగాధరప్రసాద్ గారు రచించిన తెలుగు వ్యాఖ్యానంతో కూడిన పుస్తకాన్ని సంస్కృత పరిషత్ సహృదయపాఠకులముందుకు తీసుకువస్తున్నది. శ్రీ గంగాధరప్రసాద్ గారు సుమారు నాలుగు సంవత్సరముల నుండి సంస్కృతానికి సంస్కృతసాహిత్యానికి చేస్తున్న సేవ అసామాన్యమైనది. స్వయంకృషితో సంస్కృతపాఠ్యపుస్తకాలన్నింటిని ఔపోషన పట్టిన తపోనిధి వారు. ప్రతిపుస్తకానికి సంబంధించిన విభన్నవ్యాఖ్యానాలను సేకరించి అభ్యసించి పరిపూర్ణమైన సంశోధనచేసి వాటిని సులభమైన రీతిలో సంస్కృతాభ్యాసంలో ఉత్సాహమున్న వారందరికి సంస్కృతమాధుర్యాన్ని అందిస్తున్న మనీషి వారు. నేనడిగిన వెంటనే తాము అత్యంత పరిశ్రమతో నలచంపూకావ్యానికి తెలుగులో వ్రాసిన స్వవ్యాఖ్యానాన్ని సంస్కృత అకాడమీ ద్వారా ముద్రించుటకు అంగీకరించారు. ముందుగా మూలం వ్రాసి, పదవిభాగం చేసి, అన్వయక్రమంలో ప్రతిపదార్థము తరువాత సరళమైన పద్ధతిలో భావము కూడ వ్రాసి తదనన్తరం విశేషవ్యాఖ్యను వివరించి, రస-

---

[3] నలచంపూకావ్యం మఱియు తత్కర్త త్రివిక్రమభట్టు గురించి ఉపోద్ఘాతంలో విస్తృతముగా శ్రీమాన్ ప్రసాదరావుగారు వివరించారు. దయచేసి అవలోకనం చేయవలసిందని ప్రార్థన.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ధ్వని-గుణ-అలంకారాదులతో పాటు వృత్తవివరాలను కూడ తెలిపి అభ్యసించే వారికి అత్యన్తసుగమమైన మార్గాన్ని ఏర్పర్చారు. వారికి సంస్కృత అకాడమీపైన ఉన్న ఆదరణకు, అధ్యయనంలో అధ్యాపనంలో, పరిశోధనలో, పుస్తకప్రచురణంలో మమ్మల్ని సర్వథా ప్రోత్సహిస్తున్న విధానానికి సంస్కృత అకాడమీ పక్షాన ధన్యవాదములు.

ఈ పుస్తకప్రచురణలో సంపూర్ణంగా సహకరించిన మా అకాడమీలో ఉపనిదేశకురాలు డా. కే. వరలక్ష్మికి, తర్వాత మఱొక ఉపనిదేశకులు డా. వి. సుబ్రహ్మణ్యంకు, శోధసహాయకులు శ్రీ కే. వి. సూర్యప్రకాశ్ డా. జోషి సంతోష్ కుమార్ లకు, చిరంజీవ జోషీ భరద్వాజ్ కు అందరికి శుభాభినందనలు.

శోధగ్రంథాలతో పాటు ఇటువంటి అరుదైన మఱియు సాధారణవిద్యార్థులకు కూడ ఉపయోగపడే పుస్తకాలను కూడ అకాడమీ ద్వారా ముద్రించుటకు మమ్మల్ని నిరంతరం ప్రోత్సహిస్తున్న కేంద్రీయసంస్కృత విశ్వవిద్యాలయం కులపతివర్యులు ఆచార్య శ్రీనివాస వర్ఖేడి గారికి, ఉస్మానియా విశ్వవిద్యాలయం కులపతివర్యులు ఆచార్య డి రవీందర్ గారికి, విశ్వవిద్యాలయసంచాలకులు ఆచార్య పి. లక్ష్మీనారాయణ గారికి నమోవాకములు తెలుపుకుంటున్నాను. కేంద్రీయసంస్కృత విశ్వవిద్యాలయంలో ఆదర్శసంస్థల విభాగానికి నిదేశకులు అస్మన్మిత్రులు ఆచార్య గాయత్రీమురళీ కృష్ణకు ధన్యవాదములు తెలుపుతున్నాను.

ఈ గ్రంథాన్ని తక్కువ సమయంలో సుందరంగా ముద్రించి ఇచ్చిన కర్షక్ ఆర్ట్స్ ప్రింటర్స్ విద్యానగర్ వారికి కృతజ్ఞతలు.

బుధజనవిధేయః
ఆచార్యో కే. నీలకంఠః
నిదేశకః, సంస్కృత అకాడమీ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

నలచంపు – త్రివిక్రమభట్టు

ప్రథమపరిచ్ఛేదము

ఉపోద్ఘాతం

సంస్కృతసాహిత్యం – కావ్యాలు:

భారతభూమిపై ఋగ్వేదకాలం నుంచి నేటి వరకు సంస్కృతభాషలో అన్నివిధాల వాఙ్మయం వెలువడుతూనేఉంది. హిమాలయాలనుంచి కన్యాకుమారి వరకు సంస్కృత అధ్యయనం, అధ్యాపనం జరుగుతూనే ఉంది. భారతీయ సంస్కృతి, దార్శనికతలకు మాధ్యమంగా ఉన్నప్పటికీ ధర్మనిరపేక్షంగానే సాగుతూవస్తూంది. ఈ భాషలో ధార్మిక, సాహిత్యక, ఆధ్యాత్మిక, దార్శనిక, వైజ్ఞానిక, సాంఘిక మొదలైన అన్ని విషయాలపై వాఙ్మయకల్పన జరిగింది. ఈ రచనలన్నీ ప్రాచీనకాలంలో భారతీయ-ఆర్య మూలభాష అయిన వైదికసంస్కృతంలోను, తరువాత అర్వాచీనంగా పాణినిమహర్షి తీర్చిన శాస్త్రీయసంస్కృతంలోను కూర్చబడ్డాయి. కావ్యాలు ప్రథమంగా శ్రవ్యకావ్యాలు, దృశ్యకావ్యాలు అని రెండు విధాలు. ఈ సాహితీ జగత్తులో మొదటగా అత్యంత ప్రముఖ స్థానాన్ని అందుకున్నది కావ్యరచన. అసలు కావ్యమంటే ఏమిటి ఎందరో సాహితీకారులు కావ్యాన్ని కాలానుక్రమంగా సమాజపు తీరుతెన్నులననుసరించి వివిధంగా నిర్వచించారు, కొన్ని ప్రముఖమైన నిర్వచనాలు ఈ క్రిందివిధంగా ఉన్నాయి.

1. शब्दार्थौ सहितौ काव्यम् (भामहः)
2. संक्षेपात् वाक्यमिष्टार्थव्यवच्छिन्ना, पदावली काव्यम् (अग्नि पुराणम्)
3. शरीरं तावदिष्टार्थव्यवच्छिन्ना पदावली (दंडी)
4. ननु शब्दार्थौ काव्यम् (रुद्रटः)
5. काव्य शब्दोऽयं गुणलंकारसंस्कृतयोः शब्दार्थयोर्वर्तते (वामनः)
6. शब्दार्थशरीरं तावत् काव्यम् (आनन्दवर्धनः)
7. निर्दोषं गुणवत् काव्यम् अलंकारैरलंकृतं रसान्वितम् (भोजराजः);
8. तददोषौ शब्दार्थौ सगुणावनलंकृती पुनः क्वापि (मम्मटः)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

9. गुणालंकाररीतिरससहितौ दोषरहितौ शब्दार्थौ काव्यम् (वाग्भटः)
10. निर्दोषा लक्षणवी सरीतिर्गुणभूषिता,
सालंकाररसानेकवृत्तिर्भाक् काव्यशब्दभाक् (जयदेवः)
11. वाक्यं रसात्मकं काव्यम् (विश्वनाथः)
12. गुणवदलङ्कृतञ्च काव्यम् (राजशेखरः)।

ఈ విధమైన లక్షణాలతో పరిఢవిల్లిన కావ్యసాహిత్యం అనేక తీరుతెన్నులను ప్రదర్శించింది. ముందుగా పద్యకావ్యాలు ప్రశస్తినందగా క్రమంగా గద్యకావ్యాలు ప్రాచుర్యాన్ని సంతరించుకున్నాయి. ఈ క్రమంలోనే పద్య గద్య రీతులని కలిపి రచన చేసే కావ్యాలు వెలువడటం ప్రారంభమయింది. వీటినే చంపూకావ్యాలు అన్నారు. చంపూ కావ్యాన్ని వివిధ పండితులు ఈ క్రింది విధంగా నిర్వచించారు.

చంపూకావ్యం – నామసార్థక్యం – నిర్వచనం:

చంపూ అనే శబ్దం స్త్రీప్రత్యయాంతశబ్దం. చురాదిగణమునందలి चपि गत्यर्थके అనే ధాతువునకు उ ప్రత్యయం చేర్చితే चम्पयति चम्पतीति वा चम्पूः అనే వ్యుత్పత్తితో చంపూ శబ్దం నిష్పన్నమైంది. కాని ఇలా చెప్పినందువల్ల చంపూ శబ్దంయొక్క వాస్తవమైన అర్థం అవగతం కాదు. ఈ శబ్దానికి గమనం, జ్ఞానం, ప్రాప్తి, మోక్షం అనే అనేక అర్థాలు అంగీకరించబడ్డాయి. కనుక చంపూకావ్య ప్రసక్తి సందర్భంగా "మోక్షసమానమైన ఆనందాన్నిచ్చే మిశ్రశైలితో కూడిన శ్రవ్యకావ్యమే" చంపూకావ్యమని గ్రహించాలి.

"गद्यपद्यमयं काव्यं चम्पूरित्यभिधीयते" అంటే గద్యపద్యాలను మేళవించి చేసేదే చంపూకావ్యమని చంపూకావ్యాన్ని విశ్వనాథులు తమ "సాహిత్యదర్పణం" గ్రంథంలో నిర్వచించారు. అయితే ఈ కావ్యాల్లో గద్యపద్యభాగవిచారణ ఏమీ పెద్దగా జరుగలేదు. సాధారణంగా భావాత్మకవిషయాలని శ్లోకాలుగాను, వర్ణనాత్మకవిషయాలని గద్యంగాను వివరించే విధానం అనుసరించబడింది. కానీ ప్రధానంగా రచయితలు పూర్తి స్వాతంత్ర్యంతోనూ, తమతమ వ్యక్తిగత అభిరుచులకనుగుణంగానూ మాత్రమే గద్యపద్యవిధానంలో తమ రచనలను సమ్మిళితం చేసారు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

హరిదాసభట్టాచార్యులు चमत्कृत्य पुनाति सहृदयान् विस्मिताकृत्य प्रसादयति इति चम्पूः అంటే "గద్యపద్యసమ్మేళనంతో ఒక విశిష్టమైన శైలిలో పాఠకహృదయాలలో చమత్కారాన్ని జనింపజేసి విస్మయానికి గురిచెయ్యటమే కాక పవిత్రతను కూడ చేకూర్చేదే చంపూ" అని నిర్వచించారు. క్రీస్తుశకం 12 వ శతాబ్దివాసి, జైనమతానుయాయి అయిన హేమచంద్రాచార్యులు गद्यपद्यमयी साङ्का सोच्छ्वासा चम्पूः అంటే "గద్యపద్యాలతో కూడి ఉచ్ఛ్వాసాలుగా విభజింపబడి, ప్రతి ఉచ్ఛ్వాసాంతమునా రచయిత అంకచిహ్నాన్ని కల్గిఉండేదే చంపూ" అని తన "కావ్యానుశాసన" (- 1) గ్రంథంలో వివరించారు. కానీ తరువాతికాలపు రచయితలు కావ్యవిభజనను ఉచ్ఛ్వాసాలుగా మాత్రమే కాక స్తబకములు, ఉల్లాసములు, కాండలు, తరంగములు, సర్గలు, విలాసములు, కల్లోలములు అనే అనేక ఇతర నామాలతో కూడా గావించారు. गद्यपद्यमयं श्रव्यं, सम्बन्धं बहुवर्णितम्, सालङ्कतैः रसैः सिक्तं चम्पूकाव्यमुदाहृतम् అని కూడ చంపూకావ్యాన్ని నిర్వచించారు.

చంపూప్రయోగమూలాలు:

ఈ పద్య, గద్యసమ్మిళిత రచనావైదుష్యం ప్రాచీన వైదికసాహిత్యం లోనే కనబడుతుంది. ఐతరేయబ్రాహ్మణమునందలి హరిశ్చంద్రోపాఖ్యానం లోను, కృష్ణయజుర్వేదసంహితయందు ఈ ప్రయోగాన్ని చూడవచ్చు. ఈ చంపూశైలి రచన అథర్వవేదంలో కూడా మనకు కనబడుతుంది. శ్రీమద్రామాయణమహాభారతాలు, పురాణాలు, మహాకావ్యాల్లో కూడ ఈ శైలి కనబడింది. క్రీ. పూ. 2వ శతాబ్దపు రుద్రదాముని గిర్నార అభిలేఖనంలోను ఈ చంపూప్రయోగం కనబడుతుంది. పాలీప్రాకృతంలో వ్రాసిన బౌద్ధ జాతకకథా కావ్యాల్లో కూడా కథాత్మకమైనవి గద్యంలోనూ, మూలసూత్రాత్మికమైనవి పద్యంగానూ రచింపబడియుండటం గమనిస్తాము. కానీ వీటిలో కావ్యతత్త్వం కనబడనందున వీటిని చంపూకావ్యాలుగా అంగీకరించలేదు. అలాగే క్రీ. శ. 350 లో హరిషేణుని సముద్రగుప్తుని గురించిన "ప్రయాగప్రశస్తి", నాలుగవ శతాబ్దానికి చెందిన బౌద్ధకవి ఆయంశూరుని "జాతకమాలా" వంటివి గద్యపద్య

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సమ్మిళిత రచనలైనందువలన వాటిని చంపూకావ్యపు ఆదిరూపాలుగా భావించవచ్చును. కానీ భామహుడు, దండి, వామనుడు వంటి ప్రాచీన ఆచార్యులు ఈ కోవకి చెందిన రచనలు చెయ్యలేదు. ప్రథమంగా పద్యకావ్యాలు అత్యంత ప్రసిద్ధిని పొందగా క్రమంగా గద్యరచనాశైలి ప్రబలింది. గద్యంలో అనేక కావ్యాలు వెలువడటం ప్రారంభమయింది. అందుచేతనే 7, వ శతాబ్దాలని గద్యకావ్యస్వర్ణయుగంగా పరిగణించారు. వీటికి పొడిగింపుగా గద్యపద్య సమ్మిళితమైన చంపూకావ్యరచన ప్రారంభమయింది. అందుకే ఈ చంపూకావ్య ఆవిర్భావం 9వ శతాబ్దం నుండి జరిగినదని భావించారు.

ప్రథమచంపూకావ్యం – త్రివిక్రమభట్టు "నలచంపు"

ఈ చంపూరచనాశైలికి చెందిన ప్రథమకావ్యంగా 9వ శతాబ్దపు పూర్వార్థంలో త్రివిక్రమభట్టు రచించిన "నలచంపు" అనే గ్రంథాన్ని గుర్తించారు. ఇది 7 ఉచ్ఛ్వాసాల్లో 337 పద్యాలు, గద్యభాగాలతో వ్రాయబడింది. మహాభారతమునుండి గ్రహించిన నలదమయంతుల ప్రఖ్యాత ప్రణయవృత్తాంత వర్ణనమే ఈకావ్యపు ప్రధాన ఇతివృత్తము. ఈ కావ్యమంతటా శ్లేషాలంకార ప్రయోగమే ప్రసాదగుణంగా లక్షించబడింది. సామాన్యంగా శ్లేషశబ్దబంధనం కఠినమైనదైనప్పటికీ అలా కాకపోవటమే ఈయన రచనాసరణియందలి వైలక్షణ్యము. శ్లేషనిబంధన ఏమాత్రం కఠినం కాదనీ చాలా సాధారణంగా అవగతమౌతుందనీ ఈ కవి తన ప్రథమోచ్ఛ్వాసంలో తెలిపారు. ఈయన సింహాదిత్యుడనే పేరున కూడ ప్రసిద్ధుడు. వివిధ క్రియాపదాల ప్రయోగం, శబ్దరూపాల విశిష్టప్రయోగం ఈయన ప్రత్యేకత. నలచంపు కావ్యంలో కనబడే అద్భుత శ్లేషాలంకారప్రయోగం మరెవ్వరికీ సాధ్యం కాదని బలదేవ ఉపాధ్యాయపండితులు అభిప్రాయపడ్డారు. ఈ నలచంపూకావ్యమే "దమయంతీకథ" అనే పేరున కూడ వ్యవహరింపబడింది. దీని 7 ఉచ్ఛ్వాసాలలో చివరన ఉన్న పద్యములందు "హరచరణసరోజ" అనే పదాంకితాన్ని కల్గియున్నాయి. ఈయన రచన అంతా సభంగశ్లేషమయంగా ఉంటూ పండితుల మనస్సులను ఆనందమయం చేస్తుంది.

నలచంపూకావ్యానికి ముద్రితాముద్రిత వ్యాఖ్యానములు ఏడు లభ్యమౌతున్నాయి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

1. अज्ञातकर्तृनाम्नी
2. गुणविनयगमणिकृता
3. चण्डपालकृता (13 शताब्दी) विषमपदप्रकाशाख्या (मुद्रितम)
4. दामोदरभट्टकृता
5. नागदेवकृता
6. बृहट्टीका

. विवृत्तिनाम्नी टीका

వీటిలో క్రీ. శ. 13వ శతాబ్దానికి చెందిన చండపాలుని "విషమపదప్రకాశ" అనేది అత్యంత ప్రసిద్ధమైన వ్యాఖ్యానము.

త్రివిక్రమభట్టు: (క్రీ. శ. 915వ సం.):

త్రివిక్రమభట్టు శాండిల్యగోత్రంలో జన్మించాడు. ఈయన శ్రీధరుని పౌత్రుడు, నేమాదిత్యుని పుత్రుడు. దక్షిణదిశలో ఉన్న హైదరాబాదుప్రాంత మందలి మాన్యఖేటాధీశ్వరుడు, రాష్ట్రకూటకులచూడామణివంటి మూడవ ఇంద్రరాజు కొలువులో ప్రముఖపండితునిగా ఉండేవారు. ఈ ఇంద్రరాజు రాష్ట్రకూటవంశస్థుడైన ద్వితీయ కృష్ణరాజు పౌత్రుడు, ద్వితీయ జగతుంగరాజు, లక్ష్మీదేవిల పుత్రుడు. ఈ ఇంద్రరాజ రాజ్యాభిషేకం క్రీ. శ. 1 వ సంవత్సరంలో జరిగింది. స్వరాజ్యాభిషేకానికి మాన్యఖేటాధీశ్వరుడు ఇంద్రరాజు (తృతీయ) మాన్యఖేటమునుండి కరుండకం (కృష్ణాగంగల సంగమప్రదేశం) అనే గ్రామానికి వెళ్ళాడు. అక్కడే విక్రమ సం. 972 (క్రీ. శ. 915) లో ఫాల్గుణశుద్ధసప్తమినాడు ఆయన రాజ్యాభిషేకం జరిగింది. ఆ రాజ్యాభిషేకం తర్వాత ఆ రాజు తనను సువర్ణంతో తులాభారం చేసుకుని దానిని ఆ గ్రామంలోని బ్రాహ్మణులందరికి దానం చేసాడు. ఇటువంటి వృత్తాంతాలను తెలియజేస్తూ తామ్రపత్రలేఖనం కూడా స్థాపించారు. వీటిని నిర్మించినది కూడా త్రివిక్రముడేనని చారిత్రకులు తెలిపారు. అందుచేతనే ఈయనను అదే కాలానికి చెందినవానిగా గుర్తించారు.

తన నలచంపూ కావ్యానికి వ్రాసిన పరిచయంలో త్రివిక్రముడు తన జన్మాన్ని గురించి తెలిపాడు. అతడు శాండిల్య గోత్రంలో జన్మించాడు. ఆ గోత్రజులైన పండితులందరూ ఉద్దండులే. విద్యాధికులే. వారు వేదవేదాంగాలను

In Public domain. Digitization Muthulakshmi Research Academy
ఔపోసన పట్టినవారు, ఉత్తమప్రవర్తన కల్గినవారు, సత్యధర్ములు. జ్ఞానసంపన్నులు, యజ్ఞయాగాదులు నిర్వహించినవారు. మహాభారతకథను కంఠస్తం చెయ్యటమంటే వారికెంతో ప్రీతి. రాజాశ్రయం లేకనే స్వతంత్రంగా ఉండేవారు.

త్రివిక్రమభట్టు రచనాసరణి:

కొందరు కవులకి వారు వారి కావ్యాల్లో అనుపమానంగా, అద్వితీయంగా చేసిన వర్ణనలే వారిపేరుకి చేరి నిలిచిపోయాయి. "దీపశిఖకాళిదాసు", ఆతపత్ర (ఛత్ర) భారవి", ఘంటామాఘుడు" మొ. ఇటువంటివే. ఆ విధంగా త్రివిక్రమభట్టు "యమునాత్రివిక్రముని"గా ప్రసిద్ధి చెందాడు. భూమ్యాకాశాలకలయికను వర్ణిస్తూ త్రివిక్రముడు తూర్పుపర్వతాలపై పరచుకుంటున్న వెలుతురునూ, పశ్చిమ పర్వతాలపై పరచుకుంటున్న చీకటినీ వర్ణిస్తూ ఆకాశమధ్యంలో ఆ చీకటివెలుగుల కలబోతను అద్భుతంగా అవిష్కరించాడు. ఈ దృశ్యం ప్రయాగవద్ద గంగాయమునల సంగమాన్ని తలపించింది. ఈ వర్ణనయే త్రివిక్రమునికి యమునాత్రివిక్రముడనే బిరుదును సంపాదించిపెట్టింది.

త్రివిక్రమునిరచనలు: నలచంపువు:

త్రివిక్రముడు జాడ్యపాత్రునిగా ఉండేవాడు. ఒకమారు ఆతడి తండ్రి నేమాదిత్యుడు లేని సమయంలో రాజసభకు ఒక పండితుడు వచ్చి తానే ఇతర పండితులందరికంటే ఉత్తముడనని సవాలుచేసాడు. అప్పుడు రాజు నేమాదిత్యునికి ఆ సవాలును ఎదుర్కోవలసిందిగా వర్తమానం పంపాడు. లేని పక్షంలో నేమాదిత్యుని విడిచి ఆతడికే ఉత్తమపండిత పట్టాప్రదానం చేయవలసివస్తుందని కూడ తెలియజేసాడు. అప్పుడు తండ్రి ప్రతిష్ఠను కాపాడేటందుకు త్రివిక్రముడు సరస్వతీదేవిని ప్రార్థించాడు. సరస్వతీదేవి ఆతడికి తన తండ్రి వచ్చేవరకు ఆతడి జిహ్వాపైనే నిలిచిఉంటానని అతడిని కావ్యగానానికి ప్రోత్సహిస్తాననీ వరం ఇచ్చింది. అలాగే నాడు రాజసభలో త్రివిక్రముడు ఆ పండితుని సవాలును స్వీకరించి "నలచంపూ" కావ్యాన్ని గానం చేస్తుండగా, నేమాదిత్యుడు రాజసభలోనికి వచ్చినందువల్ల తక్షణం ఆతడి కావ్యప్రవాహమాగిపోయిందనీ, అందుకే ఆయన నలచంపూకావ్యం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పూర్తికాకుండా ఉండిపోయిందనీ ఒక కథ వాడుకలో ఉండేది. అయితే దీనికంత విశ్వసనీయతనివ్వవలసిన అగత్యం లేకపోవచ్చును. ఎందుకంటే తరువాత అతడు "మదాలసచంపువు" అనే మరొక చంపూకావ్యాన్ని కూడా కూర్చాడు.

మదాలసచంపూ:

మార్కండేయపురాణంలో వర్ణించబడిన మదాలసా కువలయస్వుల ప్రణయవృత్తాంతమే ఈ మదాలసచంపూకావ్యానికి ఆధారం. ఈ కావ్యంలో కువలయస్వుని చరితము, పాటలకేతు మరణం, మదాలసతో వివాహం, ఆమెతో ఎడబాటు, తిరిగి చివరికి వారి పునస్సమాగమం వర్ణించబడ్డాయి. ఇది నలచంపువంత ప్రాచుర్యం పొందకపోయినా మదాలస రమ్యమైన కథావస్తువు కారణంగా పాఠకులను బాగనే ఆకట్టుకోగల్గింది.

ఇంద్రరాజప్రశస్తి:

మన్యఖేటశిలాలేఖనంలో ఇంద్రరాజు రాజ్యాభిషేకవర్ణన ఉండగా, ధార్వాడయందలి హత్తిమత్తూర్ ప్రాంతంలో క్రీ. శ. 916లో లభించిన మరొక శిలాలేఖనంలో నేమాదిత్యుని తనయుడైన త్రివిక్రముడు దాని రచయితగా పేర్కొనబడింది. ఇవేకాక త్రివిక్రముని గురించి తెలుపుతూ మరికొన్ని శిలాలేఖనాలుకూడ మహరాష్ట్ర, గుజరాత్ ప్రాంతాల్లో లభించాయి.

త్రివిక్రమునికి శ్లేషప్రయోగంపై ఉండే మక్కువను ఈ క్రింది శ్లోకంలో చూడవచ్చు.

कृतगोवर्धनोद्धारं हेलोन्मूलितमेरुणा
उपेन्द्रमिन्द्रराजेन जित्वा येन न विस्मितम्

ఇంద్రుడు సృష్టించిన పెనుతుఫానునుండి గోవులను రక్షించేటందుకు శ్రీకృష్ణుడు గోవర్ధనపర్వతాన్ని పైకెత్తిపట్టుకున్నాడు. కాని ఈ ఇంద్రరాజు మేరువనే సమూలంగా పెళ్ళగించివేసి ఆ కృష్ణప్రభువుకంటె పైచేయి సాధించాడు. ఇక్కడ మేరు అంటే కానౌజ్ నగరంగా గ్రహించాలి. ఇక్కడ త్రివిక్రముడు మేరు శబ్దానికి ఉన్న శ్లేషను ఆపేక్షించి ఈ ప్రయోగం చేసాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇతరచంపూకావ్యాల ప్రస్తావన:

ఈ నలచంపూకావ్యంతో 9వ శతాబ్దంలో ప్రారంభమైన చంపూకావ్యప్రస్తారం 17వ శతాబ్దం వరకు అప్రతిహతంగా కొనసాగింది. డాక్టర్ ఛవినాథత్రిపాఠిగారు ముద్రిత అముద్రితాలైన చంపూకావ్యాలు 245 వరకు లభిస్తున్నాయని తెలిపారు. శ్రీమద్రామాయణం, మహాభారతం, పురాణాలు, సామాజికజీవన శైలులు, యాత్రాప్రబంధకాలు, మహోత్సవాలు, దార్శనికాలు, కాల్పనికకథలు వంటి వాటి ఆధారంగా ఇవి రచించబడ్డాయి.

యశస్తిలకచంపూ:

పదవశతాబ్దపు మధ్యకాలంలో (క్రీ. శ. 959) జైనకవియైన సోమప్రభసూరి "యశస్తిలకచంపూ" అనే చంపూకావ్యాన్ని రచించారు. ఈయన రాష్ట్రకూటరాజు కృష్ణుని సామంతుడైన చాలుక్య "అరికేశ్రీ (తృతీయ)" యొక్క పుత్రుని ఆస్థానకవిగా ఉండేవాడు. ఈ కావ్యంలో జైనపురాణంలో ప్రఖ్యాతుడైన యశోధరమహారాజు చరిత్ర విస్తారంగా వర్ణింపబడింది. దీని చివరి 3 ఉచ్ఛ్వాసాల్లో జైనధర్మసిద్ధాంతాల విస్తృతవర్ణన చెయ్యబడింది. ఈ గ్రంథంలో ఆకాలపు నానావిధాలైన ధార్మిక, ఆర్థిక, సామాజిక విషయాలు, సోమప్రభసూరి వ్యాపకాల గురించీ కూడ విశదీకరింపబడింది.

శ్రీరామ, శ్రీకృష్ణ చరిత్రలను ఆధారం చేసుకుని అనేకమంది ప్రతిభావంతులైన కవులు తమ ప్రతిభను వెల్లడిచేసుకోగలిగారు. అట్టివాటిలో 11వ శతాబ్దపు భోజరాజుని "రామాయణచంపువు", అనంతభట్టుని "భారతచంపువు", 16వ శతాబ్దానికి చెందిన శేషశ్రీకృష్ణుని "పారిజాతాపహరణచంపువు" చాలా ప్రసిద్ధిచెందాయి. రామాయణచంపువును భోజరాజు కిష్కింధకాండవరకే రచింపగా యుద్ధకాండను లక్ష్మణభట్టు, ఉత్తరకాండను వేంకటాధ్వరి రచించి పూర్తిచేసారు. 16వ శతాబ్దపు కర్ణపూరకవి రచించిన "ఆనందవృన్దావన చంపువు", 1 వ శతాబ్దపు జీవగోస్వామి రచించిన "గోపాలచంపువు" సరసమైన కావ్యాలుగా సఫలతనొందాయి. వీటిలో ఆనందవృన్దావనంలో శ్రీకృష్ణుని బాల్యలీలలవర్ణన, గోపాలచంపువులో కృష్ణచరిత్రయందలి మర్మాలు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వివరించబడ్డాయి. 17వ శతాబ్దపు పూర్వార్థానికి చెందిన మిత్రమిశ్రుని "ఆనందకందచంపువు" కూడ కృష్ణగాధ ఆధారితమైన కావ్యమే.

దక్షిణభారతంలో కూడ చంపూకావ్యప్రాచుర్యం బాగానే ప్రగతి సాధించింది. క్రీ. శ. 1631 కి చెందిన నీలకంఠదీక్షితుని సముద్రమంథనుని విషయాలను గురించిన "నీలకంఠవిజయచంపువు", 1 వ శతాబ్దపువాడైన శ్రీవైష్ణవవేంకటాధ్వరి రచించిన "విశ్వగుణాదర్శచంపువు" వరదాభ్యుదయ చంపువు" ప్రముఖమైనవి. 18వ శతాబ్దానికి చెందిన విశిష్ట వంగపండితుడైన వాణీశ్వరవిద్యాలంకారుని "చిత్రచంపువు" కావ్యంలో భక్తిద్వారా భగవత్ప్రా ప్తిని సూచించే ఆఖ్యానం రూపకశైలిలో రచించబడింది.

నలచంపూకావ్య కథావస్తువు:

మహాభారతంలోని వనపర్వమునందలి నలదమయంతులకథ ఆధారంగా కొద్దిపాటి మార్పులతో హర్షుని "నైషధీయచరితం" అనే మహాకావ్యం, లక్ష్మీధరుని "నలవర్ణన" కావ్యం, శ్రీనివాసదీక్షితుని "నైషధానందం" వంటి అనేక గ్రంథాలు వెలువడ్డాయి. ఈ కథావస్తువుతోనే రచించబడినది త్రివిక్రమభట్టుని "నలచంపువు". ఈ కావ్యంలో వ్యాసహృదయాన్ని వక్రీకరించకూడదనే ఉద్దేశ్యంతో రచయిత తాను గ్రహించిన భాగంలో మూలకథనుంచి ఎక్కువ మార్పులు చేయలేదు. కాని కావ్యసౌందర్యాన్ని ఇనుమడింపచేయటానికై కొన్ని చిన్నచిన్నమార్పులు మాత్రం చేసాడు. ఆ దిశలోనే ప్రథమోచ్ఛ్వాసంలో కథయందు ఉత్కంఠను పెంచటానికి పథికుల వృత్తాంతాన్ని చేర్చాడు. మిగిలిన ఉచ్ఛ్వాసాల్లో కూడ ఇటువంటి చిన్నచిన్న మార్పులు కొన్ని ఉన్నాయి. మహాభారతమందలి వనపర్వంలో నలోపాఖ్యానం 27 అధ్యాయాల్లో వర్ణించబడింది. అయితే వీటిలోని 4 అధ్యాయాలను మాత్రమే గ్రహించి ఈ గ్రంథం 7 ఉచ్ఛ్వాసాలుగా రచింపబడింది. మనం ప్రస్తుతం సవివరంగా పరిశీలిస్తున్నది ఈ 7 ఉచ్ఛ్వాసాల్లోని ప్రథమోచ్ఛ్వాసం మాత్రమే. అయితే పఠితల ఉత్సుకత దృష్ట్యా 7 ఉచ్ఛ్వాసాల సంక్షిప్త కథావస్తువు ఈక్రింద ఇవ్వబడింది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

నలచంపూః — కథావస్తు

ప్రథమోచ్ఛ్వాసం

ఈ ఉచ్ఛ్వాసాన్ని రచయిత త్రివిక్రమభట్టు భగవాన్ శివుని, ఆదికవి వాగ్విలాసాన్నీ ప్రశంసిస్తూ ప్రారంభం చేసాడు. కామదేవుని, యువతులనేత్రవిభ్రమాన్నీ సర్వోత్కృష్టమైనవిగా పరిగణించాడు. సరస్వతీనదీప్రవాహానికి నమస్కరించి అందరినీ పరామర్శించాడు. తరువాత కవి తన ఉత్కృష్టమైన వాచ్యశక్తిని ప్రయోగించి రామాయణమహాభారత కవులను ప్రశంసిస్తూ వాల్మీకిమహర్షికీ, వేదవ్యాసునికీ ప్రణమిల్లాడు. గుణాఢ్యుని కూడ ప్రశంస చేసి తరువాత శాండిల్యవంశాన్ని, ఆర్యావర్తదేశాన్ని వర్ణించాడు. ఆర్యావర్తదేశమునందలి నిషధాజనపదమునందలి నిషధానగరాన్ని వర్ణనచేసాడు. ఆ నగరశోభని ముల్లోకాలతో సమానమైనదిగా వర్ణించి ఆ నగరస్వామియైన నలచక్రవర్తి వర్ణనానికి ఉపక్రమిస్తాడు. జానకీనందనుడు ఏ విధంగా అయితే ప్రజలను రంజింపజేసేవాడో అదేవిధంగా నలుడు కూడ ఎంతో ప్రజారంజకునిగా ఉండేవాడని వర్ణించాడు. ప్రథమోల్లాసంలో 33 నుంచి 43వ శ్లోకం వరకు నలుని వర్ణననే చేసాడు. నలుని మంత్రియైన శృతశీలుని, అలాగే నలుని వ్యావహారికజీవనవిధానాన్ని కూడ వర్ణించాడు. తరువాత ప్రావృట్ వర్షాల వర్ణన చేసి, సేనాపతి నివేదనతో నలమహారాజు వేటకోసమై వనం ప్రవేశించినట్లు తెలిపి అక్కడ యమదూతలవంటి వన్యమృగాల భయోత్పాదనలను వర్ణించాడు. రాఘవుడు రాక్షసేంద్రుడైన రావణుని ఏ విధంగా వధించాడో అదేవిధంగా చిరకాలం పాటు ఆ వనంలో తన వేటయందలి పరాక్రమాన్ని ప్రదర్శించి నలసమ్రాట్ సూకరనాయకుని జయించాడు. వేటశ్రమతో అలసిన రాజు ఒక సాలవృక్షం క్రింద విశ్రమించాడు. అప్పుడే ఒక దుర్బలుడైన బాటసారి భిక్షాపాత్రను చేతపట్టుకుని రాజువద్దకు వచ్చాడు. రాజుయొక్క అసామాన్య సౌందర్యాన్ని చూసి ఆ పథికుడు "ఈయనెవరో మహాపురుషుడై ఉంటాడు" అనుకుని రాజుని ఉద్దేశించి "ఓ కామవిజయుడా! నీకు శుభమగుగాక!" అని పలికాడు. పథికుని అభివాదాన్ని విన్న రాజు ఆశ్చర్యంగా శిరస్సునెత్తి పథికుని అభినందిస్తూ "ఓ తీర్థయాత్రికుడా!

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఎక్కణ్ణుంచి వచ్చావు ఎక్కడికి వెళ్తున్నావు అని ప్రశ్నిస్తూ, "కూర్చుని కొద్దిసేపు విశ్రమించి ఏమి చెప్పదల్చుకున్నావో అప్పుడు చెప్పు" అని పలికాడు. రాజు పలుకులను విన్న పథికుడు దక్షిణదిశయందున్న విఖ్యాతదేశమైన విదర్భను గురించి, ఆ దేశపు ఒక యువతి గురించి చెప్పటం ప్రారంభించాడు.

దక్షిణదిశయందు రత్నములవంటి స్త్రీపురుషులతో నిండియున్న విదర్భ అని పిలువబడే ఒక రాజ్యమున్నది. అక్కడ శూలపాణియైన శివుడు కొలువుతీరిన శ్రీశైలపర్వతం ఉంది. ఆ పర్వతపాదంలో గోదావరీనది ప్రవహిస్తూంది. ఆ గోదావరీనదీతీరంలో పుష్పములతో నిండి, సురాసురులచేత పూజింపబడుతున్న కార్తికేయుని మందిరం ఉంది. నేను అక్కడికి చూడటానికి వెళ్ళాను. అక్కణ్ణుంచి తిరిగి వస్తున్నప్పుడు నేను నా కోసం ఒక వటవృక్షం క్రింద ఆశ్రయాన్ని ఏర్పాటు చేసుకున్నాను. నేనా వటవృక్షం క్రింద విశ్రమించియున్నప్పుడు నాకు ఒక ఆశ్చర్యకరమైన దృశ్యం కనబడింది. నేను ఉన్న ఆ వటవృక్షం క్రిందనే యాత్రలో ఉన్న ఒక అత్యంత సుందరమైన రాజకుమారి కూడ తన ప్రౌఢలైన సఖీజనంతోబాటు విశ్రాంతి తీసుకుంటూంది. చామరాలతో గాలిని వీస్తుండగా ఆమె ముంగురులు నాట్యం చేస్తున్నాయి. అర్ధనిమీలితనేత్రాలతో గంధర్వులయొక్క కంఠగహ్వారం నుండి వెలువడుతున్న మధురసంగీతాన్ని తదేక ధ్యాసతో వింటూ ఉంది. ఇప్పుడు మీరు నన్ను దక్షిణదిశ విశేషాలు అడిగినట్లే ఆమె ఉత్తరదిశనుండి వచ్చిన ఒక పథికుని ఉత్తరదిశావిశేషాలేవైనా చెప్పమని అడిగింది. ఆమె ఆ పథికునితో చర్చిస్తున్నంతసేపూ నేను అక్కడే ఉండి వారి చర్చను వింటూ ఉన్నాను. ఆ పథికుడు ఉత్తరదిశయందలి ఒక సామ్రాజ్యాన్ని గురించి చెప్పాడు. ఆ సామ్రాజ్యపు కామవిజయుడైన రాజు ముఖాన్ని దర్శించి తృప్తినొందినవారి కన్నులు ధన్యములౌతాయని ఆ ఉత్తరదేశ పథికుడు చెప్పాడు. ఆయన ముఖాన్ని సృజించిన కారణంగానే బ్రహ్మదేవుని సృష్టి సఫలతనొందిందని చెప్పాడు. ఆ ఉత్తరదేశపు పథికుడు ఎవరిని వర్ణిస్తూ ఉన్నాడో నాకు తెలియదుగాని ఆ వర్ణన విన్న ఆ ఏ దోషమూలేని ఆ సుందరి పులకించిపోయింది. ఆశ్చర్యంతో నిశ్చేష్టుడనైన నేను కూడ ఆ సుందరిని ఆమె ఎవరో, ఎక్కణ్ణుంచి వచ్చిందో అడగలేదు. ఆమె నిష్క్ర మించిన తరువాతకూడ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

నలచంపూః — కథావస్తు

ప్రథమోచ్ఛ్వాసం

ఈ ఉచ్ఛ్వాసాన్ని రచయిత త్రివిక్రమభట్టు భగవాన్ శివుని, ఆదికవి వాగ్విలాసాన్నీ ప్రశంసిస్తూ ప్రారంభం చేసాడు. కామదేవుని, యువతులనేత్రవిభ్రమాన్నీ సర్వోత్కృష్టమైనవిగా పరిగణించాడు. సరస్వతీనదీప్రవాహానికి నమస్కరించి అందరినీ పరామర్శించాడు. తరువాత కవి తన ఉత్కృష్టమైన వాచ్యశక్తిని ప్రయోగించి రామాయణమహాభారత కవులను ప్రశంసిస్తూ వాల్మీకిమహర్షికీ, వేదవ్యాసునికీ ప్రణమిల్లాడు. గుణాఢ్యుని కూడ ప్రశంస చేసి తరువాత శాండిల్యవంశాన్ని, ఆర్యావర్తదేశాన్ని వర్ణించాడు. ఆర్యావర్తదేశమునందలి నిషధాజనపదమునందలి నిషధానగరాన్ని వర్ణనచేసాడు. ఆ నగరశోభని ముల్లోకాలతో సమానమైనదిగా వర్ణించి ఆ నగరస్వామియైన నలచక్రవర్తి వర్ణనానికి ఉపక్రమిస్తాడు. జానకీనందనుడు ఏ విధంగా అయితే ప్రజలను రంజింపజేసేవాడో అదేవిధంగా నలుడు కూడ ఎంతో ప్రజారంజకునిగా ఉండేవాడని వర్ణించాడు. ప్రథమోల్లాసంలో 33 నుంచి 43వ శ్లోకం వరకు నలుని వర్ణననే చేసాడు. నలుని మంత్రియైన శృతశీలుని, అలాగే నలుని వ్యావహారికజీవనవిధానాన్ని కూడ వర్ణించాడు. తరువాత ప్రావృట్ వర్షాల వర్ణన చేసి, సేనాపతి నివేదనతో నలమహారాజు వేటకోసమై వనం ప్రవేశించినట్లు తెలిపి అక్కడ యమదూతలవంటి వన్యమృగాల భయోత్పాదనలను వర్ణించాడు. రాఘవుడు రాక్షసేంద్రుడైన రావణుని ఏ విధంగా వధించాడో అదేవిధంగా చిరకాలం పాటు ఆ వనంలో తన వేటయందలి పరాక్రమాన్ని ప్రదర్శించి నలసమ్రాట్ సూకరనాయకుని జయించాడు. వేటశ్రమతో అలసిన రాజు ఒక సాలవృక్షం క్రింద విశ్రమించాడు. అప్పుడే ఒక దుర్బలుడైన బాటసారి భిక్షాపాత్రను చేతపట్టుకుని రాజువద్దకు వచ్చాడు. రాజుయొక్క అసామాన్య సౌందర్యాన్ని చూసి ఆ పథికుడు "ఈయనెవరో మహాపురుషుడై ఉంటాడు" అనుకుని రాజుని ఉద్దేశించి "ఓ కామవిజయుడా! నీకు శుభమగుగాక!" అని పలికాడు. పథికుని అభివాదాన్ని విన్న రాజు ఆశ్చర్యంగా శిరస్సునెత్తి పథికుని అభినందిస్తూ "ఓ తీర్థయాత్రికుడా!

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఎక్కణ్ణుంచి వచ్చావు ఎక్కడికి వెళ్తున్నావు అని ప్రశ్నిస్తూ, "కూర్చుని కొద్దిసేపు విశ్రమించి ఏమి చెప్పదల్చుకున్నావో అప్పుడు చెప్పు" అని పలికాడు. రాజు పలుకులను విన్న పథికుడు దక్షిణదిశయందున్న విఖ్యాతదేశమైన విదర్భను గురించి, ఆ దేశపు ఒక యువతి గురించి చెప్పటం ప్రారంభించాడు.

దక్షిణదిశయందు రత్నములవంటి స్త్రీపురుషులతో నిండియున్న విదర్భ అని పిలువబడే ఒక రాజ్యమున్నది. అక్కడ శూలపాణియైన శివుడు కొలువుతీరిన శ్రీశైలపర్వతం ఉంది. ఆ పర్వతపాదంలో గోదావరీనది ప్రవహిస్తూంది. ఆ గోదావరీనదీతీరంలో పుష్పములతో నిండి, సురాసురులచేత పూజింపబడుతున్న కార్తికేయుని మందిరం ఉంది. నేను అక్కడికి చూడటానికి వెళ్ళాను. అక్కణ్ణుంచి తిరిగి వస్తున్నప్పుడు నేను నా కోసం ఒక వటవృక్షం క్రింద ఆశ్రయాన్ని ఏర్పాటు చేసుకున్నాను. నేనా వటవృక్షం క్రింద విశ్రమించియున్నప్పుడు నాకు ఒక ఆశ్చర్యకరమైన దృశ్యం కనబడింది. నేను ఉన్న ఆ వటవృక్షం క్రిందనే యాత్రలో ఉన్న ఒక అత్యంత సుందరమైన రాజకుమారి కూడ తన ప్రౌఢలైన సఖీజనంతోబాటు విశ్రాంతి తీసుకుంటూంది. చామరాలతో గాలిని వీస్తుండగా ఆమె ముంగురులు నాట్యం చేస్తున్నాయి. అర్ధనిమీలితనేత్రాలతో గంధర్వులయొక్క కంఠగహ్వారం నుండి వెలువడుతున్న మధురసంగీతాన్ని తదేక ధ్యాసతో వింటూ ఉంది. ఇప్పుడు మీరు నన్ను దక్షిణదిశ విశేషాలు అడిగినట్లే ఆమె ఉత్తరదిశనుండి వచ్చిన ఒక పథికుని ఉత్తరదిశావిశేషాలేవైనా చెప్పమని అడిగింది. ఆమె ఆ పథికునితో చర్చిస్తున్నంతసేపూ నేను అక్కడే ఉండి వారి చర్చను వింటూ ఉన్నాను. ఆ పథికుడు ఉత్తరదిశయందలి ఒక సామ్రాజ్యాన్ని గురించి చెప్పాడు. ఆ సామ్రాజ్యపు కామవిజయుడైన రాజు ముఖాన్ని దర్శించి తృప్తినొందినవారి కన్నులు ధన్యములౌతాయని ఆ ఉత్తరదేశ పథికుడు చెప్పాడు. ఆయన ముఖాన్ని సృజించిన కారణంగానే బ్రహ్మదేవుని సృష్టి సఫలతనొందిందని చెప్పాడు. ఆ ఉత్తరదేశపు పథికుడు ఎవరిని వర్ణిస్తూ ఉన్నాడో నాకు తెలియదుగాని ఆ వర్ణన విన్న ఆ ఏ దోషమూలేని ఆ సుందరి పులకించిపోయింది. ఆశ్చర్యంతో నిశ్చేష్టుడనైన నేను కూడ ఆ సుందరిని ఆమె ఎవరో, ఎక్కణ్ణుంచి వచ్చిందో అడగలేదు. ఆమె నిష్క్ర మించిన తరువాతకూడ

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

చాలాసేపటివరకు నేను ఆ వటవృక్షం క్రిందనే మూర్ఛావస్థలో వలె ఉండిపోయాను. ఆ విధంగా ఆ సుందర రాజకుమారి దర్శనంతో నా దక్షిణయాత్ర సఫలమైంది. అలాగే మీ దర్శనంతో కృతకృత్యుణ్ణయాను. దయచేసి ముందుకు సాగటానికి నాకు అనుజ్ఞను ప్రసాదించండి అని చెప్పి ఆ పథికుడు లేచాడు.

ఆ పథికుని మాటలను విన్న రాజు చింతనామగ్నుడయ్యాడు. నిశ్చయంగా ఆ ప్రదేశం నారీమణులతో పరిపూర్ణమైయున్నది. ఈ పథికుడు సత్యవాదియే. ఆ విధాత చర్యలు విచిత్రంగా ఉంటాయి. ఏమి ఆశ్చర్యమో! ఆసుందరి రూపవైభవాన్ని చూడనప్పటికీ కాంత అన్న శబ్దం విన్నంతనే నా మనోబలం సంపూర్ణంగా క్షీణించిపోయింది. నా నయనరూప అంజలితో ఆమె రూపసుధను పదేపదే పానం చేయలేకపోయాను. జనులకు దుర్లభమైన వస్తువు ఈ అనురాగం. అది జ్వరం లేకనే అస్వస్థత, దుర్గతి లేకనే అస్థిరత్వం, విషపానాన్ని చేయకనే మూర్ఛ, భయం లేకనే కంపనం, ఆత్మసమర్పణ చేయకనే పారవశ్యం, వృద్ధాప్యం రాకనే అజ్ఞానతను జనింపజేస్తుంది. ఈ విధంగా సజ్జనులను కూడ దుర్జనులుగా చేసే ఆ కామదేవునికి నమస్కారం. ఈ విధంగా చింతనామగ్నుడైన రాజు తన ఆభూషణాలన్నిటినీ తీసి ఆ పథికునికి ఇచ్చి అతడికి వెళ్ళటానికి అనుమతినిచ్చాడు. స్వయంగా వ్యథాభరితుడైన ఆయన కూడ తన రాజభవనంవైపు తిరుగుయాత్ర ప్రారంభించాడు. కానీ ఆ సమయంలో ఆయన మనస్సులో ఆ సుందరిపట్ల కామాగ్నియే ప్రజ్వరిల్లుతూంది. ఆ పథికుడు ఆ సుందరిగురించి చేసిన వర్ణనయే పదేపదే చేయబడుతున్నట్లుగా మార్గం పొడవునా అనుభూతి చెందుతూనేయున్నాడు.

ద్వితీయోచ్ఛ్వాసం

ప్రావృట్ ముగిసింది. శరదృతు ఆగమనాన్ని స్వాగతిస్తూ భ్రమరాలు, హంసలు, మయూరాలు గానం చెయ్యడొడగాయి. రాజు ఎప్పుడైతే సమీపవనంలో చింతనచెయ్యటం ప్రారంభించాడొ అప్పుడే అతడు కిన్నరజంటయొక్క మూడు మధురమైన శ్లోకాలను విన్నాడు. మధురతను

In Public domain. Digitization Muthulakshmi Research Academy

నింపుకుని తరంగాలుగా తేలివస్తున్న ఆ ఆ శ్లోకాలను విని ఆతడి మనస్సు ఉద్యానం వైపు పయనమారంభించింది. రాజు ఉద్యానాన్ని చేరుతూనే వనపాలిక అత్యంత ఉత్సుకతతో కూడిన భంగశ్లేషను ఎంతో సమర్థంగా ప్రయోగిస్తూ వనంలోని వినోదస్థానాలను రాజుకు చూపించింది. "ఓ దేవ! రాజేంద్రుడైన ప్రభువును కూడ ఆనందింపచేయ సమర్థమైన ఈ వనం అత్యంత విశిష్టమైనది. దీనిగురించి ఎన్ని విశేషాలని చెప్పను వికసిస్తున్న పుష్పములయందు తిరుగాడుతున్న నల్లని భ్రమరాలు, వాని ధ్వనిలో లీనమై నర్తిస్తున్న మయూరాలు ఉద్యానవనశోభను మరింత వృద్ధిచేస్తున్నాయి. ఈ క్రీడాపర్వతంపై మృగసమూహాలందు స్థిరపడియున్న కిన్నరలు మధురగీతాలని గానం చేస్తారు. ఆ గీతాలను విని మనస్సు ఆనందంతో నిండిపోతుంది. విభిన్నములైన ఉదాహరణములతో, ఉక్తివైవిధ్యముతో వనపాలిక ఉద్యానవిషయాలగురించి రాజుకు వివరించింది. వనపాలిక ఉక్తివైవిధ్యానికి ప్రసన్నుడైన రాజు తన శరీరంపైఉన్న సకల అభరణాలను ఆమెకు కానుకగా ఇచ్చివేసాడు. తరువాత సర్వఋతునివాసమని పిలువబడే ఆ వనమందు తిరగటం ప్రారంభించాడు. ఆ సమయంలో అక్కడ తెల్లని రాజహంస రాజుచుట్టూ ఇటునటు స్వచ్ఛందంగా ఆడటం ప్రారంభించింది. ఇటునటు పరుగెడుతున్న ఒక రాజహంసను రాజు తన స్వహస్తాలతో క్షణమాత్రంలో చేజిక్కించుకున్నాడు. రాజు హస్తాలలో చిక్కుకున్న హంస స్వస్తివచనాలతో రాజును స్తుతించటం ప్రారంభించింది. హంసయొక్క నిర్భీతిని, స్వరమాధుర్యాన్నీ చూచి రాజు ఈ మగహంస నిశ్చయంగా ఏదో దేవత అవతారమై ఉంటుందని తలపోసాడు. అందుచే ఆ హంసకు స్వాగతం పల్కి క్షేమసమాచారాన్ని అడిగాడు. అదే సమయంలో రాజుచేతిలో చిక్కుకున్న మగహంసను చూచిన వాని భార్య రాజునుద్దేశించి మధురమైన స్వరంతో ఓ రాజా! ఈ వృక్షంపై ఏకాంతంగా నివాసముంటున్న నిరపరాధియైన ఆ హంసను ఎందుచేత తమ బాహువుల్లో బంధించారు ఆ హంసపత్ని ప్రశ్నకు సమాధానమివ్వటానికి రాజు శ్లిష్టోక్తులను ప్రయోగించాడు. రాజు విభిన్నమైన ఉదాహరణలతో హంసికి తాను హంసను ఎందుకు బంధించాడో చెప్పాడు. రాజుయొక్క అతితర్కానికి కంపించిపోయిన హంసి రాజుతో ఓ! పక్షివిలాసీ!

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

అని సంబోధించింది. ఈ సంబోధనలోనే ఆ హంసియొక్క క్రోధం తక్షణం ప్రత్యక్షమయింది. హంసి క్రోధాన్ని చూసిన హంస రాజుతో చెప్పింది. ఓ చతురశ్రేష్ఠా! ధూర్తునివంటిచర్చానిపుణా! చతురతాచార్యా! నా పత్నిపై కోపించవద్దు. ఎప్పుడైతే హంస రాజుతో చర్చించటానికి సిద్ధపడిందో అప్పుడే ఆకాశవాణి "ఓ రాజా! ఈ హంసను వెంటనే విడిచిపెట్టుము. దమయంతి హృదయంలో నీపట్ల ఆకర్షణజనించేలా ఈ హంస నీ దూతవలె నీకు సహాయం చేస్తుంది" అని పలికింది. ఆకాశవాణిని విని రాజు ఒక వృక్షం క్రింద కూర్చుని హంసతో "ఓ మిత్రమా! సజ్జనులతో మిత్రత్వమంటే ఏడడుగులు కలిసి నడిచినట్లే! మైత్రి ఆవశ్యకత సత్పురుషులైనవారందరి గుణమై ఉన్నట్లు కనపడుతుంది. అందుచేత నీవు నిస్సందేహంగా ఆ దమయంతి ఎవరో చెప్పు" అని పలికాడు. దమయంతి పేరు వింటూనే రాజు మనస్సులో ఉత్కంఠతో కూడిన జిజ్ఞాస సముద్రంలా ఎగసిపడింది. రాజు మనస్థితిని గ్రహించిన హంస సౌందర్యలతయైన దమయంతియొక్క వర్ణన చేయటం ఆరంభించింది.

దక్షిణదిశలో విదర్భమండలంలో సౌందర్యానికి పేరుగాంచిన కుండినమనే గ్రామం ఉన్నది. ఆ నగరసీమలోగంగానదిని హేళనచేస్తూ పుణ్యజలాలతో నిండిన వింధ్యపర్వతాల్లో జన్మించిన వరదానది ప్రవహిస్తూంది. భీముడు ఆ నగరపు రాజు. ఆయనపట్టపురాణి ప్రియంగుమంజరీ అత్యంత సౌందర్యవతి. ఆమె సౌందర్యపుఖ్యాతి నలుదెసలా పరచుకుని ఉంది. కానీ వారికి సంతానం కలుగలేదు. ఒకమారు ఆ దంపతులిర్వురూ వరదానదీ పవిత్రతీరంలో విహరిస్తున్నారు. ఆ సమయంలో వారు వెనుకవైపు పుత్రుని పెట్టుకున్న వానరాన్ని చూసారు. దానిని చూసిన ఆ దంపతుల మనస్సుల్లో వారి సంతానలేమి జ్ఞప్తికి వచ్చింది. వారు సంతానాన్ని బడయటానికై అంబికాపతియైన మహేశ్వరుని ఆరాధిద్దామని తలపోసారు. అప్పుడు సూర్యభగవానుడు పశ్చిమదిగ్రూపనాయికను చుంబించేటందుకు పశ్చిమదిశవైపు ప్రయాణం ప్రారంభించాడు. దానితో కామదేవుని మిత్రుడైన చంద్రుని అహ్లాదకరమైన కిరణములు నలుతెరగులా పరచుకుంటున్నాయి. శివుని చరణయుగళమును ధ్యానిస్తూ ప్రియంగుమంజరీరాణి పవిత్రదర్భాశయ్యపై గాఢనిద్రలో మునిగిఉంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తృతీయోచ్ఛ్వాసం

ఉషోదయసమయంలో రాణి ప్రియంగుమంజరి ఒక స్వప్నాన్నిగాంచింది. ఆ స్వప్నంలో భగవాన్ శివుడు భవానీమాతతో కలిసి చంద్రమండలమున అవతరించి "ఓ ప్రియంగుమంజరీ! ఈ పుష్పాన్ని తీసుకో! సంకోచించవద్దు. నా ఆజ్ఞచేత ఉదయాన్నే దమనకుడనే మహాముని వస్తాడు. ఆయనే నిన్ను అనుగ్రహిస్తాడు" అని చెప్పి మహాదేవుడు ఒక సుగంధభరితమైన పారిజాతమంజరిని ఆమెకు ఇచ్చాడు. రాణి స్వప్నమందే ఆ మంజరిని సంతోషంతో స్వీకరించింది. అదే సమయంలో మంగళధ్వానాలు ధ్వనించటం ఆరంభమయింది. ఆ మంగళవాద్య ధ్వనులను విన్న రాణి జాగృతమైంది. లేస్తూనే సూర్యనమస్కారాలుగావించి నిత్యకార్యాల్లో మగ్నమైపోయింది. మంగళవాద్యాలను విన్న రాజుకూడ నిత్యకార్యాలను ముగించుకుని రాణి మందిరంలో ప్రవేశించాడు. రాణి మహాదేవుని మాటలతో ప్రసన్నురాలై ఉంది. రాణి ప్రసన్నవదనాన్ని చూసిన రాజు ఆ ప్రసన్నతకి కారణమేమిటని అడిగాడు. రాణియొక్క మహాదేవుని వచనాలకి సంబంధించిన స్వప్నవృత్తాంతాన్ని విన్న రాజు తనకు కూడ అలాంటి స్వప్నమే వచ్చిందన్న విషయాన్ని తెలిపాడు. అప్పుడు ఆ దంపతులు రాజపురోహితుని వారిద్దరికీ వచ్చిన స్వప్నఫలాన్ని గురించి అడిగారు. రాజపురోహితుడు చెప్పిన స్వప్నఫలితం విన్న రాజు ఆయనను ఎంతో ప్రశంసించాడు. అప్పుడే ఒక తేజోమయుడైన ముని అర్కమండలం నుంచి ఏతెంచాడు. రాజు మునికి నమస్కరించాడు. ముని "చిరంజీవ! నేను శివుని ఆజ్ఞానుసారం ఇక్కడికి వచ్చాను. మీరు శీఘ్రమే సాగరజలతరంగమాలలచే అలంకరింపబడిన సర్వప్రశంసనీయమైన అసామాన్యమైన కన్యను పొందుతారు" అని చెప్పాడు.

పుత్రుణ్ణి కోరుకుంటున్న ప్రియంగుమంజరి కన్యా వరదానాన్ని గురించి విని చాలా దుఃఖపడింది. అప్పుడు ఆమె శ్లేషాత్మకమైన మాటలతో మునితో కటువచనాలు పలికింది. కాని కర్మానుసారమే ఫలప్రాప్తి ఉంటుందని ముని బోధించాడు. ముని మాటలతో అపరాధభావాన్ని అనుభవించిన రాణి తన ఆభరణాలన్నిటినీ మునికి ఇవ్వటానికి ఉద్యుక్తురాలయింది. కాని నాకు ఇవన్నీ వ్యర్థమని చెప్పి ముని అంతర్హితమైపోయాడు. కాలక్రమంలో రాణి

 In Public domain. Digitization Muthulakshmi Research Academy
గర్భాన్ని ధరించింది. గర్భస్థశిశువుయొక్క లావణ్యం రాణి ముఖమండలంలో కూడ పొడచూపింది. తరువాత ఆమె ఒక కన్యకు జన్మనిచ్చింది. దమనకముని వరదాన ఫలితంగా ఆ పుత్రికారత్నం ప్రాప్యమైనదని తలచి రాజు ఆమెకు దమయంతీ అని నామకరణం చేసాడు. శైశవోచితమైన బాల్యక్రీడలతో ఆ బాలిక తల్లిదండ్రులని ఆశ్చర్యపరచేది. అనతి కాలంలోనే ఆమె వీణావాదనం, శలాకాలేఖనం, ప్రబంధాలోచనం, చికిత్సావిజ్ఞానములందు ప్రవీణురాలయింది. ఆమె యౌవనసౌందర్యంతో బంగారుకొండలా మెరిసిపోయేది.

దమయంతి యౌవనాన్ని గురించిన స్వల్పమాత్రవర్ణనను మాత్రమే విన్న నలరాజు ప్రసన్నచిత్తంతో హంసను "ఓ పక్షిరాజా! ఆమె యౌవనవృత్తాంతాన్ని మరొక్కమారు చెప్పు" అని అడిగాడు. రాజు మాటలు విన్న హంస "ఓ రాజా! ఆమె సర్వాంగాలు దివ్యమైనవి. వాటిని ఏకాకిపక్షినైన నేను ఏ విధంగా వర్ణించగలను ఆమె కటాక్షయుక్తమైన కమనీయ దృక్కులు, కమలాలవంటి హస్తచరణాలు, అమృతతుల్యమై ప్రకాశిస్తున్న హాసవిలాసం, అరుణరాగరంజితములైన ఓష్టములు, ప్రకాశమానమైన పలువరస, అత్యంత కృష్ణవర్ణ కేశసంపద, వివేకయుక్తమైన పలుకులు, గౌరవర్ణపు దేహకాంతి, విశాలస్తనయుగళము, విస్తృతజఘనసీమ, సుగంధభరితమైన ఊపిరులు, సుగంధయుక్తమైన స్వేదము, సంపూర్ణశోభా సంపన్నమైన శరీరముతో శోభిస్తోంది. ఆమెను పొందగల్గిన పురుషుడే పుణ్యపురుషుడు మరియు శివుని చరణకమలారాధకుడు అయి నమస్కరింపతగినవాడౌతాడు" అని ప్రత్యుత్తరమిచ్చింది.. ఈ విధంగా దమయంతీ యౌవనాన్ని ఉచితరీతిలో వర్ణించి హంస మౌనం దాల్చింది.

చతుర్థోచ్ఛ్వాసం

హంస ద్వారా దమయంతీ వర్ణనను విన్న రాజు ఆశ్చర్యచకితుడై చింతామగ్నుడైపోయాడు. ఇంతకు పూర్వం ఆ పథికుడు చెప్పిన కన్య ఈ దమయంతి అయిఉండవచ్చునా! అని సందేహించాడు. "నా శ్రవణేంద్రియాలు పదేపదే ఆమె రూపసిద్ధిని గురించిన వార్తారూప అమృతాన్ని పానం చెయ్యాలని తహతహ పడుతున్నాయి. అప్పుడే కామదేవుడు కూడ తన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అమ్మొలతో స్వేచ్ఛగా తన పనిని చేసేస్తున్నాడు. అయినా నేను విచలితుణ్ణి కాను. తేజస్వులైన పురుషులకు ధైర్యమే ధనం" అని స్తిమితపడిన రాజు చిరునవ్వుతో "మంచిది. నీవు ఏది వినిపించావో అది నేను విన్నాను. ఇప్పుడు నా నిత్యకృత్యాల వేళయింది. కనుక సమయోచితమైన కార్యంలో నేను లగ్నమౌతాను. నీవు మనోహరమైన క్రీడాసరోవరంలో విహరించు. ఓ వనపాలికా! ఈ హంసరాజు ఎప్పుడు కమలక్రీడనుంచి నివృత్తమౌతాడో అప్పుడు అతణ్ణి నావద్దకు తీసుకొనిరా" అని చెప్పాడు.

రాజు గమనానంతరం హంస తన స్వసమూహంతో విదర్భదేశపు సౌందర్యానికి ప్రసిద్ధిగాంచిన కుండిన నగారానికి వెళ్ళింది. అక్కడ హంస నగరమునందలి రాజభవనపు కన్యలకోసం ఉద్యానములతో కూడిన సరోవరవిహారం ప్రారంభించింది. హంససమూహ ఆగమన సమాచారంతో కుతూహలమందిన కన్యాంతఃపురపు కన్యలు ఆ విషయాన్ని వెంటనే దమయంతికి తెలియజేసారు. హంసను గ్రహించేటందుకు దమయంతి వాటికి ఆదేశాన్నిచ్చింది. తాను స్వయంగా హంసను గ్రహించటానికి సరోవరం వద్దకు వచ్చింది. కంకణాల మధురధ్వనులతోకూడిన మనోహర హస్తయుగళంతో దమయంతి హంసను గ్రహించింది. దమయంతిచేత గ్రహింపబడిన హంస అలౌకిక సౌందర్యవతియైన దమయంతిని దీర్ఘాయువుగా ఆశీర్వదించింది. చూడలావణ్యమైన స్వరూపంతో విశాలనయనములతో నలుని పతిగా పొందాలని కూడ ఆశీస్సులిచ్చింది.

హంస సంస్కారయుతమైన పలుకులను విని ఆశ్చర్యచకితయైన దమయంతి చింతామగ్నమయింది. ఒకవేళ గౌరమహోత్సవానికి వెళ్ళే సమయంలో పథికుడు వర్ణించినది ఈ నలుడేనా అని ఆలోచించింది. అందుచేత ఈ నలుడెవ్వరు అని దమయంతి ప్రశ్నించింది. అందుకు ప్రతిగా హంస "నిషధదేశపు రాజు వీరసేనుడు పుత్రునికోరి అంబికాపతిని ఉపాసనచేసాడు. అనతికాలంలో రాణి గర్భం నుండి సూర్యమండలసదృశప్రకాశమానమైన పుత్రరత్నం ఉదయించాడు. సూతకసమయానంతరం బ్రాహ్మణులు ఆ బాలునికి నలుడు అని నామకరణం చేసారు. క్రమంగా చూడాకరణాది సంస్కారాలతో సంపన్నుడైన అతడు

In Public domain. Digitization Muthulakshmi Research Academy
అనాయాసంగానే సకల విద్యల్లోనూ ప్రావీణ్యం గడించాడు. రాజపుత్రునితో సమానమైన శీలాదిగుణయుక్తుడైన సాలంకాయనుని పుత్రుడైన శృతశీలుడు ఆతడి మంత్రి, మిత్రుడు కూడ అయ్యాడు.

ఒకనాడు రాజావీరసేనుడు తన మంత్రి సాలంకాయనునితో కూడి రాజసభలో ఉన్నాడు. ఆ సమయంలో నలుడు రాజసభకు వెళ్ళి పితరునికి నమస్కారం చేసాడు. కాని సాలంకాయనునికి ప్రణమిల్లలేదు. రాజపుత్రుని ఈ అవినయాన్ని గమనించిన సాలంకాయనుడు ప్రేమతోనే "ఓ రాజకుమార! రాజహంసవైనప్పటికీ అహంకారమనస్కుడవు కావద్దు. మంచిచెడులమేధతో కూడి అస్థిరమైన మెరుపువంటి విలాసరూపాన్ని సంతరించుకున్న తరుణావస్థను పొంది వినయాన్ని విస్మరించవద్దు. జడత్వాన్ని విడిచి మధురస్వభావుడవు కమ్ము. స్త్రీలను, లక్ష్మిని విశ్వసించవద్దు. ఓ ఆయుష్మంతుడా! ఎప్పుడూ లోభించరాదు. వార్థక్యము ప్రాప్తించిన పిదప గుణములను ద్వేషించరాదు. వత్సా! ఇంతటి విశృంఖలతత్త్వాన్ని మనస్సులోనికి రానీయవద్దు" అన్నకఠోరవచనాలు పలికాడు. వీరసేనుడు కూడ సాలంకాయనునే సమర్థించాడు.

రాజా వీరసేనుడు శుభముహూర్తం గురించి బ్రాహ్మణులతో చర్చించి అనుకూలసమయమందు నలుణ్ణి రాజ్యాభిషిక్తుని చేసాడు. సాలంకాయనుడు నలుని కనకదండ, రాజఛత్రాలను ధరింపజేసాడు. అందరూ అశీర్వచనాలందజేసారు. కొద్ది కాలం తరువాత రాజు యువరాజు నలునితో "ఆయుష్మంతుడా! పత్నీరహితుడనైన నేను వానప్రస్థాశ్రమ ప్రవేశం చేస్తాను. నేను అడవులవైపు పయనం సాగిస్తాను" అని చెప్పాడు. రాజు ఆ విధంగా రాజ్యత్యాగం చేసి వెళ్ళిపోతుంటే ప్రజలందరూ ఆక్రందనలు చేసారు. యువరాజు నలుడు కూడ ఎంతో విలపించాడు.

నలుని విషయవృత్తాంతాన్ని విన్న దమయంతి "అహో! ఈ మహానుభావుడు స్నేహశీలి. సహృదయునిగా తోస్తున్నాడు. అందుచేతనే అన్నితావులా ప్రీతిపాత్రుడవుతున్నాడు" అని ఆలోచించి తిరిగి "ఓ రాజహంస! తరువాత ఏమి జరిగింది అని ప్రశ్నించింది. అప్పుడు రాజహంస "ఓ సుందరోదరీ! అతడు పితృవిరహాన్ని మరచిపోవటం కోసం తన సేవక

In Public domain. Digitization Muthulakshmi Research Academy

బృందంతో కలిసి భగవాన్ శివుని చరణకమలాలను ధ్యానిస్తూ కాలాన్ని గడుపుతున్నాడు.

పంచమోచ్ఛ్వాసం

రాజహంస నిషధరాజు వర్ణనము చేసి మౌనం దాల్చగానే దమయంతి హృదయంలో ఆయన కథవిన్నందున స్వాభావికంగా అనురాగం జనించింది. దమయంతి మన్మథవ్యథని చూచి పరిహాసశీల అనే సఖి రాజహంసతో "ఓ మహానుభావా! నీవు ఏ కథను చెప్పావో అది మాకు తృప్తిని కల్గించలేదు. తిరిగి దయచేసి ఆ కథను వినిపించు" అని చెప్పింది. ప్రతిగా రాజహంస "సుందరీ! స్త్రీలందరి హృదయప్రాసాదాల్లో ప్రతిష్ఠింపబడియున్న నలుని నేనెంత ప్రశంసచేసాను ఈ ప్రపంచంలో రెండే రత్నాలు ఉద్భవించాయి. అవి పురుషరత్నాల్లో నలుడు, నారీరత్నాల్లో దమయంతీ. అందుచేతనే ఓ హరిణనేత్రీ! నీవే ఆ పృథివీపతికి యోగ్యమైనదానివని చెప్పాను. మంచిది. ఇక నేను వెళ్తాను. నీకు శుభమగుగాక! నీవు ఒక యోగ్యుడైన దూతను అక్కడికి పంపటం ఉచితం." అని సమాధానంగా చెప్పింది. అలా చెప్పి వెళ్ళిపోవటానికి సిద్ధపడ్డ హంసతో పరిహాసశీల "ఓ మహానుభావా! నీవు ఏ విధంగానైతే ఈమె హృదయంలో అనురాగాలాపనతో ప్రేమాంకురాన్ని నాటావో అలాగే ఆమె హృదయంలో ఉత్సుకతను కూడా ఉద్భవింపజేసావు" అని పలికింది. సఖి మాటలను విన్న దమయంతి "సఖీ! అకారణంగా బంధువులకు చెప్పటమెందుకు అని హంసతో ఓ మంగళకర మిత్రమా! మళ్ళీ రా! తన ప్రియమైన ముత్యాలహారాన్ని తీసి ఆ హంస కంఠానికి ధరింపజేసి ఈ హారము నీ ప్రియమైన నలునికి ఉపహారం. అందుచేత ఈ మాలని నా జ్ఞాపకచిహ్నంగా అందించే సూత్రధారిగా కార్యం చేసిపెట్టు" అని చెప్పింది. హంస నవ్వి ఆమెతో "ఈ మాలతో ఆతడి సమక్షంలో నిన్ను వర్ణించే ఏ భారాన్ని నాకు ఇచ్చావో, ఆ భారాన్ని నేను సంతోషంగా అంగీకరిస్తున్నాను" అని పలికింది. హంస నిష్క్ర మించిన తరువాత దమయంతి నలుని తలపులతో భోజననిద్ర, క్రీడ, శయనం మొదలైనవన్నీ మరచిపోయింది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆ రాజహంస తన సమూహంతో కలసి నిషధనగరం వెళ్ళిపోయింది. క్రీడాతడాగం వద్దకు హంసల పునరాగమనాన్ని వనపాలిక రాజుకి తెలియజేసింది. రాజు ఆదేశాన్ని పొందిన వనపాలిక హంసతో కలిసి రాజప్రాసాదంలోనికి ప్రవేశించింది. అప్పుడు హంస దమయంతిచేత ఇవ్వబడిన ముత్యాలహారాన్ని రాజుకు సమర్పించింది. దీర్ఘకాలం పాటు హంస రాజుతో కబుర్లుచెప్తూ ఉండిపోయింది. తరువాత హంస తన సమూహంతో రాజప్రాసాదం నుండి ప్రయాణమయ్యింది. కాని రాజు స్థితి అతి కష్టతరంగా మారింది. రాజు సర్వదా భరింపరాని బాధను అనుభవిస్తూ ఉండిపోయాడు. రాజు ఎక్కడాకూడ ఏ మాత్రం శాంతిని పొందలేకపోయాడు. అంతేగాక, ఎప్పణ్ణుంచైతే హంస దమయంతికి నలుని విషయం చెప్పిందో అప్పటినుండి దమయంతి కూడ కామవ్యథాపీడితురాలైంది. నృత్యాదులు ఆమెకు నచ్చకుండాపోయాయి. కర్పూరజలాన్ని చల్లిన కమలదళాలతో నిర్మించిన శయ్యసైతం ఆమెకు నిద్రాసుఖాన్ని ఇవ్వలేకపోయింది. ఈ విధంగా ఇద్దరూ కూడ అన్యోన్య గుణచింతనలోనే ఉండిపోయారు.

విదర్భరాజు దమయంతి యుక్తవయస్సును గుర్తించి ఆమెకు స్వయంవరం చెయ్యాలని నిర్ణయించాడు. మంత్రులతో కూడ విచారించి రాజులందరికీ సూచనలు చేసేటందుకు బ్రాహ్మణులను నలుదెసలకూ దూతలుగా పంపించాడు. దమయంతి స్వయంగా ఒక వృద్ధబ్రాహ్మణునికి నలుని కూడ స్వయంవరానికి రావలసిందిగా ఆహ్వానించమని సూచనలిచ్చింది. భీమసేనునియొక్క అనుమతిని పొంది నలుడు స్వయంవరానికి వెళ్ళటానికి ఉద్యుక్తుడయాడు. అనేక పర్వతప్రాంతాలనీ, నదులనీ, అడవులనీ దాటి నలుడు విదర్భరాజ్యం చేరుకున్నాడు. వింధ్యపర్వతాల రమణీయతను దర్శించిన నలుడు నర్మదానదీ మనోరమతటిలో విశ్రాంతి తీసుకున్నాడు.

సేనల విశ్రాంతిస్థలం ఎక్కడుందో అక్కడికి కొంచెం దూరంలో శ్రుతశీలుడు ఆకాశంలో అవతరించిన పురుషులను చూసాడు. ఇంద్రాది లోకపాలకులు వచ్చారన్న సమాచారాన్ని అతడు నలునికి తెలిపాడు. అప్పుడు తూర్పుదిశనుండి రాజేంద్రుని అగమనం జరిగింది. విదర్భరాజు పుత్రికయైన దమయంతి స్వయంవరానికి వెడుతున్నారని ఇంద్రుని ఆదేశాలతో కుబేరుడు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

నలునికి తెలియజేసాడు. ఇంద్రుడు నలునితో "నీవు కార్యసాధనాచతురుడవు కదా! అందుచేత నీవు మా దూతగా అక్కడికి వెళ్ళు. నీవు అంతఃపురంలో ఏకాంతంగాఉన్న విదర్భరాజు పుత్రిక సమీపానికి చేరగల్గుతావు. ఆ సందర్భంలో నిన్ను ఎవరూ చూడలేరు" అని చెప్పి ఇంద్రుడు నలుని తమ దూతగా వెళ్ళమని ఆదేశించాడు. ఇంద్రుడు చెప్పినది విని నలుడు ధర్మసంకటంలో చిక్కుకున్నాడు. ఒకవైపు వ్యాఘ్రము మరొకవైపు కందకము, ఒకవైపు దావానలము మరొకవైపు బందిపోట్లు, ఒకవైపు సర్పము మరొకవైపు కూపము అన్నట్లుగా అనిపించి ఆతడి మనస్సు వేగంగా కొట్టుకోవటం ప్రారంభించింది. భయగ్రస్తుడైన నలుడు దేవతల దూతగా వెళ్ళటానికి తన సంసిద్ధతను తెలిపాడు. తరువాత దేవతలు అక్కడికి ప్రయాణం సాగించారు.

దేవతలు వెళ్ళిపోయిన తరువాత ఇంద్ర, నలుల సంభాషణను ఉద్దేశించి శృతశీలుడు నలునితో "ప్రస్తుతం నీ తనువూ మనస్సు చింతా దావానలంలో జ్వలింపబడుతున్నాయని నేనెరుగుదును. కానీ నీవు నిశ్చింతగా ఉండు. దమయంతి దేవతలను వరించదు. ఆమె ఎల్లవేళలా నీ యందే అనురక్తిని కల్గి ఉంది. నీవు నీ స్వప్రయత్నం నుండి విరమించవద్దు.

అంతమాత్రం సాంత్వనను పొందిన రాజు మనశ్శాంతితో ఏకాంతవిహారానికి వెళ్ళిపోయాడు. విహారం చేస్తూ రాజు సరోవరంలో స్నానం చేస్తున్న కిరాతకామినిని చూసాడు. అతడు ఆమె క్రీడాకౌతుకాన్ని ఆనందంగా చూస్తూ ఉండిపోయాడు. కాని శృతశీలుడు నలుని మనస్థితిని తెలుసుకుని అతడి ధ్యానాన్ని మరొకవైపుకు మళ్ళించాడు. తరువాత ఆ స్థానంనుంచి నర్మదాతీరానికి రాజుని తీసుకువెళ్ళాడు. అక్కడ చాలాసేపు ఆలోచించి సంధ్యవేళదాటాక రాజు తన శిబిరానికి తిరిగివచ్చాడు. అంతగా సంతాపగ్రస్తుడైన రాజు సంధ్యావందనాది నిత్యకార్యాలను మరిచాడు. కాని కిన్నరజంట మధురగానం విని రాజు ఆహ్నికసంధ్యలో నిమగ్నమయ్యాడు. సంధ్యావందనానంతరం శివుని చరణయుగళానికి మధురమైన పంచస్వరాల వీణానాదాన్ని వినిపించి రాత్రికి అక్కడే ఉండిపోయాడు. సాయంసంధ్యా కర్మలచివరిలో హరచరణసరోజ యుగళాన్ని సేవించాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

షష్ఠోచ్ఛ్వాసం

ప్రాతఃకాలాన్నే వైతాళికులు రాజుని జాగృతం చెయ్యటానికి స్తుతిపాఠం గానం చేసారు. మేల్కొన్న రాజు భువనభాస్కరునికి ప్రణమిల్లి నిత్యకార్యాల్లో నిమగ్నమైపోయాడు. నిత్యకార్యాల సమాప్త్యనంతరం నారాయణుని స్తుతిచేసి తన సైనికులతో కలిసి పయనమయ్యాడు. నర్మదానదిని దాటి అతడు వింధ్యాటవీ ప్రాంతాన్ని చేరాడు. రాజు ఈ స్థలంలోనే విశ్రమిస్తూ పథికుని చూసాడు. పథికుడు రాజును చూస్తూనే రాజును మనోహరశబ్దాలతో ఆశీర్వచనం చేసాడు. ఎదురుగా ప్రవహిస్తున్న నదిని గురించి రాజు పథికుని అడిగాడు. పుష్కరాక్షుడు అనే ఆ పథికుడు యమునానదిని వర్ణిస్తూ "ఈ నదీజలాలను పానం చేసిన జనులు అమృతం రుచిని మరచిపోతారు" అని చెప్తూ "విశాలాక్షియైన దమయంతి నన్ను మీకు సమాచారాన్ని తెలుపటానికై పంపించింది. ఏ మార్గంలో మీరు అక్కడికి వెళ్తారో ఆ మార్గం వైపు చూస్తూ ఆమె ద్వారం వద్దనే నిలబడి మీకోసం ప్రతీక్షిస్తూంది. ఇక్కణ్ణుంచి కొద్ది దూరంలోనే సర్జ, అర్జున, నిచులవృక్షాలచేత ఆచ్ఛాదితమైన, చంచలచకోర, మయూర, హంసల కోలాహలంతో కూడిన పయోష్ణీనదీ (దీనినే తపతీ నది అనీ, కొందరు పూర్ణానది అనీ వ్యవహరిస్తారు) తీరంలో స్థిరపడిన కిన్నరయుగళం ఉన్న ప్రాంతం ఉంది. ఆ యుగళము దమయంతీ ఆదేశాల ప్రకారమే అక్కడ ఉంది" అని చెప్పి ఆ పథికుడు రాజుకు దమయంతి వ్రాసిన ఒక భూర్జపత్రికను ఇచ్చాడు. ఆ భూర్జపత్రికను చూసిన రాజు హృదయం పులకించిపోయింది. ప్రక్కనేఉన్న అనుచరుడు పథికుని హస్తం నుండి భూర్జపత్రికను తీసుకుని రాజు చేతికి అందించాడు. రాజు ఆ భూర్జపత్రికను తెరిచి చదవనారంభించాడు.

"ఓ నిషధరాజా! మీరు జలమైఉండి కూడ (నల అంటే జలమనే అర్థం ఉంది) నా యెడల అనలమే అయ్యారు. అబలలచిత్తాన్ని ఇంత బలంగా క్షోభపెట్టటం మీవంటి మహాపురుషులకు అయోగ్యమైనది. భాగ్యం కూడ దుర్బలులను సంతాపానికే గురిచేస్తుంది. ఈ కుండినవగరభూమి ఎప్పుడు మీ చరణకమలాలచేత అలంకరింపబడుతుందో తెలియదు" అన్న దమయంతీ ప్రణయపత్రపు సుధాధారలతో నలుని మనస్సు ఆనందభరితమయ్యింది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అతడు నవ్వుతూ "ఓ పుష్కరాక్షా! ఈ రాజపుత్రి అన్నివిధాలా ప్రశంసనీయమైనదే" అని ఉత్కంఠమనస్కుడైన రాజు పుష్కరాక్షుని దమయంతివిషయమై అనేక ప్రశ్నలనడిగాడు. పుష్కరాక్షుని సమాధానాలు రాజుమదిలో మరింత ఉత్కంఠనే రేపాయి. తరువాత రాజు తన సైన్యంతో కూడి ముందుకు సాగాడు. మార్గంలో పర్వతసానువుల మధ్యనున్న ఒక కిన్నరీ తన ప్రియతముని కోసం గీతం గానం చేస్తూంది. రాజు ఆమెను చూసాడు. పుష్కరాక్షుడు ముందుకు సాగి ఆ కిన్నరితో "ఓ సుందరక! చూడలేకపోతున్నావా! నలమహారాజు నీ కళ్ళముందున్నాడు" అన్నాడు. ఆ యుగళపు నామధేయాలు సుందరక, వాగురికాలని తెలిసింది. ఆ యుగళానికి రాజు నమస్కరించాడు. సుందరకుడు పేరువ్రాసియున్న ఉంగరాన్నీ, అందమైన ఎర్రని వస్త్రా న్నీ తీసి రాజుకు ఇచ్చాడు. రాజు స్నేహపూర్వకంగా వాటిని స్వీకరించి "ఓ సుందరక! నేను దేవీనామముద్రితమైన ఆచ్ఛాదాన్నే! ఈ ముద్రిక, వస్త్రయుగళం పునరుక్తి మాత్రమే! దమయంతీసందేశమే నాకు ఆభరణం" అని పలికాడు. తరువాత వారి మధ్య అంతా దమయంతి విషయమే చాలాసేపు చర్చ జరిగింది. అక్కడే ఆ రాత్రి బసచేసి ప్రాతః కాలాన్నే నిత్యవిధులు ముగించి రాజు ముందుకు కదిలాడు.

వింధ్యాటవిలో ముందుకు సాగుతున్న రాజు మనోహరమైన దృశ్యాలని చూసి వ్యథాభరిత హృదయంతో కుండిననగరమింకెంతదూరమని పుష్కరాక్షుని ప్రశ్నించాడు. వ్యగ్రుడైన రాజును సాంత్వనపరచేటందుకు అతడు "దేవా! మనం వచ్చేసాము. ఇది వరదాతీరమందలి మహారాష్ట్రదేశము. ఇక్కడే దక్షిణంగా సరస్వతీ విదర్భానది ఉద్భవిస్తుంది. కామదేవుని ఉద్యానాలవంటి ఉద్యానాలతో, పరిపక్వమైన పంటభూములతో కమలవనాలతో సుశోభితమైన ఇదే కుండిననగరం. మత్తకలహంసలతో కూడియున్న వరదా-విదర్భా నదులు రెండూ సంగమించేచోట రాజు స్వసైన్యంతో కూడి విశ్రమించాడు. ఆతడి విస్తృతసైనికబలాల పాదధూళులే కుండిన నగరవాసులకు నలమహారాజు ఆగమనాన్ని సూచించాయి.

సైనికబలాలు, సేవకజనులను శిబిరాల్లో స్థిరపరచిన తరువాత కుండిననగర సమీపమునందలి ఒక రక్షకభటుడు ఉచ్చస్వరంతో "నిషధ

 In Public domain. Digitization Muthulakshmi Research Academy
సమ్రాట్ ఏతెంచారు. అందరూ చందనజలాలతో రాజమార్గాన్ని శుద్ధి చేయండి. అందరూ భూషణాలంకృతులై మంగళగానాలతో నలమహారాజు దర్శనం చేసుకుని కృతార్థులు కండు" అని నిషధరాజు ఆగమనాన్ని ఘోషించాడు.

సప్తమోచ్ఛ్వాసం

నలరాజు నగరప్రవేశం చేస్తూనే పౌరులందరూ సౌహార్దపూరితంగా స్వాగతం పలికారు. నిషధరాజు నగరప్రవేశసమాచారాన్ని తెలుసుకున్న భీమసేనుడు నిషధరాజును ఇక్కడకు కొనిరమ్మని ధౌవారికుని ఆదేశించాడు. రాజభవనానికి నలుడు వస్తున్న మార్గంలో నలునికి ఆహ్వానం పలకటానికి విదర్భరాజు ఎదురేగాడు. మార్గమునందే విదర్భరాజు నలుని చూసి సంతోషంతో ఆలింగనం చేసుకున్నాడు. కుశలప్రశ్నల తరువాత విదర్భరాజు నలునితో మీ రాక మా పుణ్యఫలమని పలికాడు. ఉచితరీతిని అతిథిమర్యాదలు గావించాక విదర్భరాజు తన రాజప్రాసాదానికి మరలాడు. ఆ తరువాత దమయంతిచే పంపబడిన స్త్రీ నలునికి పురస్కారాలు సమర్పించి స్వాగతం ప్రకటించింది. పుష్కరాక్షునికీ, కిన్నరయుగళానికీ నలుడు పురస్కారాలు ఇచ్చి దమయంతి వద్దకు పంపాడు. వారితోబాటు నలుడు దమయంతికి కూడ కానుకలనివ్వటానికి పర్వతకుడనే సేవకుని కూడ పంపించాడు.

ప్రతిహారి అనుమతిని పొంది పర్వతకుడు అతిథిగృహంలో ప్రవేశించాడు. అతడు ఆ ప్రాసాదాన్ని ప్రశంసించాడు. తరువాత దమయంతిని వర్ణిస్తూ మహరాజా! మీ బలాల నిర్మాణంలో బ్రహ్మ తన సమస్తకౌశలాన్నీ ఉపయోగించినట్లుంది. నేను మీ దూతగా నియోగించబడ్డానని తెలుసుకున్న దమయంతి నన్ను సత్కరించింది. మీరు ఆమెకు పంపిన కానుకలను నేను ఆమెకు సమర్పించాను. వార్తాలాపసమయంలో పుష్కరాక్షుడు దమయంతితో "దేవీ! నలమహారాజు మీ పట్ల ఇప్పటికీ ఎంతో స్నేహభావంతో ఉన్నారు. అయినప్పటికీ ఆయన ఇంద్రదేవుని దూతగా ఇక్కడికి వచ్చారు. మీరు ఇంద్రాది లోకపాలకుల్లో ఎవరో ఒకరిని వివాహం చేసుకొమ్మని చెప్పటానికే ఇక్కడకు వచ్చారు" అని పలికాడు. నేను కూడ పుష్కరాక్షుడు చెప్పినదాన్ని సమర్థించాను. దానితో రాజకుమారి ఎంతో వ్యథ చెందింది. చింతామగ్న

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అయిన ఆమే నిశ్చేష్ట అయింది. ఆమె తన చంచలనేత్రాలతో అతికష్టంపై నేను ఇక్కడికి రావటానికి అనుమతించింది.

అలా పర్వతకుడు రాజుతో సంభాషిస్తుండగా అవసరపాఠకుడు సంధ్యాసమయమైనదని వెల్లడించాడు. దమయంతి స్థితిని తెలుసుకుని విహ్వలమనస్కుడైన రాజు సంధ్యకర్మలు నిర్వహించటానికి నదీసంగమప్రదేశానికి కాలినడకతోనే వెళ్ళాడు. సంధ్యాదులను పూర్తిచేసుకుని లోతైన ఆలోచనలో మునిగిఉన్న రాజు యోచించాడు. మీరటానికి వీలులేని మాటలతో కూడిన ఇంద్రాది లోకపాలకుల ఆదేశాలను నేను ఉల్లంఘించలేను. ఇలా ఆలోచిస్తూ అతడు దమయంతీప్రాసాద సమీపానికి చేరుకున్నాడు. అప్పుడు ఇంద్రుని వరదానము వలన నలుడు అదృశ్యునిగా కన్యాంతఃపురం లోనికి ప్రవేశించాడు. దమయంతి సఖుల గానం విని ఆ ధ్వనిదిశగా రాజు ముందుకు సాగాడు. అతడు దమయంతీప్రాసాదం చేరుకోగానే తిరిగి దృశ్యమానమయ్యాడు. కన్యాంతః పురంలో నలుడు ఉండటం చూచి దమయంతి, ఆమె సఖులు కూడ ఒక క్షణంపాటు రాజును చూడగానే తమను తామే మరచిపోయారు. నలుని చూచి దమయంతి "పార్వతిని ఆరాధించిన ఏ రమణియైనా ధన్యురాలే. స్వహస్తాలను కంఠాభరణంగా చేసి ఈ యువకుని ఆలింగనం చేయిస్తుంది" అని తలపోసింది. "ఓ బ్రహ్మదేవుడా! ఇటువంటి పురుషుని సృష్టించటంతో నీ పరిశ్రమ సఫలమైంది. ఓ పృథివీమాతా! ఇటువంటి పురుషుడు నీ పతి అయినందుకు నీవు కూడా ధన్యురాలవే! దమయంతి ముఖం చూచి నలుడు కిన్నరులతో "ఓ విహంగవాగురికా! అతిథి అభ్యాగతులకు స్వాగతం పలికే శిష్టాచారం పాటించలేదు" అన్నాడు. అప్పుడు ఆమె "లజ్జాముఖియైన మా స్వామిని మీ చరణయుగళానికి తన నయనకమలాలను సమర్పించి కంపిస్తున్నతన హస్తకంకణాల ధ్వనులతో మీకు స్వాగతం పల్కింది. ఏ ద్వారంలో స్తనయుగళరూపంలో మంగళకలశాలున్నాయో అటువంటి తన హృదయరూపమందిరంలో ఆమె మిమ్ములను ప్రవేశపెట్టింది. ఆమెచేత ఇవ్వబడిన ఈ తల్పంపై మీరు ఆసీనులుకండి" అని చెప్పింది. ఆ పానుపుపై అప్పుడు నలదమయంతులు అశీనులయ్యారు. ఇతరులద్వారా ఒకరి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

విషయాలొకరు వింటున్న మీరు ఈ రోజు పరస్పర దర్శనానందాన్ని పొందారు. ఉత్సుకత కారణంగా స్తబ్ధుగాను, లజ్జతోను ఉన్న నలదమయంతులు సంకోచంతో ఒకరినొకరు చూడగా వారిర్వురి హృదయాల్లో సకలభావాలు ప్రకటితమయ్యాయి. అప్పుడు నలుడు ఇంద్రాది దేవతల ఆదేశాల విషయం దమయంతికి తెలిపాడు.

దమయంతి చిరునవ్వుతో ప్రియంబిక అనే తన సఖితో చర్చలో మగ్నమయింది. అప్పుడు నలుడు దమయంతితో "ఓ మదిరాక్షి! నీవు ఇంతవరకు ఎప్పుడూ స్వర్గసుఖాలకే రాణివి. నరకలోక సుఖాలకు రాణివికావు" అని పదేపదే ఆమెకు విషయాన్ని బోధించి తల్పం నుండి దిగి వెళ్ళిపోవటానికి ఉద్యుక్తుడయాడు. రెండుమూడడుగులు వేసిన నలుడు దమయంతితో ఎక్కువ బాధపడవద్దు. సంతోషంగా ఉండమని చెప్పి తన స్వస్థానానికి వెళ్ళిపోయాడు.

స్వనివాసస్థానం చేరుకున్న రాజు పుష్పసదృశమైన కోమలమైన శయ్యపై చేరి లోతైన ఆలోచనలో పడిపోయాడు. ఆ మృగనయనను కలిసిన సందర్భంలో పొందిన రోమాంచితస్థితిని, శీఘ్రంగా వికాసాన్ని, ఉత్కంఠతోడి ప్రేరేపణని, శృంగారంతోడి ఆలస్యాన్ని, భయంతో నిండిన చంచలనేత్రాలను, సిగ్గుతో కందిన కపోలాలను, స్వేదజలంతో తడిసిన ముఖాన్ని నేను తిరిగి ఎప్పుడు చూడగలనో ఆ మృగనయన దృక్కులనుండి తప్పించుకోలేక పోతున్నాను. ఈ రాత్రిమొత్తం కదిలేలా లేదు. నిద్రకూడ రావటం లేదు. కాముడు కూడా పీడించేస్తున్నాడు. వినాశకమైన వస్తువులు పదేపదే నా సమ్ముఖానికి వస్తున్నాయి. ఈ విధంగా దమయంతిని గురించిన ఆలోచనలతో, ధర్మాధర్మాల వితర్కంతో చాలాసేపు అశ్రువులు నిండిన కనులతో నలుడు జడునిలా ఉండిపోయాడు. తరువాత భగవాన్ శివుని చరణయుగళాన్ని ధ్యానిస్తూ రాజు నిమీలితనేత్రుడై రాత్రిని గడిపాడు.

బుధజనవిధేయః

జె జి ప్రసాదరావః

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రథమోచ్ఛ్వాసము

ప్రథమోచ్ఛ్వాసమునందలి విషయము:

1. పూర్వకవివర్ణనము
2. కవివంశవర్ణనము
3. ఆర్యావర్తము నిషధదేశము

. నిషధరాజు నలుని గురించి

. నలునిమంత్రి శ్రుతశీలుని గురించి

6. వర్షఋతువర్ణనము

. క్రీడావనవినాశనం చేస్తున్న సూకరమథనానికై నలుడు వనానికి వేటకు వెళ్ళటం గురించి

. సూకరాన్ని వేటాడటం గురించి

. వనంలో నలునికి పథికుడు తారసపడి ప్రసంగసందర్భంగా దమయంతిని వర్ణించటం

నలచంపూ — దమయంతీకథా

1. जयति गिरिसुतायाः कामसन्तापवाहिन्युरसि रसनिषेकश्चान्दनश्चन्द्रमौलिः।
तदनु च विजयन्ते कीर्तिभाजां कवीनामसकृदमृतबिन्दुस्यन्दिनो वाग्विलासाः ॥

पदविभागः जयति, गिरिसुतायाः, कामसंतापवाहिनि, उरसि, रसनिषेकः, चन्दनः, चन्द्रमौलिः, तत्, अनु, च, विजयन्ते, कीर्तिभाजां, कवीनाम्, असकृत्, अमृतबिन्दुस्यन्दिनः, वाग्विलासाः.

कामसंतापवाहिनि	కామాగ్నితో పరితప్తమైన
गिरिसुतायाः	పార్వతీదేవియొక్క
उरसि	వక్షస్థలంపై
चान्दनः रसनिषेक	చందనరసపుజల్లువంటి (చల్లనైన)
चन्द्रमौलिः	శివుడు
जयति	సదా విజయుడు.
तदनु च	ఆ తరువాత

In Public domain. Digitization Muthulakshmi Research Academy

असकृत्	ఎల్లప్పుడూ
अमृतबिन्दुस्यन्दिनः	అమృతబిందువులను చిలకరించే
कीर्तिभाजाम्	కీర్తిగడించిన
कवीनाम्	కవుల యొక్క
वाग्विलासाः	వాగ్విలాసములు
विजयन्ते	విజయమందుతాయి.

భావం—కామాగ్నితో పరితప్తమైన పార్వతీదేవియొక్క వక్షస్థలంపై చందనరసపుజల్లువంటి చల్లని శివుడు సదా విజయుడు. ఆ శివకృపాప్రసాదం పొంది ఎల్లప్పుడూ అమృతబిందువులను చిలకరించే కీర్తిగడించిన కవులయొక్క వాగ్విలాసములు విజయమందుతాయి

వ్యాఖ్య - కావ్యరచనను ఇష్టదేవతకు ప్రణతిపూర్వకంగా సమారంభించటం, పూర్వాచార్యులకు ప్రణామాలర్పించటమనే సంప్రదాయాన్ననుసరించి త్రివిక్రమభట్టుకవి తాను ప్రతిపాదించబోయే సర్వరస భరితమైన కథకు ఉపక్రమిస్తూ తొలుత పరమేశ్వరుడైన శంకరునికి జయతిత్యాది వచనాలతో ప్రణామాలు చెప్పాడు.

పార్వతీమాతాపరంగా కామసంతాపవాహినియైన మన్మథపీడను దాల్చిన గిరిరాజపుత్రి వక్షస్థలంపై మదనతాపాన్ని ఉపశమింపజేసే సుధాధారలను కురిపించే చంద్రమౌళీశ్వరుని సదా సర్వోత్కృష్టునిగా ఉండాలని స్తుతించాడు. "सर्वोत्कृष्टश्च सर्वेषां नमस्यः स्यात्" इति नमस्कारः प्रतीयते. రసమంటే శృంగారాది నవరసాలు కూడ. వీటిని వ్యక్తీకరించేటందుకే ప్రభవించినవారు కవులు. దీనిననుసరించి భగవంతుని తరువాత నిరంతరరసావిష్కరణనుగావించే వాల్మీకి, వ్యాస, కాళిదాసాది వాగ్విలాసులకు నమస్కారాలర్పించాడు.

ఇక్కడే కవి తాను వహించబోయే ప్రబంధార్థాన్ని కూడా సూచించాడు. "गिरिर्भीमनृपे सूर्ये स्वभावे पर्वते जले" इत्युक्तेः. ఆ ఉక్తి ప్రకారం భీమనృపతి గిరి. ఆతడి పుత్రిక దమయంతి. చంద్రమౌళి అంటే చంద్రవంశపు శిఖపై పించము అంటే నలుడు. ఈ విధంగా గిరి అంటే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

భీమరాజు అనీ, గిరిపుత్రి అంటే భీముని పుత్రిక దమయంతి అనీ, చంద్రమౌళీశ్వరుడంటే చంద్రవంశపుశిఖపై మకుటాయమానంగా ప్రకాశించే నలుడనీ అన్వయించి దుర్భరమన్మథవికారసంతప్తమైన దమయంతి వక్షస్థలంపై నలుడు చందనరసాన్ని చిలకరించేవాడౌతాడు అని అన్వయం చేసి తన కథావస్తువును కూడ కవి ఈ ప్రథమ శ్లోకంలోనే సూచనప్రాయంగా తెలియజేసాడు. మాలినీ వృత్తమ్. ననమయయయుతేయం మాలినీ భోగిలోకైః అని దాని లక్షణము

2. जयति मधुसहायः सर्वसंसारवल्लीजननजरठकन्दः कोऽपि कन्दर्पदेवः।
तदनु पुनरपाङ्गोत्सङ्गसंचारितानां जयति तरुणयोषिल्लोचनानां विलासः।।

पदविभागः जयति, मधुसहायः, सर्वसंसारवल्लीजननजरठकन्दः, कः, अपि, कन्दर्पदेवः, तदनु, पुनः, अपाङ्गोत्सङ्गसंचारितानाम्, जयति, तरुणयोषिल्लोचनानाम्, विलासः.

मधुसहायः	వసంతసఖుడు
सर्वसंसारवल्लीजनन	సమస్త సృష్టి వల్లరీ ఉద్భవానికి
जरठ	కఠినమైన
कन्दः	దుంపరూపమూలమైన
कः अपि	అలౌకిక శక్తిసంపన్నుడైన
कन्दर्पदेवः	మన్మథుడు
जयति	విజయమునందుతాడు.
तदनु पुनः	ఆ తరువాత
अपाङ्ग उत्सङ्ग	కంటికొసల ఒడిలో
संचारितानाम्	సంచరించే
तरुणयोषिल्लोचनानाम्	నవయౌవనులైన సుందర నారీమణుల లోచనాలయొక్క
विलासः	కటాక్షవీక్షణాలు
जयति	జయమందుతాయి.

భావం – వసంతర్తుసఖుడు, సమస్త సృష్టివల్లరీ ఉద్భవానికి కఠినదుంపరూప

In Public domain. Digitization Muthulakshmi Research Academy
కారణమైనవాడు, అద్భుత వైభవోపేతుడు అయిన మన్మథుడు సర్వదావిజయుడు. కంటికొసల ఒడిలో సంచరించే నవయౌవ్వన సుందరనారీమణుల లోచనాల కటాక్షవీక్షణాలూ జయమందుతాయి.

వ్యాఖ్య– కఠినమైన దుంప ఆశాజనకమైన లతను ఉత్పన్నం చేసినట్లు వసంతఋతు సహాయాన్ని పొందిన అలౌకిక మహిమాన్వితుడు అయిన మన్మథుడు ఈ ప్రపంచాన్ని ఉత్పన్నం చేస్తాడు. అందుకే కవి మన్మథుని సంసారరూప లతను ఉత్పన్నం చేసే కఠినమైన దుంపగా అభివర్ణించాడు. కటాక్షం నయనవిలాసం. కంటికొసలయందుద్భవించి తల్లిఒడిలో పిల్లలు క్రీడించినట్లు అక్కడే క్రీడిస్తుంది. ఈ విధంగా కాముకజనులనుద్దేశించి విడచిన తరుణీమణుల కటాక్షవీక్షణాలు కూడ ఉత్కృష్టమైనవై జయమందుతాయి. మాలినీ వృత్తమ్.

3. अगाधान्तःपरिस्पन्दं विबुधानन्दमन्दिरम् ।
वन्दे रसान्तरप्रौढं स्रोतः सारस्वतं वहत्।।

पदविभागः अगाधान्तः, परिस्पन्दम्, विबुधानन्दमन्दिरम्, वन्दे, रसान्तरप्रौढम्, स्रोतः, सारस्वतम्, वहत्.

अगाधान्तः	నదీగర్భపు అఖాతపు లోతుల్లో / అధ్యయనపు అంతరాళాల్లో
परिस्पन्दम्	తీవ్ర పరిస్పందనలు
विबुधानन्दमन्दिरम्	పండితులకు, దేవతలకు ఆనందకారకాలు
रसान्तरप्रौढम्	ఇది శృంగారాది రసాల ప్రయోగంతో మరింత గంభీరం.
वहत्	ప్రవహిస్తూన్న
सारस्वतम् स्रोतः	సరస్వతీ నదికి / సారస్వతానికి
वन्दे	వందనము

భావం – అంతరాళాల్లో ఎంతో పరిస్పందనలను కల్గి, శృంగారాది రస ప్రయోగంతో మరింత గంభీరతను పెంపొందించుకుంటూ దేవతలకు, పండితులకు ఎంతో ఆనందాన్ని కల్గిస్తూన్న సారస్వతానికి

(అధ్యయనవాహినికి), ప్రవహిస్తున్న సరస్వతీనదికి వందనం చేస్తున్నాను.

వ్యాఖ్య- శ్లోకంలో కవి నదీపరంగా సరస్వతీ నదినీ, వాక్పక్షంగా సరస్వతీమాతని స్తుతిచేసాడు.

సరస్వతీనదీపక్షాన సారస్వతం అంటే సరస్వతీ నది. స్రోత అంటే ప్రవాహము. రస అంటే జలం. అఖాదాంతము అంటే భూమి అంతరాళాల్లో సరస్వతీనది తీవ్ర పరిస్పందనలతో ప్రవహిస్తూ ఉంటుంది.

సరస్వతీదేవతాపరంగా సారస్వతం అంటే వాక్కు. స్రోత అంటే ప్రవాహం. అంటే వాగ్వాహిని. అఖాదాంతము అంటే అధ్యయనవాహిని అంతరాళాల్లోని పరిస్పందనలకు అంటే భారతీవిలాసంతో విబుధులు అంటే పండితులు, దేవతలు కూడ ప్రమోదాన్ని పొందుతారు. ఇక్కడ రస అంటే నవరసాలు అని అన్వయం. శృంగారాది నవరసాల విశేషప్రయోగంతో ఈ ప్రమోదం మరింత గంభీరతను సంతరించుకుంటుంది.

స్వయంగా సాహితీ సృష్టికర్త అయిన కవి అత్యంత ప్రభావవంతమైన వాఙ్మయానికి, సరస్వతీ నదీప్రవాహానికి వందనం సమర్పించాడు. కవి ఈ శ్లోకంలో శ్లిష్టశబ్దాలనాశ్రయించి శబ్దశక్తిమూలకధ్వనిని ప్రయోగించి వాక్ప్రవాహానికి ప్రయోగించిన విశేషణాలన్నిటినీ సరస్వతీ నదికి అన్వయం చేసాడు. అనుష్టుప్ ఛందస్సు. (శ్లోకే షష్ఠం గురు జ్ఞేయం సర్వత్ర లఘు పంచమమ్. ద్విచతుష్పాదయోర్హ్రస్వం సప్తమం దీర్ఘమన్యయోః)అని అనుష్టుప్ సామాన్యలక్షణము.

4. प्रसन्नाः कान्तिहारिण्यो नानाश्लेषविचक्षणाः ।

भवन्ति कस्यचित्पुण्यैर्मुखे वाचो गृहे स्त्रियः।।

पदविभागः प्रसन्नाः, कान्तिहारिण्यः, नानाश्लेषविचक्षणाः, भवन्ति, कस्याचित्, पुण्यैः, मुखे, वाचः, गृहे, स्त्रियः.

कस्यचित् కొందరి విషయంలో

पुण्यैः వారి పుణ్యఫలంగా

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

मुखे वाचः నోటియందు వాచకము

गृहे स्त्रियः ఇంటియందు స్త్రీలు

प्रसन्नाः ప్రసాదగుణంతో (శబ్దగుణం - వాచకపక్షం) / ప్రసన్నులుగా (స్త్రీపక్షం)

कान्तिहारिण्यः ప్రకాశమానత (అర్థగుణం-వాచకపక్షం) / సౌందర్యం (స్త్రీపక్షం) వల్ల ఆకర్షణీయంగానూ

नानाश्लेषविचक्षणाः అనేకవిధాల శ్లేష విచక్షణతో (వాచకపక్షం) / అనేకవిధాల ఆలింగనాల విచక్షణతోనూ (స్త్రీపక్షం)

भवन्ति ఉంటారు

భావం — కొందరికి వారి పుణ్యఫలంగా నోటియందు వాచ్యవాచక ప్రయోగం, గృహంలో ఇల్లాలు ప్రసన్నంగానూ (ప్రసన్నమంటే వాచకపక్షంలో ప్రసాదగుణం స్త్రీ పక్షంలో సంతోషం), కాంతివల్ల (అంటే వాచకపక్షంలో అర్థగుణం / స్త్రీపక్షంలో లావణ్యం) ఆకర్షణీయంగానూ. నానాశ్లేష (వాచకపక్షంలో నానా+శ్లేష అనీ = నానార్థములతోనూ/ స్త్రీపక్షంలో నానా+ఆశ్లేష నానావిధములైన అలింగనాలతోనూ అనీ అన్వయం) విచక్షణతోనూ ఉంటారు.

వ్యాఖ్య — ఈ శ్లోకంలో కవి కొందరు నోటినుండి వెలువడే వాచ్యవాచక ప్రయోగాన్నీ, గృహమందలి ఇల్లాలినీ లక్షించి తన శ్లిష్టశబ్ద ప్రయోగసామర్థ్యంతో వారి పూర్వపుణ్యఫలంగా కీర్తించాడు.

వాచకపక్షంలో — "ప్రసన్నత" అంటే ప్రసాదగుణము. అనేక విధాల ప్రసన్నతను కల్గించటమే ప్రసాదగుణము. ఓజోమిళితమైనది శబ్దగుణప్రసాదం, క్షణమాత్రంలో అవగతమయ్యేవిధంగా గోచరించే వైమల్యమే (స్వచ్ఛత) అర్థగుణప్రసాదం. దీనినే మమ్మటాచార్యుడు కావ్యప్రకాశలో "श्रुतिमात्रेण शब्दानां येनार्थप्रत्ययो भवेत्. साधारणः समग्राणां स प्रसादो गुणः स्मृतः" అని వివరించాడు. "కాంతి" అంటే మనస్సును వశీకరించుకునే శీలము. కాంతికి శబ్దగుణం ఔజ్జ్వల్యం. అర్థగుణం దీప్తరసత్వం. ఈ విధంగా అనేకవిధాలైన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శబ్దగుణ, అర్థగుణ, అర్థాలంకార, శబ్దాలంకార రూపమైన నాల్గు విధాల శ్లేష ఇక్కడ విశేషంగా కనుపిస్తుంది. శబ్దగుణలాలిత్యమే శ్లేష. ఘటనాశ్రితశ్లేషయే అర్థగుణం. శబ్దం ద్వారా వ్యక్తమయేది శబ్దలంకారశ్లేష, అర్థం ద్వారా వ్యక్తమయేది అర్థాలంకారశ్లేష.

తరుణీపక్షంలో - సంతోషయుక్తమైయుండటమే ప్రసన్నత. కాంతల అద్భుతసౌందర్యగుణవిశేషమే వారి మనోజ్ఞత అంటే కాంతి. నానావిధ ఆశ్లేషముల అంటే स्पृष्टक, विद्धक, पीडितक, लतावेष्टिक, वृक्षाधिरूढक, उद्घृष्ट, तिलतण्डुलक, क्षीरमलक, ऊरूपगहन, जघनोपघन, स्तनालिङ्गन, ललाटिका అనే 12 విధాల ఆలింగనాల విచక్షణాదక్షులు తరుణీమణులు అని అన్వయం.

ఈ శ్లోకంలో కవి ఏ వ్యక్తియైనా ఉక్తపద, అర్థ ప్రయోగం చెయ్యటమనేది అతడి పూర్వపుణ్యఫలితంగా చెప్పి సాహిత్యం పట్ల తనకుగల భక్తిని చాటుకున్నాడు. అంతేకాక శబ్దబ్రహ్మయైన శబ్దాన్ని ఇల్లాలితో పోల్చి తరుణులపట్ల తనకుగల గౌరవభావాన్ని కూడా ప్రదర్శించాడు. ఇక్కడ యుక్తశబ్ద ప్రయోగాన్నీ, ఉత్తమ ఇల్లాలినీ పోల్చటానికి వలసిన ఉపమాలంకార సామాన్యధర్మాన్ని శ్లిష్ట శబ్ద ప్రయోగం ద్వారా సాధించాడు.అనుష్టుప్ ఛందస్సు.

5. किं कवेस्तेन काव्येन किं काण्डेन धनुष्मतः।
परस्य हृदये लग्नं न घूर्णयति यच्छिरः।।

पदविभागः किम्, कवेः, तेन, काव्येन, किम्, काण्डेन, धनुष्मतः, परस्य, हृदये, लग्नम्, न, घूर्णयति, यत्, शिरः.

परस्य हृदये, लग्नम्,	ఇతరుల హృదయంలో నాటబడి
यत् शिरः	ఏ శిరస్సునైతే
न घूर्णयति	కంపించేలా / ఊగేలా చేయదో
तेन कवेः काव्येन किम्	ఆ విధమైన కవియొక్క కావ్యంతో ఏమి ప్రయోజనం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

धनुष्मतः काण्डेन किम्	అట్టి విలుకాని బాణము వలన ఏమి ప్రయోజనం

భావం – ఇతరుల హృదయంలో నాటబడి ఆ శిరస్సును కంపింపజేయలేని విలుకాని బాణం వలన ఏమి ప్రయోజనం పాఠకుని హృదయంలో ప్రవేశించి ఆతడి శిరస్సును ప్రశంసాపూర్వకంగా ఊపింపజేయలేని ఆ కవి కావ్యంతో ఏమి ప్రయోజనం

వ్యాఖ్య – ఈ శ్లోకంలో కవి కావ్యం బాణంలా పాఠకుని హృదయంలోనికి చొచ్చుకొనిపోయి రససోఫ్రరకతను కల్గించాలన్న తన అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు. అలా చేయలేని కవిత్వం అప్రయోజనమని స్పష్టం చేస్తూ సాంప్రదాయిక కుకవినిందకు ఉపక్రమిస్తున్నాడు. ఈ శ్లోకంలో కావ్యాన్ని బాణంతో పోల్చటంద్వారా ఉపమాలంకారాన్ని కవి ప్రయోగించాడు. అనుష్టుప్ ఛందస్సు.

6. **अप्रगल्भाः पदन्यासे जननीरागहेतवः।**
सन्त्येके बहुलालापः कवयो बालका इव।।

पदविभागः अप्रगल्भाः, पदन्यासे, जननीरागहेतवः, सन्ति, एके, बहुल, आलापः, कवयः, बालका, इव.

एके कवयः	కొందరు కవులు
बालका इव	బాలకులవలె
पदन्यासे	(బాలకపక్షంలో) అడుగులు వెయ్యటంలో / (కవిపక్షంలో) పదప్రయోగంలో
अप्रगल्भाः	అసమర్థులై
बहुलालापः	బహుళపదాలాపం ద్వారా
जननीरागहेतवः	(బాలకపక్షంలో जननी रागहेतवः) తల్లి ఆగ్రహానికి కారకులుగా
	(కవిపక్షంలో जन नीराग हेतवः) జనుల అభిరుచిని కోల్పోయేటందుకు కారకులుగా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सन्ति అవుతారు.

భావం – కొందరు కవులు, అడుగులు వెయ్యటంలో అసమర్థులై అతిగా వాచాలురుగా ఉండే బాలలు తల్లి ఆగ్రహానికి కారణమైనట్లు, తమ పదప్రయోగ అసమర్థత, బహుపదప్రయోగాల కారణంగా పాఠకులు సాహిత్యమునందు తమ అభిరుచిని కోల్పోయేటందుకు కారణమౌతారు.

వ్యాఖ్య – ఈ శ్లోకంలో కవి కుకవినిందను ఆచరిస్తున్నాడు. శ్లిష్టశబ్దప్రయోగం ద్వారా ఉపమాలంకారాన్ని ఆశ్రయించి కుకవులను బాలకులతో పోలుస్తూ నిందచేస్తున్నాడు.

కుకవిపక్షంగా కొందరు కవులు (బాలకులవలె) సుప్తిఙంతపదన్యాసంపై పట్టులేని తమ అసమర్థతవల్ల, అనైపుణ్యతవల్ల, అవసరంలేని బహుపద ప్రయోగంవల్ల జనుల, పండితుల అభిరుచి కోల్పోవటానికి, రసాభావానికి కారకులవుతున్నారు. అంతేకాక కావ్యాన్ని విన్న రశికులు ఏ మాత్రం చమత్కారాన్ని పొందలేరు.

బాలకపక్షంగా సరిగా అడుగులు వేయలేని బాలకులు అతిగా మాట్లాడటం ద్వారా తమ తల్లుల ఆగ్రహానికి కారకులవుతున్నారు. అనుష్టుప్ ఛందస్సు

7. अक्षमालापवृत्तिज्ञा कुशासनपरिग्रहा ।
ब्राह्मीव दौर्जनी संसद्वन्दनीया समेखला ।।

पदविभागः अक्षमालापवृत्तिज्ञा, कुशासनपरिग्रहा, ब्राह्मी, इव, दौर्जनी, संसद्, वन्दनीया, समेखला.

अक्षमालापवृत्तिज्ञा — अक्षम आलाप वृत्तिज्ञा = అసహనంతో ప్రసంగించే ప్రవృత్తిగలవారు

अक्षमाला पवृत्तिज्ञा = ధ్యానసమయంలో అక్షమాలను త్రిప్పేవారు

कुशासनपरिग्रहा — कु शासन परिग्रहा = దోషయుత శిక్షణను పొందినవారు

कुशासन परिग्रहा = దర్భాసనమును గ్రహించేవారు

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

समेखला — समे खला = ఋజువర్తనులపట్ల దుష్టంగా ప్రవర్తించేవారు

स मेखला = మేఖల (వడ్డాణం) ధారులు

दौर्जनी संसद् — దుర్జనసమూహము

ब्राह्मी इव — సరస్వతీదేవివలె / బ్రాహ్మణసమూహమువలె

वन्दनीया — నమస్కరించి దూరంగా ఉంచదగ్గది

నమస్కారముతో గౌరవించదగ్గవారు

భావం - అసహనంతో ప్రసంగించే ప్రవృత్తిగలవారు, దోషయుత శిక్షణను పొందినవారు, ఋజువర్తనులపట్ల దుష్టంగా ప్రవర్తించేవారు అయిన దుర్జనసమూహము నమస్కరించి దూరంగా ఉంచదగ్గది. ధ్యానసమయంలో అక్షమాలను త్రిప్పేవారు, దర్భాసనమును స్వీకరించేవారు, మేఖల (వడ్డాణం) ధారులు సరస్వతీదేవివలె / బ్రాహ్మణసమూహమువలె నమస్కారముతో గౌరవించదగ్గవారు.

వ్యాఖ్య – ఈ శ్లోకంలో కవి శిష్టజనగౌరవం, దుష్టజనఖండనం చేసాడు. సభంగశ్లేష ప్రయోగం ద్వారా ఉపమాలంకారప్రయోగం చేసి శిష్టజనులను, దుష్టజనులను లక్షించాడు. అనుష్టుప్ ఛందస్సు.

8. रोहणं सूक्तरत्नानां वृन्दं वन्दे विपश्चिताम् ।
यन्मध्यपतितो नीचः काचोऽप्युच्चैर्मणीयते ।।

पदविभागः रोहणम्, सूक्तरत्नानाम्, वृन्दम्, वन्दे, विपश्चिताम्, यत्, मध्यपतितः, नीचः, काचः, अपि, उच्चैः, मणीयते.

सूक्तरत्नानाम् — సుభాషితాలనే రత్నములయొక్క

रोहणम् — రత్నగిరివంటి జన్మస్థానమైన

विपश्चिताम् वृन्दम् — ప్రతిభావంతుల సమూహమునకు

वन्दे — వందనం సమర్పిస్తున్నాను

यत् मध्य पतितः — ఏ హీనుడైతే వాటిమధ్యలో పడతాడో అతడు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

नीचः काचः अपि — గాజుపూసవంటి హీనుడైనప్పటికీ

उच्चैः — గొప్పగా

मणीयते — రత్నంలా ప్రకాశిస్తాడు.

భావం – రత్నములవంటి సుభాషితాలను ఉత్పత్తిచేసే మణికొండ వంటి ప్రతిభావంతుల (పండితుల) సమూహానికి వందనం. వాటి మధ్యలో పడీన గాజుపూసవంటి హీనుడు కూడా రత్నంలా గొప్పగా ప్రకాశిస్తాడు.

వ్యాఖ్య – సాహితీరత్నాలను ఉత్పత్తిచేసే పండితులకు కవి గౌరవపురస్సరంగా వందనసమర్పణ చేసాడు. అటువంటి రత్నాలవంటి పండితసాంగత్యం హీనులను కూడ ప్రకాశవంతం చేస్తుందని వారిని శ్లాఘించాడు. అనుష్టుప్ ఛందస్సు.

9. अत्रिजातस्य या मूर्तिः शशिनः सज्जनस्य च ।
क्व सा वै रात्रिजातस्य तमसो दुर्जनस्य च।।

पदविभागः अत्रिजातस्य, या, मूर्तिः, शशिनः, सज्जनस्य, च, क्व, सा, (अ), वै, रात्रिजातस्य, तमसः, दुर्जनस्य, च.

अत्रिजातस्य — అత్రిమహామునికి జన్మించిన

शशिनः — శశాంకుని యొక్క

अत्रिजातस्य सज्जनस्य च — न त्रिजातस्य = ముగ్గురికి పుట్టినవాడు కానటువంటి సజ్జనునియొక్క (త్రిజాతుడైన దుర్జనుడు)

या ఏ मूर्तिः — మూర్తి ఎక్కడ?

सा वै रात्रिजातस्य तमसः — రాత్రి జన్మించే ఆ చీకటి,

क्व — ఎక్కడ

वैरा त्रिजातस्य दुर्जनस्य च मूर्तिःक्व — వైరిప్రధానుడు, ముగ్గురికి పుట్టినవాడైన ఆ దుర్జనుని మూర్తి (స్వభావము) ఎక్కడ?

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

భావం – అత్రిమహామునికి జన్మించినశశాంకుడు, ముగ్గురికి పుట్టని సజ్జనుడు ఎక్కడ? నిశ్చయంగా రాత్రి జన్మించే తమస్సు, వైరిప్రధానుడు, త్రిజాతుడైన దుర్జనుడు ఎక్కడ?

వ్యాఖ్య –అత్రిమహామునికి జన్మించిన చంద్రుడు, మైత్ర్యాత్మికుడు, అత్రిజాతుడైన సజ్జనుడు ఎక్కడ? రాత్రి జనించే తమస్సు, వైరిప్రధానుడు, త్రిజాతుడైన దుర్జనుడు ఎక్కడ? అని కవి ఈ శ్లోకంలో సజ్జన-దుర్జనసామ్యాన్ని చూపుతున్నాడు. అంటే సజ్జనుని కాంతితో, దుర్జనుని చీకటితో పోల్చుతూ వారి గుణాల్లో భేదం కూడా అలానే ఊహాతీతమని కవి సూచిస్తున్నాడు. అనుష్టుప్ ఛందస్సు.

10. निश्चितं ससुरः को$पि न कुलीनः समेऽमतिः.।
सर्वथासुरसम्बद्धं काव्यं यो नाभिनन्दति ।।

पदविभागः निश्चिन्तम्, ससुरः, कः, अपि, न, कुलीनः, समे, अमतिः, सर्वथा, सुरसंबद्धम्, काव्यम्, यः, न, अभिनन्दति.

यः	ఎవరైతే
सर्वथा सुरसं बद्धं काव्यम्	సుందర (శృంగారాది) రసాలతో
सर्वथा असुर संबद्धं काव्यम्	కూడియున్నకావ్యాన్ని/
काव्यम् कवि पुत्रः, (कविः	అసురులతో సర్వదా సంబంధం పెట్టుకునే
शुक्राचार्यः) भृगुमुनिः	భృగువును
न अभिनन्दति	అభినందించడో
निश्चितम्	తప్పక
कः अपि ससुरः	అతడు ఒకానొక మద్యపానమత్తుడు
कः अपि स सुरः	అతడు ఒకానొక దేవత
न कुलीनः	అకులీనుడు (సుశిక్షితుడు కానివాడు)
न कु लीनः	భూమితో లీనం కానివాడు
समे अमतिः	సజ్జనులపట్ల గౌరవం లేనివాడు /
स मा ई मतिः	లక్ష్మీదేవి, కామదేవుడైన ప్రద్యుమ్నులతో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కూడియున్న అనగా విష్ణువు యందు ధ్యానం కల్గినవాడై ఉంటాడు.

భావం – శ్లేషనుపయోగించి కవి ఈ శ్లోకంలో మంచి కావ్యాన్ని ఆదరించనివారి గురించీ, అసురకావ్యంతో సంబంధం పెట్టుకోనివారి గురించీ వర్ణించాడు.

కావ్యపక్షం – ఎవరైతే సుందర (శృంగారాది) రసాలతో కూడియున్నకావ్యాన్ని అభినందించడో అతడు తప్పక ఒకానొక మద్యపానమత్తుడు, అకులీనుడు (సుశిక్షితుడు కానివాడు), ఏ విధంగానూ సజ్జనులపట్ల గౌరవం లేనివాడు.

భృగుపక్షం – ఎవరైతే అసురులతో సర్వదా సంబంధం పెట్టుకునే భృగువును అభినందించడో అతడు తప్పక ఏదోఒక దేవత, భూమితో లీనం కానివాడు, లక్ష్మీదేవి, కామదేవుడైన ప్రద్యుమ్నులతో కూడియున్న అనగా విష్ణువు యందు ధ్యానం కల్గినవాడై ఉంటాడు.

వ్యాఖ్య – ఈ శ్లోకంలో కవి మంచికావ్యాన్ని ఆదరించలేనివానిని నిందించాడు. సభంగశ్లేష ప్రయోగంలో తన ప్రావీణ్యాన్ని మరొక్కసారి ప్రస్ఫుటం చేసాడు. అనుష్టుప్ ఛందస్సు.

11. सदूषणापि निर्दोषा सखरापि सुकोमला ।
नमस्तस्मै कृता येन रम्या रामायणी कथा ।।

पदविभागः सदूषणा, अपि, निर्दोषाः, सखरा, अपि, सुकोमला, नमः, तस्मै, कृता, येन, रम्या, रामायणी, कथा.

रम्या रामायणी कथा	రమ్యమైన రామాయణగాధ
सदूषणा अपि निर्दोषा	దోషయుక్తమైనా నిర్దోషము / దూషణ అనే పాత్ర ఉన్న నిర్దోషకావ్యము
सखरा अपि सुकोमला	కాఠిన్యంతో కూడియున్నా సుకోమలము/ ఖర అనే పాత్ర కల్గిన సుకోమలకావ్యము
येन कृता	ఎవరిచేత ఈ కావ్యం కూర్చబడిందో
तस्मै नमः	వారికి నమస్కారము

భావం – రమ్యమైన రామాయణగాధ దోష, కాఠిన్య భూయిష్టమైన దూషణ, ఖర అనే పాత్రలు కల్గియున్నప్పటికీ నిర్దోష, సుకోమల కావ్యంగా తీర్చిదిద్ద

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

బడినది. అట్టి రమ్యమైన రామాయణకావ్య సృష్టించిన కవికి నమస్కారము.

వ్యాఖ్య– కావ్యారంభంలో పూర్వకవులకు సాదర ప్రణామాలర్పించటం కవులకు సంప్రదాయం. ఆ ప్రకారం త్రివిక్రముడు ఆదికవియైన వాల్మీకిమహర్షికి రామాయణ కావ్యాన్ని శ్లాఘిస్తూ నమస్కృతులు సమర్పించాడు. దూషణ, ఖర అనే రాక్షసపాత్రలున్నప్పటికి శ్రీమద్రామాయణం నిర్దోషంగా, సుకోమలంగా ఉందని శ్లాఘిస్తూ ఆ పాత్రల పేర్లనుపయోగించి విరోధాభాసాలంకారాన్ని చమత్కారపూర్వకంగా ప్రయోగించాడు కవి. అనుష్టుప్ ఛందస్సు.

12. व्यासः क्षमाभृतां श्रेष्ठो वन्द्यः स हिमवानिव ।
सृष्टा गौरीदृशी येन भवे विस्तारि भारता ।।

पदविभागः व्यासः, क्षमाभृताम्, श्रेष्ठः, वन्द्यः, सः, हिमवान्, इव, सृष्टा, गौः, ईदृशी, येन, भवे, विस्तारि, भारता.

क्षमाभृताम्	సహనశీలురందు / పర్వతములయందు
श्रेष्ठः	శ్రేష్ఠుడైన
येन हिमवान् इव	ఎవరిచేతనైతే / హిమవంతుని వలె
भवे	లోకమునందు / ఈశ్వరునియందు
विस्तारि भारता	బృహద్గ ంథమైన భారతము వంటి
विस्तारि भा रता	అత్యంత ప్రకాశమానమై అనురాగవతియైన
गौः ईदृशी	ఇటువంటి వాక్కు /
गौरी ईदृशी	గౌరీదేవి వంటి కన్య
सृष्टा	సృష్టింపబడిందో / జన్మనివ్వబడిందో
सः व्यासः वन्द्यः	ఆ వ్యాసుడు (ఆ హిమవంతుని వలె) వందనీయుడు.

భావం – సహనశీలులలో శ్రేష్ఠుడు లోకమునందు విఖ్యాతమైన భారతము వంటి బృహద్గ ంథమును సృష్టించిన వేదవ్యాసుడు, పరమశివునియందు అనురాగవతియైన అత్యంతసౌందర్యవతియైన గౌరీదేవి వంటి కన్యకు జన్మనిచ్చిన పర్వతశ్రేష్ఠుడైన ఆ హిమవంతుని వలె వందనీయుడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వ్యాఖ్య – ఈ శ్లోకం పూర్వభాగం వ్యాసుని పక్షంగా, ఉత్తరభాగం హిమవంతుని పక్షంగా వర్ణన చేస్తూ కవి తనకు గల అపారమైన భక్తితోనూ, సాంప్రదాయికంగానూ కూడ వ్యాసమహర్షికి వందనసమర్పణచేసాడు. లోకపిత ఈశ్వరపత్నియైన గౌరీదేవివంటి కన్యకు తండ్రియైన హిమవంతునితో పోలుస్తూ వ్యాసునికీ సాక్షాత్ జగన్మాతయైన పార్వతీదేవితో పోలుస్తూ మహాభారత ఇతిహాస గ్రంథానికీ ఎనలేని గౌరవాన్ని, పవిత్రతను అపాదించాడు. అనుష్టుప్ ఛందస్సు.

13. कर्णान्तविभ्रम – भ्रान्तकृष्णार्जुनविलोचना ।
करोति कस्य नाह्लादं कथा कान्तेव भारती ।।

पदविभागः कर्णान्त, विभ्रम, भ्रान्त, कृष्णार्जुनविलोचना, करोति, कस्य, न, आह्लादम्, कथा, कान्ता, इव, भारती.

कर्णान्त विभ्रम भ्रान्त	కర్ణుని వినాశముతో విస్మయంచేత
कृष्णार्जुनविलोचना	వేగంగా కదలిన కృష్ణార్జునుల కనులను వర్ణించే
भारती कथा	భారతకథ
कर्णान्त विभ्रम भ्रान्त कृष्णार्जुन विलोचना	(ప్రియునిరాకతో)విభ్రమంతోఆకర్ణాంతం విప్పారిన నలుపు-తెలుపుల చంచల నయనాల విలాసాలతో ఉన్న
कान्ता इव	ప్రియురాలివలె
कस्य आह्लादम् न करोति	ఎవరిని ఆహ్లాద పరచదు

భావం – కర్ణుని అంతంతో విస్మయంచేత వేగంగా కదలిన కృష్ణార్జునుల కనులను వర్ణించే భారతకథ విభ్రమంతో (ప్రియుని రాకతో) ఆకర్ణాంతం విప్పారిన నలుపు-తెలుపు చంచలనయనాల విలాసాలతో ఉన్న ప్రియురాలివలె ఎవరిని ఆహ్లాద పరచదు

వ్యాఖ్య – ఈ శ్లోకంలో శబ్దసమానత్వాన్ని ఉపయోగించి భారతకథనూ, కాంత (ప్రియురాలు) నూ సూచిస్తూ ఉపమాలంకారప్రయోగం చేసి భారతకథ రమణీయతను దర్శింపజేసాడు కవి. అనుష్టుప్ ఛందస్సు.

14. शश्वद्‍ बाणद्वितीयेन नमदाकारधारिणा ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

धनुषेव गुणाढ्येन निःशेषो रञ्जितो जनः।।

पदविभागः शश्वद्, बाण, द्वितीयेन, न, मदाकार, धारिणा, धनुषा, इव, गुणाढ्येन, निःशेषः, रञ्जितः, जनः.

बाण द्वितीयेन	బాణుని ద్వితీయునిగా / ఎప్పుడూ బాణంతో కూడియుండే
न मदाकार धारिणा	ఏ మాత్రమూ గర్వమును ధరింపని /
नमद् आकार धारिणा	వంగి ఉండే ఆకారాన్ని ధరించిన
गुणाढ्येन गुण आढ्येन	గుణాఢ్యునిచేత / గుణము (వింటినారి) తో బలంగా ఉన్న
धनुषा इव	ధనుస్సువలె
निःशेषः जनः	జనులందరూ నిశ్శేషంగా / ప్రతిపక్షులందరినీ నిశ్శేషంగా
शश्वद्	ఎల్లప్పుడూ
रञ्जितः	రంజింపజేయబడ్డారు.
अरञ्जित (अरम् जित)	సంపూర్ణంగా జయింపబడ్డారు.

భావం – ఎప్పుడూ బాణంతో కూడియుండే, వంగి ఉండే ఆకారాన్ని ధరించే, గుణము (వింటినారి) తో బలంగా ఉండే, ప్రతిపక్షులందరూ ఎల్లప్పుడూ నిశ్శేషంగా సంపూర్ణంగా జయింపబడే ధనుస్సువలె, ఏ మాత్రమూ గర్వమును ధరింపని, మహాకవి బాణుని కూడ ద్వితీయునిగా చేసే గుణాఢ్యునిచేత జనులందరూ నిశ్శేషంగా ఎల్లప్పుడూ రంజింపజేయబడ్డారు.

వ్యాఖ్య – కాదంబరీ నవలా రచయితయైన బాణుని సైతం ద్వితీయ స్థానానికి పరిమితం చేసే, ఏ మాత్రం గర్వం దాల్చని, బాణం సంధించటానికి గుణాన్ని బంధించగా బలంగా వంగియుండి సమస్త ప్రతిపక్షాన్నీ సంపూర్ణంగా జయించే ధనుస్సులా సకలజనులను రంజింపజేసాడని పురాతనకవియైన, ప్రపంచమంతటా అనేక రచనలకు ఉపజీవ్యగ్రంథమైన బృహత్కథా సృష్టికర్త యైన గుణాఢ్యుని పట్ల తన భక్తిభావాన్ని ఈ శ్లోకంలో వెలిబుచ్చాడు. శక్తివిషయంలో బలమైన వింటితో పోలుస్తూ, అయినా గుణాన్ని బంధింపగా వంగియుండే వింటి గుణంతో శబ్దసామాన్యం ఆధారంగా ఉపమా ప్రయోగించి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆతడి వినయశీలాన్ని పోల్చాడు కవి. అనుష్టుప్ ఛందస్సు.

15. इत्थं काव्यकथाकथानकरसैरेषां कवीनाममी
विद्वांसः परिपूर्णकर्णहृदयाः कुम्भाः पयोभिर्यथा ।
वाचो वाच्यविवेकविक्लवधियामीदृग्विधा मादृशां
लप्स्यन्ते क्व किलावकाशमथवा सर्वंसहाः सूरयः ।।

पदविभागः इत्थम्, काव्यकथाकथानक, रसैः,एषाम्, कवीनाम्, अमी, विद्वांसः, परिपूर्णकर्णहृदयाः, कुम्भाः, पयोभिः, यथा, वाचः, वाच्यविवेक, विक्लवधियाम्, ईदृग्विधा, मादृशाम्, लप्स्यन्ते, क्व, किल, अवकाशम्, अथवा, सर्वंसहाः, सूरयः.

इत्थम्	ఈ విధంగా
एषाम् कवीनाम् काव्यकथाकथानक रसैः	ఈ కవులయొక్క కావ్యకథల, కథనంలోని రసానుభూతితో
पयोभिः कुम्भाः यथा	క్షీరపూర్ణకుంభములవలె
अमी विद्वांसः	ఈ పండితుల యొక్క
परिपूर्णकर्णहृदयाः	కర్ణములు, హృదయములు నిండియున్నాయి.
वाच्यविवेक विक्लवधियाम्	శబ్దార్థప్రయోగ వివేకమునందు తడబడే బుద్ధిగల
मादृशाम्	మావంటివారి
ईदृग्विधाः वाचः	ఈ విధమైన పలుకులకు
अवकाशम्	అవకాశము

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

क किल लप्स्यन्ते — నిజంగా ఎక్కడ లభిస్తుంది
अथवा — అయినప్పటికీ
सूरयः — విద్వాంసులు
सर्वसहाः — అందరినీ సమంగా ఆదరిస్తారు.

భావం - ఈ విధంగా ఈ కవులయొక్క కావ్యకథల, కథనంలోని రసానుభూతితో క్షీరపూర్ణ కుంభములవలె ఈ పండితుల కర్ణములు, హృదయములు నిండియున్నాయి. ఇక శబ్దార్థప్రయోగ వివేకమునందు తడబడే బుద్ధిగల మావంటివారి ఈ విధమైన పలుకులకు అవకాశము ఎక్కడ లభిస్తుంది కాని విద్వాంసులు అందరినీ సమంగా ఆదరిస్తారు. (అందువల్లనే మా వంటివారు నిరాశ పడవలసిన అవసరం లేదు)

వ్యాఖ్య – పైన తెల్పిన విధంగా మహానుభావులైన కవుల కథనాలతో పండితుల హృదయాలు ఆనందభరితమౌతుంటే ఇక తనవంటి వారికి రచనలు చేసే అవకాశం ఎలా లభిస్తుందని తన నిరాడబరతను కవి ప్రదర్శించాడు. అయినా విద్వాంసులు అందరినీ సమదృష్టితో గౌరవిస్తారు కనుక తనవంటి వారు నిరుత్సాహ పడనవసరం లేదని వినయాన్ని ప్రకటన చేసాడు. "कुम्भाः पयोभिर्यथा" అన్నచోట ఉపమాలంకారప్రయోగం, "अथवा सर्वसहाः सूरयः" అన్నచోట ఆక్షేపాలంకారప్రయోగం చేయబడ్డాయి. శార్దూలవిక్రీడిత ఛందస్సు. లక్షణము- సూర్యాశ్వైరమసజస్తతః సగురవః శార్దూలవిక్రీడితమ్

16.वाचः काठिन्यमायान्ति भङ्गश्लेषविशेषतः ।
नोद्वेगस्तत्र कर्तव्यो यस्मान्नैको रसः कवेः ।।

पदविभागः वाचः, काठिन्यम्, आयान्ति, भङ्गश्लेषविशेषतः, न, उद्वेगः, तत्र, कर्तव्यः, यस्मात्, न, एकः, रसः, कवेः.

वाचः — శబ్దాలు
भङ्गश्लेषविशेषतः — భంగశ్లేషప్రయోగం వలన
काठिन्यम् आयान्ति — కఠినమౌతాయి
तत्र उद्वेगः न कर्तव्यः — అని ఆందోళన పడకూడదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

यस्मात् कवेः	ఎందుకంటే కవికి
न एकः रसः	ఒకే అభిరుచి ఉండదు.

భావం – భంగశ్లేషాప్రయోగవిశేషం వలన శబ్దకాఠిన్యం ఎదురౌతుందని అందోళన పడకూడదు. ఎందుకంటే కవికి ఈ ప్రయోగం ఒకే అభిరుచిగా ఉండదు. ప్రసత్తి (సరళత్వం) లక్షణం, ఉత్పత్తి (సందర్భోచితం) లక్షణాలని కూడా దృష్టిలో పెట్టుకుని చేస్తాడు. అనుష్టుప్ ఛందస్సు.

17. काव्यस्याम्रफलस्येव कोमलस्येतरस्य च ।
बन्धच्छाया विशेषेण रसोऽप्यन्यादृशो भवेत् ।।

पदविभागः काव्यस्य, आम्रफलस्य, इव, कोमलस्य, इतरस्य, च, बन्धच्छाया, विशेषेण, रसः, अपि, अन्यादृशः, भवेत्.

कोमलस्य	సరళ (ప్రసాదగుణ సంపన్నమైన) / కోమలత్వము (పక్వత),
इतरस्य च	శ్లిష్ట ప్రయోగాలవంటి కఠిన ప్రయోగాలతో కూడిన / గట్టితనము (అపక్వత) వలన
काव्यस्य	కావ్యముయొక్క
रसः अपि	రసానుభూతికూడ / రసముయొక్క రుచికూడ
बन्धच्छाया विशेषेण	కూర్చిన విధానం చేత (శ్లేష ఇత్యాది కఠిన పదబంధాల చేత)/ బంధించగా (గాలి, వెలుతురు సోకకుండా) మారుతున్న హరిత, పసుపు వర్ణాలతో
आम्रफलस्य इव	మామిడిపండువలె
अन्यादृशः भवेत्	వేరుగానే ఉంటుంది

భావం – ప్రసాదగుణ సంపన్నమైన కోమలమైన కావ్యము, తద్భిన్నమైన శ్లిష్ట కావ్యముల వలన కలిగే రసానుభూతి కూడ ఆయా కావ్యాలు కూర్చిన విధానంచేత, బంధించినందువలన మారుతున్న హరిత, పసుపు వర్ణాల వలన, కోమలత్వము (పక్వత), గట్టితనము(అపక్వత)ల వలన వేరుగా ఉండే

In Public domain. Digitization Muthulakshmi Research Academy
మామిడిపండు రుచివలె వేరుగానే ఉంటుంది. అనుష్టుప్ ఛందస్సు.

వ్యాఖ్య – ప్రసాదగుణంతో కూర్చిన కోమలమైన కావ్యం, శ్లిష్టాది కఠినపదబంధంతో కూర్చిన కావ్యాల వలన కలిగే శృంగారాది రసానుభూతులలోని భేదాన్ని, గాలి, వెలుతురులో విడచి ఉంచగా పక్వమైన మామిడిపండు రసానికీ, అలాకాక గాలి, వెలుతురు సోకకుండా బుట్టలో బంధించి ఉంచగా చక్కని పసుపువర్ణంతో పక్వమైన తీయని మామిడిపండు రసానికీ మధ్యనుండే వ్యత్యాసంగా శ్లిష్టశబ్దప్రయోగం ద్వారా కావ్యగుణాన్నీ, మామిడిపండు రసపు గుణాన్నీ కవి మనోహరంగా పోల్చుతూ ఈ శ్లోకాన్ని కూర్చాడు. నీలపీతాదివర్ణవిశేషం వలన మామిడిపండు రసపు రుచి వేరుగా ఉన్నట్లు ప్రసాదగుణాన్ని అనుసరించి కోమలశబ్దప్రయోగంతో కూర్చిన కావ్యం, వ్యుత్పత్తిమార్గాన్ననుసరించి భంగశ్లేష వంటి కాఠిన్యపదప్రయోగంతో కూడియున్న కావ్యాల శృంగారాదిరసానుభూతి కూడా వేరుగానే ఉంటుందని వర్ణన చేసాడు.

గద్యం – **अस्ति समस्तमुनिमनुजवृन्दवृन्दारकवन्दनीयपादारविन्दस्य भगवतो विधेर्विश्वव्यापि -व्यापारपारवश्यादवतीर्णस्य संसारचक्रे क्रतुक्रियाकाण्डशौण्डस्य शाण्डिल्यनाम्नो महर्षेर्वंशः ।**

समस्त मुनि मनुज वृन्द సమస్త మునులు, మానవసమూహాలలో

वृन्दारक वन्दनीय पादारविन्दस्य = శ్రేష్ఠులైన వారిద్వారా వందనాలందుకునే పాదారవిందముల

भगवतः विधेः భగవన్ బ్రహ్మదేవుని యొక్క

विश्वव्यापि व्यापार पारवश्यात् విశ్వవ్యాప్తి వ్యాపారమందు పరవశుడై

संसारचक्रे = ఈ జనన మరణ సంసారచక్రమునందు

अवतीर्णस्य అవతరించిన,

क्रतु क्रियाकाण्ड शौण्डस्य = క్రతువులు, కర్మకాండల్లో నిష్ణాతుడైన

शाण्डिल्यनाम्नः = శాండిల్యుడనే పేరు కల్గిన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

महर्षेः वंशः अस्ति ఒక మహర్షి వంశమున్నది.

భావం – సమస్త మునులు, మానవసమూహాలలో శ్రేష్ఠులైన వారిద్వారా వందనాలందుకునే పాదారవిందముల భగవన్ బ్రహ్మదేవుని యొక్క విశ్వవ్యాప్తి వ్యాపారమందు పరవశుడై ఈ జనన మరణ సంసారచక్రమునందు అవతరించిన, క్రతువులు, కర్మకాండల్లో నిష్ణాతుడైన శాండిల్యుడనే పేరు కల్గిన ఒక మహర్షి వంశమున్నది.

గద్యం **श्रूयन्ते च यत्र श्रवणोचिताश्चन्दनपल्लवा इव केचिदनूचानाः शुचयः सत्यवाचो विरञ्चिवर्चसोऽर्चनीयाचारा ब्रह्मविदो ब्राह्मणाः. पुण्यजनाश्च न च ये लङ्कापुरुषाः, ससूत्राश्च नच ये लम्पटाः, प्रसिद्धाश्च न च ये लम्पाकाः, कामवर्षाश्च न च ये लङ्घनाः सन्मार्गस्य, नववयसोऽपि न च ये लम्बालकाः, महाभारतिकाश्च न च ये रङ्गोपजीवनः, सेविताप्सरसोऽपि न च ये रम्भयान्विताः**

यत्र ఆ శాండిల్య వంశంలో

श्रवणोचिताः = శ్రవణంద్వారా వేదాధ్యయనానికి ఉచితమైనవారు,

श्रवणोचिताः चन्दनपल्लवा इव = కర్ణాభరణాలుగా ఉచితములైన చందన పత్రాలవంటివారు,

अनूचानाः అనూచానంగా వేద, వేదాంగాధ్యయనం చేసేవారు,

शुचयः = పవిత్రులు, **सत्यवाचः** = సత్యవాదులు,

विरञ्चिवर्चसः = బ్రహ్మతేజస్సు కల్గినవారు

अर्चनीयाचारा = అర్చించదగిన ఆచారాలను పాటించేవారు,

ब्रह्मविदः బ్రహ్మజ్ఞానము కల్గినవారు

केचित् ब्राह्मणाः కొందరు బ్రాహ్మణులు ఉండేవారని

श्रूयन्ते च వినబడుతుండేది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

पुण्यजनाः च. न च ये लङ्कापुरुषाः = రాక్షసులు. కాని లంకవాసులు కారు

पुण्यजनाः च, न च ये अलम् कापुरुषाः = పుణ్యజనులు, కాపురుషులు (దుష్టులు లేక భీరువులు) కారు.

ससूत्राः च, न च ये अलम् पटाः = దారములు కల్గినవారు, కాని దుస్తులు లేనివారు

ससूत्राः च, न च ये लम्पटाः = యజ్ఞోపవీతధారులు కాని లాలసులు కారు

प्र सिद्धाः च, न च ये अलम्पाकाः = సంపూర్ణంగా వండబడి సిద్ధమైనవారు (పవిత్రులు), కానీ పూర్తిగా ఉడకనివారు (పూర్తిగా పవిత్రులు కానివారు).

प्रसिद्धाः च, न च ये लम्पाकाः = కీర్తివంతులు, కాని ధూర్తులుకారు (लंपाकाः लंपटाः)

कामवर्षाः च, न च ये अलम् घनाः = విస్తారంగా వర్షించేవారు, కాని మేఘములు కారు

कामवर्षाः च, न च ये लङ्घनाः = కోరికలను వర్షించేవారు, కాని సన్మార్గాన్ని వీడినవారు కారు

नववयसः अपि, न च ये लम्बालकाः = చిన్నవారైనప్పటికీ బాలకులుకారు

नववयसः अपि, न च ये लम्बालकाः = యుక్తవయస్కులైనప్పటికీ పొడవైన కురులు పెంచనివారు

महाभारतिकाः च, न च ये रङ्गः उपजीविनः = మహానటులు, కాని రంగస్థలం ఉపజీవిక చేసుకున్నవారు కారు.

महाभारतिकाः च, न च ये अरङ्गोपजीविनः విశాలభారతంలో నివసించేవారైనప్పటికీ కాని మహారాజుల నుండి ఏమీ గ్రహించనివారు. (गोपाः गां पान्तीति गोपाः राजानः)

सेविताप्सरसः अपि, न च ये रम्भया अन्विताः = అప్సరసలచే సేవించబడేవారైనప్పటికీ రంభతో సంపర్కము పొందనివారు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सेविता अप् सरसः अपि, न च ये अरं (अलं) भयान्विताः = జలపూర్ణమైన సరస్సుల చల్లని నీటియందు జలసమాధినాచరించినా వారు భయపడినవారు కారు.

భావం – ఆ శాండిల్య వంశంలో శ్రవణంద్వారా వేదాధ్యయనానికి ఉచితమైన వారు, కర్ణాభరణాలుగా ఉచితములైన చందన పత్రాలవంటివారు, అనూచానంగా వేద, వేదాంగాధ్యయనం చేసేవారు, పవిత్రులు, సత్యవాదులు, బ్రహ్మతేజస్సు కల్గినవారు, అర్చించదగిన ఆచారాలను పాటించేవారు, బ్రహ్మజ్ఞానము కల్గినవారు కొందరు బ్రాహ్మణులు ఉండేవారని వినబడుతుండేది. వారు రాక్షసులు కాని లంకాపురవాసులు కారు. ఇది విరోధం. వారు పుణ్యపురుషులేకాని కాపురుషులు కారన్నది పరిహారం. ఇలా పరిహారంగా చూపేది వారి వంశగుణవర్ణన.

చాలా తంత్రులున్నప్పటికీ దుస్తులు లేనివారు. ఇది విరోధం. యజ్ఞోపవీత ధారులై వేదపాఠంలో మగ్నమయ్యారేకాని లాలసులు కాలేదన్నది పరిహారం. వారు బాగా వండబడినప్పటికీ అంటే పవిత్రులైనప్పటికీ సరిగా ఉడకనివారు అంటే పవిత్రులు కానివారు. ఇది విరోధం. వారు కీర్తిమంతులేగాని దుష్ట స్వభావులు కారనేది పరిహారం. విస్తారంగా వర్షించేవారే కాని మేఘాలు కాదు. ఇది విరోధం. కోరికల వర్షం కురిపించేవారే కాని సన్మార్గాన్ని వీడినవారు కాదన్నది పరిహారం.

చిన్నవారైనప్పటికీ బాలకులు కారు. ఇది విరోధం. యుక్తవయస్కులైనప్పటికీ పొడవైన కురులు పెంచనివారనేది (నిత్యాగ్నిహోత్రం చెయ్యాలికనుక పొడవైన కురులు కూడనివి) పరిహారం.

వారు గొప్ప నటులైనప్పటికీ రంగస్థలంద్వారా ఉపజీవికను పొందనివారు. ఇది విరోధం. విశాలభారతంలో నివసించేవారైనప్పటికీ మహారాజుల నుండి ఏమీ గ్రహించనివారనేది పరిహారం.

వారు అప్సరసలచే సేవించబడినవారైనప్పటికీ రంభతో కూడియుండినవారు కారు. ఇది విరోధం. జలపూర్ణమైన సరస్సుల చల్లని నీటియందు జలసమాధినాచరించినా వారు భయపడినవారు కారు.

వ్యాఖ్య - ఈ గద్యభాగంలో కవి తన వంశవర్ణనచేసాడు. అభంగశ్లేషను

In Public domain. Digitization Muthulakshmi Research Academy
ప్రయోగిస్తూ కర్ణాభరణాలుగా ఉచితమైన చందనపత్రాలను శాండిన్యవంశీయులైన బ్రాహ్మణుల వేదాధ్యయనార్హతతో మధురంగా పోల్చాడు. పై సందర్భాలన్నిటిలోనూ చూడగానే ప్రథమంగా విరోధాన్ని భాసింపజేసి సమర్థమైన సభంగశ్లేషను ప్రయోగించటం ద్వారా పరిహారాన్ని సమకూర్చి తద్వారా తన వంశాన్ని తగిన రీతిలో వర్ణించాడు.

किं बहुना

18. जानन्ति हि गुणान्वक्तुं तद्विधा एव तादृशाम् ।
वेत्ति विश्वम्भरा भारं गिरीणां गिरिमाश्रयम् ।।

पदविभागः जानन्ति, हि, गुणान्, वक्तुम्, तत्, विधा, एव, तादृशाम्, वेत्ति, विश्वंभरा, भारम्, गिरीणाम्, गिरिम्, आश्रयम्.

किं बहुना	అధికంగా చెప్పేదేముంది?
तादृशाम्	అటువంటివారి (ఆ వంశానికి చెందినవారి)
गुणान् वक्तुम्	గుణాలను వర్ణించటం
तत् विधा एव	అటువంటివారు మాత్రమే (వారితో సమానమైన ఆ వంశపు వారు)
जानन्ति हि	ఎరుగుదురు.
गिरीणाम् भारम्	పర్వతాలయొక్క భారం (వాటికి కీర్తినాపాదించేది)
गिरिम् आश्रयम्	ఆ పర్వతాలకి ఆశ్రయమైన
विश्वंभरा	భూమాత
वेत्ति	ఎరుగును

భావం – అధికంగా చెప్పేదేమీలేదు. పర్వతాలకు కీర్తిని తెచ్చిపెట్టే వాటిభారం వాటికి ఆశ్రయమైన భూమాతయే యెరుగును. అలాగే శాండిల్యవంశానికి చెందిన వారి గుణకీర్తనం ఆ వంశపువారు మాత్రమే ఎరుగుదురు.

వ్యాఖ్య – ఈ శ్లోకంలోభూమాతకీ శాండిల్యవంశస్థులకీ సామ్యం కల్పించాడు కవి. భూమికీ, శాండిల్యవంశస్తునికీ సామ్యం తెలుపటానికి ఉపమాప్రయోగం చేస్తూ ఒకే సామాన్యధర్మాన్ని जानन्ति वेत्ति అనే రెండు వేర్వేరు శబ్దాలచేత

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వస్తు-ప్రతివస్తుభావనగా సూచించినందున ఇక్కడ ప్రతివస్తూపమాలంకారం భాసింపజేసాడు. అనుష్టుప్ ఛందస్సు.

19. तेषां वंशे विशदयशसां श्रीधरस्यात्मजोभू-
द्देवादित्यः स्वमतिविकसद्वेदविद्याविवेकः ।
उत्कल्लोलां दिशि दिशि जनाः किर्तिपीयूषसिन्धुं
यस्याद्यापि श्रवणपुटकैः कूणिताक्षाः पिबन्ति ।।

पदविभागः तेषाम्, वंशे, विशदयशसाम्, श्रीधरस्य, आत्मजः, अभूत्, देवादित्यः, स्वमतिविकसत्, वेदविद्याविवेकः, उत्कल्लोलाम्, दिशि, दिशि, जनाः, किर्तिपीयूषसिन्धुम्, यस्य, अद्य, अपि, श्रवणपुटकैः, कूणिताक्षाः, पिबन्ति.

विशदयशसाम्	బహుళకీర్తివంతమైన
तेषां वंशे	వారి వంశంలో
वेदविद्याविवेकः	వేదవిద్యావివేకము
स्वमतिविकसत्	తనబుద్ధియందు వికసిస్తుండగా
श्रीधरस्य आत्मजः देवादित्यः	శ్రీధరుని పుత్రుడు దేవాదిత్యుడు
अभूत्	జన్మించాడు.
दिशि दिशि जनाः	అన్నిదిశలయందలి జనాలు
उत्कल्लोलाम्	ఉద్ధృతమైన తరంగాలతో ఎగసిపడే
यस्य किर्तिपीयूषसिन्धुम्	అతడి కీర్తిసుధావాహినిని
अद्य अपि	నేటికి కూడ
कूणिताक्षाः	అర్ధనిమీలితనేత్రాలతో
श्रवणपुटकैः	కర్ణాంజలులతో
पिबन्ति	జుర్రుకుంటారు

భావం – అత్యంత కీర్తివంతమైన శాండిల్య వంశంలో శ్రీధరునికి దేవాదిత్యుడనే పుత్రుడు తనమదిలో వేదవిద్యావివేకము వికసిస్తుండగా జన్మించాడు. ఉద్ధృతమైన తరంగాలతో ఎగసిపడే అతడి కీర్తిసుధావాహినిని అన్నిదిశల

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యందలి జనాలు నేటికి కూడ అర్ధనిమీలితనేత్రాలతో తమ కర్ణాంజలులతో పానం చేస్తున్నారు. మందాక్రాంతా వృత్తము. లక్షణం- మన్దాక్రాన్తా జలధిషడగైః మ్భౌనతౌ తాద్గురూ చేత్

20. तैस्तैरात्मगुणैर्येन त्रिलोक्यास्तिलकायितम् ।
तस्मादस्मि सुतो जातो जाड्यपात्रं त्रिविक्रमः ।।

पदविभागः तैः, तैः, आत्मगुणैः, येन, त्रिलोक्याः, तिलकायितम्, तस्मात्, अस्मि, सुतः, जातः, जाड्यपात्रम्, त्रिविक्रमः.

तैः तैः आत्मगुणैः येन	అతడి ఆయా ఆత్మగుణములచేత
त्रिलोक्याः	ముల్లోకాలకూ
तिलकायितम्	నొసటి తిలకంలా భాసించిన
तस्मात्	అతడికి (దేవాదిత్యునికి నేమాదిత్యుడని మరొక పేరు)
जाड्यपात्रम्	నిస్తేజుడైన
त्रिविक्रमः सुतः	త్రివిక్రముడనే సుతుడు
जातः अस्मि	జన్మించాడు.

భావం – తన ఆదర్శవంతమైన ఉన్నతగుణములచేత ముల్లోకాలకూ నొసటితిలకంలా భాసించిన దేవాదిత్యునికి (నేమాదిత్యుడని అతడి మరొక నామం) నిస్తేజమైన త్రివిక్రముడనే సుతుడు జన్మించాడు. అనుష్టుప్ ఛందస్సు.

21.सोऽहं हंसायितुं मोहाद् बकः पङ्गुर्यथेच्छति ।
मन्दधीस्तद्वदिच्छामि कविवृन्दारकायितुम् ।।

पदविभागः सः, अहम्, हंसायितुम्, मोहाद्, बकः, पङ्गुः, यथेच्छति, मन्द, धीः, तद्वद्, इच्छामि, कविवृन्दारकायितुम्.

पङ्गुः बकः	కుంటికొంగ
हंसायितुम्	హంసలా ఉండాలని (हंस इति आचरति हंसायते तदर्थं हंसायितुम्)
यथेच्छति तद्वद्	ఎలా కోరుకుంటే అలా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

मन्द धीः — మందమతి

सः अहम् — అయిన నేను

मोहात् — అజ్ఞానము వలన

कविवृन्दारकायितुम् — గొప్ప కవివలె ఉండాలని (कविवृन्दारकवत् आचरितुम् इति)

इच्छामि — కోరుకుంటున్నాను

భావం – కుంటికొంగ హంసలా ఉండాలని కోరుకున్న విధంగా మందమతినైన నేను అజ్ఞానము వలన గొప్ప కవివలె ఉండాలని కోరుకుంటున్నాను. అనుష్టుప్ ఛందస్సు.

22. भङ्गश्लेषकथाबन्धं दुष्करं कुर्वता मया ।
दुर्गस्तरीतुमारब्धो बाहुभ्यामम्भसां पतिः ।।

पदविभागः भङ्गश्लेषकथाबन्धम्, दुष्करम्, कुर्वता, मया, दुर्गः, तरीतुम्, आरब्धः, बाहुभ्याम्, अभ्यसाम्, पतिः.

भङ्गश्लेषकथाबन्धम् — భంగశ్లేషతో బంధించిన కథ

मया कुर्वता — నాచేత సృజింపబడటం

दुष्करम् — అసంభవం

दुर्गः अम्भसाम् पतिः — దాట దుర్గమమైన మహాసముద్రాన్ని

बाहुभ्याम् — బాహుయుగళంతో

तरीतुम् — దాటటానికి

आरब्धः — ప్రారంభించాను.

భావం – భంగశ్లేషను సంధించిన కథారచన నాచేత చేయబడటం అసంభవం. అయినా దాటశక్యం కాని మాహాసముద్రాన్ని నా బాహుయుగళంతో దాటే ప్రయత్నం ప్రారంభించాను.

వ్యాఖ్య – అసంభవమైన నిదర్శనంతో తన ప్రయత్నానికి సామ్యం ప్రతిపాదించినందువలన ఇక్కడ "నిదర్శనాలంకార" ప్రయోగం గోచరిస్తుంది. అనుష్టుప్ ఛందస్సు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

23.उत्फुल्लगल्लैरालापाः क्रियन्ते दुर्मुखैः सुखम् ।
जानाति हि पुनः सम्यक् कविरेव कवेः श्रमम् ।।

पदविभागः उत्फुल्लगल्लैः, आलापाः, क्रियन्ते, दुर्मुखैः, सुखम्, जानाति, हि, पुनः, सम्यक्, कविः, एव, कवेः, श्रमम्.

दुर्मुखैः हि	చెడ్డనోరుకల్గినవారు మాత్రమే
उत्फुल्लगल्लैः	గొంతు చించుకుని
आलापाः	దుష్టప్రేలాపనలను
सुखम् क्रियन्ते	సులభంగా చేస్తారు
कवेः श्रमम्	కవిశ్రమను
पुनः कविः एव	మరొక కవి మాత్రమే
सम्यक् जानाति	సరిగా తెలుసుకుంటాడు

భావం – చెడునోరు కల్గినవారు మాత్రమే తమ గొంతుచించుకుని దుష్టప్రేలాపనలు సులభంగా చేసేస్తారు. ఒక కావ్యసృష్టిలో కవి శ్రమని మరొక కవి మాత్రమే సరిగా తెలుసుకోగల్గుతాడు.

వ్యాఖ్య – ఒక కవి శ్రమ మరొక కవికి మాత్రమే తెలుసునని చెప్పటంలో దుష్టస్వభావులకి తెలియదన్న నిగూఢార్థం ఉన్నందున ఇక్కడ "పరిసంఖ్య" అలంకార ప్రయోగాన్ని గ్రహించవచ్చు. అనుష్టుప్ ఛందస్సు.

24.संगता सुरसार्थेन रम्या मेरुचिराश्रयाः ।
नन्दनोद्यानमालेव स्वस्थैरालोक्यतां कथा ।।

पदविभागः संगता, सुरसार्थेन, रम्या, मेरुचिराश्रयाः, नन्दन, उद्यानमाला, इव स्वस्थैः, आलोक्यताम्, कथा.

सुरसार्थेन संगता	దేవగణానికి సంబంధించిన
सुरस अर्थेन संगता	మధుర శృంగారాదిరసాలు, అర్థంతో నిండియున్న
मेरुचिराश्रयाः	మేరుపర్వతం సమీపంలో ఉన్న
मे रुचिराश्रयाः	(నా) శృంగారాదిరసయుక్తమై

In Public domain. Digitization Muthulakshmi Research Academy

नन्दन उद्यानमाला इव	నందనవనంలోని తరుపంక్తులవలె
रम्या कथा	రమణీయమైన కథ
स्वस्थैः	సావధానచిత్తులచేతను
स्व स्थैः	స్వర్గవాసినులచేతను
आलोक्यताम्	ఆలోకించబడుగాక

భావం – దేవగణానికి సంబంధించిన మేరుపర్వతం సమీపంలో ఉన్న నందనవనంలోని తరుపంక్తులవలె మధుర శృంగారాదిరసాలు, చక్కని అర్థంతో నిండియున్నది రమణీయమైన నా ఈ నలోపాఖ్యానకథ. ఇది స్వర్గవాసినులచేతను, సావధానచిత్తులచేతను ఆలోకించబడుగాక!

వ్యాఖ్య – శ్లిష్టపదప్రయోగం ద్వారా ఇంద్రవనమైన నందనవన పక్షంగానూ, నలదమయంతుల కథా పక్షంగానూ అర్థాలను ధ్వనింపజేశాడు. అనుష్టుప్ ఛందస్సు.

25. उदात्तनायकोपेता गुणवद्वृत्तमुक्तका ।
चम्पूश्च हारयष्टिश्च केन न क्रियते हृदि ।।

पदविभागः उदात्तनायकोपेता, गुणवद्वृत्तमुक्तका, चम्पूः च, हारयष्टिः, च, केन, न, क्रियते, हृदि.

उदात्तनायकोपेता	ధీరోదాత్తగుణములు కల్గిన నాయకునితో
उदात्त नायकोपेता	కూడియుండి ఉజ్జ్వలమైన మణితో పొదిగిన లాకెట్టును కల్గియున్న
गुणवत् वृत्त मुक्तका	గుణములు (ప్రసాద, మాధుర్య, ఓజో) కల్గిన వృత్తముక్తముల (పద్యాలు, గద్యాలు)తో ముత్యాల సరములతోడి (త్రాడుతో గుచ్చిన ముత్యాలదండ)
चम्पूः च	చంపూకావ్యము గాని
हारयष्टिः च	కంఠహారము గాని
केन	ఎవరిచే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

हृदि హృదయమునందు

न क्रियते తీసుకోబడదు

భావం – ధీరోదాత్తగుణములు కల్గిన నాయకునితో కూడియుండి, ప్రసాద-ఓజో-మాధుర్యములవంటి గుణములు కల్గియున్న ఛందోవృత్తములు, గద్యముక్తములతోడి చంపూకావ్యము గాని, ఉజ్జ్వలమైన మణి పొదిగిన లాకెట్టుతో ఉన్న ముత్యాలసరములతోడి కంఠహారముగాని ఎవరిచే హృదయమునందు గ్రహించబడదు అనుష్టుప్ ఛందస్సు.

గద్యం अस्ति समस्तविश्वम्भराभोगभास्वल्ललामलीलायमानः समानः सेव्यतया नाकलोकस्य ग्राम्यकविकथाबन्ध इव नीरसस्य मनोहरः, भीम इव भारतालङ्कारभूतः, कान्ताकुचमण्डलस्पर्श इवाग्रणीः सर्वविषायाणाम् अनधीत व्याकरण इवादृष्टप्रकृतिनिपातोपसर्गलोपवर्णविकारः, पशुपति- जटाबन्ध इव विकसितकनककमलकुवलयोच्छ्रितरजः पुञ्जपिञ्जरितहंसावतंसया प्रचुरचलच्चकोरचक्रवाककारण्डवमण्डलीमण्डिततीरया भगीरथभूपालकीर्तिपताकया स्वर्गगमनसोपानवीथीयमानरिङ्गतरङ्गया गङ्गया पुण्यसलिलैः प्लावितश्चन्द्रभागालङ्कृतैकदेशश्च, सारः सकलसंसारचक्रस्य, शरण्यः पुण्यकारिणाम्, आरामो रामणीयककदलीवनस्य, धाम धर्मस्य, आस्पदं संपदां, आश्रयः श्रेयसां, आकरः साधुव्यवहाररत्नानाम्, आचार्यभवनमार्यमर्यादोपदेशानामार्यवर्तो नाम देशः।

आर्यमर्याद उपदेशानाम् आचार्यभवनम् ఆర్యమర్యాదల ఉపదేశాలకు గురుకులమువంటిదైన

आर्यवर्तः नाम देशः अस्ति = ఆర్యావర్తమనే దేశమున్నది.

ఆ దేశం -

समस्त विश्वम्भरा आभोग भास्वल्ललाम लीलायमानः = విశాలమైన సమస్త భూమండలంపై ప్రకాశించే తిలకంవలె ఆనందం కల్గిస్తుంది.

सेव्यतया नाकलोकस्य समानः = సేవల విషయంలో స్వర్గలోక సమానమైనది.

ग्राम्य कवि कथाबन्ध नीरसस्य मनोहरः इव = సాధారణ గ్రామకవి కూర్చిన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కథ రసానుభూతిలేనివానికి కూడ మనోహరంగా ఉండే విధంగా (భంగశ్లేష)

नीर सस्य मनोहरः సమృద్ధ జలాలతో, సస్యసంపదతో మనోహరంగా ఉన్నది.

भीम इव भारता अलङ्कारभूतः భారతకథకు భీముని వలె భారతావనికి అలంకారమైనది.

(भारता భారతకథ, భారతదేశం అభంగశ్లేష)

सर्व विषायाणाम् कान्ता कुचमण्डल स्पर्श इव अग्रणीः = సమస్త భోగ్యవిషయాలయందూ ప్రియురాలి కుచమండల స్పర్శ ఏ విధంగా ఉన్నతమైందో, ఆ విధంగా (అభంగశ్లేష)

अग्रणीः सर्व विषायाणाम् సర్వదేశములకు అగ్రగణ్యమైనది. (विषयाणाम् దేశములకు)

अनधीत व्याकरण इव अदृष्ट प्रकृतिनिपातोपसर्ग लोप वर्ण विकारः = వ్యాకరణశాస్త్రా న్ని అధ్యయనం చేయని అంటే ధాతునామశబ్దాలవంటి ప్రకృతులు, च, इव వంటి నిపాతలు, ప్రాదులైన ఉపసర్గలు, లోపము, వర్ణగతవికారాలు తెలియని వానివలె

अदृष्ट प्रकृति निपात उपसर्ग लोप वर्ण विकारः తన ప్రజలపతనాన్నిగాని, వారికి సంభవించే ఉపద్రవాలనుగాని, వేదవిహితనియమాచరణలో లోపం గాని, చతుర్వర్ణ వ్యవస్థలో వికారాలుగాని చూసియెరుగదు. (प्रकृति ప్రజలు निपात పతనం उपसर्ग ఉపద్రవం)

विकसित कनक कमल कुवलयोच्छ्वित रजःपुञ्ज पिञ्जरित हंसावतंसया బాగుగా వికశించిన బంగారువర్ణపు కమలములు, నీలికలువలు చిమ్మిన పరాగపుజల్లులతో (పుప్పొడి) ఎరుపు, పసుపుల మిశ్రమవర్ణమును పొందిన హంసలతో అలంకరింపబడిన,

प्रचुर चलच्चकोर चक्रवाक कारण्डव मण्डली मण्डित तीरया = సంచరిస్తున్న అనేక చకోర, చక్రవాక, కారండవ పక్షుల గుంపులతో అలంకృతమైన తీరాలతో,

भगीरथ भूपाल कीर्तिपताकया = భగీరథ భూపాలుని కీర్తిపతాకంలా,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

स्वर्ग गमन सोपान वीथीयमान रिङ्गतरङ्गया = స్వర్గానికి వెళ్ళేవారికి సోపానమార్గంలా కనబడుతున్న ఎగసిపడుతున్న అలలతో

गङ्गया पुण्यसलिलैः प्लावितः = ప్రవహిస్తున్న గంగానదీ పుణ్యజాలాలతో కూడియున్నది.

पशुपतिजटाबन्ध इव चन्द्रभागालङ्कृतैकदेशः = ఒక భాగం చంద్రవంకచే అలంకృతమైన శంకరుని జటాబంధనం వలె (అభంగశ్లేష)

चन्द्रभागालङ्कृत एक देशः च చంద్రభాగానదిచే అలంకృతమైన ఒక దేశము కూడ.

सारः सकल संसारचक्रस्य సకల విశ్వభ్రమణతత్త్వసారం.

शरण्यः पुण्यकारिणाम् పుణ్యవర్తనులు ఆశ్రయం పొందే స్థానం.

आरामः रामणीयक कदलीवनस्य మనోహరమైన అరటితోటల కొలువు.

धाम धर्मस्य ధర్మధామం

आस्पदं संपदाम् = సకల సంపదలకు కోశాగారము.

आश्रयः श्रेयसाम् శ్రేయస్సుకు ఆశ్రయం.

आकरः साधुव्यवहाररत्नानाम् సాధు స్వభావులైన రత్నములవంటి సజ్జనులకు ఆకరము.

భావం - ఆర్యమర్యాదల ఉపదేశాలకు గురుకులమువంటిదైన ఆర్యావర్తమనే దేశమున్నది. ఆ దేశం - విశాలమైన సమస్త భూమండలంపై ప్రకాశించే తిలకంవలె ఆనందం కల్గిస్తుంది. సేవల విషయంలో స్వర్గలోక సమానమైనది. సాధారణ గ్రామకవి కూర్చిన కథ రసానుభూతిలేనివానికి కూడ మనోహరంగా ఉండే విధంగా సమృద్ధ జలాలతో, సస్యసంపదతో మనోహరంగా ఉన్నది. భారతకథకు భీముని వలె భారతావనికి అలంకారమైనది. సమస్త భోగ్యవిషయాలయందూ ప్రియురాలి కుచమండల స్పర్శ ఏ విధంగా ఉన్నతమైందో, ఆ విధంగా సర్వదేశములకు అగ్రగణ్యమైనది. వ్యాకరణశాస్త్రాన్ని అధ్యయనం చేయని అంటే ధాతు, నామశబ్దాలవంటి ప్రకృతులు, च, इव వంటి

In Public domain. Digitization Muthulakshmi Research Academy
నిపాతలు, ప్రాదులైన ఉపసర్గలు, లోపము, వర్ణగతవికారాలు తెలియని వానివలె తన ప్రజలపతనాన్నిగాని, వారికి సంభవించే ఉపద్రవాలనుగాని, వేదవిహితనియమాచరణలో లోపం గాని, చతుర్వర్ణ వ్యవస్థలో వికారాలుగాని చూసియెరుగదు. బాగుగా వికశించిన బంగారువర్ణపు కమలములు, నీలికలువలు చిమ్మిన పరాగపుజల్లులతో (పుప్పొడి) ఎరుపు, పసుపుల మిశ్రమవర్ణమును పొందిన హంసలతో అలంకరింపబడిన, సంచరిస్తున్న అనేక చకోర, చక్రవాక, కారండవ పక్షుల గుంపులతో అలంకృతమైన తీరాలతో, భగీరథ భూపాలుని కీర్తిపతాకంలా, స్వర్గానికి వెళ్ళేవారికి సోపానమార్గంలా కనబడుతున్న ఎగసిపడుతున్న అలలతో ప్రవహిస్తున్న గంగానదీ పుణ్యాజాలాలతో కూడియున్నది. ఒక భాగం చంద్రవంకచే అలంకృతమైన శంకరుని జటాబంధనం వలె చంద్రభాగానదిచే అలంకృతమైన ఒక దేశము కూడ. సకల విశ్వభ్రమణతత్త్వసారం. పుణ్యవర్తనులు ఆశ్రయం పొందే స్థానం. మనోహరమైన అరటితోటల కొలువు. ధర్మధామం. సకల సంపదలకు కోశాగారం. శ్రేయస్సుకు ఆశ్రయం. సాధు స్వభావులైన రత్నములవంటి సజ్జనులకు ఆకరము.

గద్యం **यस्मिन्ननवरतधर्मकर्मोपदेशशान्तसमस्तव्याधिव्यतिकराः पुरुषायुषजीविन्यः सकलसंसारसुखभाजः प्रजाः. तथाहि. कुष्टयोगे गान्धिकापणेषु, स्फोटप्रवादो वैयाकरणेषु, संनिपातस्तालेषु, ग्रहसंक्रान्तिर्ज्योतिःशास्त्रेषु, भूतविकारवादः सांख्येषु, क्षयस्तिथिषु, गुल्मवृद्धिर्वनभूमिषु, गलग्रहो मत्स्येषु, गण्डकोत्थानं पर्वतवनभूमिषु, शूलसम्बन्धश्चण्डि- कायतनेषु, दृश्यते न प्रजासु ।**

यस्मिन् = ఆ ఆర్యావర్తదేశమునందు

अनवरत धर्म कर्मोपदेश शान्त समस्त व्याधि व्यतिकराः = నిరంతరధర్మ, కర్మోపదేశములవలన సమస్త వ్యాధివైపరీత్యాలు (ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక) శాంతింపజేయబడ్డాయి.

पुरुषायुषजीविन्यः सकलसंसारसुखभाजः प्रजाः = ప్రజలు సంపూర్ణ

 In Public domain. Digitization Muthulakshmi Research Academy
అయుఃప్రమాణాన్ని పూర్తిచేసుకుని సకల ప్రాపంచిక సుఖములను అనుభవిస్తున్నారు.

तथा हि = ఏవిధంగానంటే

कुष्टयोगे गान्धिकापणेषु = గంధద్రవ్య ఔషధదుకాణాల్లో మాత్రమే కుష్ఠు (ఒక ఔషధి) ఉన్నది. कुष्टयोगे (दृश्यते न प्रजासु) = ప్రజల్లో కుష్టువ్యాధి పీడితులెవరూ లేరు.

स्फोटप्रवादः वैयाकरणेषु = వైయ్యాకరణులందు మాత్రమే స్ఫోటవాదమున్నది. स्फोटप्रवादः (दृश्यते न प्रजासु) జనసామాన్యంలో కణతివ్యాధులూ, స్ఫోటకవ్యాధీ, మతభేదాలూ కనపడవు.

संनिपातः तालेषु = తాళం వేసేటప్పుడు మాత్రమే (సంగీతానికి సంబంధించి), సన్నిపాతము (రెండు చేతులూ కలవటం) ఉన్నది.

संनिपातः (दृश्यते न प्रजासु) ప్రజల్లో సన్నిపాత జ్వరం (వాత, పిత్త, కఫ దోషాలవలన కలిగేది) కనబడదు.

ग्रहसंक्रान्तिः ज्योतिः शास्त्रेषु జ్యోతిషశాస్త్రంలో మాత్రమే మేషవృషభాది ద్వాదశరాసులతో గ్రహసంక్రమణం ఉంటుంది.

ग्रहसंक्रान्तिः (दृश्यते न प्रजासु) ప్రజల్లో గ్రహబాధపీడన కనబడదు.

भूतविकारवादः सांख्येषु సాంఖ్యులయందు మాత్రమే భూతవికారవాదము (పంచభూతాలు) ఉన్నది.

भूतविकारवादः (दृश्यते न प्रजासु) ప్రజల్లో భూత, ప్రేతాలవంటివాటి ప్రకోపం కనబడదు

क्षयः स्तिथिषु తిథులయందు మాత్రమే క్షయము (న్యూనాధిక్యాలు) ఉన్నది.

क्षयः (दृश्यते न प्रजासु) ప్రజల్లో క్షయవ్యాధి కనబడదు.

गुल्मवृद्धिः वनभूमिषु అడవుల్లో మాత్రమే గుల్మముల (లతలు, పొదలు వంటివి) వృద్ధి ఉంటుంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

गुल्मवृद्धिः (दृश्यते न प्रजासु) గుల్మవ్యాధి వృద్ధిచెందటం ప్రజల్లో కనబడదు.

गलग्रहः मत्स्येषु చేపలయందు మాత్రమే కంఠగ్రహణమనే వ్యాధియున్నది.

गलग्रहः (दृश्यते न प्रजासु) ప్రజలయందు గలగ్రహవ్యాధి కనబడదు.

गण्डकोत्थानं पर्वतवनभूमिषु పర్వతమయమైన అటవీప్రాంతాల్లో మాత్రమే ఖడ్గమృగాల ఉత్థానమున్నది.

गण्डकोत्थानम् (दृश्यते न प्रजासु) ప్రజలయందు గండక (కణితులు మొదలైనవి) వ్యాధుల పెరుగుదల కనబడదు.

शूलसम्बन्धः चण्डिकायतनेषु చండికా దేవాలయాల్లో మాత్రమే శూలసంబంధమున్నది.

शूलसम्बन्धः (दृश्यते न प्रजासु) ప్రజల్లో శూలసంబంధ వ్యాధి కనబడదు.

दृश्यते न प्रजासु = ప్రజలయందు కనబడదు.

భావం – ఆ ఆర్యావర్తదేశమునందు నిరంతరధర్మ, కర్మోపదేశములవలన సమస్త వ్యాధివైపరీత్యాలు (ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక) శాంతింపజేయబడ్డాయి. ప్రజలు సంపూర్ణ అయుఃప్రమాణాన్ని పూర్తిచేసుకుని సకల ప్రాపంచిక సుఖములను అనుభవిస్తున్నారు. ఏవిధంగానంటే గంధద్రవ్య ఔషధదుకాణాల్లో మాత్రమే కుష్ఠ (ఒక ఔషధి) ఉన్నది. ప్రజల్లో కుష్టవ్యాధి పీడితులెవరూ కనబడరు. వైయ్యాకరణులందు మాత్రమే స్ఫోటవాదమున్నది. జనసామాన్యంలో కణతివ్యాధులూ, స్ఫోటకవ్యాధీ, మతభేదాలూ కనపడవు. తాళం వేసేటప్పుడు మాత్రమే (సంగీతానికి సంబంధించి), సన్నిపాతము (రెండు చేతులూ కలవటం) ఉన్నది. ప్రజల్లో సన్నిపాత జ్వరం (వాత, పిత్త, కఫ దోషాలవలన కలిగేది) కనబడదు. జ్యోతిషశాస్త్రంలో మాత్రమే మేషవృషభాది ద్వాదశరాసులతో గ్రహసంక్రమణం ఉంటుంది. ప్రజల్లో గ్రహబాధపీడన కనబడదు. సాంఖ్యులయందు మాత్రమే భూతవికారవాదము (పంచభూతాలు) ఉన్నది. ప్రజల్లో భూత, ప్రేతాలవంటివాటి ప్రకోపం కనబడదు. తిథులయందు మాత్రమే క్షయము (న్యూనాధిక్యాలు) ఉన్నది. ప్రజల్లో క్షయవ్యాధి కనబడదు.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

అడవుల్లో మాత్రమే గుల్మముల (లతలు, పొదలు వంటివి) వృద్ధి ఉంటుంది. గుల్మవ్యాధి వృద్ధిచెందటం ప్రజల్లో కనబడదు. చేపలయందు మాత్రమే కంఠగ్రహణమనే వ్యాధియున్నది. ప్రజలయందు గలగ్రహవ్యాధి కనబడదు. పర్వతమయమైన అటవీప్రాంతాల్లో మాత్రమే ఖడ్గమృగాల ఉత్థానమున్నది. ప్రజలయందు గండక (కణితులు మొదలైనవి) వ్యాధుల పెరుగుదల కనబడదు. చండికా దేవాలయాల్లో మాత్రమే శూలసంబంధం ఉన్నది. ప్రజల్లో శూలసంబంధ వ్యాధి కనబడదు.

వ్యాఖ్య ఇక్కడ పరిసంఖ్యాలంకారం ప్రయోగించబడింది.

గద్యం – यत्र चतुरगोपशोभिताः सङ्ग्रामा इव ग्रामाः, तुङ्गसकलभवनाः सर्वत्र नगा इव नगरप्रदेशाः, सदाचरणमण्डनानि नूपुराणीव पुराणि, सदानभोगाः प्रभञ्जना इव जनाः, प्रियालपनसाराणि यौवनानीव वनानि, विटापिहिताश्चेटिका इव वाटिकाः, निर्वृतिस्थानानि सुकलत्राणीवेक्षुक्षेत्रसत्राणि, जलाविलक्षणाः पशुपुरुषा इवाप्रमाणास्तडागभागाः, कुपितकपिकुलाकुलिता लङ्केश्वरकिङ्करा इव भग्नकुम्भकर्ण घनस्वापाः कूपाः, पीवरोधसः सरित इव गावः, सतीव्रतापदोषाः, सूर्यद्युतय इव कुलस्त्रियः।

यत्र चतुरगोपशोभिताः सङ्ग्रामा इव ग्रामाः - (భంగశ్లేష)

यत्र ఆర్యావర్తమునందు,

ग्रामाः గ్రామాలు

च तुरग उपशोभिताः అశ్వములతో శోభింపజేయబడే,

सङ्ग्रामा इव రణభూములవలె

चतुर गोपशोभिताः చురుకైన ఆలమందలతో శోభిస్తున్నాయి.

तुङ्गसकलभवनाः सर्वत्र नगा इव नगरप्रदेशाः -

तुङ्ग स कलभ वनाः తుంగ-పున్నాగలు, గున్నఏనుగులతో కూడిన వనాలు,

सर्वत्र नगा इव = అంతటా పర్వతాల వలె

तुङ्ग सकल भवनाः అన్నీ ఎత్తైన భవనాలతో

नगरप्रदेशाः నగరప్రదేశాలు ఉన్నాయి.

सदा चरणमण्डनानि नूपुराणि इव पुराणि

सदा चरण मण्डनानि नूपुराणि इव = ఎల్లప్పుడూ చరణాలను అలంకరించే అందెల వలె

सद् आचरण मण्डनानि = సదాచారాలతో శోభింపజేయబడే

पुराणि నగరాలున్నాయి.

सदानभोगाः प्रभञ्जना इव जनाः -

सदा नभो गाः ఎల్లప్పుడూ అకాశమంత ఎత్తు ఎగసే

प्रभञ्जनाः इव ప్రభంజనముల వలె जनाः జనులు

स दान भोगाः = దానములు, భోగములతో కూడియుండేవారు.

प्रियालपनसाराणि यौवनानि इव वनानि, विटापिहिताः चेटिका इव वाटिकाः

प्रिया आलपनसाराणि ప్రియురాండ్ర మాటలనాస్వాదించటంలో మాత్రమే ఆసక్తి కల్గిన

यौवनानीव यौवनानि इव = యౌవనముల వలె

वनानि प्रियाल पनसाराणि వనములు ప్రియాల, పనస వృక్షములతో నిండియున్నవి.

विट पिहिताः चेटिका इव = విటుల గాఢాలింగనంలోని చేటికల (తరుణీసేవకులు) వలె

वाटिकाः = ఉద్యానవనములు

विटपि हिताः = వృక్షములకు ప్రియంగా కూడి ఉన్నాయి.

निर्वृतिस्थानानि सुकलत्राणि इव इक्षु क्षेत्र सत्राणि -

इक्षु क्षेत्र सत्राणि = చెరకుక్షేత్రములు చుట్టూకల్గిన సత్రములు

सुकलत्राणि इव = మంచి భార్యలవలె

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

निर्वृतिस्थानानि   గొప్ప ఆనందానికి స్థావరాలు.

इक्षु क्षेत्र सत्राणि निर्वृतिस्थानानि   చెరకు క్షేత్రాల్లో రసం త్రాగాలనుకునేవారికి అవి ఏ ప్రతిబంధకం లేని, ఎల్లవేళలా అందుబాటులో ఉండే రసదానాలయాలు.

जलाविलक्षणाः पशुपुरुषा इव अप्रमाणाः तडागभागाः

जडा (जला) विलक्षणाः   జడులు, సంస్కారహీనులు (లక్షణశాస్త్ర జ్ఞానము లేనివారు)

अप्रमाणाः = అనుమానాది ప్రమాణజ్ఞానము లేనివారు

पशुपुरुषा इव   అయిన పశుతుల్యమైన మనుష్యుల వలె

जलाविल क्षणाः तडागभागाः   నీటితో తడిసి మురికిగాఉన్న తటాకముల చుట్టూ ఉన్న ప్రదేశములు

अप्रमाणाः = పరిధులులేనంత విశాలమైనవి.

कुपित कपि कुलाकुलिताः लङ्केश्वर किङ्करा इव भग्न कुम्भकर्ण घनस्वापाः कूपाः

कुपित कपिकुल आकुलिताः = కోపించిన కోతుల సమూహాలతో వ్యాకులపడి

भग्न कुम्भकर्ण घनस्वापाः   కుంభకర్ణుని గాఢనిద్రను భగ్నంచేసిన

लङ्केश्वरकिङ्करा इव = లంకేశ్వరుని భటులవలె

कुपित कपि कुलाकुलिताः = కోపించిన కోతులచే అల్లకల్లోలం చేయబడిన (విరిచిన చెట్ల కొమ్మలను నూతిలోకి విసరటం ద్వారా),

भग्न कुम्भ कर्ण   భగ్నమైన పిడులతో ఉన్న ఘటములు గల,

घन सु आपाः   స్వంత భూగర్భ జలవనరులు కల్గిన/మంచినీటితో నిండియున్న

कूपाः = బావులున్నాయి.

पीव रोधसः सरित इव गावः -

पीव रोधसः   బలమైన కరకట్టలు కల్గిన

सरितः इव = నదులవలె

In Public domain. Digitization Muthulakshmi Research Academy

गावः = ఆవులు

पीवर ऊधसः పెద్ద పొదుగులు కల్గినవి.

सतीव्रतापदोषाः, सूर्यद्युतय इव कुलस्त्रियः

सतीव्रत अपदोषाः సతీవ్రతముచే అన్ని దోషములు పోగొట్టుకున్న

कुलस्त्रियः = కులస్త్రీలు

स तीव्र ताप दोषाः= తీవ్రతాపమును కల్గించే దోషయుక్తమైన

सूर्यद्युतयः इव = సూర్యకిరణములవంటివారు.

భావం – ఆర్యావర్తమునందు గ్రామాలు అశ్వాలతో శోభించే రణభూములవలె చురుకైన ఆలమందలతో శోభిస్తున్నాయి. తుంగ-పున్నాగలు, గున్నఏనుగులతో కూడిన వనాలు, అంతటా పర్వతాల వలె అన్నీ ఎత్తైన భవనాలతో నగరప్రదేశాలు ఉన్నాయి. ఎల్లప్పుడూ చరణాలను అలంకరించే అందెల వలె సదాచారాలతో శోభించే నగరాలున్నాయి. ఎల్లప్పుడూ అకాశమంత ఎత్తు ఎగసే ప్రభంజనాల వలె జనులు దానములు, భోగములతో కూడియుండేవారు. ప్రియురాండ్ర మాటలు ఆస్వాదించటంలో మాత్రమే ఆసక్తి కల్గిన యౌవనుల వలె వనములు ప్రియాల, పనస వృక్షములతో కూడియున్నవి. విటుల గాఢాలింగనం లోని చేటికల (తరుణీసేవకులు) వలె ఉద్యానవనములు వృక్షములతో ప్రియంగా కూడి ఉన్నాయి. చెరకుక్షేత్రములు చుట్టూకల్గిన సత్రములు మంచి భార్యలవలె గొప్ప ఆనందానికి స్థావరాలు. చెరకు క్షేత్రాల్లో రసం త్రాగాలనుకునేవారికి అవి ఏ ప్రతిబంధకం లేని, ఎల్లవేళలా అందుబాటులో ఉండే రసదానాలయాలు. జడులు, సంస్కారహీనులు (లక్షణశాస్త్ర జ్ఞానము లేనివారు), అనుమానాది ప్రమాణజ్ఞానం లేనివారి వలె నీటితో తడిసి మురికిగాఉన్న తటాకముల చుట్టూ ఉన్న ప్రదేశములు

పరిధులులేనంత విశాలమైనవి. కోపించిన కోతుల సమూహాలతో వ్యాకులపడి కుంభకర్ణుని గాఢనిద్రను భగ్నంచేసిన లంకేశ్వరుని భటులవలె, కోపించిన కోతులచే అల్లకల్లోలం చేయబడిన (విరిచిన చెట్ల కొమ్మలను నూతిలోకి విసరటం ద్వారా), భగ్నమైన పిడులతో ఉన్న ఘటములు గల,

In Public domain. Digitization Muthulakshmi Research Academy
స్వంత భూగర్భ జలవనరులు కల్గిన/మంచినీటితో నిండియున్న బావులున్నాయి. బలమైన కరకట్టలు కల్గిన నదుల వలె గోవులు పెద్ద పొదుగులు కల్గినవి. సతీవ్రతముచే అన్ని దోషాలు పోగొట్టుకున్న కులస్త్రీలు తీవ్రతాపాన్ని కల్గించే దోషయుక్తమైన సూర్యకిరణాలవంటివారు.

వ్యాఖ్య – ఈ గద్యమునందంతటా విస్తారంగా ప్రయోగించిన అభంగ, సభంగశ్లేషను చూడవచ్చును. తీవ్రతాపమానమైన సూర్యకిరణాలతో పోల్చటం ద్వారా త్రివిక్రముడు కులస్త్రీల సచ్ఛీలత పట్ల తనకుగల అపార గౌరవాన్ని ప్రదర్శించాడు.

గద్యం – **यत्र च मनोहारिसारसद्वन्द्वास्तत्पुरुषेण द्विगुना चाधिष्ठिताः कादम्बरीगद्यबन्धा इव दृश्यमानबहुव्रीहयः केदाराः ।**

मनोहारि सार सद्वन्द्वाः = ద్వంద్వసమాసాలతో కూడిన మనోహరమైన సారము

तत्पुरुषेण द्विगुना च अधिष्ठिताः = తత్పురుష, ద్విగుసమాసాలతో కూడ అధిష్ఠించబడి

दृश्यमान बहुव्रीहयः = బహువ్రీహి సమాసాలు కూడ కనబడుతున్న

कादम्बरीगद्यबन्धा इव = కాదంబరీ గద్యకావ్యము వలె

यत्र च = ఆ ఆర్యావర్తనమునందు

केदाराः = పంటభూములు

मनोहारि सारसद्वन्द्वाः = మనోహరమైన సారసపక్షులజంటలు,

तत्पुरुषेण द्विगुना च अधिष्ठिताः = రెండు పూర్తిగా పెరిగిన ఆవులున్న ఆ పురుషుడు (కాపలాదారు)

दृश्यमान बहु व्रीहयः = అనేక ధాన్యపుపంటభూములు కనుపిస్తాయి.

భావం – ద్వంద్వసమాసాలతో కూడిన మనోహరమైన సారము, తత్పురుష, ద్విగుసమాసాలతో అధిష్ఠించబడి, బహువ్రీహి సమాసాలు కూడ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కనబడుతున్న కాదంబరీ గద్యకావ్యము వలె ఆ ఆర్యావర్తమునందు పంటభూములు, మనోహరమైన సారసపక్షులజంటలు, రెండు పూర్తిగా పెరిగిన ఆవులున్న ఆ పురుషుడు (కాపలాదారు), అనేక ధాన్యపుపంటభూములు కనుపిస్తాయి.

26. नास्ति सा नगरी यत्र न वापी न पयोधरा ।
दृश्यते न च यत्र स्त्री नवापीनपयोधरा ।।

पदविभागः अनुष्टुप् छन्दः नास्ति, सा, नगरी, यत्र, न, वापी, न, पयोधरा, दृश्यते, न, च, यत्र, स्त्री, नवापीनपयोधरा

यत्र न वापी न पयोधरा	ఎక్కడ బావి, జలవనరులు లేవో
सा नगरी	అట్టి నగరము
नास्ति	లేదు.
नवा पीनपयोधरा स्त्री	యౌవనము, ఘనమైన వక్షోజములు గల యువతి
न यत्र दृश्यते	కూడ ఎక్కడ కనబడదో
नास्ति च	అట్టి నగరము కూడ లేదు.

భావం – ఆర్యావర్తమునందు ఎక్కడ బావి, జలవనరులు లేని నగరం లేదు. యౌవనం, ఘనమైన వక్షోజాలు గల యువతి కనబడని నగరం కూడ లేదు. (అనుష్టుప్ ఛందస్సు)

अपि च

27. भवन्ति फाल्गुने मासि वृक्षशाखा विपल्लवाः ।
जायन्ते न तु लोकस्य कदापि च विपल्लवाः ।।

पदविभागः भवन्ति, फाल्गुने मासि, वृक्षशाखा विपल्लवाः, जायन्ते, न, तु, लोकस्य, कदा, अपि, च, विपल्लवाः.

अपि च	ఇంకా
फाल्गुने मासि	ఫాల్గుణమాసంలో

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

वृक्षशाखा विपल्लवाः भवन्ति — వృక్ష పుశాఖలు ఆకులు లేకుండా ఉంటాయి

लोकस्य — ప్రజలకి

कदा अपि — ఎప్పుడూ

च विपल्लवाः तु विपद् लवाः — లేశమాత్ర విపత్తులైనా

न तु जायन्ते — జనించవు

భావం- ఇంకా ఫాల్గుణమాసంలో వృక్ష పుశాఖలు ఆకులు లేకుండా ఉంటాయి. ప్రజలకి ఎప్పుడూ లేశమాత్ర విపత్తులైనా జనించవు. అనుష్టుప్ ఛందస్సు.

గద్యం यत्र सौराज्यरञ्जितमनसः सकलसमृद्धिवर्धितमहोत्सवपरम्परारम्भ निर्भराः, सततमकुलीनं कुलीनाः, प्राप्तविमानमप्राप्तविमानभङ्गाः, कतिपय वसुविराजितमनेकवसवः, समुपहसन्ति स्वर्गवासिनं जनं जनाः।

सौराज्य रञ्जितमनसः सकल समृद्धि वर्धित महोत्सव परम्परारम्भ निर्भराः

सौराज्य रञ्जितमनसः = మంచి రాజ్యపాలనతో సంతుష్ట మనస్కులు,

सकल समृद्ध वर्धित = సకలవిధ సమృద్ధితో వర్ధిల్లుతూ

महोत्सव परम्परारम्भ निर्भराः మహోత్సవాల పరంపరను జరుపుకోవటంలో అత్యంత ఉత్సాహంగా ఉన్నవారు

सततमकुलीनं कुलीनाः सततम् + अकु लीनम् = ఎల్లప్పుడు భూమిని తాకనివారు (कुः = భూమి)

सततम् अकुलीनम् = ఎల్లప్పుడూ అకులీనులు (సరైన శిక్షణ పొందనివారు)

कुलीनाः = సత్కులజులు (చక్కటి శిక్షణనందినవారు)

प्राप्तविमानमप्राप्तविमानभङ्गाः प्राप्तविमानम् + अप्राप्तविमानभङ्गाः

प्राप्तविमानम् = దేవతలు సంచరించే విమానమును (పుష్పకవిమానమును) పొందినవారు

प्राप्त वि मानम् = తిరస్కారములను పొందినవారు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

अप्राप्तविमानभङ्गाः   अप्राप्त वि मान भङ्गाः = తిరస్కారణములతో హేళనను పొందనివారు

कतिपयवसुविराजितमनेकवसवः

कतिपय वसु विराजितम् = కొద్దిమంది వసువులతో మాత్రమే విరాజిల్లేవారు

अनेक वसवः అనేకసంపదలు కల్గినవారు.

यत्र समुपहसन्ति स्वर्गवासिनं जनं जनाः

यत्र जनाः అక్కడి జనులు

स्वर्गवासिनं जनं = స్వర్గవాసినులైన జనాన్ని

समुपहसन्ति = అపహాస్యం చేసేవారు (హేళనచేసేవారు)

భావం – మంచి రాజ్యపాలనతో సంతుష్ట మనస్కులు, సకలవిధ సమృద్ధితో వర్ధిల్లుతూ వరుసగా మహోత్సవాలు జరుపుకోవటంలో ఉత్సాహంగా ఉన్నవారు, సత్కులజులు (చక్కటి శిక్షణనందిన వారు) తిరస్కారణములతో హేళనను పొందనివారు, అనేకసంపదలు కల్గినవారు అయిన అక్కడి జనులు, ఎల్లప్పుడూ అకులీనులు (ఎల్లప్పుడు భూమిని తాకనివారు; कुः = భూమి), తిరస్కారములను పొందినవారు (దేవరథం/పుష్పకవిమానం పొందినవారు), కొద్దిమంది వసువుల (అష్టవసువులు)తో మాత్రమే విరాజిల్లేవారు అని స్వర్గవాసినులైన జనాన్ని అపహాస్యం చేసేవారు (హేళనచేసేవారు).

వ్యాఖ్య ఆర్యావర్తప్రజలు స్వర్గవాసినులైన దేవతలను సైతం అపహాస్యం చేయగల్గిన సౌభాగ్యవంతులని కవి వర్ణించారు. కవి భంగశ్లేష ప్రయోగంతో ఆ అపహాస్య శబ్దాలలో దేవతల యథార్థపక్ష వర్ణన కూడ ధ్వనింపజేసారు. (దేవతల యథార్థపక్ష భావం బ్రాకెట్లలో సూచించబడింది)

అష్టవసువులు విష్ణుపురాణం ప్రకారం ధ్రువ, సోమ (చంద్ర), ధవ ధర, అనిల (వాయు), అనల (అగ్ని), ప్రత్యూష (ఉదయసూర్యుడు), ప్రభాస (ప్రకాశము) అనేవారు అష్టవసువులు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

గద్యం – **कथं चासौ स्वर्गान्नविशिष्यते. यत्र गृहे गृहे गौर्यः स्त्रियः, महेश्वरो लोकः, सश्रीका हरयः, पदे पदे धनदाः सन्ति लोकपालाः, केवलं न सुराधिपां राजा. नच विनायकः कश्चित्।**

कथम् च असौ स्वर्गात् न विशिष्यते -

असौ = ఈ ఆర్యావర్తం

स्वर्गात् = స్వర్గం కంటె

कथम् ఏ విధంగా

न विशिष्यते = విశేషమైనది కాదు?

यत्र गृहे गृहे गौर्यः स्त्रियः

यत्र = ఎక్కడైతే **गृहे गृहे** = ప్రతిగృహమునందు

गौर्यः स्त्रियः = బంగరుమేనిఛాయగల స్త్రీలు ఉన్నారో
(స్వర్గమునందు ఒక్క గృహమునందు మాత్రమే గౌరీమాత)

महेश्वरः लोकः **महान् ईश्वरः लोकः** = అతి సమృద్ధమైన దేశము

महेश्वरः लोकः = ఒక్క మహేశ్వరుడే ఉన్న లోకము

सश्रीका हरयः = శుశోభితమైన అశ్వములు

सश्रीका हरयः (सह श्रिया हरिः) = లక్ష్మీయుతుడైన శ్రీహరి

पदे पदे धनदाः सन्ति लोकपालाः = ప్రతి పదమునా ధనదాతలైన ప్రజాపాలకులున్నారు

धनदाः सन्ति लोकपालाः ధనదాతయైన లోకపాలుడు, కుబేరుడొక్కడే ఉన్నాడు

केवलं न सुराधिपां राजा= కేవలం సురాసేవనం చేసే మద్యాధిపతి రాజు కాదు.

केवलं सुराधिपां राजा = సురాధిపుడైన ఇంద్రుడు మద్యాన్ని సేవించేవాడు

नच विनायकः कश्चित् **न च वि नायकः कश्चित्** = ఎవరూ కూడ విరుద్ధ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

(అసమర్థ) నాయకుడు కాదు.

विनायकः कश्चित् ఒక వినాయకుడున్నాడు.

భావం – స్వర్గంలో ఒక్క గృహమునందు మాత్రమే గౌరీమాత ఉండగా, ఇక్కడ ప్రతిగృహమునందు బంగరుమేనిఛాయగల స్త్రీలు ఉన్నారు. స్వర్గం ఒక్క మహేశ్వరుడే ఉన్న లోకం కాగా ఇది అంతటా సర్వసమృద్ధమైన దేశం. అక్కడ లక్ష్మీయుతుడైన శ్రీహరి ఒక్కడే. ఇక్కడ అనేక శోభితమైన అశ్వాలు. అక్కడ ధనదాతయైన లోకపాలుడు కుబేరుడొక్కడే కాగా ఇక్కడ అడుగడుగునా ధనదాతలైన ప్రజాపాలకులు. స్వర్గాధిపతి ఇంద్రుడు సురాధిపుడు, మద్యాన్ని సేవించేవాడు కాగా ఇక్కడ కేవలం సురాపానంచేసే మద్యాధిపతి రాజు కాదు. అక్కడ వినాయకుడు ఒక్కడే. ఇక్కడ ఎవరూ కూడ విరుద్ధ (అసమర్థ) నాయకుడు కాదు. అటువంటి ఆర్యావర్తం స్వర్గం కంటె ఏ విధంగా విశేషమైనది కాదు?

వ్యాఖ్య – ఈగద్యంలో ఆర్యావర్తము స్వర్గము కంటె విశేషమైనదని చెప్పటానికి కవి శ్లేషలంకారాన్ని ప్రయోగించాడు.

గద్యం – **यत्र च लतासम्बन्धः कलिकोपक्रमश्च पादपेषु दृश्यते न पुरुषेषु. यत्र चमरकवार्ता परमहिमोपघातश्च तुहिनाचलस्थलीषु दृश्यते न प्रजासु।**

यत्र च = ఎక్కడైతే (ఆర్యావర్తమునందు)

लतासम्बन्धः = లతలకు సంబంధించి

कलिकोपक्रमः कलिका उपक्रमः = మొగ్గతొడగటం

पादपेषु = పాదులయందు दृश्यते = కనబడుతుంది

चलतासम्बन्धः = చాంచల్యమునకు సంబంధించిన

कालिकोपक्रमः कलि कोप क्रमः = కలియుగసహజమైన కోప ప్రకటనము

न पुरुषेषु = పురుషులయందు కనపడదు.

यत्र = అర్యావర్తమునందు चमरकवार्ता = చమరీమృగముల ప్రస్తావన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

परम हिमोपघातः च = గొప్ప హిమపాతము వలన హాని

तुहिनचलस्थलीषु दश्यते= హిమాచల పర్వతప్రాంతములందు కనబడుతుంది.

च मरक वार्ता = అకాల మరణవార్తలు,

पर महिम उपघातः = ఇతరుల ఘనతను హననం చేయటం

न प्रजासु = ప్రజలయందు కనబడదు.

భావం – ఆర్యావర్తమునందు లతలకు సంబంధించి మొగ్గతొడగటం పాదులయందు కనబడుతుంది. చాంచల్యమునకు సంబంధించిన కలియుగసహజమైన కోప ప్రకటనము పురుషులయందు కనపడదు. అర్యావర్తమునందు చమరీమృగముల ప్రస్తావన, గొప్ప హిమపాతము వలన హాని హిమాచల పర్వత ప్రాంతములందు కనబడుతుంది. అకాల మరణవార్తలు, ఇతరుల ఘనతను హననం చేయటం ప్రజలయందు కనబడదు.

వ్యాఖ్య – పై రెండు సందర్భాల్లోనూ కూడ పరిసంఖ్యాలంకారప్రయోగం కనబడుతుంది.

గద్యం - यश्च नीतिमत्पुरुषाधिष्टितो प्यनीतिः सटोऽप्यवटसंकुलः कारूपयुतोऽप्यगत रूप शोभः।

यश्च = ఆర్యావర్తము

नीतिमत् पुरुष अधिष्टितः अपि अनीतिः

नीतिमत् पुरुष अधिष्टितः अपि नीतिमंతులైన ప్రజలతో నిండి యున్నప్పటికీ

अनीतिः = నీతిలేనిది.

अन् ईतिः = ఈతిబాధలులేనిది.

सटः अपि अवटसंकुलः

सटः अपि = జటలతో కూడియున్నప్పటికీ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

अवटसंकुलः మఱిచెట్లతో నిండియుండనిది.

सटः अपि = గుట్టలున్నప్పటికీ अवट संकुलः = బావులతో నిండియున్నది.

कारूपयुतः अपि अगतः रूपशोभः.

कारूप युतः अपि = వికారరూపులతో నిండియున్నప్పటికీ

अगतरूप शोभः శోభను కోల్పోయినది కాదు.

कारू उपयुतः = శిల్పులతో కూడియున్నది,

अग तरू उपशोभः వృక్షములతో నిండిన పర్వతములతో శోభాయమానమైనది.

భావం – ఆర్యావర్తము నీతిమంతులైన ప్రజలతో నిండియున్నప్పటికీ నీతిలేనిది (విరోధం). ఈతిబాధలు లేనిది (పరిహారం). జటలతో (మఱిఊడలజడలు) కూడియున్నప్పటికీ మఱిచెట్లతో నిండియుండనిది (విరోధం). గుట్టలున్నప్పటికీ బావులతో నిండియున్నది (పరిహారం). వికారరూపులతో నిండి యున్నా శోభను కోల్పోయినది కాదు (విరోధం). శిల్పులతో కూడియున్నది, వృక్షములతో నిండిన పర్వతాలతో శోభాయమానమైనది (పరిహారం).

వ్యాఖ్య – ఈ శ్లోకంలో శ్లేషప్రయోగం వలన ముందు విరోధం భాసించినా, పరిహారం కూడా కనబడుతుంది. షడ్విధ ఈతిబాధలు = అతివృష్టి, అనావృష్టి, మూషికాలు (ఎలుకలు), శలభాలు (కీటకాలు), శుకములు (చిలుకలు), రాజుల ప్రమేయం.

"अतिवृष्टिरनावृष्टिर्मूषकाः शलभाः शुकाः प्रत्यासनाश्च राजानः षडेतेईतयः स्मृताः".

గద్యం – यत्र च गुरुव्यतिक्रमं नक्षत्रराशयः, मात्राकलहं लेखशालिकाः, मित्रोदयद्वेषमूलकाः, अपत्यत्यागं कोकिलाः, बन्धुजीवविघातं ग्रीष्मदिवसाः कुर्वन्ति, न जनाः.

यत्र च गुरुव्यतिक्रमं नक्षत्रराशयः

In Public domain. Digitization Muthulakshmi Research Academy

यत्र च = ఆర్యావర్తమునందు जनाः न कुर्वन्ति ప్రజలు చెయ్యరు.

कुर्वन्ति చేస్తాయి.

(ఈ పై రెండు వాక్యాలు క్రింది వర్ణనలోని ప్రతి అంశానికీ అన్వయింపజేయాలి)

गुरुव्यतिक्रमं नक्षत्रराशयः -

गुरुव्यतिक्रमम् = గురుగ్రహ అతిక్రమణం (బృహస్పతిగ్రహ పరివర్తన)

नक्षत्रराशयः = నక్షత్రరాశులు మాత్రమే చేస్తాయి.

गुरुव्यतिक्रमम् = గురుధిక్కారం ప్రజలు చెయ్యరు

मात्राकलहं लेखशालिकाः -

लेखशालिकाः = వ్రాయటంలో మగ్నమైన స్త్రీలు మాత్రమే

मात्राकलहम् = వర్ణాలమాత్రల (ఉచ్చారణాకాలం) విషయంలో కలహిస్తారు.

मात्रा कलहम् = తల్లితో జనులు కలహించరు.

मित्रोदयद्वेषमुलूकाः -

मित्रोदयद्वेषम् उलूकाः గుడ్లగూబలు మాత్రమే సూర్యోదయాన్ని ద్వేషిస్తాయి.

मित्रोदयद्वेषम् मित्र उदय द्वेषम् మిత్రుల అభివృద్ధిని జనులు ద్వేషించరు.

अपत्यत्यागं कोकिलाः -

कोकिलाः अपत्यत्यागम् = కోకిలలు మాత్రమే పిల్లలను విడచివేస్తాయి.

अपत्यत्यागम् = జనులు పిల్లలను విడచిపెట్టరు.

बन्धुजीवविघातं ग्रीष्मदिवसाः कुर्वन्ति -

ग्रीष्मर्तुदिवसाः = వేసవి రోజులు మాత్రమే

बन्धुजीवविघातम् బంధుజీవ పుష్పములను నాశనం చేస్తాయి

बन्धुजीवविघातम् జనులు బంధుజనుల జీవితాలకు విఘాతం కల్గించరు.

భావం – ఆర్యావర్తమునందు గురుగ్రహ అతిక్రమణం (బృహస్పతిగ్రహ పరివర్తన) నక్షత్రరాశులు మాత్రమే చేస్తాయి. గురుధిక్కారం ప్రజలు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

చెయ్యరు.వ్రాయటంలో మగ్నమైన స్త్రీలు మాత్రమే వర్ణాలమాత్రల (ఉచ్చారణాకాలం) విషయంలో కలహిస్తారు. తల్లితో జనులు కలహించరు. గుడ్లగూబలు మాత్రమే సూర్యోదయాన్ని ద్వేషిస్తాయి. మిత్రుల అభివృద్ధిని జనులు ద్వేషించరు. కోకిలలు మాత్రమే పిల్లలను విడచివేస్తాయి. జనులు పిల్లలను విడచిపెట్టరు. వేసవి రోజులు మాత్రమే బంధుజీవ పుష్పాలను నాశనం చేస్తాయి. జనులు బంధుజనుల జీవితాలకు విఘాతం కల్గించరు.

వ్యాఖ్య – నక్షత్రరాశులు 12. ఈ 12 రాశులూ, ఒక్కొక్క రాశికి 2.2 నక్షత్రాల చొప్పున 2 నక్షత్రాలతో ఏర్పడ్డాయి. ఈ రాశుల కదలికలో గ్రహగతులు మారటాన్ని గురుగ్రహ అతిక్రమణంగా వర్ణించారు. గురువుగా స్వీకరించినవారిని ధిక్కారం చెయ్యటం ఈ దేశ సంస్కృతి కాదు. అక్కడి జనులు దీనిని యథావిధిగా పాటిస్తారని భావం. గుడ్లగూబలకు పగలు దృష్టి ఉండదు కనుక అవి సూర్యోదయాన్ని ఇష్టపడవు. కోకిలలకు తమ గ్రుడ్లను పొదగటం పిల్లలను పెంచటం రాదు కనుక అవి వాటి గ్రుడ్లను కాకుల గూళ్ళలో విడచివేస్తాయి. ఒకే పోలిక కావటం వల్ల కాకులే కోకిల గ్రుడ్లను పొదిగి పిల్లలను పోషిస్తాయి. అందుకే కోకిలను పరభృతమని కూడ పిలుస్తారు. బంధుజీవపుష్పాలు వేసవిలో ఉండవు, రాలిపోతాయి.

పరిసంఖ్యాలంకార ప్రయోగానికి ఇవన్నీ మంచి ఉదాహరణలు.

28. देशः पुण्यतमोद्देशः कस्यासौ न प्रियो भवेत्।
युक्तोऽनुक्रोशससम्पन्नैर्योजनैरिव योजनैः।।

पदविभागः देशः, पुण्यतमोद्देशः, कस्य, असौ, न, प्रियः, भवेत्, युक्तः, अनुक्रोशसंपन्नैः, योजनैः, इव, यः, जनैः.

देशः	ఈ దేశము (ఆర్యావర్తము)
पुण्यतमोद्देशः	పుణ్యప్రదేశాలెన్నో కల్గినది.
युक्तः अनुक्रोश संपन्नैः	ప్రతి క్రోశమునకు అన్నపానాదులతోడి విశ్రాంతిస్థలాలతోయున్న
योजनैः इव	యోజనములవలె
अनुक्रोश संपन्नैः	సానుభూతిసంపన్నులైన.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

योजनैः युक्तः यः जनैः युक्तः జనులతో కూడియున్నది
असौ అటువంటి ఈ దేశము
कस्य ఎవరికి
न प्रियः भवेत् ప్రియమైనది కాకుండా ఉంటుంది

భావము – ఈ దేశము (ఆర్యావర్తము) పుణ్యప్రదేశాలెన్నో కల్గినది. ప్రతి క్రోశమునకు అన్నపానాదులతోడి విశ్రాంతి స్థలాలతో యున్న యోజనములవలె సానుభూతిసంపన్నులైన జనులతో కూడియున్నది. అటువంటి ఈ దేశము ఎవరికి ప్రియమైనది కాకుండా ఉంటుంది

వ్యాఖ్య – 8 మైళ్ళు ఒక యోజనం. ఒక క్రోశమంటే 2 మైళ్ళు. అంటే 4 క్రోశాలు ఒక యోజనం. ప్రతి క్రోశం సంపన్నమంటే అన్న, సస్య, జలాదులను సమృద్ధిగా కల్గియుందని అర్థం. అంటే దేశంలోని ప్రతి భాగమూ సుసంపన్నమైనదేనని భావం. దేశం పక్షంలో योजनैः శబ్దాన్ని यः जनैः అని విడదీస్తే अनुक्रोश संपन्नैः योजनैः సానుభూతిసంపన్నులైన జనం అనే అర్థం వస్తుంది.

పై వాక్యంలోని ఉత్తరార్థం పూర్వార్థాన్ని సమర్థించే హేతువుతో కూడియున్నందువలన ఇక్కడ కావ్యలింగాలంకార ప్రయోగమున్నది. अनुक्रोश అనే శ్లిష్టశబ్దము ఉపమాలంకారానికి ఉపయుక్తమైనది. योजनैः इव योजनैः అనే ప్రయోగంలో యమకమనే శబ్దాలంకార ప్రయోగమున్నది. అనుష్టుప్ ఛందస్సు.

నిషధపురి వర్ణనం:

29. तस्य विषयमध्ये निषधो नामास्ति जनपथः प्रथितः ।
तत्र पुरी पुरुषोत्तमनिवासयोग्यास्ति निषधेति ।।

पदविभागः तस्य, विषयमध्ये, निषधः, नाम अस्ति, जनपथः, प्रथितः, तत्र, पुरी, पुरुषोत्तमनिवासयोग्या, अस्ति, निषध, इति.

तस्य विषयमध्ये ఆ దేశపు మధ్యలో (విషయం = దేశం)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

	అనగా ఆర్యావర్తం మధ్యభాగంలో
निषधः नाम	నిషధమనే పేరు కల్గిన
प्रथितः जनपथः	ప్రసిద్ధినందిన జనపదము
अस्ति	ఉన్నది.
निषधा इति पुरी	ఈ నిషధనగరము
पुरुषोत्तमनिवासयोग्या	పురుషోత్తముని నివాసమనదగిన / ఉత్తమపురుషుల నివాసమై
तत्र अस्ति	అక్కడయున్నది.

భావము – ఆర్యావర్తపు మధ్యలో నిషధమనే పేరు కల్గిన ప్రసిద్ధినందిన జనపదము ఉన్నది. ఈ నిషధనగరము పురుషోత్తముడైన విష్ణుమూర్తి నివాసము, ఉత్తమపురుషుల నివాసము కాదగినదిగా అక్కడయున్నది.

వ్యాఖ్య – ఇక్కడనుంచి నిషధనగర వర్ణన ప్రారంభమైంది. पुरुषोत्तम निवास योग्या అనటంలో పురుషోత్తముడైన విష్ణుమూర్తి నివాసం అంటే వైకుంఠ సదృశంగా ఉన్నదని అర్థం. ఈ శ్లోకం ఆర్యా అనే మాత్రాఛందస్సులో ఉన్నది. నాలుగు పాదాల్లో వరుసగా 12, 1 , 12, 1 మాత్రలను కల్గియున్నది.

30. जननीति मुदितमनसा सततं सुस्वामिना कृतानन्दा ।
सा नगरी नगतनया गौरीव मनोहरा भाति ।।

పదవిభాగః जननीति, मुदितमनसा, सततं, सुस्वामिना, कृतानन्दा, सा, नगरी, नगतनया, गौरीव, मनोहरा, भाति.

जननीति जननी इति जननीति	తల్లియైనందున జనులనీతియుత ప్రవర్తనచే
मुदित मनसा	ముదితమనస్కుడైన
सुस्वामिना	మంచి పాలకునిచే
सुस्वामिना	తన మంచి కుమారుడైన కార్తికేయునిచే
कृतानन्दा	ఆనందమందిన
मनो हरा भाति	మనస్సునందు హరుని నిలుపుకొన్న

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

नगतनया गौरी इव — పర్వతపుత్రి గౌరీదేవి వలె
नगतनया न गत नया — న్యాయపాలనను కోల్పోని
सा नगरी — ఆ నిషధనగరము
सततम् — ఎల్లప్పుడు
मनो हरा भाति — మనోహరముగా ప్రకాశిస్తున్నది.

భావం— తల్లియైనందున తన మంచి కుమారుడైన కార్తికేయునిచే ఆనందమందిన, మనస్సునందు హరుని నిలుపుకొన్న పర్వతపుత్రి గౌరీదేవి వలె, జనులనీతియుత ప్రవర్తనచే ముదితమనస్కుడైన, మంచి పాలకునిచే న్యాయపాలనను కోల్పోని ఆ నిషధనగరం ఎల్లప్పుడు మనోహరంగా ప్రకాశిస్తున్నది.

వ్యాఖ్య —ఈ శ్లోకంలో కవి నిషధనగరాన్ని పార్వతీదేవితో పోలుస్తూ, నగరపక్షంగానూ-పార్వతీదేవిపక్షంగానూ అన్వయించేలా శ్లిష్ట శబ్దాలను ప్రయోగించాడు. శ్లిష్టోపమాలంకారప్రయోగం చేసాడు. ఆర్యా ఛందస్సు.

గద్యం यस्यामभ्रंलिहेन्द्रनीलशालशिखरसहस्रनिभृतांशुजालबालशाद्वलाङ्कुराग्रग्रासलालसाः स्खलन्तः खे खेदयन्ति मध्येदिनं सादिनं रविरथतुरङ्गमाः ।

यस्याम् = ఆర్యావర్తమునందు

अभ्रंलिह इन्द्रनील शाल शिखर सहस्र = అంబరాన్ని చుంబిస్తున్న ఇంద్రనీలమణులచే నిర్మితమైన వేలకొలదీ భవన శిఖరాలనుండి

मध्येदिनम् = దినమధ్యమునందు

निभृतांशुजाल बालशाद्वलाङ्कुराग्र ग्रास लालसाः పరచుకున్న తీక్ష్ణమైన కిరణములను లేత గరిక కొసలుగా భ్రమించి తినివేయాలనే లాలసతో

स्खलन्तः = తప్పుచేస్తున్న

रविरथतुरङ्गमाः = సూర్యరథానికి బంధించిన అశ్వాలు

सादिनम् = రథికునికి खे = ఆకాశమునందు

खेदयन्ति = ఖేదాన్ని కల్గిస్తున్నాయి.

భావం – ఆర్యావర్తమునందు అంబరాన్ని చుంబిస్తున్న ఇంద్రనీలమణులచే నిర్మితమైన వేలకొలదీ భవన శిఖరాలనుండి దినమధ్యమునందు పరచుకున్న తీక్ష్ణమైన కిరణములను లేత గరిక కొసలుగా భ్రమించి తినివేయాలనే లాలసతో తప్పుచేస్తున్న సూర్యరథానికి బంధించిన అశ్వాలు రథికునికి ఆకాశమునందు ఖేదాన్ని కల్గిస్తున్నాయి.

వ్యాఖ్య – మిట్టమధ్యాహ్నం సూర్యుని నుండి సూటిగా, తీక్ష్ణంగా ప్రసరించే కిరణాలు నీలమణులపై పడినప్పుడు ప్రతిఫలించే వాడియైన కిరణాలు గరికపోచలుగా భ్రమింపజేస్తున్నాయని భావము. వాటిని ఆరగించాలనే భ్రమతో అశ్వాలు అతివేగంగా పరుగుపెట్టటం రథసారథికి కష్టం కల్గిస్తూంది. ఈ విధంగా భ్రాంతిమదలంకారం నిగూఢంగా ప్రయోగించబడింది. అతిశయోక్త్యలంకారం కూడ భాసిస్తుంది.

గద్యం – **यस्यां च स्फटिकमणिशिलानिबद्धभवनप्राङ्गणगतासु संचरद् गृहिणी चरणालक्तक- पदपङ्क्तिषु पतन्ति निर्मलसलिलाभ्यन्तरतरत्तरुणारुण कमलकाङ्क्षया मुग्धमधुपपटलानि।**

यस्यां च = నిషధ నగరమునందు

स्फटिकमणिशिलानिबद्धभवनप्राङ्गणगतासु స్ఫటికమణిశిలానిర్మిత భవనప్రాంగణాల్లో కనబడుతున్న

संचरद् गृहिणी चरणालक्तकपदपङ्क्तिषु సంచరించే గృహిణుల చరణపారాణిముద్రలను

निर्मल सलिलाभ्यन्तरतरत् तरुणारुण कमल काङ्क्षया నిర్మలమైన నీటిపై తేలియాడుతున్న కోమలమైన ఎర్రకలువలుగా భ్రమించి వాటిని చేరాలనే ఆశతో

मुग्ध मधुप पटलानि = అమాయక మధుప పటలములు

पतन्ति = పడిపోతున్నాయి.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

భావం - నిషధ నగరంలో స్ఫటికమణిశిలానిర్మిత భవనప్రాంగణాల్లో కనబడుతున్న సంచరించే గృహిణుల చరణపారాణిముద్రలను నిర్మలమైన నీటిపై తేలియాడుతున్న కోమలమైన ఎర్రకలువలుగా భ్రమించి వాటిని చేరాలనే ఆశతో అమాయక మధుపటలములు వాటిపై పడిపోతున్నాయి.

వ్యాఖ్య – స్ఫటికమణిశిలలతో నిర్మితమైన ప్రాంగణావరణము నిర్మలమైన నీటి కొలనువలెనూ, అక్కడ పడిన పారాణిపాదముద్రలు కోమలమైన ఎర్రకలువలవలెను భ్రమింపజేస్తున్నాయని ఇక్కడ భ్రాంతిమదలంకారం ప్రయోగించాడు.

గద్యం – **यस्यां च विविधमणिनिर्मितवासभवनभव्यमित्तिषु स्वच्छासु स्वां छायामवलोकयन्त्यः कृतापरस्त्रीशङ्काः कथमपि प्रत्यानीयन्ते प्रियैः प्रियतमाः**

यस्यां च = ఆ నగరమునందు

विविध मणिनिर्मित वासभवन भव्य मित्तिषु = వివిధ మణులతో నిర్మించిన వాసభవనాల గోడలపై

स्वच्छासु स्वां छायाम् अवलोकयन्त्यः = స్వచ్ఛంగా ప్రతిఫలిస్తున్న తమ ప్రతిబింబములను గమనించి

कृता परस्त्रीशङ्काः పరస్త్రీలుగా కల్గిన శంకలను

कथमपि प्रत्यानीयन्ते प्रियैः प्रियतमाः = ప్రియులు ఏదోవిధంగా తమ ప్రియతములకు కల్గిన శంకలను తొలగింపజేసారు.

భావం - ఆ నగరమునందు వివిధ మణులతో నిర్మించిన వాసభవనాల గోడలపై స్వచ్ఛంగా ప్రతిఫలిస్తున్న తమ ప్రతిబింబములను గమనించి పరస్త్రీలుగా భ్రమించిన తమ ప్రియతముల శంకలను ప్రియులెలాగో తొలగించివేసారు.

వ్యాఖ్య - ఇక్కడ కూడ భ్రాంతిమదలంకార ప్రయోగమే!

గద్యం – **यस्यां च दिव्यदेवकुलालंकृताःस्वर्गाः इव मार्गाः, सततमपांसुवसनाः**

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सागरा इव नगराः, समत्तवारणानि वनानीव भवनानि, सुरसेनान्विताः स्वर्गभूपा इव कूपाः, अधिकंधरोद्देशमु- द्भासयन्तो हारा इव विहाराः।

यस्यां च दिव्यदेवकुलालंकृताःस्वर्गाः इव मार्गाः

यस्यां च ఆ నగరమునందు

मार्गाः రహదారులన్నియు

दिव्य देवकुल अलंकृताः దివ్యమైన పవిత్రాలయాలతో అలంకరించబడి

दिव्य देवकुल अलंकृताः గొప్ప దేవతా సమూహములతో అలంకరించబడిన

स्वर्गाः इव స్వర్గముల వలె

सततमपांशुवसनाः सागरा इव नगराः

सततम् अपांशु वसनाः ఎల్లప్పుడూ శుభ్రమైన వస్త్రములను ధరించి

सततम् अपां शुवसनाः ఎల్లప్పుడూ నీటితెరలచే చుట్టబడిన

सागरा इव नगराः మహాసముద్రములవంటి పౌరులు

समत्तवारणानि वनानीव भवनानि

समत्तवारणानि वनानि इव మదపుటేనుగులతో నిండిన అడవుల వంటి

भवनानि భవనాలు

सुरसेनान्विताः स्वर्गभूपा इव कूपाः

सु रसेन अन्विताः మంచినీటితో నిండియున్న

सुर सेना अन्विताः దేవసేనలతో అనుసరింపబడిన

स्वर्ग भूपाः इव స్వర్గలోకపు రాజులవంటి कूपाः బావులు

अधिकंधरोद्देशमुद्भासयन्तो हारा इव विहाराः

विहाराः బౌద్ధవిహారములు

अधि कंधरोद्देशम् उद्भासयन्तः కంఠసీమకు శోభను చేకూర్చుతున్న

हारा इव హారములవలె

अधिकं धरोद्देशम् उद्भासयन्तः భూభాగమంతటినీ మరింతగా శోభింపజేస్తున్నాయి

भावमु – ఆ నగరమునందు రహదారులన్నియు దివ్యమైన పవిత్రాలయాలతో అలంకరించబడి గొప్ప దేవగణములతో అలంకరించబడిన స్వర్గములవలెనున్నవి. ప్రజలందరు శుభ్రమైన వస్త్రములు ధరించి నీటితెరలను నిండుగా ధరించిన మహాసముద్రములవలె ఉన్నారు. భవంతులన్నియు మదగజములతో నిండిన అడవులవలెనున్నవి. బావులన్నియు మంచినీటితో నిండియుండి సైన్యములతో కూడి స్వర్గమును పాలించుచున్న రాజులవలె నున్నవి. బౌద్ధవిహారములు ఆ దేశపు భూభాగములను కంఠసీమను మరింత శోభాయమానంగా అలంకరించే హారములవలె మరింతగా శోభింపజేస్తున్నవి.

వ్యాఖ్య – శ్లిష్టోపమాలంకారప్రయోగాన్ని ఈ శ్లోకంలో చూడవచ్చు.

గద్యం – **यस्यां च बहुलक्षणाः सुधावन्तो दश्यन्ते तःप्रचुराः प्रासादाः बहिश्च वारणेन्द्राः सुशोभितरङ्गाः समालोक्यन्ते न्तःसङ्गीतशाला बहिश्च क्रीडाकमल दीर्घिकाः, बहुधान्यनिरुद्धाः कथमप्यभिगम्यन्ते तःपण्यस्त्रियो बहिश्च क्षेत्रभूमयः नानाशुकविभूषणाः शोभन्तेतःशुभ्राः बहिश्च सहकारवनराजयः ससौगन्धिकप्रसारा विराजन्ते न्तर्विपणयो बहिश्च सलिलाशयाः.**

ससौगन्धिकप्रसारा विराजन्ते अन्तः विपणयः बहिः च सलिलाशयाः.

यस्यां च = ఆ నగరమునందు

अन्तः = లోపల

बहुलक्षणाः बहुल क्षणाः = పెద్ద భూస్వాములు,

सुधावन्तः = తెల్లటిసున్నముతో దిద్దబడిన

प्रचुराः प्रासादाः = అనేక ప్రాసాదాలు,

बहिः च బయట बहु लक्षणाः = ఉత్సవశోభలెన్నో కల్గిన

सु धावन्तः చక్కగా పరుగులు పెట్టే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

वारणेन्द्राः = ఏనుగులు दृश्यन्ते = కనబడతాయి.

अन्तः = లోపల सुशोभित रङ्गाः = చక్కగా శోభిస్తున్న రంగస్థలాలతో

सङ्गीतशाला = సంగీత, నాట్యశాలలు,

बहिश्च బయట सुशोभि तरङ्गाः = సుందరమైన తరంగాలతో

क्रीडाकमल दीर्घिकाः = కమలములతో నిండిన క్రీడా సరోవరాలు

समालोक्यन्ते = కనుపిస్తాయి.

अन्तः = లోపల

बहुधा अन्य निरुद्धाः = అనేకమంది విటులచే చుట్టుముట్టబడిన

पण्यस्त्रियः = వేశ్యలున్నారు.

कथमपि = ఏదోవిధంగా (ఆ విటులు) अभिगम्यन्ते = వారిని చేరుకుంటారు.

बहिश्च బయట कथमपि = ఏదోవిధంగా (అతి కష్టంతో)

अभिगम्यन्ते = చేరుకోగలిగే

बहु धान्य निरुद्धाः = ధాన్యంతో పుష్కలంగా నిండియున్న

क्षेत्रभूमयः = పంటభూములు ఉన్నాయి.

अन्तःसभाः = లోపల సభాస్థలులు

नाना अशुकवि भूषणाः అనేకమంది ఆశుకవులతో అలంకరింపబడి ఉన్నాయి.

बहिश्च బయట

नानाशुक विभूषणाः = అనేకవిధములైన చిలుకలతో అలంకరించబడిన

सहकार वन राजयः = తీయని మామిడిచెట్ల వరుసలు

शोभन्ते = శోభిస్తున్నాయి.

अन्तः = లోపల

स सौगन्धिक प्रसाराः = అంతటా విస్తరించిన సుగంధ ద్రవ్యాల

In Public domain. Digitization Muthulakshmi Research Academy

विपणयः = విక్రయశాలలు

शुभ्राः विराजन्ते = ఆహ్లాదకరంగా ప్రకాశిస్తాయి.

बहिश्च బయట

सौगन्धिक प्रसाराः సుగంధాలు వెదజల్లుతున్న

सलिलाशयाः = కమలాలతో కూడిన జలాశయాలున్నాయి.

భావము – ఆ నగరమునందు లోపల పెద్ద భూస్వాములు, తెల్లటిసున్నముతో దిద్దబడిన అనేక ప్రాసాదాలు, బయట ఉత్సవశోభలెన్నో కల్గిన చక్కగా పరుగులు పెట్టే ఏనుగులు కనబడతాయి. లోపల చక్కగా శోభిస్తున్న రంగస్థలాలతో సంగీత, నాట్యశాలలు, బయట సుందరమైన తరంగాలతో కమలాలతో నిండిన క్రీడా సరోవరాలు కనుపిస్తాయి. లోపల అనేకమంది విటులచే చుట్టుముట్టబడిన వేశ్యలున్నారు. ఏదోవిధంగా (ఆ విటులు) వారిని చేరుకుంటారు. బయట ఏదోవిధంగా (అతి కష్టంతో) చేరుకోగలిగే ధాన్యంతో పుష్కలంగా నిండియున్న పంటభూములు ఉన్నాయి. లోపల సభాస్థలులు అనేకమంది ఆశుకవులతో అలంకరింపబడి ఉన్నాయి. బయట అనేకవిధములైన చిలుకలతో అలంకరించబడిన తీయని మామిడిచెట్ల వరుసలు శోభిస్తున్నాయి. లోపల అంతటా విస్తరించిన సుగంధ ద్రవ్యాల విక్రయశాలలు, బయట సుగంధాలు వెదజల్లుతున్న కమలాలతో కూడిన జలాశయాలు ఆహ్లాదకరంగా ప్రకాశిస్తున్నాయి.

వ్యాఖ్య – శ్లిష్టశబ్ద ప్రయోగంతో నిషధనగరపు శోభలనీ, అలాగే నగరపు శివార్లతో సహా చుట్టుప్రక్కల సంతరించుకున్నశోభలనీ మనోహరంగా వర్ణించి నిషధనగరం లోపలా వెలుపాలా కూడ అద్భుత సౌందర్యంతో విరాజిల్లే నగరంగా వర్ణించాడు కవి.

किं बहुना

31. भूमयो बहिरन्तश्च नानारामोपशोभिताः।
कुर्वन्ति सर्वदा यत्र विचित्रवयसां मुदम्।।

पदविभागः भूमयः, बहिः, अन्तः, च, नानारामोपशोभिताः, कुर्वन्ति, सर्वदा,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

यत्र, विचित्रवयसां, मुदम्.

यत्र सर्वदा	ఆ నగరంలో ఎల్లప్పుడూ
बहिः अन्तः च	బయట లోపలా కూడ
भूमयः	వివిధ ప్రదేశాలు
नाना आरामोपशोभिताः	అనేక ఉద్యానాలతో శోభిస్తూ
नाना रामोपशोभिताः	అనేకమంది అందమైన పడతులతో శోభిస్తూ
विचित्रवयसाम्	అనేక వర్ణసమ్మిళితములైన పక్షులకు
विचित्रवयसाम्	వివిధ రాగరంజితమైన యౌవ్వనవయస్కులకు
मुदम् कुर्वन्ति	సంతోషాన్ని కల్గిస్తాయి.

భావం - ఆ నగరంలో ఎల్లప్పుడూ బయట లోపలా కూడ అనేక ఉద్యానాలతో శోభిస్తూ అనేక వర్ణములతో శోభిస్తున్న పక్షులకు, అనేకమంది అందమైన పడతులతో శోభిస్తూ రాగరంజితమైన యౌవ్వనవయస్కులకు సంతోషాన్ని కల్గిస్తాయి.

వ్యాఖ్య – శ్లిష్టశబ్ద ప్రయోగంతో నగరం లోపలా, వెలుపలా కూడా ఉన్న మనోహరమైన ఉద్యానాలూ, కనువిందు చేసే పక్షులు, యౌవనవంతులైన యువతీయువకులతో నిండియున్నట్లు వర్ణించాడు ఆర్యా ఛందస్సు.

గద్యం – **यस्यां च भक्तभाजो देवतायतनेषु देवताः सन्निधाना दृश्यन्ते, हट्टेषु वणिग्जनाः. अक्षरसावधानाः कविगोष्ठिषु कवयो विलोक्यन्ते द्यूतस्थानेषु द्यूतकाराः. कान्तारागप्रियाः करिणो राजद्वारेषु संचरन्ति वेश्याङ्गणेषु भुजङ्गाः।**

यस्यां च भक्तभाजो देवतायतनेषु देवताः सन्निधाना दृश्यन्ते हट्टेषु वणिग्जनाः

यस्यां च ఆ నగరమునందు

देवतायतनेषु = దేవాలయాల్లో देवताः = దేవతలు,

सन्निधानाः = సన్నిధానంలో ఉన్న

भक्तभाजः = భక్తులు, (భక్త = అన్నం, భక్తులు)

हट्टेषु = వాణిజ్యవీధులయందు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सन्निधानाः = దగ్గరగా ఉన్న

भक्तभाजः = అన్నాన్ని అమ్మే

वणिग्जनाः = వ్యాపారులు

दृश्यन्ते కనబడతారు.

अक्षरसावधानाः कविगोष्ठिषु कवयो विलोक्यन्ते द्यूतस्थानेषु द्यूतकाराः

कविगोष्ठिषु = కవిగోష్ఠులందు

कवयः = కవులు

अक्षरसावधानाः अक्षर सावधानाः = అక్షరవిన్యాసంలో సావధానచిత్తులై,

द्यूतस्थानेषु = జూదశాలల్లో

द्यूतकाराः = జూదరులు

अक्षरसावधानाः अक्ष रस अवधानाः = పాచికలను విసరటంలో నిమగ్నమై

विलोक्यन्ते = కనబడతారు.

कान्तारागप्रियाः करिणो राजद्वारेषु संचरन्ति वेश्याङ्गणेषु भुजङ्गाः

राजद्वारेषु రాజభవన ద్వారములందు

कान्तारागप्रियाः कान्तार अग प्रियाः = అటవీ మార్గములయందలి సల్లక్యాది వృక్షాలను ఇష్టపడే

करिणः = ఏనుగులు

संचरन्ति = సంచరిస్తాయి.

वेश्याङ्गणेषु = వేశ్యావాటికలయందు

कान्तारागप्रियाः कान्ता राग प्रियाः = కాంతానురక్తులైన

भुजङ्गाः = విటులు

संचरन्ति = సంచరిస్తారు.

భావం - ఆ నగరంలో దేవాలయాల్లో సన్నిధానంలోనున్న భక్తులతో దేవతలు,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వాణిజ్యవీధులయందు దగ్గరగా ఉన్న అన్నాన్ని విక్రయించే వ్యాపారులు కనబడతారు. కవిగోష్ఠులందు అక్షరవిన్యాసంలో సావధానచిత్తులైన కవులు, జూదశాలల్లో పాచికలను విసరటంలో నిమగ్నమైన జూదరులు కనబడతారు. రాజభవన ద్వారములందు అటవీ మార్గములయందలి వృక్షములను ఇష్టపడే ఏనుగులు సంచరిస్తాయి. వేశ్యావాటికలయందు కాంతానురక్తులైన విటులు సంచరిస్తారు.

గద్యం – यस्यां च चतुरुदधि वेलाविराजितसकलधराचक्रचूडामणौ मणिकर्मनिर्मितरम्यहर्म्यतया सुरपतिपुरीपराभवकारिण्याम्. अव्ययभावो व्याकरणोपसर्गेषु न धनिनां गृहेषु . दानविच्छित्ति- रुन्मद्यत्करिकपोलमण्डलेषु न त्यागिगृहेषु. भोगभङ्गो भुजङ्गेषु न विलासिलोकेषु. स्नेहक्षयो रजनिविरामविरमत्प्रदीपपात्रेषु न प्रतिपन्नजनहृदयेषु. कूटप्रयोगो गीततानविशेषेषु न व्यवहारेषु. वृत्तिकलहो वैयाकरणच्छात्रेषु न स्वामि भृत्येषु. स्थानकभेदश्चित्रकेषु न सत्पुरुषेषु।

వాక్యభాగ విశ్లేషణః यस्यां च चतुरुदधि वेला विराजित सकल धरा चक्र चूडामणौ मणिकर्म निर्मित रम्य हर्म्यतया सुरपति पुरी पराभव कारिण्याम्. अव्ययभावः व्याकरण उपसर्गेषु न धनिनां गृहेषु दानविच्छित्तिः उन्मद्यत् करिकपोलमण्डलेषु न त्यागिगृहेषु. भोगभङ्गः भुजङ्गेषु न विलासिलोकेषु स्नेहक्षयः रजनि विराम विरमत् प्रदीप पात्रेषु न प्रतिपन्न जनहृदयेषु. कूटप्रयोगः गीत तान विशेषेषु न व्यवहारेषु वृत्तिकलहः वैयाकरण छात्रेषु न स्वामि भृत्येषु. स्थानकभेदः चित्रकेषु न सत्पुरुषेषु.

यस्यां च चतुरुदधि वेला विराजित सकल धरा चक्र चूडामणौ मणिकर्म निर्मित रम्य हर्म्यतया सुरपति पुरी पराभव कारिण्याम्

सकल = సమస్త

धराचक्रचूडामणौ = భూమండలానికీ చూడమణివంటి

चतुर् उदधि = చతుస్సాగరాల वेला = తీరాల రూపంలో

विराजित సుశోభితమై, मणिकर्मनिर्मित = మణులతో నిర్మితమైన

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

रम्यहर्म्यतया = రమ్యమైన హర్మ్యములున్న కారణంగా

सुरपतिपुरी = సురపతియైన ఇంద్రుని నగరమును (అమరావతిని)

पराभवकारिण्याम् = పరాభవిస్తున్నట్లున్న

यस्यां च = ఆ నగరమందు

अव्ययभावः व्याकरण उपसर्गेषु न धनिनां गृहेषु दानविच्छित्तिः उन्मद्यत् करिकपोलमण्डलेषु न त्यागिगृहेषु

व्याकरणोपसर्गेषु = వ్యాకరణమునందలి ఉపసర్గలయందు

अव्ययभावः అవ్యయములున్నవి గాని,

अव्ययभावः = వ్యయపరచరాదన్న (పరోపకారానికై) భావం

न धनिनां गृहेषु = ధనికుల గృహములయందు లేదు.

दानविच्छित्ति रुन्मद्यत्करिकपोलमण्डलेषु न त्यागिगृहेषु

दानविच्छित्तिः = మదస్రవంతి విచ్ఛిన్నం కావటం

उन्मद्यत् = మత్తిల్లిన

करिकपोलमण्डलेषु గజముల కుంభస్థలములందే కాని

दानविच्छित्तिः = దానప్రవాహం ఆగిపోవటం

न त्यागिगृहेषु = దాతల గృహములందు లేదు.

भोगभङ्गः भुजङ्गेषु न विलासिलोकेषु,

भुजङ्गेषु = సర్పములయందు

भोगभङ्गः = పడగను దించటమున్నది కాని

विलासिलोकेषु = విలాసవంతుల లోకమందు

न भोगभङ्गः = భోగానికి భంగము కల్గటమన్నది లేదు.

स्नेहक्षयः रजनि विराम विरमत् प्रदीप पात्रेषु न प्रतिपन्न जनहृदयेषु

रजनिविराम = రాత్రి ముగిసే సమయానికి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

विरमत् प्रदीपपात्रेषु = ఆరిపోతున్న దీపపు ప్రమిదలయందు

स्नेहक्षयः = తైలక్షయమున్నది కాని

स्नेहक्षयः = స్నేహభావ క్షీణత

न प्रतिपन्नजनहृदयेषु = అవగాహనకల్గిన జానహృదయములందు కాదు.

कूटप्रयोगः गीत तान विशेषेषु न व्यवहारेषु.

गीततानविशेषेषु = విశేషమైన సంగీత కార్యక్రమాల్లో

कूटप्रयोगः = కూటతానమనే ప్రత్యేకమైన తాళప్రయోగమున్నది కాని

कूटप्रयोगः = కుటిలమైన పద్ధతుల ప్రయోగం

न व्यवहारेषु = వ్యవహారములందు లేదు.

वृत्तिकलहः वैयाकरण छात्रेषु न स्वामि भृत्येषु

वैयाकरणच्छात्रेषु = వ్యాకరణ విద్యార్థులయందు

वृत्तिकलहः = వృత్తులనుగుర్తించటమునందు (పాణిని సూత్రాల అర్థవివేచనయందు) కలహాలున్నవికాని

वृत्तिकलहः = వృత్తికి సంబంధించిన కలహాలు

न स्वामि भृत्येषु = స్వామికీ, భృత్యునికీ మధ్య లేవు.

स्थानकभेदः चित्रकेषु न सत्पुरुषेषु.

स्थानकभेदः = భంగిమలయందలి భేదాలు

चित्रकेषु = వర్ణచిత్రములయందున్నవి కాని

स्थानकभेदः = దర్శనీయ, రక్షణీయ ప్రదేశాలను ధ్వంసం చేయటం

न सत्पुरुषेषु = సజ్జనులయందు లేదు.

భావం – సమస్త భూమండలానికీ చూడమణివంటి చతుస్సాగరాల తీరాల రూపంలో శుశోభితమై, మణులతో నిర్మితమైన రమ్యమైన హర్మ్యములున్న కారణంగా సురపతియైన ఇంద్రుని నగరమును (అమరావతిని) పరాభవిస్తున్నట్లున్న ఆ నగరమందు వ్యాకరణమునందలి ఉపసర్గలయందు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అవ్యయములున్నవి గాని, వ్యయపరచరాదన్న (పరోపకారానికై) భావం ధనికుల గృహములయందు లేదు. మదస్రవంతి విచ్ఛిన్నం కావటం మత్తిల్లిన గజముల కుంభస్థలములందే కాని దానప్రవాహం ఆగిపోవటం దాతల గృహములందు లేదు. సర్పములయందు పడగను దించటమున్నది కాని విలాసవంతుల లోకమందు భోగానికి భంగము కల్గటమన్నది లేదు. రాత్రి ముగిసే సమయానికి ఆరిపోతున్న దీపపు ప్రమిదలయందు తైలక్షయమున్నది కాని స్నేహభావ క్షీణత అవగాహనకల్గిన సహృదయములందు కాదు. విశేషమైన సంగీత కార్యక్రమాల్లో కూటతానమనే ప్రత్యేకమైన తాళప్రయోగమున్నది కాని కుటిలమైన పద్ధతుల ప్రయోగం వ్యవహారములందు లేదు. వ్యాకరణ విద్యార్థులయందు వృత్తులను గుర్తించటమునందు (పాణిని సూత్రాల అర్థవివేచనయందు) కలహాలున్నవి కాని వృత్తికి సంబంధించిన కలహాలు స్వామికీ, భృత్యునికీ మధ్య లేవు. భంగిమలయందలి భేదాలు వర్ణచిత్రములయందున్నవి కాని దర్శనీయ, రక్షణీయ ప్రదేశాలను ధ్వంసం చేయటం సజ్జనులయందు లేదు.

32. त्रिदिवपुरसमृद्धिस्पर्धया भान्ति यस्यां
सुरसदनशिखाग्रेष्वाग्रहग्रन्थिनद्धाः।
नभसि पवनवेल्लत्पलल्लवैरुल्लसद्भिः
परममिह वहन्त्यो वैभवं वैजयन्त्यः।।

पदविभागः त्रिदिवपुर, समृद्धिस्पर्धया, भान्ति यस्यां, सुरसदनशिखाग्रेषु, आग्रह ग्रन्थिनद्धाः, नभसि, पवनवेल्लत्पल्लवैः, उल्लसद्भिः, परमम्, इह, वहन्त्यः, वैभवम्, वैजयन्त्यः.

त्रिदिवपुर	దేవతల నగరపు
समृद्धिस्पर्धया	సమృద్ధితో పోటీపడుతూ,
सुरसदनशिखाग्रेषु आग्रह	దేవతల భవన శిఖరాలను పరిగ్రహిస్తూ,
यस्याम्	ఈ నగరమునందు
ग्रन्थिनद्धाः	పైకొసలు ముడివేయబడి,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

नभसि इह — ఆకాశమునందు
पवनवेल्लत्पल्लवैः — గాలికి కదలుతున్న తమ పట్టు వస్త్రములతో
उल्लसद्भिः — ఉల్లాసముతో కూడిన
वैजयन्त्यः — పతాకాలు
परमम् वैभवम् — గొప్ప వైభవమును
वहन्त्यः — చాటుతూ
भान्ति — ప్రకాశిస్తున్నాయి.

భావం — దేవతల నగరపు సమృద్ధితో పోటీపడుతూ, దేవతల భవన శిఖరాలను పరిగ్రహిస్తూ, ఈ నగరమందు ముడివేయబడి కట్టబడి, ఆకాశమునందు గాలికి రెపరెపలాడుతున్న తమ పట్టు వస్త్రములతో ఉల్లాసముతో కూడిన పతాకాలు గొప్ప వైభవమును చాటుతూ ప్రకాశిస్తున్నాయి.

వ్యాఖ్య — భాగ్యవంతుల భవనాలపై వారి వైభవచిహ్నంగా పతాకాలను ఎగురవెయ్యటం అప్పటి పద్ధతిగా ఉండేది. కవి ఈ వైభవాన్ని అతిశయోక్త్యలంకార ప్రయోగంతో దేవతల నగరమైన అమరావతీనగరంతో ప్రత్యక్షంగా పోటీ పడుతున్నట్లు పోల్చాడు. మాలినీ ఛందస్సు.

अपि च,

33. चार्वी सदा सदाचारसज्जसज्जनसेविता ।
नगरी न गरीयस्या संपदा सा विवर्जिता ।।

पदविभागः चार्वी, सदा, सदाचार, सज्ज, सज्जनसेविता, नगरी, न, गरीयस्या, संपदा, सा, विवर्जिता.

सदा — ఎల్లప్పుడూ
सदाचार सज्ज — సదాచారతత్పరులైన
सज्जनसेविता — సజ్జనులతో సేవింపబడే
सा चार्वी नगरी — ఆ మనోజ్ఞమైన నగరము
गरीयस्या संपदा — గొప్పవైన సంపదలు
न विवर्जिता — లేకుండగా లేదు.

భావం — ఎల్లప్పుడూ సదాచారతత్పరులైన సజ్జనులతో సేవింపబడే ఆ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మనోహరనగరం గొప్పవైన సంపదలు కూడ లేకుండా లేదు.

వ్యాఖ్య – సజ్జనులవద్ద లక్ష్మి ఉండదనేది లోకసామాన్యోక్తి. అందుకు విరుద్ధంగా ఆ నగరంలో సజ్జనులు సదాచారసంపన్నులైననూ వారి వద్ద కలిమి కూడ కొలువై ఉందని చెప్పటం కవి భావంగా కనుపిస్తుంది. ఈ శ్లోకం అనుష్టుప్ ఛందస్సులో కూర్చబడింది. सदा सदाचार, सज्ज सज्जना, नगरी न गरीयसी అనే జంటపదాల ప్రయోగం యమకాలంకార ప్రయోగాన్ని చూపుతుంది.

గద్యం तस्यामासीन्निजभुजयुगलबलविदलितसकलवैरिवृन्दसुन्दरीनेत्र-नीलोत्पलगलद्बहल-बाष्पपूरप्लवमानप्रतापराजहंसः, सकलजलनिधिवेलावन-निखातकीर्तिस्तम्भ भूषितभुवनवलयः, विश्वंभराभोग इव बहुधारणक्षमः, प्रासाद इव नवसुधाहारी, रविरिवानेकधामाश्रयः. दनुजलोक इव सदानवः स्त्रीजनस्य, वसिष्ठ इव विश्वामित्रत्रासजननः जनमेजय इव परीक्षितनयः, परशुराम इव परशुभासितः, राघव इवालघुकोदण्डभङ्गरञ्जितजनकः, सुमेरुरिव जातरूपसंपत्तिः, तुहिनाचल इव पुण्यभागीरथीसहितः, चिन्तामणिः प्रणयिनाम्, अग्रणिः संग्रामिकाणाम्, उपाध्यायो ध्ययनविदाम्, आदर्शो दर्शनानाम्, आचार्यः शौर्यशालिनाम्, उपदेशकः शस्त्रशास्त्रस्य, परिवृढो दृढप्रहारिणाम्, अग्रगण्यः पुण्यकारिणाम्, अपश्चिमो विपश्चिताम्, अपाश्चात्यस्त्यगवताम्, अचरमश्चातुर्याचार्याणाम्, अपर्यन्तभूभाराधारस्तम्भभूतभुजकाण्ड- कीलितशालभञ्जिकायमानविजयश्रीः, श्रीवीरसेनसूनुः, समस्तजगत्प्रासादशिरः शेखरीभूतकान्त- कीर्तिध्वजो, राजा, राज्यलक्ष्मीकरेणुकाचापलसंयमनश्रृङ्खलः, खलवृन्दकन्दलदावानला नलो नाम.

तस्याम् = ఆనగరమునందు

नलः नाम राजा = నలుడనే పేరుగల రాజు

आसीत् = ఉండెను.

निज भुज युगल बल विदलित सकल वैरि वृन्द सुन्दरी नेत्र नीलोत्पल गलत् बहल बाष्प पूर प्लवमान प्रताप राजहंसः

In Public domain. Digitization Muthulakshmi Research Academy

निजभुजयुगलबल = తన బాహుద్వయబలముతో

विदलित = నాశనముచేయబడిన सकल = సమస్త

वैरिवृन्द = శత్రుమూకల सुन्दरी = భార్యల

नेत्रनीलोत्पल = నీలికలువల వంటి నేత్రములనుండి

गलत् = జారిన बहल = చిక్కనైన

बाष्पपूर = కన్నీటి ధారలలో

प्रतापराजहंसः = ప్రతాపమనే రాజహంస

प्लवमान = తేలుతున్నది.

सकलजलनिधि वेला वन निखात कीर्तिस्तम्भ भूषित भुवनवलयः,

सकलजलनिधि = సకల మహాసముద్రముల

वेला = తీరములు,

वन = అడవులందు

निखात = నాటబడిన कीर्तिस्तम्भ = కీర్తి స్తంభములచే

भुवनवलयः =భూగోళము भूषित = అలంకరింపబడినది.

विश्वंभरा अभोग इव बहुधारणक्षमः,

बहुधारणक्षमः = बहुधा रण क्षमः = అనేక విధములుగా యుద్ధములు చేయ సమర్థుడు. विश्वंभराभोग इव = విస్తారమైన భూమివలె

बहुधारणक्षमः = बहु धारणक्षमः = అనేక విషయములను భరింపసమర్థుడు.

प्रासाद इव नवसुधाहारी

न वसुधाहारी = (బ్రాహ్మణులకు, దేవతలకు దానముగా ఇవ్వబడిన) భూమిని హరించని వాడు

नवसुधाहारी नव सुधाहारी = క్రొత్తగా సున్నపు లేపనము చేసిన

प्रासाद इव = భవనము వంటివాడు (మనోహరంగా ప్రకాశించేవాడు).

In Public domain. Digitization Muthulakshmi Research Academy

नवसुधाहारी नव सुधाहारी = నవీనమైన సుఖ, శాంతి రూప అమృతమును సేవించినవాడు.

रविः इव अनेकधामाश्रयः रविः इव = సూర్యుని వలె

अनेकधामाश्रयः अनेक धामाश्रयः = అనేక లోకములందు వ్యాపించినవాడు

अनेकधामाश्रयः अनेकधा मा आश्रयः అనేక విధముల లక్ష్ములకు ఆశ్రయమైనవాడు (అనేకవిధ భాగ్యములు కల్గినవాడు)

दनुजलोक इव सदानवः स्त्रीजनस्य

दनुजलोक దనుజలోకము

सदानवः इव स दानवः इव = దానవులతో కూడియున్నట్లు

स्त्रीजनस्य = స్త్రీజనులకు

सदानवः सदा नवः = నిత్య నవ యౌవ్వనుడు.

वसिष्ठ इव विश्वामित्रत्रासजननः

विश्वामित्र त्रास जननः = విశ్వామిత్రునికి భయమును కలుగజేసే

वसिष्ट इव = వసిష్టుని వలె

विश्वामित्रत्रासजननः विश्व अमित्र त्रास जननः = శత్రువులందరిలో భయమును జనింపజేసేవాడు

जनमेजयः इव परीक्षितनयः जनमेजय జనమేజయ మహరాజు

परीक्षितनयः इव परीक्षि तनयः = పరీక్షిత్ పుత్రుడు అయిన విధంగా

परीक्षितनयः परीक्षित नयः = అతడి న్యాయనిబద్ధత పరీక్షించబడినవాడు

परशुराम इव परशुभासितः

परशुभासितः परशु भासितः = గొడ్డలితో భాసించే

परशुराम इव = పరశురామునివలె

In Public domain. Digitization Muthulakshmi Research Academy

परशुभासितः   पर शुभ आसितः = ఇతరుల శ్రేయమును (సౌభాగ్యమును) కోరుకునేవాడు

राघव इव अलघु कोदण्ड भङ्ग रञ्जितजनकः

अलघु कोदण्ड भङ्ग रञ्जित जनकः = పెద్దదైన విల్లును భంగము చేసి జనకుని రంజింపజేసిన

राघव इव = రామునివలె अलघुकः = గౌరవమును పొందినవాడు,

दण्ड भङ्ग रञ्जित जनकः = శిక్షలను భంగముచేసి ప్రజలను రంజింపజేసెను.

सुमेरुः इव जातरूपसंपत्तिः   सुमेरुः = సుమేరుపర్వతము

जातरूप संपत्तिः इव = బంగారు సంపదని కల్గియున్నట్లు

जात रूपसंपत्तिः = పుట్టుకనుండే అందమైన రూపమును కల్గియున్నవాడు.

तुहिन अचल इव पुण्य भागीरथीसहितः

पुण्य भागीरथी सहितः =పవిత్రమైన గంగానదితో కూడియున్న

तुहिन अचल इव = మంచుతో కప్పబడిన పర్వతము వలె (హిమాలయమువలె)

पुण्य भागी रथी सहितः =పుణ్యాత్ముడు, మహారథి, హితకరమైన భావనలు కల్గినవాడు.

चिन्तामणिः प्रणयिनाम्   प्रणयिनाम् = యాచకజనులకు

चिन्तामणिः = చింతామణి వంటివాడు (కోరిన కోరికలను తీర్చే మణి)

अग्रणिः संग्रामिकाणाम् –

संग्रामिकाणाम् = యుద్ధవీరులలో अग्रणिः = అగ్రగణ్యుడు

उपाध्यायः अध्ययनविदाम्

अध्ययनविदाम् = విద్వాంసులకు उपाध्यायः = ఉపాధ్యాయుడు

आदर्शः दर्शनानाम्

दर्शनानाम् వేదాంతాది దర్శనములకు आदर्शः ఆదర్శము / అద్దము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

आचार्यः शौर्यशालिनाम्

शौर्यशालिनाम् = శౌర్యవంతులకు आचार्यः = ఆచార్యుడు

उपदेशकः शस्त्रशास्त्रस्य

शस्त्र शास्त्रस्य = శస్త్రవిద్య శాస్త్రవిద్యల उपदेशकः = ఉపదేశకుడు

परिवृढो दृढप्रहारिणाम्

दृढप्रहारिणाम् = దృఢముగా కొట్టగల్గిన వారికి (శత్రువులకు)

परिवृढः = ప్రభువు.

अग्रगण्यः पुण्यकारिणाम्

पुण्यकारिणाम् = పుణ్యాత్ములందు अग्रगण्यः = అగ్రగణ్యుడు.

अपश्चिमः विपश्चिताम्

विपश्चिताम् = విద్వాంసులలో अपश्चिमः సర్వోన్నతుడు.

अपाश्चात्यः त्यागवताम्

त्यागवताम् = త్యాగశీలురందు अपाश्चात्यः అందరికంటె ముందువాడు.

अचरमः चतुर्य आचार्याणाम्

चातुर्य आचार्याणाम् = చతురులైన నిష్ణాతులయందు

अचरमः = సర్వోత్కృష్టుడు.

अपर्यन्त भूभार आधारस्तम्भभूत भुजकाण्डः कीलित शालभञ्जिकायमान विजयश्रीः,

अपर्यन्त = అంతులేని

भूभार भुजकाण्ड = భూభారమును వహించే భుజముల

आधारस्तम्भभूत = ఆధారస్తంభములకు विजयश्रीः = విజయలక్ష్మి

शालभञ्जिकायमान = ఆటబొమ్మవలె

कीलित = బిగించబడింది. (మేకులతో కొట్టినట్లు)

श्रीवीरसेनसूनुः = శ్రీ వీరసేనుని పుత్రుడు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

समस्तजगत् प्रासाद शिरः शेखरीभूत कान्त कीर्तिध्वजः,

समस्त जगत् प्रासाद शिरः = సమస్తభువనప్రాసాదమస్తకమునకు

शेखरीभूत कान्त कीर्तिध्वजः సుందరమైన కీర్తిపతాకము ఆభరణము.

राज्यलक्ष्मी करेणुका चापल संयमन शृङ्खल

चापल = చంచలమైన राज्यलक्ष्मी करेणुका = రాజ్యలక్ష్మి అనే గజమును

संयमनशृङ्खलः = నియంత్రించటానికి గొలుసువంటివాడు.

खल वृन्द कन्दल दावानलः:

कन्दल = కలుపుమొక్కలవంటి खलवृन्द = దుష్టసమూహములకు

दावानलः = కార్చిచ్చు.

భావం ఆనగరమునందు నలుడనే పేరుగల రాజు ఉండెను. తన బాహుద్వయబలముతో నాశనముచేయబడిన సమస్త శత్రుమూకల భార్యల నీలికలువల వంటి నేత్రములనుండి జారిన చిక్కనైన కన్నీటి ధారలలో ఆతడి ప్రతాపమనే రాజహంస తేలుతున్నది. సకల మహాసముద్రముల తీరములు, అడవులందు నాటబడిన కీర్తి స్తంభములచే భూగోళము అలంకరింపబడినది. అనేక విధములుగా యుద్ధములు చేయ సమర్థుడు. విస్తారమైన భూమివలె అనేక విషయములను భరింపసమర్థుడు. (బ్రాహ్మణులకు, దేవతలకు దానముగా ఇవ్వబడిన) భూమిని హరించని వాడు.

క్రొత్తగా సున్నపు లేపనము చేసిన భవనము వంటివాడు (మనోహరంగా ప్రకాశించేవాడు). నవీనమైన సుఖ, శాంతి రూప అమృతమును సేవించినవాడు. సూర్యుని వలె అనేక లోకములందు వ్యాపించినవాడు. అనేక విధముల లక్ష్ములకు ఆశ్రయమైనవాడు (అనేకవిధ భాగ్యములు కల్గినవాడు). దనుజలోకము దానవులతో కూడియున్నట్లు, స్త్రీజనులకు నిత్య నవ యౌవ్వనుడు. విశ్వామిత్రునికి భయమును కలుగజేసే వసిష్టుని వలె శత్రువులందరిలో భయమును జనింపజేసేవాడు. జనమేజయ మహరాజు పరీక్షిత్ పుత్రుడు అయిన విధంగా అతడి న్యాయనిబద్ధత పరీక్షించబడినవాడు. గొడ్డలితో భాసించే పరశురామునివలె ఇతరుల

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శ్రేయమును (సౌభాగ్యమును) కోరుకునేవాడు. పెద్దదైన విల్లును భంగము చేసి జనకుని రంజింపజేసిన రామునివలె గౌరవమును పొందినవాడు, శిక్షలను భంగముచేసి ప్రజలను రంజింపజేసెను. సుమేరుపర్వతము బంగారు సంపదని కల్గియున్నట్లు, పుట్టుకనుండే అందమైన రూపమును కల్గియున్నవాడు. పవిత్రమైన గంగానదితో కూడియున్న మంచుతో కప్పబడిన పర్వతము వలె (హిమాలయము వలె) పుణ్యాత్ముడు, మహారథి, హితకరమైన భావనలు కల్గినవాడు. యాచకజనులకు చింతామణి వంటివాడు (కోరిన కోరికలను తీర్చే మణి). యుద్ధవీరులలో అగ్రగణ్యుడు. విద్వాంసులకు ఉపాధ్యాయుడు. వేదాంతాది దర్శనములకు ఆదర్శము / అద్దము
శౌర్యవంతులకు ఆచార్యుడు. శస్త్రవిద్య శాస్త్రవిద్యల ఉపదేశకుడు. దృఢముగా కొట్టగల్గిన వారికి (శత్రువులకు) ప్రభువు. పుణ్యాత్ములందు అగ్రగణ్యుడు. విద్వాంసులలో సర్వోన్నతుడు. త్యాగశీలురందు అందరికంటె ముందువాడు. చతురులైన నిష్ణాతులయందు సర్వోత్కృష్టుడు. అంతులేని భూభారమును వహించే భుజముల ఆధారస్తంభములకు విజయలక్ష్మి ఆటబొమ్మవలె బిగించబడింది (మేకులతో కొట్టినట్లు). శ్రీ వీరసేనుని పుత్రుడు. సమస్తభువనప్రాసాదమస్తకమునకు
సుందరమైన కీర్తిపతాకము ఆభరణము. చంచలమైన రాజ్యలక్ష్మి అనే గజమును నియంత్రించటానికి గొలుసువంటివాడు. కలుపుమొక్కలవంటి దుష్టసమూహములకు కార్చిచ్చు.

వ్యాఖ్య – **पुण्य भागीरथी सहितः** అనే వాక్యము వరకు సభంగశ్లేషప్రయోగం, అక్కణ్ణుంచి రూపకముతో కూడిన ఉల్లేఖాలంకారము కనుపిస్తుంది. సాలవృక్షపు కలపతో చేయబడిన బొమ్మల పలకలను సాలభంజికలు అంటారు. ఈ పలకలను పెద్దపెద్ద భవనములపై అలంకరించేవారు. వీటిని విజయాలకు ప్రతీకలుగా కవి ఊహాకల్పన చేసాడు.

గద్యం - **यस्येन्दुकुन्दकुमुदकान्तयः सकललोककर्णप्रियातिथयो गुणाः सततमेकब्रह्माण्डसंपुटसंकीर्णनिवासव्यसनविषादिनः पुनरनेकब्रह्माण्डकोटि**

घटनामभ्यर्थयमाना इव भगवतो विश्वसृजः कमलसंभवस्य कर्णलग्नाः स्वर्गलोकमधिवसन्ति स्म।

यस्य इन्दु कुन्द कुमुद कान्तयः सकल लोक कर्ण प्रिय अतिथयः

यस्य गुणाः = అతడి (నలుని) గుణములు

इन्दु कान्तयः = చంద్రుని వంటి ప్రకాశముతో

कुन्द = శీతాకాలపు మల్లెల వలె

कुमुद = రాత్రి కలువలవలె

सकल लोक = సకల లోకవాసుల कर्ण = వీనులకు

प्रिय अतिथयः = (వినిపించే) ప్రియమైన అతిథులవంటివి. (అట్టి గుణములు)

सततम् एक ब्रह्माण्ड संपुट संकीर्ण निवास व्यसन विषादिनः

सततम् = ఎల్లప్పుడు

एक ब्रह्माण्ड संपुट = ఒకే బ్రహ్మాండకుహరమునందు

संकीर्ण निवास व्यसन = ఇరుకుగా నివశిస్తున్న ఇబ్బంది వలన

विषादिनः = వ్యథచెందిన

पुनः अनेक ब्रह्माण्डकोटि घटनाम् अभ्यर्थयमाना इव

पुनः = మరల अनेक ब्रह्माण्डकोटि = అనేక బ్రహ్మాండకోటులను

घटनाम् = సృష్టించటానికి अभ्यर्थयमाना इव = అభ్యర్థించేవాటిగా

भगवतो विश्वसृजः कमलसंभवस्य कर्णलग्नाः स्वर्गलोकम् अधिवसन्ति स्म.

विश्वसृजः कमलसंभवस्य = సమస్తసృష్టి కారకుడు కమలసంభవుడైన

भगवतः = భగవంతుని कर्णलग्नाः = చెవులకు చేర్చేటందుకు

स्वर्गलोकम् अधिवसन्ति स्म = స్వర్గలోకాన్ని చేరి నివసిస్తున్నాయి.

భావం – చంద్రునిలా వైభవంగా ప్రకాశించే, శీతాకాలపు మల్లెల్లా, రాత్రిపూట కలువల్లా గుబాళించే అతడి (నలుని) గుణములు సకల లోకవాసుల వీనులకు ప్రియమైన అతిథులవంటివి. అట్టి గుణములు ఒక్క బ్రహ్మాండమందు

 In Public domain. Digitization Muthulakshmi Research Academy
ఇమడలేని ఇబ్బందితో, కమలభవుడైన బ్రహ్మ చెవులకు అనేకమైన బ్రహ్మాండాలని సృష్టించమనే తమ కోరికను చేరవేయటానికి స్వర్గం చేరి అక్కడ నివసిస్తున్నాయి.

వ్యాఖ్య – ఒక్క బ్రహ్మాండంలో ఇమడలేనంతటివనే విధంగా నలుని గుణాలను శ్లాఘించటానికి కవి ఈ విధంగా అతిశయోక్తి అలంకారాన్ని ప్రయోగించాడు.

గద్యం – **यस्मिंश्च राजनि जनितजनानन्दे नन्दयति मेदिनीम्, गीतेषु जातिसंकराः, तालेषु नानालयभङ्गाः, नृत्येषु विषमकरणप्रयोगाः, वाद्येषु दण्डकरप्रहाराः पुण्यकर्मारम्भेषु प्रबन्धाः, सारिद्यूतेषु पाशप्रयोगाः, पुष्पितकेतकीषु हस्तच्छेदाः, न्यग्रोधेषु पादकल्पनाः, कञ्चुकमण्डनेषु नेत्रविकर्तनानि, आसन्, न प्रजासु।**

आसन् = ఉన్నది / ఉన్నవి न प्रजासु ప్రజలయందు లేదు/లేవు.

పై రెండు శబ్దాలు ప్రతి అంశానికీ అన్వయించుకోవాలి.

यस्मिन् च राजनि जनितजनानन्दे नन्दयति मेदिनीम्

यस्मिन् च राजनि = ఆ రాజు పాలనాకాలంలో

जनितजनानन्दे = జనులకు సంతోషం కల్గించబడింది.

नन्दयति मेदिनीम् = భూమి సంతోష పెట్టబడింది.

गीतेषु जातिसंकराः = గీతాల్లో అనేకజాతుల సంకరమున్నది,

जातिसंकराः జాతి-వర్ణ సంకరము (ప్రజల్లో లేదు).

तालेषु नानालयभङ्गाः = తాళాల్లో అనేక లయభంగాలున్నాయి,

नानालयभङ्गाः नाना आलयभङ्गाः వివిధములైన గృహాలను ధ్వంసం చెయ్యటం (ప్రజల్లో లేదు)

नृत्येषु विषमकरणप्रयोगाः = నృత్యాల్లో అనేక విషమకరణాలు, భంగిమలు ఉన్నాయి,

विषमकरणप्रयोगाः विषमक रणप्रयोगाः న్యాయసమ్మతంకాని విషమ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యుద్ధప్రయోగాలు (ప్రజల్లో లేవు).

वाद्येषु दण्डकरप्रहाराः = ధ్వనివాద్యాల్లో దండముతో, చేతులతో ప్రహారాలున్నాయి,

दण्डकरप्रहाराः పన్నులు విధించటం, కొరడాలతో కొట్టటం వంటి శిక్షలు (ప్రజల్లో లేవు)

पुण्यकर्मारम्भेषु प्रबन्धाः = పుణ్యకర్మలు ప్రారంభించేటపుడు చేతికి, రంగస్థలానికి తోరాలు కట్టటం,

पुण्यकर्मारम्भेषु प्रबन्धाः = పుణ్యకర్మల (యాగాది) సందర్భంగా ప్రబంధపఠనం ఉన్నవి,

प्रबन्धाः ప్రకృష్టమైన నిర్బంధాలు విధించటం (ప్రజల్లో లేదు)

सारिद्यूतेषु पाशप्रयोगाः = సారిద్యూతంలో పాశబంధనాలు ఉన్నవి,

पाशप्रयोगाः తాళ్ళతో కట్టివెయ్యటం (వలలనుపయోగించటం) (ప్రజల్లో లేదు)

पुष्पितकेतकीषु हस्तच्छेदाः = వికసిస్తున్నకేతకీ పుష్పములసేకరణలో అరచేయి కోసుకు పోవటమున్నది,

हस्तच्छेदाः చేతులు నరికివెయ్యటం వంటి శిక్షలు (ప్రజల్లో లేవు)

न्यग्रोधेषु पादकल्पनाः వటవృక్షాల ఊడలు క్రిందికి వంగటం వలన క్రొత్తపాదుల కల్పన ఉన్నది,

पादकल्पनाः పాదాలను నరికివెయ్యటం వంటి శిక్షలు (ప్రజల్లో లేవు)

कञ्चुकमण्डनेषु नेत्रविकर्तनानि आसन् न प्रजासु

कञ्चुकमण्डनेषु = స్త్రీల పైదుస్తుల్లో అందమైన రూపాల కల్పనకోసం

नेत्रविकर्तनानि వస్త్రా లను కత్తిరింపుచేయటమున్నది,

नेत्रविकर्तनानि కనుగ్రుడ్లు పెరికివెయ్యటం వంటి శిక్షలు (ప్రజల్లో లేవు)

భావం – ఆ రాజు పాలనాకాలంలో జనులకు సంతోషం కల్గించబడింది.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy
భూమి సంతోషపెట్టబడింది. గీతాల్లో అనేకజాతుల సంకరమున్నది, జాతి-వర్ణ సంకరము (ప్రజల్లో లేదు). తాళాల్లో అనేక లయభంగాలున్నాయి, వివిధములైన గృహాలను ధ్వంసం చెయ్యటం (ప్రజల్లో లేదు). నృత్యాల్లో అనేక విషమకరణాలు ఉన్నాయి, న్యాయసమ్మతంకాని విషమ యుద్ధప్రయోగాలు (ప్రజల్లో లేవు). ధ్వనివాద్యాల్లో దండముతో, చేతులతో ప్రహారాలున్నాయి, పన్నులు విధించటం, కొరడాలతో కొట్టటం వంటి శిక్షలు (ప్రజల్లో లేవు). పుణ్యకర్మలు ప్రారంభించేటపుడు చేతికి, రంగస్థలానికి తోరాలు కట్టటం, పుణ్యకర్మల (యాగాది) సందర్భంగా ప్రబంధపఠనం ఉన్నవి, ప్రకృష్టమైన నిర్బంధాలు విధించటం (ప్రజల్లో లేదు). సారిద్యూతంలో పాశబంధనాలు ఉన్నవి, తాళ్ళతో కట్టివెయ్యటం (వలలనుపయోగించటం) (ప్రజల్లో లేదు). వికసిస్తున్నకేతకీ పుష్పములసేకరణలో అరచేయి కోసుకుపోవటమున్నది, చేతులు నరికివెయ్యటం వంటి శిక్షలు (ప్రజల్లో లేవు). వటవృక్షాల ఊడలు క్రిందికి వంగటం వలన క్రొత్తపాదుల కల్పన ఉన్నది, పాదాలను నరికివెయ్యటం వంటి శిక్షలు (ప్రజల్లో లేవు). స్త్రీల పైదుస్తుల రూపకల్పనలో అందమైన రూపాల కల్పనకోసం వస్త్రా లను (నేత్రాలు) కత్తిరింపుచేయటమున్నది, కనుగ్రుడ్లు పెరికివెయ్యటం వంటి శిక్షలు (ప్రజల్లో లేవు).

వ్యాఖ్య – ఈ శ్లోకంలో పరిసంఖ్యాలంకారం, సభంగశ్లేషాలంకారప్రయోగం కనబడుతుంది.

విషమకరణ   భారతీయ నృత్యరీతిలో తేల, పుష్ప, పట మొదలైన 108 విధాల భంగిమలు ప్రదర్శనార్థం సూచించబడ్డాయి. వీటినే కరణాలంటారు, అంటే చేయదగ్గవని.

నేత్ర వికర్తన   ఒక మెరిసే వస్త్రా న్ని నేత్రమంటారు. స్త్రీల పైవస్త్రా రూపకల్పనలో ఈ నేత్రాన్ని వివిధ రకాలుగా కత్తిరించి ఉపయోగిస్తారు.

ప్రబంధము   పవిత్ర కార్యాల ఆరంభంలో చేతులకు, దీప ప్రమిదలకు, కలశాలకు చుట్టూ దారాలు కడతారు.

సారిద్యూతం   సారిద్యూతమనేది ఆ రోజుల్లో ఒక ద్యూతక్రీడగా ఉండేదని క్రీస్తు శకం ప్రథమ శతాబ్దంలో ప్రాకృతభాషలో వ్రాయబడిన "గాథాసప్తశతి"

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనే గ్రంథమునందలి ప్రస్తావన ద్వారా తెలుస్తుంది. మైనాపక్షి కాలికి తాడును బంధించి దానిని చంపటానికి వెంటబడుతున్న కుక్కనుంచి ఆతాడును అటూఇటూ లాగుతూ దానిని తప్పించటం ఈ ద్యూత క్రీడ. దీని ప్రస్తావన గాధాసప్తశతిలో ఈ క్రింది శ్లోకంలో కనబడుతుంది.

"सुणअ पउरम्मि गामे हिण्डन्ती तुह कएण सा बाला
पासाअसारिव्व घरं घरेण कइआ वि खज्झिहिइ"

(शुनक प्रचुरे ग्रामे हिण्डमाना तव कृते सा बाला पाशकशारीव गृहं गृहेण खादिष्यते)

ఆ బాల నీ కోసం (ప్రియుడు) ఇంటినుంచి ఇంటికి పాశకసారి (త్రాడుతో కట్టబడిన మైనా పక్షి) వలె పూర్తిగా కుక్కలతో నిండియున్న ఈ గ్రామంలో సంచరిస్తూంది. ఆమే ఏదో ఒక సమయంలో తినివేయబడటం (ఆ కుక్కలచే) తథ్యం. ఇది పై శ్లోకభావం.

గద్యం - **यश्च को प्यन्यादृश एव लोकपालः. तथा हि. अपूर्वो विबुधपतिः. अदण्डकरो धर्मराजः अजघन्यः प्रचेताः अनुत्तरो धनदः**

यः च कः = అతడు

अपि अन्यादृशः एव = వేరుగా కనపడే

लोकपालः = లోకపాలకుడు (లోకపాలకులైన యమకుబేరాదుల కంటె భిన్నమైన ప్రజాపాలకుడైన లోకపాలకుడు)

तथा हि = అలాగే

अपूर्वो विबुधपतिः

विबुधपतिः (पूर्वः) దేవతల రాజు (ఇంద్రుడు తూర్పుదిక్కునకు రాజు)

विबुधपतिः = విద్వాంసులకు రాజు अपूर्वः = అద్భుతమైనవాడు.

दण्डकरः धर्मराजः

दण्डकरः धर्मराजः = కరమున దండమును ధరించేవాడు యమధర్మరాజు (దక్షిణదిక్కుకు రాజు)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

अदण्डकरः   శిక్షలను, సుంకములను విధించనివాడు,

धर्मराजः = ధర్మం ప్రధానమైన రాజు

अजघन्यः प्रचेताः

जघन्यः   పశ్చిమదిశన ఉండేవాడు

प्रचेताः = వరుణదేవుడు

अजघन्यः = కుత్సితుడు కానివాడు

प्रचेताः = ప్రకృష్టచిత్తుడు

अनुत्तरो धनदः

उत्तरः = ఉత్తరదిక్కున ఉండేవాడు   धनदः = కుబేరుడు

अनुत्तरः   సర్వోత్కృష్టుడు   धनदः   ధనాన్ని ప్రసాదించేవాడు

భావం – లోకపాలకులు యమకుబేరాదులు. నలుడు వారికంటె భిన్నమైన ప్రజాపాలకుడైన లోకపాలకుడు. దేవతలకు స్వామియైన ఇంద్రుడు తూర్పు దిక్కున ఉంటాడు. ఇతడు అపూర్వమైనవాడు, పండితులకు స్వామి. దక్షిణదిశన ఉండే యమధర్మరాజు దండమును చేత ధరించి ఉంటాడు. ఇతడు దండనలను, సుంకములను విధించనివాడు, ధర్మమే ప్రధానమైన రాజు. పశ్చిమ దిశన ఉండేవాడు వరుణుడు. ఇతడు కుత్సితుడు కానివాడు, దృఢచిత్తుడు. కుబేరుడు ఉత్తరదిశలో ఉంటాడు. ఇతడు సర్వోత్కృష్టుడు, ధనమును ఇచ్చేవాడు.

వ్యాఖ్య – నలుడు నలుగురు దిక్పాలకులతోనూ పోల్చబడి ఉత్తమునిగా వర్ణింపబడ్డాడు.

గద్యం – येन प्रचण्डदोर्दण्डमण्डलीविश्रान्तविजयश्रिया श्रवणोत्पलदलायमानमानिनीमान-लुण्टाकलोचनेन पृथ्वी प्रिया च कामरूपधारिणी सा तेन भुक्ता. यस्याः सकलजनमनोहारिविशेषकम् प्रथुललाटमण्डलम्, अभिलषणीयकान्तयः कुन्तलाः, श्लाघनीयो

In Public domain. Digitization Muthulakshmi Research Academy

नाशिक्यभागः, बहुलवलीकः सरोमालिकालंकारश्च मध्यदेशः, प्रकटितकामकोटिविलासः काञ्चीप्रदेश. किं बहुना – यस्याः कृष्णागरुचन्दनामोदबहुलकुचाभोगभूषणा नृत्यतीवाङ्गरङ्गैः रमणीयतया निरुपमा नवा यौवनश्रीः।

येन ఎవనిచేత

प्रचण्डदोर्दण्डमण्डलीविश्रान्तविजयश्रिया- प्रचण्ड= శక్తివంతమైన,

दोर्दण्डमण्डली = పొడవైన తన బాహుమండలంపై

विजयश्रिया = విజయలక్ష్మిని

विश्रान्त = విశ్రమింపజేసాడు.

श्रवणोत्पलदलायमान मानिनीमानलुण्टाकलोचनेन

श्रवणोत्पलदलायमान కర్ణములను అలంకరిస్తున్న నీలికలువరేకులవంటి

मानिनी मान लुण्टाक लोचनेन = మానినుల మానమును హరించే కనులతో ఉన్నవాడు.

कामरूपधारिणी కామరూపదేశమును (అస్సాం) ధరించిన

पृथ्वी = భూమి,

कामरूपधारिणी = అతిశయించిన సౌందర్యమును ధరించిన

प्रिया च = కాంత, सा तेन = ఆమె అతడిచే

सातेन = సంతోషంతో भुक्ता = అనుభవించబడింది.

यस्याः सकलजन मनोहारि विशेषकम्

यस्याः = ఆమెయొక్క विशेषकम् = తిలకం

सकलजनमनोहारि సకలజనుల మనస్సులను హరించివేసేది.

प्रृथुलललाटमण्डलम् प्रुथु ललाटमण्डलम्

ललाटमण्डलम् ఫాలభాగం प्रुथु విశాలమైనది.

प्रृथुल लाटमण्डलम्

In Public domain. Digitization Muthulakshmi Research Academy

प्रुथुल విశాలమైన लाटमण्डलम् = లాటదేశము (గుజరాత్)

सकलजनमनोहारि विशेषक సకలజనుల మనస్సులను హరించే విశేషము.

अभिलषणीयकान्तयः कुन्तलाः

कुन्तलाः = కేశములు अभिलषणीय = ఎన్నతగిన

कान्तयः కాంతులతో కూడియున్నవి.

अभिलषणीयकान्तयः कुन्तलाः అభిలషణీయమైన కాంతులతో కూడినది కుంతలదేశము.

श्लाघनीयः नाशिक्यभागः

नाशिक्यभागः నాశికాభాగము श्लाघनीयः శ్లాఘనీయమైనది.

श्लाघनीयः नाशिक्यभागः = నాసిక్ ప్రాంతము ప్రశంశనీయమైనది.

बहुलवलीकः सरोमालिकालंकारश्च मध्यदेश

मध्यदेश నడుము భాగము

बहुलवलीकः बहुल वलीकः త్రివలయములతో కూడియున్నది,

सरोमालिकालंकारश्च स रोमालिका अलंकारः च = మరియు రోమపంక్తులతో అలంకృతమైనది.

बहुलवलीकः सरोमालिकालंकारश्च मध्यदेश

मध्यदेश మధ్యదేశము

बहुलवलीकः बहु लवलीकः అనేకమైన లవలీక వృక్షములు

सरोमालिका अलंकारश्च సరోవరమాలికలతో అలంకరింపబడినది

प्रकटित कामकोटि विलासः काञ्चीप्रदेशः

प्रकटित कामकोटि विलासः అనేక శృంగారవిలాసములను ప్రకటించుచున్న

काञ्चीप्रदेशः నడుము ప్రదేశము. (వడ్డాణమును ధరించే స్థానము)

प्रकटित कामकोटि विलासः काञ्चीप्रदेशः

प्रकटित कामकोटि विलासः =కామకోటి పీఠ విలాసాన్ని తెలియపరచే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

काञ्चीप्रदेशः   కాంచీపురము   किं बहुना = ఎన్నని?

यस्याः कृष्णागरु चन्दनामोद बहुलकुचाभोग भूषणा

यस्याः = ఎవరియొక్క

कृष्णागरु चन्दनामोद बहुल कुच आभोग भूषणा

कृष्णागरु चन्दनामोद   కృష్ణాగరుసుగంధద్రవ్యము, చందనగంధములతో అలంకరింపబడిన

बहुल कुच आभोग भूषणा = బలమైన, ఎత్తైన వక్షోజములతో ప్రకాశిస్తున్న

यस्याः कृष्णागरु चन्दनामोद बहुलकुचाभोग भूषणा

यस्याः कृष्णागरु चन्दनामोद   దేనియొక్క కృష్ణాగరు మరియు చందన వృక్షాల పరిమళము,

बहु लकुचाभोग भूषणा   విస్తరించిన అనేక లకుచ వృక్షములతో అలంకరింపబడి

नृत्यति इव अङ्गरङ्गैः रमणीयतया निरुपमा नवा यौवनश्रीः.

रमणीयतया   రమణీయత వలన   निरुपमा   నిరుపమానమైన

नवा यौवनश्रीः   నవయౌవన లక్ష్మి

अङ्गरङ्गैः   అంగములనే రంగస్థలంపై

नृत्यति इव   నర్తిస్తున్నట్లున్నది.

नृत्यति इव अङ्गरङ्गैः रमणीयतया निरुपमानवायौवनश्रीः.

नृत्यति इव अङ्ग रङ्गैः रमणीयतया निरुपमान वायौ वनश्रीः.

निरुपमान वायौ   అనుపమమైన వాయువులతో

अङ्ग रङ्गैः   అంగదేశమనే రంగస్థలంపై

रमणीयतया   రమణీయంగా

वनश्रीः   వనలక్ష్మి   नृत्यति इव   నర్తిస్తున్నట్లున్నది.

భావం – ఈ వచనంలో శ్లేషనుపయోగించి నలచక్రవర్తిచే అనుభవింపబడిన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కాంతగా, పృథ్విని సమాంతరంగా వర్ణనచేసాడు కవి. కనుక ఈ గద్యార్థాన్ని పైన చూపిన శ్లేషార్థాలననుసరించి ప్రేయసి పక్షంగా, పృథ్వీ పక్షంగా ఈ క్రిందివిధంగా చూడవచ్చును.

నలుని గురించి - అతడు శక్తివంతమైన, పొడవైన తన బాహుమండలంపై విజయలక్ష్మిని విశ్రమింపజేసాడు. కర్ణములను అలంకరిస్తున్న నీలికలువరేకులవంటి మానినుల మానమును హరించే కనులతో ఉన్నవాడు. కామరూపదేశమును (అస్సాం) ధరించిన భూమి, అతిశయించిన సౌందర్యమును ధరించిన కాంత అతడిచే సంతోషంతో అనుభవించబడింది.

ప్రేయసి పక్షాన – ఆ ప్రేయసి యొక్క తిలకం సకలజనుల మనస్సులను హరించివేసేది. ఫాలభాగం విశాలమైనది. కేశములు ఎన్నతగిన కాంతులతో కూడియున్నవి. నాశికాభాగము శ్లాఘనీయమైనది. నడుము భాగము త్రివలయములతో కూడియున్నది, మరియు రోమపంక్తులతో అలంకృతమైనది. అనేక శృంగారవిలాసములను ప్రకటించుచున్న నడుము ప్రదేశము. కృష్ణాగరుసుగంధద్రవ్యము, చందనగంధములతో అలంకరింపబడిన బలమైన, ఎత్తైన వక్షోజములతో ప్రకాశిస్తున్న రమణీయత వలన నిరుపమానమైన నవయౌవన లక్ష్మి శరీరపు రంగస్థలంపై నర్తిస్తున్నట్లున్నది.

పృథ్వీ పక్షాన - విశాలమైన లాటదేశము (గుజరాత్) సకలజనుల మనస్సులను హరించే విశేషము. అభిలషణీయమైన కాంతులతో కూడినది కుంతలదేశము.. నాసిక్ ప్రాంతము ప్రశంశనీయమైనది. మధ్యదేశము అనేకమైన లవలీక వృక్షములు, సరోవరమాలికలతో అలంకరింపబడినది. కామకోటి పీఠ విలాసాన్ని తెలియపరచేది కాంచీపురము. కృష్ణాగరు మరియు చందన వృక్షాల పరిమళము, విస్తరించిన అనేక లకుచ వృక్షములతో అలంకరింపబడి అనుపమమైన వాయువులతో వనలక్ష్మి అంగదేశమనే రంగస్థలంపై రమణీయంగా నర్తిస్తున్నట్లున్నది.

వ్యాఖ్య – ఇక్కడ కవి భారతదేశమందలి అనేక ప్రాంతములను కామరూపదేశము / అస్సాం, కుంతలదేశము / ఆంధ్రరాష్ట్రము, లతాప్రదేశము / గుజరాత్ రాష్ట్రము, మధ్యదేశము / నాసిక్, కంచి ఈ విధంగా శ్లేషాలంకారాన్నుపయోగించి ప్రియురాలి సౌందర్యంతో పోలుస్తూ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అద్భుతవర్ణన చేసాడు. पृथ्वी प्रिया च कामरूपधारिणी सा तेन भुक्ता - పృథ్వీ, ప్రియ ఇద్దరూ కూడ ఉపమేయములై భోగమనే ఒకే సామాన్యధర్మంచే కలుపబడ్డారు కనుక ఇక్కడ తుల్యయోగితాలంకార ప్రయోగం కనుపిస్తుంది. अङ्गम् एव रङ्गः అన్నచోట రూపకాలంకారం, नृत्यति इव यौवनश्रीः అన్నచోట ఉత్ప్రేక్షాలంకారం ద్యోత్యమౌతాయి. కంచి కామకోటి పీఠం క్రీ.శ. పదవ శతాబ్దంలో శంకారాచార్యులవారిచే స్థాపించబడింది.

గద్యం – किं चान्यत्. अन्य एव नवावतारः स को पि पुरुषोत्तमो यो न मीनरूपदूषितः, नाङ्गीकृतविश्वविश्वम्भराभारो पि कूर्मीकृतात्मा, न वराह वपुषा क्लेशेन पृथ्वीं बभार, नच नरसिंहः समुत्सन्नहिरण्यकशिपुः, न बलिराजबन्धनविधौ वामनो दैन्यमकरोत्, नापि रामो लङ्केश्वरश्रियमपाहरत्, नापि वुद्धः कल्किकुलावतारी ।

किं च अन्यत् = అన్యమేమున్నది?

अन्य एव = అతడు ఇతరుల కంటె వేరైనవాడే.

सः कः अपि = అతడు ఒకానొక नव अवतारः = క్రొత్త అవతారము.

नव अवतारः నవ శబ్దం णु स्तुतौ అనే ధాతువునుంచి ఉత్పన్నమైనది. ఈ విధంగా స్తుతింపదగినవాడు (నలుడు) అనే అర్థం వస్తుంది

पुरुषोत्तमः यः न मीनरूपदूषितः

यः ఎవరు मीनरूपदूषितः మీనరూప దూషితుడైన

पुरुषोत्तमः न పురుషోత్తముడు కాడు.

पुरुषोत्तमः यः नमीनरूपदूषितः पुरुषोत्तमः य अ नमी न रूपदूषितः (यः, नमी శబ్దాల మధ్య అకారం ప్రశ్లేష)

यः पुरुषोत्तमः ఇతడు పురుషోత్తముడు (పురుషులందు ఉత్తముడు).

अनमी రోగహీనుడు.

(ప్రశ్లేషను కల్పించకుంటే नमी అనే శబ్దం మిగిలిపోతుంది. అంటే రోగి అని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అర్థం. అంటే నలుడు తన పరాక్రమంతో తన శత్రువులను రోగులుగా చేసేవాడు అని అర్థం గ్రహించాలి).

न रूपदूषितः రూపమందు ఏ దోషమూ లేనివాడు.

न अङ्गीकृत विश्वविश्वम्भराभारोऽपि कूर्मीकृतात्मा

अङ्गीकृतविश्वविश्वम्भराभारः अपि = సమస్త భూభారమును భరించటానికి అంగీకరించినప్పటికీ

न कूर्मीकृतात्मा = కూర్మావతారుడు కాడు

अङ्गीकृतविश्वविश्वम्भराभारः अपि = సమస్త భూభారమును భరించటానికిఅంగీకరించినప్పటికీ

न कूर्मीकृतात्मा न कूर्मी कृतात्मा కుత్సిత పీడితుడు కాడు.

(कूर्मी कू ऊर्मी कुत्सित पीडा कुत्सितोर्मिः पीडा यस्य सः कूर्मिः)
(అంటే విష్ణుమూర్తి కూర్మీకృతాత్ముడు కాని, నలుడు కూర్మీకృతాత్ముడు కాడు అని భావం).

न वराह वपुषा क्लेशेन पृथ्वीं बभार

पृथ्वीम् बभार భూభారమును వహించినవాడైనప్పటికీ

वराह वपुषा क्लेशेन न = వరాహశరీరముతో, అతి కష్టముతో కాదు.

न वराह वपुषा क्लेशेन पृथ्वीं बभार

वराहवपुषाक्लेशेन न वर आहव पुषा क्लेशेन न

वर అనేకమైన आहव యుద్ధములు

क्लेशेन पुषा = చేయవలసి వచ్చే క్లేశముతో

न पृथ्वीं बभार =భువిని పోషించలేదు. (రాజ్యాన్ని పాలించటానికి శత్రువులతో ఏ విధమైన యుద్ధం చేయవలసిన శ్రమ లేకుండా ఉండేది. అంటే నలుడు శత్రురహితుడుగా ఉండేవాడు. రాజ్యాన్ని సుఖంగా పాలించేవాడని అర్థం)

नच नरसिंहः समुत्सन्नहिरण्यकशिपुः

हिरण्यकशिपुः = హిరణ్యకశిపుని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

समुत्सन्न = సంహరించిన

न च नरसिंहः నరసింహుడు కూడ కాడు

च नरसिंहः నరసింహుడే కాని (శౌర్యం విషయంలో మనుష్యులందు సింహము వంటివాడు)

हिरण्य, कशिपुः = బంగారమును (లేక ధనమును), భోజనవస్త్రా దులను

समुत्सन्न न = నాశనము చేసేవాడు కాడు.

न बलिराजबन्धनविधौ वामनो दैन्यमकरोत्

बलिराजबन्धनविधौ = బలి చక్రవర్తిని బందించేటందుకు

दैन्यमकरोत् = హీనపద్ధతులను అనుసరించిన (యాచక అవతారమును ధరించిన) न वामनः = వామనుడు కాడు.

बलिराज बन्धन विधौ = బలిష్ఠమైన రాజులను బందించేటందుకు दैन्यमकरोत् = వారి మనోధైర్యాన్ని విచ్ఛేదం చేసేవాడు. (బలిష్టమైన శత్రురాజులను వారి ఆత్మస్థైర్యాన్ని కకావికలం చేయటం ద్వారా వారిపై విజయం సాధించేవాడు)

नापि रामोलङ्केश्वरश्रियमपाहरत् न अपि रामः लङ्केश्वर श्रियम् अपाहरत्

लङ्केश्वरश्रियम् = లంకేశ్వరుని రాజ్యలక్ష్మిని

अपाहरत् = అపహరించెను

न अपि रामः = రాముడు కూడా కాడు

नापि रामोलङ्केश्वरश्रियमपाहरत् न अपि राम अलम् क ईश्वर श्रियम् अपाहरत्

अपि रामः = రాముడే (రామ = అత్యంత సుందరమైన रमयते इति रामः)

కానీ, अलम् ఎంతమాత్రమూ

क బ్రహ్మ ईश्वर ఈశ్వరుల

(బ్రహ్మ, ఈశ్వరులనేది దేవతలకు ఉపలక్షణం. బ్రహ్మ, ఈశ్వరుల - అంటే దేవతా సంబంధమని అర్థం)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

श्रियम् భాగ్యములను अपाहरत् न అపహరించటమనేది లేదు.

(అంటే నలుని సామ్రాజ్యంలో బ్రహ్మ, ఈశ్వరులకై అనగా దైవకార్యాలకై ఒసగబడిన ధనాన్ని అపహరించటమనే దుష్కృత్యాలు ఉండేవి కావు).

नापि रामोलङ्केश्वरश्रियमपाहरत् न अपि राम अलं केश्वर श्रियम् अपाहरत्

न अपि राम పరశురాముడే అయినప్పటికీ

केश्वर దుష్టరాజైన సహస్రార్జునుని (జమదగ్ని హోమార్జునుని)

अलं श्रियम् अपाहरत् రాజ్యలక్ష్మిని అపహరించలేదు.

नापि रामोलङ्केश्वरश्रियमपाहरत् न अपि राम अलं क ईश्वर श्रियम् अपाहरत्

न अपि राम కృష్ణుడే అయినప్పటికీ (राम నలుపు కృష్ణ)

क యమునాజలాలకి

ईश्वर ఈశ్వరుని కాళీయుని

अलं श्रियम् अपाहरत् శ్రీని కూడ అపహరించలేదు.

(సహస్రార్జున, కాళీయుల శ్రీలను అపహరించకపోవటం విరోధం. దీనికి పరిహారంగా क, ईश्वर శబ్దాలకు బ్రహ్మ, ఈశ్వరులనే అర్థాలు అన్వయిస్తాయి)

नापि बुद्धः कल्किकुलावतारी

बुद्धः = బుద్ధుడు.

नापि कल्कि कुल अवतारी కాని కల్కి అవతార పరంపరయందలి వాడు కాడు. (బుద్ధుడు, కల్కి - భగవానుని తొమ్మిదవ, పదవ అవతారాలు కనుక వీరు ఒకే పరంపరకు సంబంధించినవారు. అందువల్ల పైన చెప్పినది విరోధం. దీనికి పరిహారం ఈ క్రింది విధంగా అన్వయించుకోవాలి)

नापि वुद्धः कल्किकुलावतारी

बुद्धः = విద్వాంసుడు

नापि कल्किकुल अवतारी పాపుల వంశమునందు అవతరించలేదు.

(ఈ గద్యంలో కవి భగవానుని దశ అవతారాలనూ పేర్కొంటూ ప్రతి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అవతారమందు విష్ణుమూర్తి కంటె నలుని ఆధిక్యతను వర్ణించాడు. అందుకే నలునిది అపూర్వమైన నవావతారమని పేర్కొన్నాడు).

భావం – అన్యమేమున్నది? అతడు ఇతరుల కంటె వేరైనవాడే. అతడు ఒకానొక క్రొత్త అవతారము.

ఇతడు పురుషోత్తముడే (పురుషులందు ఉత్తముడు) కాని మీనరూప దూషితుడైన పురుషోత్తముడు కాడు. రోగహీనుడు. రూపమందు ఏ దోషమూ లేనివాడు. సమస్త భూభారమును భరించటానికి అంగీకరించినప్పటికీ కూర్మావతారుడు కాడు. కుత్సిత పీడితుడు కాడు. భూభారమును వహించినవాడైనప్పటికీ వరాహశరీరముతో, అతి కష్టముతో కాదు. అనేకమైన యుద్ధములు చేయవలసి వచ్చే క్లేశముతో భూభారము వహించలేదు. నరసింహుడే కాని హిరణ్యకశిపుని సంహరించిన వాడు కాడు. బంగారమును, భోజనవస్త్రా దులను నాశనము చేసేవాడు కాడు. బలి చక్రవర్తిని బందించేటందుకు హీనపద్ధతులను అనుసరించిన (యాచక అవతారమును ధరించిన) వామనుడు కాడు. బలిష్ఠమైన రాజులను బందించేటందుకు వారి మనోధైర్యాన్ని విచ్ఛేదం చేసేవాడు. లంకేశ్వరుని రాజ్యలక్ష్మిని అపహరించిన రాముడు కూడా కాడు. రాముడే కానీ ఎంతమాత్రమూ బ్రహ్మ ఈశ్వరుల భాగ్యములను అపహరించటమనేది లేదు. పరశురాముడే అయినప్పటికీ దుష్టరాజైన సహస్రార్జునుని (జమదగ్ని హోమార్జునుని) రాజ్యలక్ష్మిని అపహరించలేదు. కృష్ణుడే అయినప్పటికీ యమునాజలాల ఈశ్వరుడైన కాళీయుని శ్రీని కూడ అపహరించలేదు. బుద్ధుడే కాని కల్కి అవతార పరంపరయందలి వాడు కాడు. పాపుల వంశమునందు అవతరించలేదు.

వ్యాఖ్య – **नवावतारः** - నవ శబ్దం **णु स्तुतौ** అనే ధాతువునుంచి ఉత్పన్నమైనది. ఈ విధంగా నలుడు స్తుతింపదగినవాడు అనే అర్థాన్ని స్ఫురింపజేసాడు.

మీనావతారం-**पुरुषोत्तमः यः नमीनरूपदूषितः पुरुषोत्तमः य अ नमी न रूपदूषितः**(**यः**, **नमी** శబ్దాల మధ్య అకారం ప్రశ్లేష). ఇతడు పురుషోత్తముడు (పురుషులందు ఉత్తముడు). **अनमी** రోగహీనుడు. (ప్రశ్లేషను కల్పించకుంటే **नमी** అనే శబ్దం మిగిలిపోతుంది. అంటే రోగి అని అర్థం.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అప్పుడు నలుడు తన పరాక్రమంతో తన శత్రువులను రోగులుగా చేసేవాడు అనే అర్థం గ్రహించాలి).

కూర్మావతారం - कूर्मीकृतात्मा कूर्मी कू ऊर्मी कुत्सित पीडा कुत्सितोर्मिः पीडा यस्य सः कूर्मिः). అంటే విష్ణుమూర్తి కూర్మీకృతాత్ముడు (కూర్మావతారుడు) అనీ, నలుడు కూర్మీకృతాత్ముడు కానివాడనీ అన్వయం.

వరాహావతారం - वराहवपुषाक्लेशेन न वर आहव पुषा क्लेशेन न అంటే రాజ్యాన్ని పాలించటానికి శత్రువులతో ఏ విధమైన యుద్ధం చేయవలసిన శ్రమ లేకుండా ఉండేది. అంటే నలుడు శత్రురహితుడుగా ఉండేవాడు. రాజ్యాన్ని సుఖంగా పాలించేవాడని అర్థం.

రామావతారం - नापि रामोलङ्केश्वरश्रियमपाहरत् न अपि राम अलम् क ईश्वर श्रियम् अपाहरत्

బ్రహ్మ, ఈశ్వరులనేది దేవతలకు ఉపలక్షణం. బ్రహ్మ, ఈశ్వరుల - అంటే దేవతా సంబంధమని అర్థం. అంటే నలుని సామ్రాజ్యంలో బ్రహ్మ, ఈశ్వరులకై అనగా దైవకార్యాలకై ఒసగబడిన ధనాన్ని అపహరించటమనే దుష్కృత్యాలు ఉండేవి కావు.

పరశురామావతారం – नापि रामोलङ्केश्वरश्रियमपाहरत् न अपि राम अलं केश्वर श्रियम् अपाहरत् పరశురాముడే అయినప్పటికీ దుష్టరాజైన సహస్రార్జునుని రాజ్యలక్ష్మిని అపహరించలేదు.

కృష్ణావతారం - नापि रामोलङ्केश्वरश्रियमपाहरत् न अपि राम अलं केश्वर श्रियम् अपाहरत् కృష్ణుడే అయినప్పటికీ (राम నలుపు కృష్ణ) యమునాజలాలకి ఈశ్వరుడైన కాళీయుని శ్రీని కూడ అపహరించలేదు. (సహస్రార్జున, కాళీయుల శ్రీలను అపహరించకపోవటం విరోధం. దీనికి పరిహారం क, ईश्वर శబ్దాలకు బ్రహ్మ, ఈశ్వరులనే అర్థాల అన్వయం)

బుద్ధ – కల్కి అవతారాలు - नापि वुद्धः कल्किकुलावतारी కల్కి అవతార పరంపరయందలి వాడు కాడు. బుద్ధుడు, కల్కి - భగవానుని తొమ్మిదవ,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పదవ అవతారాలు కనుక వీరు ఒకే పరంపరకు సంబంధించినవారు. అందువల్ల పైన చెప్పినది విరోధం. దీనికి పరిహారం ఈ విధమైన అన్వయం.

नापि वृद्धः कल्किकुलावतारी वृद्धः = విద్వాంసుడు; नापि कल्किकुल अवतारी పాపుల వంశమునందు అవతరించలేదు.

ఈ గద్యంలో కవి భగవానుని దశావతారాలనూ పేర్కొంటూ ప్రతి అవతారమందు విష్ణుమూర్తి కంటె నలుని ఆధిక్యతను వర్ణించాడు. అందుకే నలునిది అపూర్వమైన నవావతారమని పేర్కొన్నాడు. ఇది అతిశయోక్త్యలంకార ప్రయోగంగా గ్రహించవచ్చును. విరోధాభాస కూడా ప్రయోగించబడింది.

34. धन्यास्ते दिवसाः स येषु समभूद्व भूपालचूडामणि-
लोकालोक गिरीन्द्रमुद्रितमहीविश्रान्तकीर्तिर्नलः।
लोकास्तेऽपि चिरन्तनाः सुकृतिनस्तद्वक्रपङ्केरुहे
यैर्विस्फारितनेत्रपत्रपुटकैर्लावण्यमास्वादितम्।।

पदविभागः धन्याः, ते, दिवसाः, सः, येषु, समभूद्, भूपाल,चूडामणिः, लोकालोक, गिरीन्द्रमुद्रित, मही, विश्रान्तकीर्तिः, नलः, लोकाः, ते, अपि, चिरन्तनाः, सुकृति, नस्तद्वक्रपङ्केरुहे, यैः, विस्फारितनेत्रपत्रपुटकैः, लावण्यम्, आस्वादितम्.

सः भूपाल चूडामणिः	అతడు రాజులందరికీ చూడామణి (తలమానికము) వంటివాడు.
समभूद्व	(అతడు) నివసించిన
ते दिवसाः येषु	ఆ రోజులు
धन्याः	ధన్యములు
लोकालोक गिरीन्द्र मुद्रित	లోకాలోకపర్వతపర్యంతము గుర్తింపబడిన
मही	భూమిపై
विश्रान्तकीर्तिः नलः	తన కీర్తి విస్తృతపరచిన వాడు నలమహారాజు.
ते चिरन्तनाः लोकाः अपि	ఆ సనాతనులైన ప్రజలు కూడ
सुकृतिनः	అదృష్టవంతులే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

तद्वक्त्रपङ्केरुहे लावण्यम् — పద్మమువంటి అతడి వదనమునందలి లావణ్యము

विस्फारितनेत्रपत्रपुटकैः — విశాలముగా తెరచుకున్న తమ పత్రములవంటి కనులతో

यैः आस्वादितम् — వారిచేత ఆస్వాదించబడింది.

భావం – రాజులందరికీ తలమానికమైన అతడు నివసించిన ఆ రోజులు ధన్యములు. లోకాలోకపర్వతపర్యంతము గుర్తింపబడిన భూమిపై తన కీర్తి పరచుకున్నవాడు నలమహారాజు. ఆ సనాతనులైన ప్రజలు కూడ అదృష్టవంతులే. పద్మమువంటి అతడి వదనమునందలి లావణ్యము విశాలముగా తెరచుకున్న తమ పత్రములవంటి కనులతో వారిచేత ఆస్వాదించబడింది.

వ్యాఖ్య – లోకాలోకపర్వతము (లోకపర్వతం, అలోకపర్వతాల గురించిన ప్రస్తావన రఘువంశకావ్యపు ప్రథమాధ్యాయంలో చేయబడింది. శార్దూలవిక్రీడితం ఛందస్సు.

अपि च 35. ये कुन्दद्युतयः समस्तभुवनैः कर्णावतंसीकृता
यैः सर्वत्र शलाकयेव लिखितैर्दिग्भित्तयश्चित्रिताः।
यैर्वक्तुं हृदि कल्पितैरपि वयं हर्षेण रोमाञ्चिता-
स्तेषां पार्थिवपुङ्गवः स महतामेको गुणानां निधिः।।

पदविभागः ये, कुन्दद्युतयः, समस्तभुवनैः, कर्णावतंसीकृता, यैः, सर्वत्र शलाकयेव, लिखितैः, दिग्भित्तयः, चित्रिताः, यैः, वक्तुम्, हृदि, कल्पितैः, अपि, वयम्, हर्षेण, रोमाञ्चिताः, तेषाम्, पार्थिवपुङ्गवः, सः, महताम्, एकः, गुणानाम्, निधिः.

अपि च — ఇంకా

ये — ఆ

कुन्दद्युतयः — శీతాకాలపు మల్లెల మెరుపులు (వంటి నలుని గుణాలు)

समस्तभुवनैः — సకలలోకములచేత

कर्णावतंसीकृता — కర్ణాభరణాలుగా అలంకరించుకోబడ్డాయి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

यैः — వేటిచేత (ఏ గుణాల చేత)
दिग्भित्तयः इव — మార్గసూచకఫలకాలవలె
चित्रिताः — చిత్రింపబడి
सर्वत्र शलाकया — అంతటా ఇనుపచువ్వతో
लिखितैः — చెక్కబడ్డాయో,
यैः वक्तुम् — వేటిని (ఏ గుణాలను) ప్రస్తావించటానికి
हृदि — హృదయమునందు
कल्पितै अपि — తలుపబడినా కూడ
वयम् — మనం
हर्षेण रोमाञ्चिताः — సంతోషంతో రోమాంచితులమౌతామో
तेषाम् महताम् गुणानाम् — ఆ గొప్ప గుణముల
पार्थिवपुङ्गवः — భూపతి
सः एकः निधिः — అతడు రాజులందరిలో సర్వశ్రేష్ఠుడు.

భావం – శీతాకాలపు మల్లెల మెరుపు కల్గినవి, సకలలోకములచేత కర్ణాభరణాలుగా అలంకరించుకోబడేవి అయిన ఆ గుణములు, ఎవరిచే మార్గసూచకఫలకాలు అంతటా ఇనుపచువ్వతో చిత్రింపబడి చెక్కబడ్డాయో, ఎవరిగురించి చెప్పుకుంటూ వాటిని తలచుకున్నా కూడ మనం సంతోషంతో రోమాంచితమౌతామో, అట్టి గొప్ప గుణములు కల్గినవాడు ఆ రాజు రాజులందరిలో సర్వ శ్రేష్ఠుడు. శార్దూలవిక్రీడితం ఛందస్సు.

గద్యం – **यस्य च युधिष्ठरस्यैव न क्वचिदपार्थो वचनक्रमः, मरुमण्डलमिवापापं मानसम्, महानसमिव सूपकारसारं कर्म, कार्मुकमिव सत्कोटिगुणं दानम्, दानवकुलमिव दृष्टवृषपर्वोत्सवं राज्यम्, राजीवमिव भ्रमरहितं सर्वदा हृदयम्. यश्च परमहेलाभिरतो प्यपारदारिकः. शान्तनुतनयो पि न कुरूपयुक्तः।**

यस्य च = ఎవరియొక్క (అతడియొక్క)

वचनक्रमः = మాటతీరు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

युधिष्ठरस्य इव = యుధిష్ఠరుని (ధర్మరాజు పండవాగ్రజుడు) వలెనే

क्वचित् = ఎప్పుడూ न अपार्थः = न अप अर्थः = అర్థరహితమైనది కాదు.

न अपार्थः न (न पार्थः) (पृथाया अपत्यत्वात; पृथा కుంతీ) కుంతీ పుత్రునికి తగనిది కాదు

मरुमण्डलमिवापापं मानसम् मरुमण्डलम् इव अपापं मानसम्

अपापम् मरुमण्डलम् इव अप आपम् मरुमण्डलम् इव = జలరహితమైన ఎడారివలె

अपापं मानसम् = పాపరహితమైన మనస్సుగలవాడు

महानसमिव सूपकारसारं कर्म

महानसम् పాకగృహమునందు

सूपकार कर्म పాచకుని పనియే

सारम् इव ప్రాధాన్యమైనట్లు

सूपकारसारम् कर्म = सु उपकार सारम् कर्म = అతడు చేసేపని మంచి ఉపకారమే ప్రాధాన్యమై ఉంటుంది

कार्मुकम् इव सत्कोटिगुणम् दानम्

सत्कोटिगुणम् कार्मुकम् इव = మంచి గుణము (వింటితాడు) కొసకు బిగించబడియున్న ధనుస్సు వలె

सत्कोटिगुणम् दानम् = సత్పాత్రప్రతిపాదనతో చేసే అనేక దానాలు శోభనమైనవి

दानवकुलम् इव दृष्टवृषपर्वोत्सवम् राज्यम्

वृषपर्व उत्सवम् दृष्ट = రాక్షసరాజు వృషపర్వ జరిపిన అనేక ఉత్సవాలను తిలకించిన

दानवकुलम् इव = దానవకులము వలె

राज्यम् = (నలుని) రాజ్యము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

वृष पर्व उत्सवम् दृष्ट

वृष ధార్మిక पर्व పౌర్ణమాస్యాది

उत्सवम् పుత్రజన్మము, వివాహము వంటి ఉత్సవాలు

दृष्ट = అనుష్ఠానం చేసారు.

राजीवम् इव भ्रमरहितम् सर्वदा हृदयम्

सर्वदा भ्रमर हितम् राजीवम् इव = ఎల్లప్పుడూ భ్రమరములకు హితమైన ఎర్రకలువవలె हृदयम् = (నలుని) హృదయము

सर्वदा भ्रमरहितम् सर्वदा भ्रम रहितम् = ఎప్పుడూ భ్రమరహితమైనది.

यश्च परमहेलाभिरतः अपि अपारदारिकः

यश्च = ఎవరైతే

परमहेलाभिरतः अपि = पर महेला अभिरतः अपि = పరదారలయందు రక్తుడైనప్పటికీ

अपारदारिकः न परदारिकः = పరదారలయందు కోరికలేనివాడు (परेषां दारेषु इच्छुकः पारदारिकः) (విరోధం)

परमहेलाभिरतः अपि = पर मह इला अभिरतः अपि = ఉత్కృష్టమైన ఉత్సవాలతో కూడిన పృథ్వియందు అనురక్తుడు, అందుచే

अपारदारिकः अपार दारिकः =అనేకమంది పుత్రికలు కలిగినవాడు. (పరిహారం)

शान्तनुतनयः अपि न कुरूपयुक्तः

शान्तनुतनयः अपि न कुरूपयुक्तः शान्तनुतनयः अपि न कुरू उपयुक्तः ధృతరాష్ట్రు డైనప్పటికీ కౌరవులకు ఉపయుక్తము కాలేదు(शन्तनस्य तनय शान्तनः विचित्रवीर्यः; शान्तनस्य तनयः धृतराष्ट्रः) (విరోధం)

शान्तनुतनयः शान्त नुत नयः = జితేంద్రియుడు, స్తుతింపబడినవాడు, నీతిమంతుడు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

न कुरूपयुक्तः   न कुरूप युक्तः = కుత్సితరూపము కలిగినవాడు కాదు.

భావం – అతడి మాటతీరు యుధిష్ఠరుని వలెనే ఎప్పుడూ కుంతీ పుత్రునికి తగనిది కాదు, అంటే అర్థరహితమైనది కాదు. జలరహితమైన ఎడారివలె పాపరహితమైన మనస్సుగలవాడు. పాక గృహము నందు పాచకుని పనియే ప్రాధాన్యమైనట్లు అతడు చేసేపని మంచి ఉపకారమే ప్రాధాన్యమై ఉంటుంది. మంచి గుణము (వింటితాడు) కొసకు బిగించబడియున్న ధనుస్సు వలె సత్పాత్రప్రతిపాదనతో చేసే అనేక దానాలు శోభనమైనవి. రాక్షసరాజు వృషపర్వ జరిపిన అనేక ఉత్సవాలను తిలకించిన దానవకులము వలె (నలుని) రాజ్యమునందలి ప్రజలు ధార్మిక, పౌర్ణమాస్యాది, పుత్రజన్మము, వివాహము వంటి ఉత్సవాలు అనుష్ఠానం చేసారు. ఎల్లప్పుడూ భ్రమరములకు హితమైన ఎర్రకలువవలె (నలుని) హృదయము ఎప్పుడూ భ్రమరహితమైనది. పరదారలయందు రక్తుడైనప్పటికీ పరదారలయందు కోరికలేనివాడు. ఉత్కృష్టమైన ఉత్సవాలతో కూడిన పృథ్వియందు అనురక్తుడు, అందుచే అనేకమంది పుత్రికలు కల్గినవాడు. ధృతరాష్ట్రుడైనప్పటికీ కౌరవులకు ఉపయుక్తము కాలేదు. జితేంద్రియుడు, స్తుతింపబడిన వాడు, నీతిమంతుడు. కుత్సితరూపము కలిగినవాడు కాదు.

వ్యాఖ్య – **भ्रमरहितं सर्वदा हृदयम्** (6వ వాక్యం) అనే వాక్యం వరకు కవి ఉపమాలంకారప్రయోగానికి శ్లేషను ఆశ్రయించాడు. తరువాతి రెండు వాక్యాల్లోనూ విరోధాభాసాలంకారాన్ని ప్రయోగిస్తూ పరిహారంగా శ్లేషనే ఆశ్రయించాడు.

परमहेलाभिरतः अपि अपारदारिकः   पर महेला अभिरतः अपि न परदारिकः = పరకాంతలయందు రక్తుడైనప్పటికీ, పరదారలను కోరుకునేవాడు కాడు. (విరోధం)

परमहेलाभिरतः अपि अपारदारिकः   पर मह इला अभिरतः अपि अपार दारिकः మహత్తరమైన ఉత్సావాలతో కూడిన పృథ్విపై అనురక్తుడైనందు వలన, అనేక పుత్రికలు కల్గినవాడు. పృథ్విపై ఉండే స్త్రీలందరూ పృథ్వీపతి తనయలేకదా (పరిహారం)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

36. सदा हंसाकुलं बिभ्रन्मानसं प्रचलज्जलम् ।
भूभृन्नाथोऽपि नो याति यस्य साम्यं हिमाचलः ।।

पदविभागः सदा, हंसाकुलम्, बिभ्रत्, मानसम्, प्रचलत्, जलम्, भूभृत्, नाथः, अपि, नः, याति, यस्य, साम्यम्, हिमाचलः.

सदा	నిరంతరం
प्रचलत् जलम्	చంచలమైన జలతరంగాలతో
हंसाकुलम् हंस आकुलम्	హంసలతో (కాదంబపక్షులు) నిండియున్న
मानसम् बिभ्रत्	మానససరోవరాన్ని కల్గియుండి కూడ
दाहः	దావానలముతో
सदाहं	జ్వలిస్తూ
साकुलम्	అల్లకల్లోలంగా
प्रचलत् जलम् प्रचलत् जल(ड)म्	భయంతో వణుకుతున్న మందమైన
मानसम् बिभ्रत्	మనస్సును కల్గియున్న
भूभृत् नाथः	పర్వతరాజు
हिमाचलः अपि	హిమాచలం కూడ
यस्य साम्यम्	అతడితో సామ్యము
नो याति	కల్గియుండడు.

భావం – నిరంతరం చంచలమైన జలతరంగాలతో హంసలతో (కాదంబపక్షులు) నిండియున్న మానససరోవరాన్ని కల్గియుండి కూడ దావానలముతో జ్వలిస్తూ అల్లకల్లోలంగా ఉన్న భయంతో వణుకుతున్న మందమైన మనస్సును కల్గియున్న పర్వతరాజు హిమాచలం కూడ అతడితో సామ్యము కల్గియుండడు.

వ్యాఖ్య – నలమహారాజుని హిమాచలంతో పోలుస్తూ నలుణ్ణి ఉన్నతంగా వర్ణించినందువల్ల ఇది ""వ్యతిరేకాలంకార" ప్రయోగం. హిమాచలవర్ణనలో సభంగశ్లేషను ప్రయోగం చేసాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

37. नक्षत्र भूः क्षत्रकुलप्रसूतेर्युक्तो नभोगौः खलु भोगभाजः।
सुजातरूपोऽपि न याति यस्य समानतां काञ्चन काञ्चनाद्रिः।।

पदविभागः नक्षत्र भूः क्षत्रकुलप्रसूतेः युक्तः नभोगौः खलु भोगभाजः सुजातरूपः अपि न याति यस्य समानतां कांचन कांचनाद्रिः.

कांचनाद्रिः.	సుమేరు పర్వతం
सुजातरूपः अपि	బంగారంతో నిండియున్నప్పటికీ
सुजातरूपः अपि	మంచి శిక్షణలో పెరిగిన గుణం
नक्षत्र भूः	నక్షత్రముల ఉత్పత్తి స్థానము
न क्षत्र भूः	క్షత్రియుని నుండి జనించలేదు
नभोगौः युक्तः नभो गौः	ఆకాశమునందు సంచరించేవారితో
युक्तः	(దేవతలతో) కూడియున్నది
नभोगौः युक्तः नभोगौः	విలాసాలను అనుభవించలేదు
युक्तः	
क्षत्रकुलप्रसूतेः	ఆదర్శవంతమైన క్షత్రియ కుటుంబంలో జన్మించిన
भोगभाजः	తన చుట్టూ ఎన్నో విలాసములు కల్గియున్న
यस्य	నలునియొక్క
समानतां	సమానతను
कांचन	ఏ విధంగానూ
खलु न याति	పొందలేదు

భావం – కాంచనాద్రియైన సుమేరు పర్వతం బంగారంతో నిండియున్నా, నక్షత్రాల ఉత్పత్తిస్థానమైనా, దేవతలతో కూడియున్నా నలునితో సమానతను ఏ విధంగానూ పొందలేదు. ఎందుకంటే నలుని వలె మంచి శిక్షణలో పెరిగినది కాదు. క్షత్రియ కుటుంబమునందు జనించినది కాదు. ఏ విధమైన విలాసములను కల్గియుండలేదు.

వ్యాఖ్య – 1. नक्षत्र भूः, नभोगौः, सुजातरूपः అన్న ప్రయోగాల్లో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సభంగశ్లేషాప్రయోగముంది. మొదటి రెండూ మేరుపర్వతానికి అన్వయించగా, మూడవది మేరుపర్వతానికీ, నలునికీ అన్వయిస్తుంది.

2. నలుని సుమేరుపర్వతంతో పోలుస్తూ అతణ్ణి సుమేరు కంటె ఉన్నతంగా వర్ణించటంలో వ్యతిరేకాలంకారం ప్రయోగించబడింది.

3. సుమేరుపర్వతం బంగారురూపం కల్గియున్నది అన్న ప్రయోగంలో సాభిప్రాయవిశేషణం ఉపయోగించబడింది కనుక ఇది పరికరాలంకారం.

4. సుమేరు బంగారంతో నిండియున్నప్పటికీ నలునితో సామ్యాన్ని పొందలేదు అనటంలో విశేషోక్తి అలంకార ప్రయోగముంది. (ఇక్కడ బంగారంతో నిండియుండటమనే కారణం లేకపోయినా సమానతలేదన్న కార్యం సిద్ధిస్తుంది).

5. సుమేరు నలునితో సమానత్వాన్ని సాధించలేకపోవటానికి కారణాన్ని नक्षत्रभूः, नभोगैः युक्तः అని కవిత్వపరంగా వర్ణించినందువల్ల ఇక్కడ కావ్యలింగాలంకారం తోస్తుంది. వ్యతిరేకమనేది కావ్యలింగాలంకారంలోని అంగమే కనుక ఇది కావ్యలింగ-వ్యతిరేక అలంకారయుక్తమైన సంకారాలంకార ప్రయోగంగా పరిగణించవచ్చు. ఉపజాతి ఛందస్సు.

మహామంత్రి వర్ణనము

గద్యం – **तस्य च महामहीपतेरस्ति स्म प्रशस्तिस्तम्भः सकलश्रुतिशास्त्रशासनाक्षरमालिकानाम्, न्यग्रोधपादपः पुण्यकर्मप्ररोहाणाम्, आकरः साधुव्यवहाररत्नानाम्, इन्दुः पार्थिवनीतिज्योत्स्नायाः, कन्दः सकलकलाङ्कुरकलापस्य, सागरः समस्तपुरुषगुणमणीनाम्, आलानस्तम्भश्चपलराज्यलक्ष्मीकरेणु-कायाः, सकलभुवनव्यापारपारावार-नौकर्णधारः, सुधाम्भोनिधिडिण्डीरपिण्डपाण्डुरयशः कुशेशयखण्ड-मण्डितसकलसंसारसराः, सरागीकृतसमस्तपार्थिवानुजीवी, जीवितसमः, प्राणसमः, हृदयसमः, शरीरमात्रभिन्नो द्वितीय इवात्मा, कुलक्रमागतः, संक्रान्तिदर्पणः सुखदुःखयोः, स्वभावानुरक्तः, शुचिः, सत्यपूतवाक्, कृतज्ञः, ब्राह्मणः सालङ्कायनस्य सूनुः श्रुतशीलोनाम महामन्त्री**

तस्य च महामहीपतेः

In Public domain. Digitization Muthulakshmi Research Academy

महामहीपतेः = గొప్ప పాలకుడైన

तस्य च = ఆ నలునికి

प्रशस्तिस्तम्भः सकलश्रुतिशास्त्रशासनाक्षर मालिकानाम्

सकलश्रुतिशास्त्रशासनाः = సమస్త శృతి శాస్త్ర శాసనాల

अक्षरमालिकानाम् = అక్షరమాలికలయొక్క

प्रशस्तिस्तम्भः = ప్రశస్తి స్తంభము వంటివాడు

न्यग्रोधपादपः पुण्यकर्मप्रोहाणाम्,

पुण्यकर्मप्ररोहाणाम् = పుణ్యకార్యముల ఎదుగుదలకు

न्यग्रोधपादपः = వటవృక్షము వంటివాడు

आकरः साधुव्यवहाररत्नानाम्, इन्दुः

साधुव्यवहाररत्नानाम् = సత్ప్ర వర్తనారత్నములకు

आकरः = గని (సముద్రము) వంటివాడు

इन्दुः पार्थिवनीतिज्योत्स्नायाः,

पार्थिवनीतिज्योत्स्नायाः = రాజనీతి అనే కిరణములకు (రాజనీతి సిద్ధాంతములకు) इन्दुः = చంద్రుని వంటివాడు

कन्दः सकलकलाङ्कुरकलापस्य

सकलकलाङ्कुरकलापस्य = అన్నికళారూపాంకురాల కలాపములకు

कन्दः = మూలము వంటివాడు

सागरः समस्तपुरुषगुणमणीनाम्

समस्तपुरुषगुणमणीनाम् = మనుష్యులలో ఉండదగిన అన్ని గుణరత్నములకు

सागरः = సాగరము వంటివాడు

आलानस्तम्भः चपलराज्यलक्ष्मी करेणुकायाः

करेणुकायाः (ఆడ) ఏనుగు వంటి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

चपलराज्यलक्ष्मी   చంచలమైన రాజ్యలక్ష్మికి

आलानस्तम्भः = కట్టుకొయ్య వంటివాడు

सकल भुवन व्यापार पारावार नौकर्णधारः

सकलभुवन व्यापारपारावार   సకలలోక వ్యవహారముల సముద్రమును

దాటించే नौकर्णधारः   ఓడకు చోదకుని వంటివాడు

सुधा अम्भोनिधि डिण्डीरपिण्ड पाण्डुरयशः कुशः आशयखण्ड मण्डित सकल संसारसराः

सुधाम्भोनिधि = పాలసముద్రపు

पाण्डुर   తెల్లని   डिण्डीरपिण्ड   నురగల వలె

यशः   అత్యంత స్వచ్ఛమైన కీర్తి వంటి

कुशोशाय खण्ड   నూరురేకుల కమల సమూహములచే

सकलसंसारसराः   సమస్త ప్రపంచమనే ఈ సరస్సును

मण्डितः = అలంకరింపజేసినవాడు

सरागीकृत समस्त पार्थिव अनुजीवी

समस्तपार्थिवाः = రాజులందరికీ

सरागीकृत   తనపై రాగం జనించేలా

अनुजीवी   వారిని అనుసరించినవాడు

जीवितसमः प्राणसमः हृदयसमः शरीरमात्रभिन्नो द्वितीय इवात्मा = అతడి (నలుని) జీవితానికి సమానమైన, ప్రాణానికి సమానమైన, హృదయానికి సమానమైన, శారీరకంగా మాత్రమే భిన్నమైన రెండవ ఆత్మ వంటివాడు

कुलक्रमागतः = (రాజును) తన వంశపారంపర్యంగా సేవిస్తున్నవాడు

संक्रान्तिदर्पणः सुखदुःखयोः

सुखदुःखयोः   (రాజుయొక్క) సుఖదుఃఖములను

In Public domain. Digitization Muthulakshmi Research Academy

संक्रान्तिदर्पणः = ప్రతిబింబించే అద్దము వంటివాడు

स्वभावानुरक्तः शुचिः सत्यपूतवाक् कृतज्ञः = సహజంగానే రాజుపట్ల ప్రేమపూర్వకమైనవాడు, శుభ్రమైన గుణములు కల్గినవాడు, సత్యమునే నింపుకున్న మాటలుకల్గినవాడు, కృతజ్ఞుడైనవాడు

ब्राह्मणः सालङ्कायनस्य सूनुः श्रुतशीलोनाम महामन्त्री బ్రాహ్మణుడు, సాలంకాయనుని పుత్రుడు, శృతశీలుడనే పేరు కల్గిన గొప్ప మంత్రి

अस्ति स्म = ఉండెను.

భావం – గొప్ప పాలకుడైన ఆ నలునికి - సకల వేద, శాస్త్ర, శాసనాలనూ అక్షరమాలగా లిఖించిన ప్రశస్తిస్తంభము వంటివాడు, పుణ్యకార్యముల ఎదుగుదలకు వటవృక్షము వంటివాడు, రత్నముల వంటి మర్యాదపూర్వక ప్రవర్తనా గుణములకు ఆకరము వంటివాడు, రాజనీతి సిద్ధాంతములకు చంద్రుని వంటివాడు, సమస్త కళల సంయుక్తాభివృద్ధికీ మూలమైనవాడు, మనుష్యులయందలి ఆదర్శ గుణరత్నములకు సాగరము వంటివాడు, చంచలమైన రాజ్యలక్ష్మి అనే స్త్రీగజమును బంధించివేసే కట్టుకొయ్య వంటివాడు, సకల లోకవ్యవహారములనే సముద్రమును దాటించే ఓడకు చోదకుని వంటివాడు, పాలసముద్రపు తెల్లని నురగల వలె అత్యంత స్వచ్ఛమైన కీర్తి వంటి నూరురేకుల కమల సమూహములచే సమస్త ప్రపంచమనే ఈ సరస్సును అలంకరింపజేసినవాడు, రాజులందరికీ తనంటే రాగం జనించేలా వారిని అనుసరించినవాడు, నలునికి జీవిత, ప్రాణ, హృదయసముడై శారీరకంగా మాత్రమే వేరైన రెండవ ఆత్మ వంటివాడు, రాజును తన వంశపారంపర్యంగా సేవిస్తున్నవాడు, రాజుయొక్క సుఖదుఃఖములను ప్రతిబింబించే అద్దము వంటివాడు, సహజంగానే రాజుపట్ల ప్రేమపూర్వకమైనవాడు, శుభ్రమైన గుణములు కల్గినవాడు, సత్యమునే నింపుకున్న మాటలుకల్గినవాడు, కృతజ్ఞుడైనవాడు అయిన సాలంకాయనుడనే బ్రాహ్మణుని పుత్రుడైన శృతశీల అనే పేరుకల్గిన గొప్ప మంత్రి ఉండెను.

వ్యాఖ్య - ఈ గద్యంలో రూపకాలంకారప్రయోగం అనేక సమాసాల్లో కనుపిస్తుంది. ఉదా:

In Public domain. Digitization Muthulakshmi Research Academy

1. पुण्यकर्मण्येव प्ररोहः వటవృక్షము / మంత్రి
2. साधु व्यवहाराः एव रत्नानि ఆకరము / మంత్రి
3. पार्थिवनीतिः एव ज्योत्स्ना చంద్రుడు / మంత్రి
4. सकलकलाः विद्याः एव अङ्कुराः కందము / మూలఫలము
5. पुरुषगुणाः एव मणयः సముద్రము / మంత్రి
6. चपल राज्यलमीः एव करेणुका కట్టుకొయ్య / మంత్రి
7. सकल भुवन व्यापारः एव पारावारःतस्य नौकर्णधारः ఓడ చోదకుడు మంత్రి
8. द्वितीय इव आत्म అన్న ప్రయోగంలో ఉత్ప్రేక్షాలంకారం ప్రయోగించబడింది.

38. मित्रं च मन्त्री च सुहृत् प्रियश्च विद्यावयःशील गुणैः समानः।
बभूव भूपस्य स तस्य विप्रो विश्वम्भराभारसहः सहायः।।

पदविभागः मित्रम्, च, मन्त्री, च, सुहृत्, विप्रः, च, विद्यावयःशील गुणैः, समानः, बभूव, भूपस्य, स, तस्य, विप्रः, विश्वंभराभारसहः, सहायः.

मित्रम्	(రాజుకు) స్నేహితుడు,
मन्त्री च	మంత్రి,
सुहृत् प्रियः च	హితుడు మరియు ప్రేమపాత్రమైనవాడు.
विद्यावयःशील गुणैः	విద్య, వయస్సు, శీలము, గుణములరీత్యా
समानः	సమానుడు.
विश्वंभराभारसहः	సమస్త భారమును వహించటంలో
सः विप्रः	ఆ బ్రాహ్మణుడు
भूपस्य तस्य	ఆ రాజుకు
सहायः बभूव	సహాయకుడయ్యాడు.

భావం – రాజుకు స్నేహితుడు, మంత్రి, హితుడు మరియు ప్రియమైనవాడు, విద్య, వయస్సు, శీలము, గుణములలో రాజుతో సమానుడు అయిన ఆ బ్రాహ్మణుడు ఆ రాజుకు సమస్తభూభారమును వహించటంలో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సహాయకుడయ్యాడు.

వ్యాఖ్య— ఆ మంత్రి రాజుకు ప్రియమైనవాడు కావటానికి కారణం వర్ణించబడింది కనుక ఇది కావ్యలింగాలంకారం. మంత్రి పలు విధాలుగా వర్ణించబడినందువల్ల ఉల్లేఖాలంకారము కూడ ఉంది. ఆ విధంగా ఇక్కడ సంకరాలంకారప్రయోగం చేయబడింది. ఉపజాతి ఛందస్సు.

अपि च

39. ब्रह्मण्योऽपि ब्रह्मवित्तापहारी स्त्रीयुक्तोऽपि प्रायशो विप्रयुक्तः।
सद्वेषोऽपि द्वेष निर्मुक्तचेताः को वा तादृग् दृश्यते श्रूयते वा ।।

पदविभागः ब्रह्मण्यः अपि, ब्रह्मवित्तापहारी, स्त्रीयुक्तः अपि प्रायशः विप्रयुक्तः, सद्वेषः अपि, द्वेष निर्मुक्तचेताः, कः, वा तादृग्, दृश्यते, श्रूयते, वा.

ब्रह्मण्यः अपि	బ్రాహ్మణుల శ్రేయోభిలాషి అయినప్పటికీ (ब्रह्मणो हितो ब्रह्मण्यः)
ब्रह्मवित्तापहारी (ब्रह्म वित्त अपहारी)	బ్రాహ్మణుల విత్తమును హరించేవాడు (విరోధం)
ब्रह्मवित्तापहारी (ब्रह्मवित् तापहारी)	బ్రహ్మవిదునిగా తాపమును హరించినవాడు (పరిహారం)
स्त्रीयुक्तः अपि	స్త్రీలతో కూడియున్నవాడైనప్పటికీ
प्रायशः	సాధారణంగా
विप्रयुक्तः वि प्रयुक्तः	వారినుండి వేరుగా ఉండేవాడు. (విరోధం)
विप्रयुक्तः विप्र युक्तः	విప్రులతో కలిసి ఉండేవాడు (పరిహారం)
सद्वेषः अपि (सद्वेषः अपि)	ద్వేషముతో కూడియున్నప్పటికీ (విరోధం)
सद्वेषः अपि सद् वेषः अपि)	మంచి వేషధారి (పరిహారం)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

द्वेष निर्मुक्तचेताः — ద్వేషరహిత మనస్కుడు
तादृग् — అతడివంటి వారు
कः वा — వేరెవరైనా
दृश्यते श्रूयते वा — కనబడతారా లేక వినబడతారా

భావం – బ్రాహ్మణుల శ్రేయోభిలాషి అయినప్పటికీ (ब्रह्मणो हितो ब्रह्मण्यः), బ్రాహ్మణుల విత్తమును హరించేవాడు (విరోధం). బ్రహ్మవిదునిగా తాపమును హరించినవాడు (పరిహారం). స్త్రీలతో కూడియున్న వాడైనప్పటికీ సాధారణంగా వారినుండి వేరుగా ఉండేవాడు. (విరోధం). విప్రులతో కలిసి ఉండేవాడు (పరిహారం). ద్వేషముతో కూడియున్నప్పటికీ (విరోధం) మంచి వేషధారి (పరిహారం), ద్వేషరహిత మనస్కుడు. అతడివంటి వారు వేరెవరైనా కనబడతారా లేక వినబడతారా

వ్యాఖ్య – 1. ఇందులో విరోధాభాసాలంకార ప్రయోగము, శ్లేషనుపయోగించి పరిహారము తెలుపబడ్డాయి. శాలినీ ఛందస్సు. లక్షణం - శాలిన్యుక్తా మ్తౌ తగౌ గోऽబ్ధిలోకైః

రాజుయొక్క విలాసవర్ణనము

గద్యం – **अथ स पार्थिवस्तस्मिन्नमात्ये परिजन परिवृढे प्रौढप्रेमणि निगूढमन्त्रे मन्त्रिणि तृणीकृतस्त्रैणविषयरसे सौराज्यरागजनने जननीयमाने जनस्य, सर्वोपधा शुद्धबुद्धौ निधाय राज्यप्राज्यचिन्ताभारमभिनवयौवनारम्भरमणीये रम्यरमणीजननयनहृदयप्रिये प्रियङ्गुभासि जित मदनमहस्यपहसित सुरासुरसौभाग्ययशसि विस्मापितसमस्तजनमनसि लसल्लावण्यपुञ्जपराजित सकलसमुद्राम्भसि कान्तिकटाक्षितचन्द्रमसि वयसि वर्तमानो मानितमानिनीजनयौवनसर्वस्वः स्वयमनवरतं सकलसंसारसुखसन्दोहमन्वभूत्.**

अथ स पार्थिवः = అప్పుడు ఆ రాజు

परिजन परिवृढे = తన పరిజనాన్ని దృఢంగా (సమర్థంగా) నియంత్రించే

प्रौढ प्रेमणि = (తనయందు) ప్రగాఢమైన ప్రేమతోనున్నవాడు

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

निगूढ मन्त्रे मन्त्रिणि = తన వ్యూహాలను మంత్రియందే రహస్యంగా ఉంచేవాడు

तृणीकृत स्त्रैण विषयरसे = నారీజనం పట్ల వ్యామోహాన్ని తృణప్రాయంగా విడిచివేసినవాడు

सौराज्य राग जनने = గొప్పరాజ్యాన్ని పొందటమందే కాంక్ష కల్గియున్నవాడు,

जननीयमाने जनस्य = ప్రజలకు తల్లిలా ప్రవర్తించే వాడు,

सर्वोपधा शुद्धबुद्धौ = ఏ విధమైన కాపట్యమూ లేని శుద్ధమైన బుద్ధి కల్గినవాడు (అయిన)

तस्मिन् अमात्ये = ఆ మంత్రిపై

राज्यप्राज्य चिन्ताभारम् निधाय గొప్పదైన రాజ్యచింతనాభారాన్ని మోపి,

अभिनवयौवनारम्भ रमणीये రమ్యమైన తొలియౌవనప్రాంగణంలో

रम्यरमणीजन नयनहृदयप्रिये సుందరమైన యువతీజన నేత్రాలకూ, హృదయాలకు ప్రియమైన

प्रियङ्गुभासि = ప్రియంగుస్యామలతలా ప్రకాశిస్తున్న

सुरासुर सौभाग्य अपहसित = సురాసురుల శరీరదార్ఢ్యాన్ని అపహాస్యం చేస్తున్న

मदनमहसि जित మన్మధుని అతిశయాన్ని జయించినట్లున్న

यशसि समस्तजनमनसि विस्मापित = కీర్తితో సమస్తజనుల మనస్సులనీ విస్మయపరుస్తున్న **सकल समुद्र अंम्भसि** సముద్రజలమునంతటినీ

लसत् लावण्यपुञ्ज पराजित = ప్రకాశిస్తున్న తన లావణ్యపుకిరణాలతో పరాజయం పాలుజేస్తున్న

कटाक्षित कान्ति चन्द्रमसि = ఓరచూపులతో చూస్తున్న ప్రకాశముతో నున్న చంద్రుని వంటి **वयसि** = అవస్థయందున్న,

यौवनसर्वस्वः स्वयम् తానే తమ యౌవ్వనసర్వస్వమన్నట్లు

वर्तमानः मानितमानिनीजन మానిత స్త్రీజనులు భావిస్తుండగా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

अनवरतम् सकलसंसार सुख सन्दोहम् = ఎడతెగని ప్రాపంచిక సుఖసందోహాన్ని अन्वभूत् = అనుభవించాడు (ఆ రాజు)

భావం – అప్పుడు ఆ రాజు తన పరిజనాన్ని దృఢంగా (సమర్థంగా) నియంత్రించే వాడు, (తనయందు) ప్రగాఢమైన ప్రేమతోనున్నవాడు, తన వ్యూహాలను మంత్రియందే రహస్యంగా ఉంచేవాడు, నారీజనం పట్ల వ్యామోహాన్ని తృణప్రాయంగా విడిచివేసినవాడు, గొప్పరాజ్యాన్ని పొందటమందే కాంక్ష కల్గియున్నవాడు, ప్రజలకు తల్లిలా ప్రవర్తించే వాడు, ఏ విధమైన కాపట్యమూ లేని శుద్ధమైన బుద్ధి కల్గినవాడు (అయిన) ఆ మంత్రిపై గొప్పదైన రాజ్యచింతనాభారాన్ని మోపి, రమ్యమైన తొలియౌవన ప్రాంగణంలో సుందరమైన యువతీజన నేత్రాలకూ, హృదయాలకు ప్రియమైన ప్రియంగుస్యామలతలా ప్రకాశిస్తున్న, సురాసురుల శరీరదార్ఢ్యాన్ని అపహాస్యం చేస్తున్న, మన్మధుని అతిశయాన్ని జయించినట్లున్న, కీర్తితో సమస్తజనుల మనస్సులనీ విస్మయపరుస్తున్న, సముద్రజలమునంతటినీ
ప్రకాశిస్తున్న తన లావణ్యపుకిరణాలతో పరాజయం పాలుజేస్తున్న, ఓరచూపులతో చూస్తున్న ప్రకాశముతో నున్న చంద్రుని వంటి అవస్థయందున్న, తానే తమ యౌవ్వనసర్వస్వమన్నట్లు
మానిత స్త్రీజనులు భావిస్తుండగా ఎడతెగని ప్రాపంచిక సుఖసందోహాన్ని అనుభవించాడు (ఆ రాజు).

వ్యాఖ్య – परिवृढ प्रौढ निगूढ అనే పదప్రయోగంలో "అనుప్రాస" శబ్దాలంకారప్రయోగముంది. सकल समुद्र अम्भसि लसत् लावण्यपुञ्ज पराजित సముద్రజలమునంతటినీ ప్రకాశిస్తున్న తన లావణ్యపుకిరణాలతో పరాజయం పాలుజేస్తున్న అన్న ప్రయోగంలో लावण्य శబ్దాన్ని సముద్రపక్షంలో ఉప్పతనానికీ, యౌవ్వనపక్షంలో లావణ్యానికీ శ్లేష ద్వారా అన్వయం చేసాడు. అంటే యౌవనం వలన సంతరించుకున్న లావణ్యం సముద్ర జలములందుండే అత్యంత క్షారత్వాన్ని (లవణత్వం) పరాజయం పాలు చేసింది అని అన్వయం.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

గద్యం – तथा हि कदाचिदनुत्पन्न विषमरणोगरुड इवाहितापकारी हरिवाहनविलासमकरोत्. कदाचिच्चन्द्रमौलिरिव मदनबाणासनातिमुक्तशर संछादितायां पर्वत भुवि विजहार. कदाचिदच्युत इव शिशिर कमलाकरावगाहनोत्पन्नपुलककोरकिततनुरनन्तभोगभाक् सुखमन्वतिष्ठत्. कदाचिन्नलिनयोनिरिव राजसभावस्थितः प्रजाव्यापारमचिन्तयत्.

तथा हि कदाचित् = అదేవిధంగా ఎప్పుడూ

अनुत्पन्न विषमरणः गरुड इव

अनुत्पन्न विषम रणः = విషమమైన యుద్ధములను ఉత్పన్నము కానిచ్చేవాడు కాడు.

अनुत्पन्न विषमरणः गरुड इव = విషముచే మరణం సంభవింపనివ్వని గరుడుని వంటివాడు.

अहितापकारी अहि तापकारी సర్పములను తపింపజేసే గరుడుని వలె

अहितापकारी अहित अपकारी శత్రువులకు అపకారము చేసేవాడు. (రాజు)

हरिवाहनविलासम् अकरोत् హరికివాహనమైన విలాసాన్ని పొందిన గరుడునివలె

हरि वाहन विलासम् = అశ్వ వాహనంపై స్వారీ చేసే విలాసాన్ని

अकरोत् = చేసాడు

कदाचित् चन्द्रमौलिः इव मदन बाण आसन अतिमुक्त शर संछादितायां पर्वत भुवि विजहार

कदाचित् = అప్పుడప్పుడు

मदन बाणासन अतिमुक्त शर संछादितायां = కంపనతో విడువబడుతున్న మన్మధుని బాణాలతో కమ్ముకోబడిన

पर्वत भुवि विजहार = పర్వతసానువుల్లో విహరించిన, (जहार हृ धातोः लिट् लकारः)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

पर्वत भुवि विजहार   పార్వతీదేవితో సంతోషంతో సంచరించిన

चन्द्रमौलिः इव = చంద్రమౌళి వలె

मदन बाण असन अतिमुक्त शर संछादितायां   మదన, బాణ, అసన, అతిముక్త, శరవంటి   రెల్లుపొదలతో నిండియున్న

पर्वत भुवि विजहार = పర్వతసానువుల్లో విహరించినవాడు.

कदाचिदच्युत इव शिशिर कमलाकर अवगाहन उत्पन्न पुलक कोरकित तनुः अनन्तभोगभाक् सुखम् अन्वतिष्ठत्

कदाचित् = అప్పుడప్పుడు

शिशिर कमला कर अवगाहन उत्पन्न = శిశిరములో లక్ష్మీదేవి హస్తస్పర్శతో ఉత్పన్నమైన

पुलककोरकिततनुः = రోమాంచిత దేహముతో

अनन्तभोगभाक् = అంతులేని భోగాలను అనుభవిస్తూ

अनन्तभोगभाक् = అనంతనాగుని పడగనీడను

सुखमन्वितिष्ठत्   సుఖంగా శయనించిన

अच्युत इव   అచ్యుతునివలె

शिशिर कमलाकर अवगाहन उत्पन्न = శిశిరంలో కలువకొలనులో మునిగినపుడు ఉత్పన్నమైన

पुलककोरकिततनुः = పులకలతో నిండిన దేహంతో

अनन्तभोगभाक् = అంతులేని భోగాలను అనుభవిస్తూ

सुखमन्वितिष्ठत् = సంతోషంగా స్థిరమయ్యాడు..

कदाचित् नलिनयोनिः इव राजसभा अवस्थितः प्रजाव्यापाराम् अचिन्तयत्.

कदाचित् = అప్పుడప్పుడు

राजसभावस्थितः   राजस भाव स्थितः = రజోగుణభావమునందు స్థితుడై

In Public domain. Digitization Muthulakshmi Research Academy

प्रजाव्यापाराम् = ప్రజాసృష్టి వ్యాపారమును

अचिन्तयत् = చింతన చేసిన **नलिनयोनिः इव** = కమలభవునివలె

प्रजाव्यापाराम् = ప్రజల పాలనావిషయములను

अचिन्तयत् = యోచనచేస్తూ

राजसभावस्थितः राज सभा अवस्थितः = రాజసభలో కొలువు తీరేవాడు.

భావం – అదేవిధంగా ఎప్పుడూ విషమమైన యుద్ధములను ఉత్పన్నము కానిచ్చేవాడు కాడు. విషముచే మరణం సంభవింపనివ్వని గరుడుని వంటివాడు. సర్పములను తపింపజేసే గరుడుని వలె

శత్రువులకు అపకారము చేసేవాడు. హరికివాహనమైన విలాసాన్ని పొందిన గరుడునివలె అశ్వ వాహనంపై స్వారీ చేసే విలాసాన్ని చేసాడు. అప్పుడప్పుడు కంపనతో విడువబడుతున్న మన్మథుని బాణాలతో కమ్ముకోబడిన పర్వతసానువుల్లో విహరించిన, పార్వతీదేవితో సంతోషంతో సంచరించిన చంద్రమౌళి వలె మదన, బాణ, అసన, అతిముక్త, శరవంటి పొదలతో నిండియున్న పర్వతసానువుల్లో విహరించినవాడు. అప్పుడప్పుడు శిశిరములో లక్ష్మీదేవి హస్తస్పర్శతో ఉత్పన్నమైన రోమాంచిత దేహముతో అంతులేని భోగాలను అనుభవిస్తూ అనంతనాగుని పడగనీడను సుఖంగా శయనించిన అచ్యుతునివలె శిశిరంలో కలువకొలనులో మునిగినపుడు ఉత్పన్నమైన పులకలతో నిండిన దేహంతో అంతులేని భోగాలను అనుభవిస్తూ సంతోషంగా స్థిరమయ్యాడు. అప్పుడప్పుడు రజోగుణ భావము నందు స్థితుడై ప్రజాసృష్టి వ్యాపారమును చింతన చేసిన కమలభవునివలె ప్రజల పాలనా విషయాలు యోచనచేస్తూ రాజసభలో కొలువుతీరేవాడు.

వ్యాఖ్య – ఈ గద్యంలో కవి నలుని గరుడునితోనూ, త్రిమూర్తులతోనూ సభంగ, అభంగ శ్లేషల ప్రయోగంతో ఉపమాలంకారాన్ని ప్రయోగించి పోల్చిచూపాడు. పార్వతితో ప్రణయాన్ని కల్పించేటందుకు హిమాలయాల్లో కామదేవుడు శరపరంపరను ప్రయోగించాడు. శివపార్వతుల కల్యాణానంతరం ఆ కామదేవుడు బాణాలను వర్షించిన భూమియే ఈశ్వరుని విహారస్థలమయింది. హిమాలయ ప్రాంతంలో ఉన్నట్లు వర్ణన చేసిన కొన్ని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వృక్షాలు, పొదలుః

మదన = ఉమ్మెత్త, మంగచెట్టు

బాణ = ఊదారంగులో ఉండే పూపొదలు, నల్లగోరింట

అసన = ఉసిరిక, వేగిస

అతిముక్త = ముత్యాల తెల్లదనాన్ని మించిన (మాధవీలత), పూవుల గురువింద

శర = రెల్లు

గద్యం – **कदाचिन्मयूर इव कान्तोन्नमत् पयोधरमण्डलविलासेन हर्षमभजत्. कदाचिन्नक्षत्रराशिरिवाश्विन्या सेनया समन्वितो मृगानुसारी बहुशष्पवनमार्गं बभ्राम. कदाचिदाञ्जनेय इवाक्षविनोदमन्वतिष्ठत्. कदाचिद्वानरेश्वर इव सुग्रीवो वैदेहीति ब्रुवाणस्यालघु काकुत्स्थस्यार्थिनः प्रार्थना क्रियतां सफलेति वानरपुङ्गवानादिदेश।**

कदाचित् मयूर इव कान्त उन्नमत् पयोधर मण्डल विलासेन हर्षम् अभजत्

कदाचित् = అప్పుడప్పుడు

मण्डल विलासेन గుంపులు గుంపులుగా విలాసంగా

कान्त उन्नमत् पयोधर = సుందరమైన మేఘములు పైకి ఎగిసే సమయంలో

मण्डल विलासेन = పురివిప్పి విలాసంగా నృత్యం చేస్తూ

हर्षम् अभजत् = సంతోషాన్ని పొందే

मयूर इव నెమలివలె,

कान्ता उन्नमत् पयोधर ఉన్నతంగా ఎగిసిన వక్షోజాలు కల్గిన రమణీమణుల

मण्डल विलासेन =ఆలింగనా విలాసంతో

हर्षम् अभजत् = సంతోషాన్ని పొందేవాడు.

कदाचित् नक्षत्र राशिः इव अश्विन्या सेनया समन्वितः मृगानुसारी बहुशष्प वनमार्गं बभ्राम

कदाचित् = అప్పుడప్పుడు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

नक्षत्र राशिः इव अश्विन्या = అశ్వినీనక్షత్రంతో కూడిన నక్షత్రరాశివలె

सेनया समन्वितः मृगानुसारी = తన సేనలతో కూడి లేడిని అనుసరిస్తూ

बहुशष्पवनमार्गं बभ्राम = చిక్కటి గడ్డితో నిండియున్న అటవీమార్గాల్లో సంచరించేవాడు.

कदाचित् आञ्जनेय इव अक्षविनोदम् अन्वतिष्ठत्

कदाचित् = అప్పుడప్పుడు

आञ्जनेय इव = ఆంజనేయునివలె

अक्षविनोदम् अन्वतिष्ठत् = అక్షకుమారునితో పోరాటంలో ఆనందాన్ని పొందిన

अक्षविनोदम् अन्वतिष्ठत् = అక్షములాటలో ఆనందాన్ని పొందేవాడు.

कदाचित् वानरेश्वर इव सुग्रीवः वैदेही इति ब्रुवाणस्य अलघु काकुत्स्थस्यार्थिनः प्रार्थना क्रियतां सफलेति वानरपुङ्गवानादिदेश

कदाचित् = అప్పుడప్పుడు

वानरेश्वर सुग्रीवः इव = వానరేశ్వరుడైన సుగ్రీవుని వలె

वैदेहीति ब्रुवाणस्य = సీతా అని పిలిచే / "దేహి" అని అర్థించే

अलघु = గొప్పవాడైన / బిగ్గరగా

काकुत्स्थस्य = రామచంద్రప్రభువుయొక్క

काकुत्स्थस्य काकु स्थस्य = కాకుధ్వనిలో (యాచనార్థకమైన)

अर्थिनः प्रार्थना क्रियतां सफल इति = కోరిన కోరికలను సఫలం చెయ్యండి అని

बृवाणस्य = మాట్లాడుతున్న (సుగ్రీవుడు)

वानरपुङ्गवान् = తన వానరపుంగవులను

वा नर पुङ्गवान् = లేక తన నరపుంగవులను (రాజు)

आदिदेश = ఆదేశించాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

భావం – ఉన్నతంగా ఎగసివెళ్ళే మేఘాలమధ్య నెమలి నృత్యంచేసి సంతోషాన్నిబడసినట్లు నలుడు కొన్నిమార్లు తన ప్రియురాలి ఉన్నతంగా ఎగిసిన (తనను అందుకోవాలన్నట్లు) వక్షోజాలమధ్య క్రీడించి సంతోషం పొందేవాడు. అశ్వినీ నక్షత్రం (సూర్యునితో కలిసి మృగశిరానక్షత్రాన్ని అనుసరిస్తూ వినువీధుల్లో సంచరించే) ఉన్న నక్షత్ర సమూహంలా అతడు అప్పుడప్పుడు గుర్రాలతోకూడిన సైన్యం అనుసరించగా చిక్కగాపెరిగిన గడ్డితో కప్పివేయబడిన అటవీమార్గాల్లో లేడిని అనుసరిస్తూ సంచరించేవాడు. అప్పుడప్పుడు అతడు అశోకవనంలో రావణుని పుత్రుడైన అక్షకుమారునితో పోరాడుతూ సంతోషపడే ఆంజనేయునివలె పాచికలాడుతూ సంతోషపడేవాడు. "సీతా!" అని పలవరిస్తున్న రామచంద్రునికి ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చండి అని వానరరాజు సుగ్రీవుడు తన వానరపుంగవులను ఆదేశించినట్లు నలుడు తన ప్రధాన అనుచరులకు "దేహి" అని దీనంగా ప్రార్థించినవారి కోరికను వెంటనే నెరవేర్చండి అని ఆదేశాలిచ్చేవాడు.

వ్యాఖ్య – ఇక్కడ కూడ కవి అభంగ, సభంగ శ్లేషలనుపయోగించి ఉపమాలంకార ప్రయోగంతో రాజుని నెమలితోనూ, నక్షత్రరాశితోనూ, ఆంజనేయునితోనూ, సుగ్రీవునితోనూ పోల్చాడు.

గద్యం - **कदाचिन्मकरकेतन इव सुमनसो मार्गणान् विधाय स्वगुणं कर्णपूरीचकार. कदाचिदम्भोनिधिरिवोच्चैः स्तननाभिरम्याः कृतानिमेषनयनविभ्रमाः सकन्दर्पाः सिषेवे वेलाविलासिनीः. कदाचिद्दशरथ इवायोध्यायां पुरि स्थितः सुमित्रोपेतो रममाणरामभरतप्रेक्षणेन क्षणमाह्लादमन्वभूत्. एवमस्य सकलजीवलोकसुखसन्तानमनुभवतो यान्ति दिनानि।**

कदाचित् मकरकेतन इव सुमनसः मार्गणान् विधाय स्वगुणं कर्णपूरीचकार.

कदाचित् = అప్పుడప్పుడు

मकरकेतन इव = (జండాపై మొసలిని చిత్రించుకున్న) మన్మథుని వలె

सुमनसः = పువ్వులు/ సంతుష్టమనస్కులు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

मार्गणान् = బాణాలుగా/ యాచకులను

स्वगुणं = తన వింటినారిని / తన సద్గుణాలతో (దానగుణంతో)

कर्णपूरीचकार = ఆకర్ణాంతం సారించి / (తన సద్గుణాలను) వారికి కర్ణాభరణాలుగా అలంకరించాడు (వారి చెవులను నింపివేసాడు)

विधाय విడిచే విధంగా / ధ్యేయంగా

कदाचित् अम्भोनिधि इव उच्चैः स्तनना अभिरम्याः कृतानिमेष नयन विभ्रमाः सकन्दर्पाः सिषेवे वेलाविलासिनीः

कदाचित् = ఒక్కొక్కప్పుడు

अम्भोनिधिः इव = మహాసముద్రము వలె

उच्चैः = బిగ్గరగా / ఎత్తైన

स्तननाभिरम्याः स्तनन अभिरम्याः = గర్జనల్తో రమణీయంగాయున్న

स्तननाभिरम्याः स्तन नाभि रम्याः = వక్షోజ-నాభీ సౌందర్యంతో రమణీయమైన

कृत अनिमेष नयन विभ्रमाः = చేపల కనులే అన్నట్లు విశిష్టంగా ఉన్న (నీటిసుడులతో) కెరటాలను కల్గియున్న / కనురెప్పపడని విధంగా కళ్ళలో సంభ్రమాన్ని కల్గిస్తున్న / దేవతల కళ్ళలో అనురాగాన్ని రేకెత్తిస్తున్న

सकन्दर्पाः स कं दर्पाः = జలత్యాగరూప కార్యంలో నిమగ్నమైన (कं నీరు) /

सकन्दर्पाः स कन्दर्पाः కామంతో కూడియున్న (कन्दर्प మన్మధుడు)

वेला विलासिनीः = సముద్రతీరరూప సుందరవనితకు

वेला विलासिनीः = వేళలో నాయికలతో (వారాంగనలు)

सिषेवे సేవ చేస్తున్నాయి / ఉపభోగిస్తున్నాడు.

कदाचित् दशरथ इव अयोध्यायां पुरि स्थितः सुमित्रोपेतः रममाण रामभरत प्रेक्षणेन क्षणमाह्लादम् अन्वभूत्

In Public domain. Digitization Muthulakshmi Research Academy

कदाचित् = ఒక్కొక్కమారు

अयोध्यायां पुरि स्थितः అయోధ్యానగరంలో స్థితమై

सुमित्रोपेतः सुमित्र (सु मित्र) उपेतः = సుమిత్రతో కలిసి

रममाणरामभरतप्रेक्षणेन = రాముణ్ణి, భరతుణ్ణి చూసి సంతోషిస్తున్న

दशरथ इव దశరథుని వలె

अयोध्यायां पुरि स्थितः అజేయనగరంలో ఉండి

सुमित्रोपेतः सुमित्र (सु मित्र) उपेतः = మంచి మిత్రులతో కలిసి

रममाण राम भरत प्रेक्षणेन = విలాసపూర్ణమైన రమణుల శాస్త్రీయ సంగీతాన్ని

(भरत) ఆస్వాదిస్తూ क्षणम् = కొద్దిసేపు

आह्लादम् = ఆహ్లాదాన్ని अन्वभूत् అనుభవించాడు.

एवम् अस्य सकल जीवलोक सुखसन्तानम् अनुभवतः यान्ति दिनानि.

एवम् = ఈ విధంగా

जीवलोक सुखसन्तानम् = ఎడతెగని ప్రాపంచిక సంతోషాల ప్రవాహాన్ని

अनुभवतः = అనుభవిస్తూ

अस्य सकल दिनानि यान्ति = అతడి కాలమంతా గడిచిపోతూంది.

భావం – అప్పుడప్పుడు తన జండాపై మొసలిని చిత్రించుకున్న మన్మధుడు పూలను బాణాలుగా చేసి నారిని ఆకర్ణాంతం సారించివిడిచినట్లు, నలుడు యాచకులను సంతుష్ట మనస్కులను చేసి తన గుణాలతో (దానం) వారి వీనులు నింపేవాడు. సముద్రం బిగ్గరగా, అధికంగా ఉన్న తన గర్జనల కారణంగా రమణీయమైన చేపకనులే విశిష్టమైనట్లున్న కెరటాలతో జలత్యాగరూపకార్యంలో సమన్వితమైన తీరరూప నాయికను సేవిస్తున్నట్లు, అప్పుడప్పుడు నలుడు కూడా ఉన్నతమైన స్తనములు, సుందరమైన నాభి కారణంగానూ, రమ్యమైన చేపలవంటి కనులతో విలాసాన్ని కనుపింపజేస్తున్న కామయుతుడైనవేళ వారాంగనలను ఉపభోగిస్తున్నాడు. ఈ విధంగా ఎడతెగని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రాపంచిక సంతోషాల ప్రవాహాన్ని అనుభవిస్తూ అతడి కాలమంతా గడిచిపోతూంది.

వ్యాఖ్య – ఇక్కడ కూడా అభంగ, సభంగ శ్లేషలను ఉపయోగించి ఉపమాలంకార ప్రయోగం చేసాడు. वेलाविलसिन्यः (वेलः एव विलसिन्यः) అన్న ప్రయోగంలో రూపకాలంకార ప్రయోగం చూడవచ్చు.

వర్షవర్ణనం

గద్యం – अथ कदाचिदुन्नमत्पयोधरान्तरपतद्धारावलीविराजिताः, कमलदलकान्तनयनाः सुरचापचक्रवक्रभुवः, विद्युन्मणिमेखलालङ्कार धारिण्यः शिञ्जानामुक्तकलहंसकाः प्रौढकरेणुसंचार हरिण्यः, कम्रकन्धराः तिरस्कृत शशाङ्ककान्तिकलापोच्चमुखमण्डलाः सकलजगज्जेगीयमानगुणमिमनुपमरूपलावण्यराशिराजितं राजानमवलोकयितुमवतरन्ति स्म वर्षाः.

अथ कदाचित् उन्नमत् पयोधर अन्तर पतत् धारावली विराजिताः

अथ कदाचित् = ఇక అప్పుడప్పుడు

पयोधर अन्तर = మేఘములలోనుండి

उन्नमत् = ఎగసిపడుతూ

पतत् धारावली विराजिताः = ధారలుధారలుగా పడుతూ ప్రకాశిస్తున్న (వర్షపక్షం)

उन्नमत् पयोधर अन्तर पतत् हारावली विराजिताः = ఉన్నతంగా ఉన్న వక్షోజాల మధ్యనుండి ముత్యాల కంఠాభరణాలు జారుతూ అద్భుతంగా కనపడుతుండగా (శబ్దశక్తిమూలధ్వనిచే స్త్రీకి అన్వయం) (నాయికాపక్షం)

कमलदल कान्तनयनाः सुरचापचक्रवक्रभुवः,

कमलदलकान्तनयनाः = కలువరేకులకై ఇష్టంగా వస్తున్న (వర్షపక్షం)

कमलदलकान्तनयनाः कमलदलवत् कान्तनयनानि येषां ते

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కలువరేకులవంటి అందమైన కనులు కల్గిన స్త్రీలు (ధ్వని) (స్త్రీపక్షం)

सुरचापचक्रवक्रभुवः ఇంద్రధనుస్సువలె వంపులుతిరిగిన కనుబొమలు కల్గిన (వర్షపక్షం)

सुरचापचक्रवक्रभुवः = వంపులుతిరిగిన కనుబొమలు ఇంద్రధనుస్సులవలె కనబడుతున్న స్త్రీలు (ధ్వని) (స్త్రీపక్షం)

विद्युन्मणिमेखल अलङ्कार धारिण्यः

विद्युन्मणिमेखलालङ्कार धारिण्यः = మెరుపులవలె మణులతో ప్రకాశిస్తున్న వడ్డాణములను ధరించిన (స్త్రీపక్షం)

शिञ्जानामुक्त कलहंसकाः प्रौढकरेणु संचार हरिण्यः

शिञ्जानामुक्त कलहंसकाः = మధురధ్వనులు చేస్తూన్న సుందర రాయంచలను మానససరోవరం వైపుకు విడచిపెడుతున్న (వర్షపక్షం)

शिञ्जाना अमुक्त कलहंसकाः = మధురధ్వనులు చేస్తున్న పాదమంజీరాలను ధరించిన స్త్రీలు (ధ్వని) (స్త్రీపక్షం)

प्रौढ क रेणुसंचार हरिण्यः = సమృద్ధిగాఉన్న జలంతో ధూళివ్యాప్తిని అరికట్టే (क = నీరు) (వర్షపక్షం)

प्रौढकरेणु संचार हरिण्यः = వారి గమనంతో మదగజముల గమనాన్ని కూడ హరిస్తున్న (స్త్రీపక్షం)

कम्रकन्धराः तिरस्कृत शशाङ्क कान्ति कलाप उच्च मुखमण्डलाः

कम्रकन्धराः कम्र कं धराः శుభ్రమైన నీటిని ధరించిన మేఘాలచే (వర్షపక్షం)

कम्रकन्धराः कम्र कन्धराः అందమైన భుజములు కల్గిన స్త్రీలు (స్త్రీపక్షం)

तिरस्कृत शशाङ्क कान्ति ఆచ్ఛాదించటం ద్వారా చంద్రకాంతిని తిరస్కరించేవీ (వర్షపక్షం)

कलाप उच्च मुखमण्डलाः क लाप उच्च मुखमण्डलाः నీటి గర్జనతో జనుల ముఖాలను పైకెత్తేలా జేసేవీ (వర్షపక్షం)

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

कलाप उच्च मुखमण्डलाः కలాపాలాలపిస్తున్న (వర్షాకాలపు పాటలు) స్త్రీజనసమూహాల తలలను పైకెత్తేలా చేసేది (వర్షపక్షం)

तिरस्कृत शशाङ्क कान्ति कलाप उच्च मुखमण्डलाः = తమ ఆహ్లాదకతతో చంద్రకాంతిని తిరస్కరించిన వారు, ఉన్నతమైన ముఖమండలాన్ని ధారణచేసిన వారు (ధ్వని)

सकल जगज्जेगीयमान गुणमिम अनुपम रूपलावण्य राशिराजितं राजानम् अवलोकयितुम् तरन्ति स्म वर्षाः शिञ्जाना मुक्त कलहंसकाः

सकलजगत् = సమస్త ప్రపంచము

जेगीयमान गुणम् = ఘనంగా అతడి గుణగానాన్ని చేస్తుండగా

अनुपम रूप लावण्य राशि राजितम् = అద్వితీయమైన రూపలావణ్యరాశితో ప్రకాశిస్తున్న

इमम् राजानम् अवलोकयितुम् ఈ రాజును తిలకి ంచటానికి

अवतरन्ति स्म దిగివచ్చాయి (రు).

భావం – ఈ గద్యంలో కవి శ్లేష ప్రయోగించి వర్ష పక్షంగాను, నాయికా పక్షంగాను వర్ణిస్తూ వర్షం, నాయిక అద్వితీయ రూపలావణ్యంతో ప్రకాశిస్తున్న నలుని చూడటానికి దిగి వచ్చినట్లు వర్ణన చేసాడు.

వర్షపక్షం: ఇక అప్పుడప్పుడు మేఘములలోనుండి ఎగసిపడుతూ ధారలుధారలుగా పడుతూ ప్రకాశిస్తున్న, కమలదళాలకై ఇష్టంగా వస్తున్న, ఇంద్రధనుస్సురూపంగా వంపులుతిరిగిన ఆకృతి కల్గిన, మధురధ్వనులు చేస్తూన్న సుందర రాయంచలను మానససరోవరం వైపుకు పయనింపజేస్తున్న, సమృద్ధిగాఉన్న జలంతో ధూళివ్యాప్తిని అరికడుతున్న, శుభ్రమైన నీటిని ధరించిన మేఘాలచే

ఆచ్ఛాదించటం ద్వారా చంద్రకాంతిని తిరస్కరిస్తున్న, నీటి గర్జనతో జనుల ముఖాలను పైకెత్తేలా చేస్తున్న, కలాపాలాలపిస్తున్న (వర్షాకాలపు పాటలు) స్త్రీజనసమూహాల తలలను పైకెత్తేలా చేస్తున్న వర్షం సమస్త ప్రపంచము ఘనంగా గుణగానాన్ని చేస్తుండగా, అద్వితీయమైన రూపలావణ్యరాశితో ప్రకాశిస్తున్న ఈ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

రాజును (నలుని) తిలకించటానికి దిగివచ్చింది.

నాయికపక్షం: ఇక అప్పుడప్పుడు ఉన్నతంగా ఉన్న వక్షోజాల మధ్యనుండి ముత్యాల కంఠాభరణాలు జారుతూ అద్భుతంగా కనపడుతుండగా, కలువరేకులవంటి అందమైన కనులు కల్గిన, ఇంద్రధనుస్సులవలె వంపులుతిరిగిన కనుబొమలు కల్గిన, మెరుపులవలె మణులతో ప్రకాశిస్తున్న వడ్డాణములను ధరించిన, మధురధ్వనులు చేస్తున్న పాదమంజీరాలను ధరించిన, తమ గమనంతో మదగజముల గమనాన్ని కూడ హరిస్తున్న, అందమైన భుజములు కల్గిన, **తమ** ఆహ్లాదకతతో చంద్రకాంతిని తిరస్కరిస్తున్న, ఉన్నతమైన ముఖమండలాన్ని ధారణచేసిన నాయికలు సమస్త ప్రపంచము ఘనంగా గుణగానాన్ని చేస్తుండగా, అద్వితీయమైన రూపలావణ్యారాశితో ప్రకాశిస్తున్న ఈ రాజును (నలుని) తిలకించటానికి దిగివచ్చారు.

వ్యాఖ్య – విశేషప్రయోగాలుః

వర్షపక్షం

कमलकान्तनयना = ఇక్కడ నయన శబ్దం ఆగమనమనే అర్థంలో ప్రయోగింపబడింది. కాంత అనే పదం ఇష్టమైన అనే అర్థంలో ప్రయోగింపబడింది. అంటే వర్షపు రాక కమలములకు ఇష్టమైనది అని సందర్భం.

सुरचाप = ఇంద్రధనుస్సు రూపంలో వంపులు తిరిగిన ఆకృతి కల్గినదని అర్థం.

विद्युत् = మెరుపు. అంటే మెరుపుని మేఘం అలంకరించుకున్న వడ్డాణంగా అభివర్ణించాడు.

शिञ्जान = వర్షాకాలంలో హంసలు తమ స్థావరాలను విడిచి మానససరోవరానికి పయనమౌతాయి. అందుచేత మేఘ గర్జనలు విన్న హంసలు వర్షాగమనాన్ని గుర్తించి మానససరోవరం వైపు బయల్దేరుతాయి.

कंधर **कं** అంటే జలము. జలమును ధరించిన అని అర్థం. అంటే మేఘాలు.

నాయికాపక్షం

వర్షానికి వర్తింపజేసే విశేషణాలన్నీ స్త్రీ పక్షంలో సరిగ్గా అమరుతాయి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఈ గద్యభాగంలో కవి వర్షాకాలపు వర్ష సౌందర్యాన్ని వర్ణిస్తూ దాని గుణాలను స్త్రీగుణాలతో శబ్దశక్తిమూలకధ్వని ద్వారా పోల్చాడు. ఆ విధంగా వర్షం, నాయిక నలుని వీక్షించటానికి వచ్చినట్లు కల్పనచేసాడు కవి.

2. వర్షాకాలంలో వర్షం కురవటం సహజం. కాని వర్షం రాజును చూడటానికి వచ్చినట్లు కవి వర్ణించటం వలన, "इव" అనే సమానార్థకవాచకాన్ని ప్రయోగించకపోవటం వలనా ఇది హేతూత్ప్రే క్షకి ఉదాహరణగా చెప్పుకోవచ్చును. లేక ఉత్ప్రే క్షాలంకార ధ్వనిగా కూడ పేర్కొనవచ్చును.

यत्र च

40. आकर्ण्य स्मरयौवराज्यपटहं जीमूतनूत्नध्वनिं
नृत्यत्केकिकुटुम्बकस्य दधतं मन्द्रा मृदङ्गक्रियाम्।
उन्मीलन्नवनीलकन्दलदलव्याजेन रोमाञ्चिता
हर्षेणेव समुच्छ्रिता वसुमती दध्रे शिलीन्ध्रध्वजान्।।

पदविभागः आकर्ण्य स्मरयौवराज्यपटहम् जीमूतनूत्नध्वनिम् नृत्यत् केकि कुटुम्बकस्य दधतम् मन्द्राम् मृदङ्गक्रियाम् उन्मीलत् नव नील कन्दलदल व्याजेन रोमाञ्चिता हर्षेण इव समुच्छ्रिता वसुमती दध्रे शिलीन्ध्रध्वजान्.

यत्र च	ఆ వర్షాకాల సమయంలో
स्मरयौवराज्य	యువరాజు మదనుని యువరాజ్యాభిషేక సందర్భంగా,
नृत्यत् केकि कुटुम्बकस्य दधतम्	నర్తిస్తున్న నెమలి కుటుంబంయొక్క
मन्द्राम् मृदङ्गक्रियाम्	గంభీరమైన మృదంగరూప నాదంతో కలిసిన
जीमूतनूत्नध्वनिम् पटहम्	ఢంకానాదం వంటి మేఘాల క్రొత్త ఉరుముల
आकर्ण्यम्	ధ్వనిని విని
समुच्छ्रिता	ఉప్పొంగిపోయిన
रोमाञ्चिता वसुमती हर्षेण इव	భూమాత సంతోషంతో రోమాంచితమైనట్లు
उन्मीलत्	వికశిస్తూన్న
नव नील कन्दलदल व्याजेन	నవనీలగడ్డిపోచలరూపంగా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

शिलीन्ध्रध्वजान् పుట్టగొడుగు ధ్వజాలను

दध्ने ఎత్తి పట్టుకుంది.

భావం - ఆ వర్షాకాల సమయంలో, యువరాజు మదనుని యువరాజ్యాభిషేక సందర్భంగా, నర్తిస్తున్న నెమలి కుటుంబంయొక్క గంభీరమైన మృదంగరూప నాదంతో కలిసిన ఢంకానాదం వంటి మేఘాల క్రొత్త ఉరుముల ధ్వనిని విని ఉప్పొంగిపోయిన భూమాత సంతోషంతో రోమాంచితమైనట్లు వికశిస్తూన్న నవనీలగడ్డిపోచలరూపంగా పుట్టగొడుగు ధ్వజాలను ఎత్తి పట్టుకుంది.

వ్యాఖ్య – వర్షాకాలంలో ఆగమనం చేసే యౌవనంలో ఉన్న మదనుని రాకను ఒక యువరాజు ఆగమన సమయంలో జరిగే ఊరేగింపుగా కవి మనోహరమైన ఊహచేసాడు. ఆ ఊరేగింపుకి క్రొత్తగా మేఘాలు చేస్తున్న ధ్వనులను ఢంకానాదంగా, నర్తించే నెమలి కుటుంబ ధ్వని మృదంగనాదంలా, లేచిన పుట్టగొడుగులను భూమాత సంతోషంతో ఎత్తిపట్టుకున్న పతాకంలా అందమైన ఊహచేసాడు. ఈ ఊహలో ప్రయోగమైన అలంకారాలు:

1. మృదంగనాదంవంటి ఉరుములన్నది "నిదర్శనాలంకారం"
2. नील कन्दल दल व्याजेन అన్నదగ్గర "అపహ్నుతి అలంకారం"
3. हर्षेण इव वसुमती అన్నదగ్గర "ఉత్ప్రే క్షాలంకారం"

. శార్దూలవిక్రీడితం ఛందస్సు.

41. पर्णैः कर्णपुटायितैर्नवरसप्राग्भारविस्फारितैः
श्रृण्वन्तो मधुरं द्युमण्डलमिलन्मेघावलीगर्जितम्।
शाखाग्रग्रथमानसौरभभरभ्रान्तालिपालिध्वजा-
स्ताषेणेव वहन्ति पुष्पपुलकं धाराकदम्बद्रुमाः ।।

पदविभागः पर्णैः कर्ण पुटायितैः नवरस प्राग्भार विस्फारितैः श्रृण्वन्तः मधुरम् द्युमण्डल मिलन् मेघावली गर्जितम् शाखाग्र ग्रथमान सौरभ भर भ्रान्त अलिपालि ध्वजाः तोषेण इव वहन्ति पुष्पपुलकम् धारा कदम्बद्रुमाः.

नवरस प्राग्भार క్రొత్తగా సంతరించుకున్న రసంతో కూడిన తాజాతనంతో

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

विस्फारितैः	విస్ఫారితమైన
पर्णैः कर्ण पुटायितैः	తమ పత్రరూప కర్ణపుటాలతో
द्युमण्डल मिलन्	ఆకాశమండలంలో కలుస్తున్న
मेघावली मधुरम् गर्जितम्	మేఘాల మధురమైన గర్జనలను
शृण्वन्तः	వింటూ,
शाखाग्र	కొమ్మలకొనలపై
ग्रथमान	అల్లుకున్న
सौरभ भर	పరిమళభరితమైన పూలపై
भ्रान्त	సుడులుతిరుగుతున్న
अलिपालि	తుమ్మెదలగుంపులు
ध्वजाः	పతాకాలుగా గోచరిస్తుండగా,
धारा कदम्बद्रुमाः	వర్షాకాలంలో మొగ్గతొడిగే కదంబవృక్షాలు
तोषेण इव	తృప్తిచెందినరీతిలో
पुष्पपुलकम्	తమ పులకింతలను పూవుల రూపంలో
वहन्ति	వహించాయి

భావం – క్రొత్తగా సంతరించుకున్న రసంతో కూడిన తాజాతనంతో విస్ఫారితమైన తమ పత్రరూప కర్ణపుటాలతో ఆకాశమండలంలో కలుస్తున్న మేఘాల గర్జనలను వింటూ, కొమ్మలకొనలపై అల్లుకున్న పరిమళభరితమైన పూలపై సుడులుతిరుగుతున్న తుమ్మెదలగుంపులు పతాకాలుగా గోచరిస్తుండగా, వర్షాకాలంలో మొగ్గతొడిగే కదంబవృక్షాలు తృప్తిచెందినరీతిలో తమ పులకింతలను పూవుల రూపంలో వహించాయి.

వ్యాఖ్య – కదంబవృక్షాలు రెండు రకాలు. వేసవిలో పూచేవాటిని ధూళీకదంబాలనీ, వర్షాకాలంలో పూచేవాటిని ధారాకదంబాలనీ అంటారు. पर्णैः कर्ण पुटायितैः, पुष्पपुलकम् అనే ప్రయోగల్లో రూపకాలంకార ప్రయోగం చూడవచ్చు. तोषेण इव ఇక్కడ హేతూత్ప్రే క్ష ప్రయోగం ఉంది. శార్దూలవిక్రీడితం ఛందస్సు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

42. नीरं नीरजनिर्मुक्तं नीरजस्कं भुवस्तलम्।
जातं जातिलतापुष्पगन्धान्धमधुपं वनम्।।

पदविभागः नीरम् नीरज निर्मुक्तम् नीरजस्कम् भुवस्तलम् जातम् जातिलता पुष्प गन्धान्ध मधुपम् वनम्.

नीरम्	నీరు
नीरजनिर्मुक्तम्	కలువలు లేకుండా ఉంది
भुवस्तलम्	భూమి
नीरजस्कम्	ధూళిరహితమై ఉంది
वनम्	అడవి
जातिलता पुष्प	మల్లెతీగల పుష్పాల
गन्धान्ध जातम् मधुपम्	సుగంధంతో భ్రమరాలు అంధత్వాన్ని పొందాయి.

భావం – నీటికొలనులు కలువలు లేకుండా ఉన్నాయి. భూమి ధూళిలేకుండా ఉంది. మల్లెతీగలనుంచి వస్తున్న సుగంధపరిమళంతో గ్రుడ్డివైపోయిన భ్రమరాలతో వనం నిండి ఉంది.

వ్యాఖ్య - नीरम् नीरज లో యమకము, नीरम् नीरजनिर्मुक्तम् नीरजस्कम्, जातम् जाति, गन्धान्ध मधुपम् అన్న ప్రయోగాల్లో చేకానుప్రాస అలంకారప్రయోగముంది.

43. धुत कदम्बकदम्बकनिष्पतन्नवपरागपरागममन्थराः ।
हततुषारतुषा रतिरागिणां प्रियतमा मरुतो मरुतो ववुः ।।

पदविभागः धुत कदम्ब कदम्बक निष्पतन् नव पराग परागम मन्थराः हत तुषार तुषा रति रागिणाम् मरुतः मरु तः ववुः.

कदम्ब कदम्बक	కదంబపుష్పాల రాసులను
धुत	కంపింపజేస్తూ
नव पराग	క్రొత్త పుప్పొడిని
परागम (परागमेन)	సంతరించుకున్నందువల్ల
मन्थराः	మందగించిన వేగంతో,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

तुषार तुषा	మంచుబిందువులను
हृत	మోసుకొస్తూ
मरु तः	పర్వతాలనుంచి
निष्पतन्	ముందుకు వస్తున్న
मरुत्	గాలులు
रति रागिणाम्	శృంగారానుభవప్రియులైనవారికి
प्रियतमाः	అత్యంత ప్రియమైనవాటిగా
ववुः	వీస్తున్నాయి.

భావం – కదంబపుష్పాల రాసులను కంపింపజేస్తూ క్రొత్త పుప్పొడిని సంతరించుకున్నందువల్ల మందగించిన వేగంతో, మంచుబిందువులను మోసుకొస్తూ పర్వతాలనుంచి ముందుకు వస్తున్న గాలులు శృంగారానుభవప్రియులైనవారికి అత్యంత ప్రియమైనవాటిగా వీస్తున్నాయి.

వ్యాఖ్య – कदम्ब कदम्ब, पराग पराग, तुषार तुषार, मरुतो मरुतो అనే ప్రయోగాలన్నీ యమకానికి ఉదాహరణలు. ద్రుతవిలంబితం ఛందస్సు. లక్షణం- ద్రుతవిలమ్బితమాహ నభౌ భరౌ

గద్యం ततश्च. तिरस्कृततरणित्विषि, विगलद्वारिविप्रुषि, शान्तचातकतृषि, निर्वाणवारणवपुषि, मानिनीमानग्रहग्रन्थिमुषि, जनितजवासकशुषि, विधववधूविद्विषि, वर्धितमण्डूकहृषि, मुद्रितचन्द्रमसि, विद्राणपङ्कजसरसि, स्वाधीनप्रियप्रेयसि, प्रोषितकलहंसवयसि, नष्टनक्षत्रमण्डलमहसि, मेचकितनभसि, निष्पतन्नीपरजसि, स्फुटकुटजरजःपुञ्जपिञ्जरिताष्टदिग्भासि, भासुरसुरचापचक्रभृति, मयूरमदकृति, महिषशोषहृति, विस्तरत्सरिति, विद्योतमानविद्युति, वहन्मन्दमेघंकरमरुति, हृष्यत्कृषाणयोषिति, पुष्पत्केतकीगन्धपानमत्तमधुकृति, प्रोद्भूतभूरुहि, दरिद्रनिद्राद्रुहि, सगर्वगोदुहि, कदम्बस्तम्बालम्ब- मधुलिहि, मुदितमदनाट्टहासायमानघननादमुचि, पच्यमानजम्बूफलश्यामलितवनान्तररुचि, रचितपान्थसार्थशुचि, श्रूयमाणमदमधुरमयूरवाचि, विनिद्रकोशातकीशालिनि, यूथिकाजालिनि,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

नवमालिकामालिनि, कन्दलभाजि, पच्यमानजम्बूतरुवनराजिभ्राजि, भिक्षाक्षाणक्षपितपरिव्राजि, शान्तसारङ्गरुजि, नीडनिर्माणकुलबलिभुजि, सान्द्रेन्द्रगोपयुजि, श्च्योतत्तमालधारागृहसद्दशि, श्यामायमानदशदिशि, दिवापि श्रूयमाणरजनिशङ्काकुलचक्रवाकचक्रक्रुशि, शकटसंचाररुधि, पल्लवितवीरुधि, विश्रान्तजिष्णुक्ष्मापालयुधि, क्षीणोक्षक्षुधि, क्षीरसमुद्रनिद्राणबाणबाहुच्छिदि, सिन्धुरोधोभिदि, दवदहननुदि, विरहिमनस्तुदि, जनितजनमुदि, तापिच्छ्च्छायानुच्छेदिनि, छन्नकुटीमध्यबध्यमानवाजिनि, विकसितवकुलवन विराजिनि, सीरसीमन्तितग्रामसीमनि, विजयमानमनोजन्मनि, जाते जगज्जीविनि, जीमूतसमये कदाचिदम्भसि दिवसे मृगयावनपालकः प्रविश्य राजानं विज्ञापयामास

ततः च तिरस्कृत तरणित्विषि

ततः च = అప్పుడు तरणित्विषि = సూర్యకాంతిని

तिरस्कृत = క్షీణింపజేసే,

विगलत् वारि विप्रुषि

वारि विप्रुषि = నీటి బిందువులను विगलत् = విడుదల చేసే,

शान्त चातक तृषि = చాతకపక్షుల దాహాన్ని శాంతింపజేసే,

निर्वाण वारण वपुषि

वारण ఏనుగుల वपुषि = దేహాలు

निर्वाण నీటిలో మునిగింపజేసే (ఆకాశంలో ప్రదర్శించే),

मानिनी मान ग्रह ग्रन्थि मुषि

मानिनी మానినులైన స్త్రీల मान ग्रह ఆత్మనిర్భరత

ग्रन्थि ముడిని मुषि = దొంగిలించే (విప్పివేసే)

जनित जवासक शुषि

In Public domain. Digitization Muthulakshmi Research Academy

जनित जवासक   మొలకెత్తిన జవాసక మొక్కలను

शुषि = శోషింపజేసేది,

विधव वधू विद्विषि = భర్తృవిహీన స్త్రీల శత్రువైన,

वर्धित मण्डूक हृषि = మండూకాల సంతోషాన్ని ఇనుమడింపజేసేది

मुद्रित चन्द्रमसि = చంద్రుని ఆచ్ఛాదించివేసే (మేఘములచే),

विद्राण पङ्कजसरसि = కలువకొలనులు మేల్కొలిపేది,

स्वाधीन प्रिय प्रेयसि = స్వాధీనపతికలకు అత్యంత ప్రియమైనది,

प्रोषित कलहंसवयसि = కలహంసలను మానససరోవరానికి పయనింపజేసేది,

नष्ट नक्षत्र मण्डल महसि = నక్షత్రమండలాల తేజాన్ని నష్టపరచేది,

मेचकित नभसि = ఆకాశాన్ని అంధకారంలో ముంచివేసేది,

निष्पतन्नीपरजसि, स्फुटकुटजरजःपुञ्जपिञ्जरिताष्टदिग्भासि

निष्पतन्नीपरजसि = కదంబపుష్పాల పరాగాన్ని నిష్పన్నం గావించేదీ,

स्फुटकुटजरजः पुञ्ज   వికసించిన కుటజపుష్పాల పరాగరాశులతో

पिञ्जरित अष्ट दिक् भासि = ఎనిమిది దిక్కులను పసుపు వర్ణంతో ప్రకాశింపజేసే

भासुरसुरचापचक्रभृति

भासुर   ప్రకాశిస్తున్న

सुरचाप चक्र   ఇంద్రధనస్సుల సమూహాన్ని

भृति = ధరింపజేసే

मयूरमदकृति = నెమళ్ళకు మత్తెక్కించే,

महिषशोषहृति = మహిషాల దుర్బలత్వాన్ని పోగొట్టే,

विस्तरत्सरिति = నదులను విస్తరింపజేసే,

विद्योतमानविद्युति = మెరుస్తున్న మెరుపులతో కూడియున్నది,

वहन्मन्दमेघंकरमरुति

In Public domain. Digitization Muthulakshmi Research Academy

वहन् मन्द मेघंकर మేఘములను తయారుచేసి మందమందంగా వహిస్తున్న

मरुति గాలియందు కూడినదై,

हृष्यत्कृषाणयोषिति = రైతులభార్యలను సంతోషపరుస్తూ,

पुष्यत्केतकीगन्धपानमत्तमधुकृति= సంపూర్ణంగా విచ్చుకున్న కేతకీపుష్పాల మధువునారగించిన మధుపాలను మత్తెక్కించేది,

प्रोद्भूतभूरुहि - भूरुहि = చెట్లు प्रोद् भूत = పెరిగేలాచేసేది,

दरिद्रनिद्राद्रुहि = నిద్రాదరిద్రానికి ద్రోహం చేసేది (గాఢనిద్రను తీసుకువచ్చేదీ), లేక ఇళ్ళులేని పేదవారి నిద్రకు ద్రోహం చేసేది

सगर्वगोदुहि = ఆవులను పాలు ఇచ్చేలా చేసేది,

कदम्बस्तम्बालम्बधुलिहि

कदम्ब स्तम्ब కదంబచెట్ల కాండాలకి

मधुलिहि = తుమ్మెదలు आलम्ब = వ్రేలాడేలా చేసేది,

मुदितमदनाट्टहासायमानघननादमुचि

मुदित మహదానందం పొందిన

मदन మన్మథుని

अट्टहासायमान ఉన్నతమైన అట్టహాసంలా

घन नाद మేఘాల గర్జనలను मुचि = వెలువరించేది,

पच्यमानजम्बूफलश्यामलितवनानतररुचिरचित

पच्यमान పక్వమౌతున్న

जम्बूफल నేరేడుపండ్ల కాంతి మూలంగా

वनान्तर అటవీమధ్య ప్రాంతమంతటికీ

श्यामलित रुचि నీలివర్ణ మెరుపును

रचित సంతరింపజేసేది,

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

पान्थसार्थशुचि पान्थ सार्थ = యాత్రికుల సమూహాలను

शुचि కలవరపరచే,

श्रूयमाणमदमधुरमयूरवाचि मद మత్తెక్కిన

मधुर మధురమైన मयूरवाचि = మయూరాల కేకారావాలు

श्रूयमाण వినిపింపజేసేది,

विनिद्रकोशातकीशालिनि

विनिद्र कोशातकी వికసిస్తూన్న కోశాతకీ (బీర) పువ్వులతో

शालिनि సుందరంగా కనిపిస్తున్న

यूथिकाजालिनि = కాడమల్లెతీగలను విస్తరింపజేసే,

नवमालिकामालिनि = నవమాలికా మాలలను కల్గియున్నదీ,

कन्दलभाजि = విత్తనాలను ధరింపజేసేది,

पच्यमानजम्बूतरुवनराजिभ्राजि वन అడవియందు

पच्यमान పక్వమౌతున్న जम्बूतरु నేరేడుఫల వృక్షాల

राजि వరుసలతో भ्राजि శోభింపజేస్తున్నది,

भिक्षाक्षाणक्षपितपरिव्राजि परिव्राजि పరివ్రాజకుల

भिक्षा क्षाण భిక్షాకార్యక్రమాన్ని

क्षपित ముగించివేసేది,

शान्त सारङ्ग रुजि = సారంగ హరిణాల వ్యాధిని శాంతింపజేసేది,

नीडनिर्माणाकुलबलिभुजि नीडनिर्माण = గూళ్ళు నిర్మించుకునే విషయంలో

बलिभुजि = కాకులను आकुल వ్యాకులపరచేది,

सान्द्रेन्द्रगोपयुजि = ఆ ప్రాంతమంతా ఇంద్రగోపకీటకాలతో నిండిపోయేలా చేసేది,

श्च्योतत्तमालाधारागृहसदृशि श्च्योतत् = వర్షిస్తున్న

In Public domain. Digitization Muthulakshmi Research Academy

तमाल తమాలవృక్షాలను

धारा गृह सदृशि = స్నానపుగదియందలి జల్లుచట్రాల్లా చేసే,

श्यामायमानदशादिशि = దశదిశలను శ్యామవర్ణాన్ని సంతరించుకునేలా చేసే

दिवापि श्रूयमाणरजनिशङ्काकुलचक्रवाकचक्रक्रुशि

दिवापि = పగటిపూట కూడా

रजनिशङ्का రాత్రియా అనే సందేహం కలిగే విధంగా

आकुल వ్యాకులపడిన

चक्रवाक चक्र చక్రవాకపక్షుల గుంపుల

क्रुशि = ఏడుపు श्रूयमाण వినబడేలా చేసే,

शकटसंचाररुधि = శకటాల సంచారాన్ని అడ్డగించే

पल्लवित वीरुधि = లతలన్నీ పూర్తిగా ఆకుతొడిగేలాచేసే.

विश्रान्तजिष्णुक्ष्मापालयुधि जिष्णु విజయాన్ని కోరుకునే

क्ष्मापाल రాజుల (क्ष्मा భూమి; భూపతులు)

युधि = యుద్ధవిన్యాసాలను

विश्रान्त ఆపివేసే

क्षीणोक्षक्षुधि उक्ष ఎద్దుల क्षुधि = ఆకలి, क्षीण = క్షీణింపజేసే

क्षीरसमुद्र निद्राण बाण बाहु च्छिदि = బాణుని భుజాలు నరికివేసిన విష్ణుమూర్తిని పాలసముద్రంలో శయనింపజేసే

सिन्धुरोधोभिदि सिन्धु నదుల रोधः = కట్టలను, भिदि = ఛేదించే

दव दहन नुदि = దావానలాన్ని ప్రేరేపించే

विरहिमनस्तुदि = विरहि मनः तुदि = విరహంలో ఉన్న ప్రేమికుల మనస్సులను దుఃఖింపచేసే

जनित जन मुदि = ప్రజల్లో సంతోషాన్ని ప్రభవింపజేసే,

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

तापिच्छ्च्छायानुच्चेदिनि   तापिच्छ   తమాలవృక్షాల

छाय   ఛాయలను,   अनुच्छेदिनि = అనుకరించే,

छन्नकुटी मध्य बध्यमान वाजिनि = అశ్వాలను తాటాకులతో బాగుగా కప్పిన అశ్వశాలల్లో కట్టివేయచేసే

विकसित वकुल वन विराजिनि = వికశిస్తున్న వకుళపుష్పాలతో సుశోభితమైన

सीरसीमन्तितग्रामसीमनि

सीर   నాగలితో దున్నిన చారలను

ग्रामसीमनि = గ్రామసరిహద్దులపై

सीमन्तित   (కేశములమధ్య) పాపిటలా కనుపింపజేసే,

विजयमान मनोजन्मनि = మనస్సులో జన్మించిన మన్మధునికి విజయాన్ని చేకూర్చే

जाते जगज्जीविनि = जाते जगत् जीविनि   ప్రపంచానికి క్రొత్తజీవితాన్ని పరిచయం చేస్తూ

जीमूतसमये   మేఘాలకాలం ప్రవేశించిన సమయంలో

कदाचित् अंम्भसि दिवसे = ఒక వర్షం కురుస్తున్న రోజున

मृगयावनपालकः प्रविश्य राजानं विज्ञापयामास = వనక్రీడాస్థల పాలకుడొకడు ప్రవేశించి రాజుకు విన్నవించాడు.

భావం – అప్పుడు సూర్యకాంతిని క్షీణింపజేసే, నీటి బిందువులను విడుదల చేసే, చాతకపక్షుల దాహాన్ని శాంతింపజేసే, ఏనుగుల దేహాలు నీటిలో మునిగింపజేసే (ఆకాశంలో ప్రదర్శించే), మానినులైన స్త్రీల ఆత్మనిర్భరత ముడిని దొంగిలించే (విప్పివేసే), మొలకెత్తిన జవాసక మొక్కలను శోషింపజేసే, భర్తృవిహీన స్త్రీల శత్రువైన, మండూకాల సంతోషాన్ని ఇనుమడింపజేసే, చంద్రుని ఆచ్ఛాదించివేసే (మేఘములచే), కలువకొలనులు మేల్కొలిపే, స్వాధీనపతికలకు అత్యంత ప్రియమైన, కలహంసలను మానససరోవరానికి పయనింపజేసే, నక్షత్రమండలాల తేజాన్ని నష్టపరచే, ఆకాశాన్ని అంధకారంలో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ముంచివేసే, కదంబపుష్పాల పరాగాన్నినిష్పన్నం గావించే, వికసించిన కుటజపుష్పాల పరాగరాశులతో ఎనిమిది దిక్కులను పసుపు వర్ణంతో ప్రకాశింపజేసే, ప్రకాశిస్తున్న ఇంద్రధనస్సుల సమూహాన్ని ధరింపజేసే, నెమళ్ళకు మత్తెక్కించే, మహిషాల దుర్బలత్వాన్ని పోగొట్టే, నదులను విస్తరింపజేసే, మెరుస్తున్న మెరుపులతో కూడియున్న మేఘములను తయారుచేసి మందమందంగా వహిస్తున్న గాలియందు కూడినదైన, రైతులభార్యలను సంతోషపరచే, సంపూర్ణంగా విచ్చుకున్న కేతకీపుష్పాల మధువునారగించిన మధుపాలను మత్తెక్కించే, చెట్లు పెరిగేలాచేసే, నిద్రాదరిద్రానికి ద్రోహం చేసే (గాఢనిద్రను తీసుకువచ్చేదీ), లేక ఇళ్ళులేని పేదవారి నిద్రకు ద్రోహం చేసే, ఆవులను పాలు ఇచ్చేలా చేసే, కదంబచెట్ల కాండాలకి తుమ్మెదలు వ్రేలాడేలా చేసే, మహదానందం పొందిన మన్మధుని ఉన్నతమైన అట్టహాసంలా మేఘాల గర్జనలను వెలువరింపజేసే, పక్వమౌతున్న నేరేడుపండ్ల కాంతి మూలంగా అటవీమధ్య ప్రాంతమంతటికీ నీలివర్ణ మెరుపును సంతరింపజేసే, యాత్రికుల సమూహాలను కలవరపరచే, మత్తెక్కిన మధురమైన మయూరాల కేకారావాలు వినిపింపజేసే, వికసిస్తూన్న కోశాతకీ (బీర) పువ్వులతో సుందరంగా కనిపిస్తున్న కాడమల్లెతీగలను విస్తరింపజేసే, నవమాలికా మాలలను కల్గియున్న, విత్తనాలను ధరింపజేసే, అడవియందు పక్వమౌతున్న నేరేడుఫల వృక్షాల వరుసలతో శోభింపజేసే, పరివ్రాజకుల భిక్షాకార్యక్రమాన్ని ముగించివేసే, సారంగ హరిణాల వ్యాధిని శాంతింపజేసే, గూళ్ళు నిర్మించుకునే విషయంలో కాకులను వ్యాకులపరచే, ఆ ప్రాంతమంతా ఇంద్రగోపకీటకాలతో నిండిపోయేలా చేసే, వర్షిస్తున్న తమాలవృక్షాలను స్నానపుగదియందలి జల్లుచత్రాల్లా చేసే, దశదిశలను శ్యామవర్ణాన్ని సంతరించుకునేలా చేసే, పగటిపూట కూడా రాత్రియా అనే సందేహం కలిగే విధంగా వ్యాకులపడిన చక్రవాకపక్షుల గుంపుల ఏడుపు వినబడేలా చేసే, శకటాల సంచారాన్ని అడ్డగించే లతలన్నీ పూర్తిగా ఆకుతొడిగేలాచేసే. విజయాన్ని కోరుకునే రాజుల (क्षमा భూమి; భూపతులు) యుద్ధవిన్యాసాలను ఆపివేసే, ఎద్దుల ఆకలి క్షీణింపజేసే, బాణుని భుజాలు నరికివేసిన విష్ణుమూర్తిని పాలసముద్రంలో శయనింపజేసే, నదుల కట్టలను ఛేదించే దావానలాన్ని ప్రేరేపించే విరహంలో ఉన్న ప్రేమికుల

In Public domain. Digitization Muthulakshmi Research Academy
మనస్సులను దుఃఖింపచేసే ప్రజల్లో సంతోషాన్ని ప్రభవింపజేసే, తమాలవృక్షాల ఛాయలను అనుకరించే, అశ్వాలను తాటాకులతో బాగుగా కప్పిన అశ్వశాలల్లో కట్టివేయచేసే వికశిస్తున్న వకుళపుష్పాలతో సుశోభితమైన నాగలితో దున్నిన చారలను గ్రామసరిహద్దులపై (కేశములమధ్య) పాపిటలా కనుపింపజేసే, మనస్సులో జన్మించిన మన్మధునికి విజయాన్ని చేకూర్చే ఒక వర్షం ప్రపంచానికి క్రొత్తజీవితాన్ని పరిచయం చేస్తూ మేఘాలకాలం ప్రవేశించిన సమయంలో కురుస్తున్న రోజున వనక్రీడాస్థల పాలకుడొకడు ప్రవేశించి రాజుకు విన్నవించాడు.

వ్యాఖ్య – ఈ గద్యం మొత్తంలో సతిసప్తమీ ప్రయోగమే కనబడుతుంది. వర్షాకాలపు ఆగమనంతో పులకించేటట్లుండే ప్రకృతి వర్ణనని కవి అద్భుతంగా చేసాడు.

शूकरोत्पात वर्णनम्

"देव" 44. किं स्यादञ्जनपर्वतः स्फटिकयोर्द्वन्द्वं दधद्दीर्घयो-
रम्भोमेदुरमेघ एष किमुत श्लिष्यद्बलाकाद्वयः।
शून्यः किं नु करेण कुञ्जर इति भ्रान्ति समुत्पादय-
न्दंष्ट्राद्वन्द्वकरालकालवदनः कोलः कुतोऽप्यागतः।।

पदविभागः किं स्यात् अञ्जनपर्वतः स्फटिकयोः द्वन्द्वं दधत् दीर्घयोः अम्भः मेदुर मेघ एष किम् उत श्लिष्यत् बलाकाद्वयः शून्यः किं न करेण कुञ्जर इति भ्रान्ति समुत्पादयन् दंष्ट्राकरालकालवदनः कोलः कुतः अपि आगतः.

दीर्घयोः	పొడవుగా ఉన్న
स्फटिकयोः द्वन्द्वम्	రెండు స్ఫటికాలను
दधत्	కల్గియున్న
अञ्जनपर्वतः किं स्यात्	కాటుకపర్వతము కావచ్చునా
एष बलाकाद्वयः	ఇది రెండు కొంగలు
श्लिष्यत्	పట్టుకుని ఉన్న
अम्भः मेदुर मेघः किम् उत	నీటితో (నల్లగా) ప్రకాశిస్తున్న మేఘమౌనా!

In Public domain. Digitization Muthulakshmi Research Academy

करेण शून्यः తొండములేని
कुञ्जरः किं नु ఏనుగు కాదు కదా!
इति भ्रान्तिम् అన్న భ్రాంతిని
समुत्पादयन् కలుగజేస్తూ
दंष्ट्रा द्वन्द्व రెండు పదునైన కోరలతో
कराल काल वदनः భయంకరమైన నల్లని ముఖముతో
कुतः अपि ఎక్కణ్ణుంచో
कोलः ఒక అడవిపంది
आगतः వచ్చింది.

భావం – రెండు పొడుచుకువచ్చిన స్ఫటికశిలలతో ఉన్న కాటుక పర్వతము కావచ్చునా! రెండు కొంగలు పట్టుకుని వ్రేలాడుతున్న నీటితో మెరుస్తున్న మేఘమౌనా! తొండము లేని ఏనుగు కాదుకదా! అన్న భ్రాంతిని కలుగజేస్తూ రెండు పదునైన కోరలతో భయంకరమైన నల్లని ముఖముతో ఎక్కణ్ణుంచో ఒక అడవిపంది వచ్చింది.

వ్యాఖ్య – ఈ వృత్తంలో భ్రాతిమదలంకారప్రయోగం చేసాడు కవి. ఈ వృత్తాన్ని శార్దూలవిక్రీడిత ఛందస్సులో కూర్చాడు. మహాభారతంలోని వనపర్వంలో ఉంది ఈ నలదమయంతుల ఉపాఖ్యానం. ఆ మూలంలో ఈ అడవిపంది వృత్తాంతం లేదు. కానీ మహాభారతంలోని కిరాతార్జునీయఘట్టంలోను, భారవి మహాకవి వ్రాసిన "కిరాతార్జునీయం" అనే మహాకావ్యంలోనూ వర్ణితమైన అడవిపందిని దృష్టిలో ఉంచుకుని కవి ఇక్కడ ఈ కల్పన చేసినట్లు అర్థంచేసుకోవచ్చు. శార్దూలవిక్రీడితం ఛందస్సు.

ततश्चासौ –

45. भिन्दङ्कन्दकसेरुकन्दलभृतः स्निग्धप्रदेशान् भुवो
भञ्जनञ्जनशैलश्रृङ्गसदृशः फुल्लल्लतामण्डपान् ।
मन्दं मन्दरलीलयाब्धिसदृशं मथ्नंश्च लीलासरः
क्रोडः क्रीडति भाययन्निव भवत्क्रीडावने रक्षकान् ।।

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

पदविभागः भिन्दन् कन्द कसेरु कन्दल भृतः स्निग्धप्रदेशान् भुवः भञ्जन अञ्जन शैल श्रृङ्ग सदृशः फुल्लत् लतामण्डपान् मन्दं मन्दरलीलया अब्धिसदृशं मथ्नन् च लीलासरः क्रोडः क्रीडति भाययन् इव भवत् क्रीडावने रक्षकान्.

ततः च असौ	తరువాత ఆ అడవిపంది
कन्द	వృక్షకాండాల వ్రేళ్ళను,
कसेरु	కసేరులను,
कन्दल भृतः	లేతగా చిక్కగా ఎదిగిన పచ్చికతో
स्निग्ध प्रदेशान् भुवः	అందంగా ప్రకాశిస్తున్న భూభాగాలను
भिन्दन्	ధ్వంసంచేస్తూ,
फुल्लत् लतामण्डपान्	నిండుగా పూసిన లతామంటపాలను
भञ्जन	త్రుంచివేస్తూ,
अब्धि सदृशं	సముద్రము వంటి
लीलासरः	కేళీకొలనును
मन्दं	నెమ్మదిగా
मन्दरलीलया	మందరపర్వతంలా
मथ्नन् च	చిందరవందరగా చిలుకుతూ,
अञ्जन शैल श्रृङ्ग सदृशः	అంజనశైలపుశిఖరం వలె ఉన్న
क्रोडः	అడవిపంది
भवत् क्रीडावने रक्षकान्	మీ క్రీడావన రక్షకులను
भाययन् इव	భయపెడుతున్నట్లుగా
क्रीडति	క్రీడిస్తూంది.

భావం – తరువాత ఆ అడవిపంది వృక్షకాండాల వ్రేళ్ళను, కసేరులను, లేతగా చిక్కగా ఎదిగిన పచ్చికతో అందంగా ప్రకాశిస్తున్న భూభాగాలను ధ్వంసంచేస్తూ, నిండుగా పుష్పించిన లతామంటపాలను త్రుంచివేస్తూ, సముద్రంవంటి కేళీకొలనును మందరపర్వతంలా అల్లకల్లోలం చేస్తూ అంజనశైలపు శిఖరంలా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉన్న అది ఏ క్రీడావన పాలకులను భయపెడుతున్నట్లు క్రీడిస్తూంది.

వ్యాఖ్య - भाययन् इव అన్నచోట ఉత్ప్రేక్షాలంకారప్రయోగముంది శార్దూలవిక్రీడితం ఛందస్సు.

मृगयाविहारनिश्चयः

राजा तु तदाकर्ण्य चिन्तितवान्

46. अच्छाच्छैः शुकपिच्छगुच्छहरितैश्छन्ना वनान्तास्तृणैः
सेव्याः सम्प्रति सान्द्रचन्द्रिककुलैरुत्ताण्डवैर्मण्डिताः।
येषु क्षीरविपाण्डु पल्वलपयः कल्लोलयन्तोमनाग्
वातावान्तिविनिद्रकेतकवनस्कन्धे लुठन्तः शनैः।।

पदविभागः राजा तु तद् आकर्ण्य चिन्तितवान् अच्छ अच्छैः शुक पिच्छ गुच्छ हरितैः छन्ना वनान्ताः तृणैःसेव्याः संप्रति सान्द्र चन्द्रिक कुलैः उत्तण्डवैः मण्डिताःयेषु क्षीर विपाण्डु पल्वल पयः कल्लोलयन्तः मनाग् वाताः वान्ति विनिद्र केतक वन स्कन्धे लुठन्तः शनैः.

राजा तद् आकर्ण्य चिन्तितवान्	రాజు అది విని యోచనచేసాడు.
वनान्ताः	అటవీప్రదేశాలు
अच्छ अच्छैः	అతి సుందరమైన
शुक पिच्छ गुच्छ	చిలుకలతోకల గుచ్ఛము వంటి
हरितैः	ఆకుపచ్చని
तृणैः	పచ్చికతో
छन्नाः	కప్పబడి
संप्रति उत्ताण्डवैः तु	ప్రస్తుతం నాట్యం చేస్తున్న
सान्द्र चन्द्रिक कुलैः	చిక్కని నెమళ్ళగుంపులతో
मण्डिताः सेव्याः	అలంకరింపబడి తప్పక
	చూడతగినవై ఉన్నాయి.
येषु	ఈ వనాంతపు భూముల్లో
क्षीर विपाण्डु	పాలవంటి గోధుమవర్ణపు
पल्वल पयः	బురదగుంటలలోని నీటిని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

मनाग् कल्लोलयन्तः — కొద్దిగా కల్లోలం చేస్తూ
विनिद्र वाताः — స్తబ్ధతను వీడిన గాలులు
केतक वन स्कन्धे — కేతకీవనపు భుజాలపైనుండి
शनैः लुठन्तः वान्ति — మెల్లగా తిరుగుతూ వీస్తున్నాయి.

భావం – అది విన్న రాజు ఇలా ఆలోచించాడు. అటవీప్రదేశాలు అతి స్వచ్ఛమైన చిలుకలతోకల గుచ్ఛము వంటి ఆకుపచ్చని పచ్చికతో కప్పబడి ప్రస్తుతం నాట్యం చేస్తున్న చిక్కని నెమళ్ళగుంపులతో అలంకరింపబడి తప్పక చూడతగినవై ఉన్నాయి. ఈ వనాంతపు భూముల్లో పాలవంటి గోధుమవర్ణపు బురదగుంటలలోని నీటిని కొద్దిగా కల్లోలం చేస్తూ స్తబ్ధతను వీడిన గాలులు కేతకీవనపు భుజాలపైనుండి మెల్లగా తిరుగుతూ వీస్తున్నాయి.

వ్యాఖ్య - क्षीर विपाण्डु पल्वल पयः అన్న చోట ఉపమాప్రయోగం చేసాడు. శార్దూలవిక్రీడితం ఛందస్సు.

గద్యం माद्यन्ति च तेषु संप्रति प्रोथिनः. तद्युज्यते विहर्तुम् इत्यवधारयन्नाहूय बाहुकनामानं सेनापतिमादिदेश. "भद्र द्रुतमनुष्ठीयताम्, समादिष्यन्तां कृतवैरिविपत्तयः पत्तयः, पर्याण्यन्तां मनस्तुरगास्तुरगाः, सज्जीक्रियन्तां निजवेगनिर्जितमातरिश्वानः श्वानः, समारोप्यन्तामपनीताहितायूंषि धनूंषि, गृह्यन्तां निर्मथितप्रोथियूथपाशाः पाशाः" इति. अथ मौलिमिलन्मुकुलितकरकमलयुगलेन सेनापतिना "यदाज्ञापयति देवः इत्यभिधाय त्वरया तथा कृते सति"

माद्यन्ति च तेषु संप्रति प्रोथिनः. तद् युज्यते विहर्तुम्

तेषु संप्रति प्रोथिनः = అటువంటి ప్రదేశాల్లో ప్రస్తుతం అడవిపందులు

माद्यन्ति च = గర్వంగా తిరుగుతున్నాయి.

तद् विहर्तुम् युज्यते = అందుకని అక్కడ విహరించే ఏర్పాటు జరగాలి

इति अवधारयन् आहूय बाहुकनामानं सेनापतिम् आदिदेश

इति अवधारयन् = అని యోచించి

बाहुकनामानं सेनापतिम् आहूय आदिदेश = బాహుక అనే పేరు కల్గిన

In Public domain. Digitization Muthulakshmi Research Academy
సేనాపతిని పిలిచి ఆదేశించాడు.

भद्र द्रुतम् अनुष्ठीयताम् = సేనాపతీ! వెంటనే ఆ ఏర్పాట్లు చెయ్యి

समादिष्यन्तां कृतवैरि विपत्तयः पत्तयः

कृत वैरि विपत्तयः = శత్రువులకు విపత్తులు కల్గించే

पत्तयः = పదాతిదళాన్ని

समादिष्यन्ताम् తగిన విధంగా ఆదేశించు.

पर्याण्यन्तां मनः तुरगाः तुरगाः

मनः तुरगाः = మనోవేగంతో పరుగుతీసే (तुर गाः त्वरितं गच्छन्तीति

तुरगाः - వేగంగావెళ్ళే)

तुरगाः అశ్వాలను, पर्याण्यन्ताम् = రికాబులతో సిద్ధం చెయ్యి.

सज्जी क्रियन्तां निजवेग निर्जित मातरिश्वानः श्वानः,

मातरिश्वानः = వాయుదేవుని

निजवेग निर्जित = తమవేగంతో ఓడించే

श्वानः = శునకాలను, सज्जीक्रियन्तां = ఏర్పాటుచెయ్యి.

समारोप्यन्ताम् अपनीत अहित आयूंषि धनूंषि

अहित आयूंषि = శత్రువుల జీవితాలను

अपनीत = తీసివేసే, धनूंषि = ధనుస్సులకు

समारोप्यन्ताम् = గుణాలను లాగి మరొక కొసకు కట్టండి.

गृह्यन्तां निर्मथित प्रोथियूथप आशाः पाशाः" इति

प्रोथि यूथप आशाः = ఆ అడవిపందుల అధిపతి ఆశలను

निर्मथित = నాశనం చేసే, पाशाः = పాశములను

गृह्यन्तां इति = గ్రహించండి అని.

अथ मौलि मिलन् मुकुलित कर कमल युगलेन सेनापतिना "यद् आज्ञापयति देवः इति अभिधाय त्वरया तथा कृते सति" स्वयम् अपि.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

अथ मुकुलित कर कमल युगलेन मिलन् = అప్పుడు కమలాలవంటి తన రెండు చేతులను జోడించి

मौलि శిరస్సుపై పెట్టుకుని, सेनापतिना = సేనాపతిచేత

"यत् देवः आज्ञापयति" = "ప్రభువు ఆజ్ఞాపించిన విధంగానే"

इति अभिधाय = అని విన్నవించబడి

त्वरया तथा कृते सति = త్వరగా ఆ పనులు పూర్తిచేసిన తరువాత

स्वयमपि = తానుకూడ స్వయంగా

భావం - అటువంటి ప్రదేశాల్లో ప్రస్తుతం అడవిపందులు గర్వంగా తిరుగుతున్నాయి. అందుకని అక్కడ విహరించే ఏర్పాటు జరగాలి అని యోచించి బాహుక అనే పేరు కల్గిన సేనాపతిని పిలిచి "సేనాపతీ! వెంటనే ఆ ఏర్పాట్లు చెయ్యి. శత్రువులకు విపత్తులు కల్గించే పదాతిదళాన్ని తగిన విధంగా ఆదేశించు. మనోవేగంతో పరుగుతీసే అశ్వాలను రికాబులతో సిద్ధం చెయ్యి. వాయుదేవుని తమవేగంతో ఓడించే శునకాలను ఏర్పాటుచెయ్యి. శత్రువుల జీవితాలను తీసివేసే ధనుస్సులకు గుణాలను లాగి మరొక కొసకు కట్టండి. ఆ అడవిపందుల అధిపతి ఆశలను నాశనం చేసే పాశాలను గ్రహించండి" అని ఆదేశించాడు. అప్పుడు కమలాలవంటి తన రెండు చేతులను జోడించి శిరస్సుపై పెట్టుకుని సేనాపతిచేత "ప్రభువు ఆజ్ఞాపించిన విధంగానే" అని విన్నవించబడి, త్వరగా ఆ పనులు పూర్తిచేసిన తరువాత తానుకూడ స్వయంగా

వ్యాఖ్య – ఇక్కడ అనేక క్రియలు ఒకే వ్యక్తి (సేనాపతి) కి ఉద్దేశింపబడినందున "దీపకాలంకార" ప్రయోగంగా గ్రహించవచ్చు. पत्तयः तुरग तुरगाः, श्वानः श्वानः, पाशाः पाशाः అనే ప్రయోగాల్లో "యమకాలంకార" ప్రయోగం చూడవచ్చు.

स्वयमपि

In Public domain. Digitization Muthulakshmi Research Academy

47. निर्मासं मुखमण्डले परिमितं मध्ये लघुकर्णयोः
स्कन्धे बन्धुरमप्रमाणमुरसि स्निग्धं च रोमोद्गमे ।
पीनं पश्चिमपार्श्वयोः पृथुतरं पृष्ठे प्रधानं जवे
राजा वाजिनमारुरोह सकलैर्युक्तं प्रशस्तैर्गुणैः।।

पदविभागः निर्मासं मुखमण्डले परिमितं मध्ये लघुकर्णयोः स्कन्धे बन्धुरम् अप्रमाणम् उरसि स्निग्धं च रोमोद्गमे पीनं पश्चिमपार्श्वयोः पृथुतरं पृष्ठे प्रधानं जवे राजा वाजिनम् आरुरोह सकलैः युक्तं प्रशस्तैः गुणैः.

स्वयम् अपि	తానుకూడా స్వయంగా
मुखमण्डले निर्मांसम्	ముఖమండలంపై మాంసము లేనిది
परिमितं मध्ये	పరిమితమైన నడుము
लघुकर्णयोः	చిన్న కర్ణద్వయము
स्कन्धे बन्धुरम्	గుండ్రని భుజములందు బలము
अप्रमाणम् उरसि	విశాలమైన వక్షము
रोमोद्गमे स्निग्धं च	పెరిగిన రోమములందు మెరుపు
पश्चिमपार्श्वयोः पीनम्	రెండు వెనుకభాగాల్లోనూ క్రొవ్వు
पृथुतरं पृष्ठे	పెద్దదైన పృష్ఠభాగము
जवे प्रधानम्	వేగమునందు సాటిలేనిది
प्रशस्तैः सकलैः गुणैः युक्तम्	ప్రశస్తమైన అన్ని గుణములతో కూడియున్న
वाजिनम्	అశ్వమును
राजा आरुरोह	రాజు అధిరోహించెను.

భావం – ఆ తరువాత తాను కూడా, ముఖమండలంపై మాంసము లేనిది, పరిమితమైన నడుము, చిన్న కర్ణద్వయము, గుండ్రని భుజములందు బలము, విశాలమైన వక్షము, పెరిగిన రోమములందు మెరుపు, రెండు వెనుకభాగాల్లోనూ క్రొవ్వు, పెద్దదైన పృష్ఠభాగము, వేగమునందు సాటిలేనిది, ప్రశస్తమైన అన్ని గుణాలతో కూడియున్న అశ్వమును రాజు అధిరోహించెను. శార్దూలవిక్రీడితం ఛందస్సు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

मृगयावर्णनम्

గద్యం – आरुह्य च क्रमेण कार्दमिककर्पटावनद्धमूर्धजैर्दण्डखण्ड पाणिभिः क्रूरकर्मोचिताकारैर्वागुरावाहि-भिरनन्तैः कृतानतदूतैरिव पाशहस्तैः पापर्द्धिकैरनुगम्यमानः, दूरादुन्नमितकन्धरैस्तथोर्ध्वं कर्णसंपुटै-रकाण्डोड्डीनप्राणैरिव वनप्राणिभिराकर्ण्यमानहर्षितहयहेषारवः, पवनकम्पिततरुशाखाग्र पल्लवव्याजेन दूरादेवोत्क्षिप्तहस्ताभिरुड्डीरुड्डीयमान शकुनिकुल कोलाहलच्छलेन भयान्निवार्यमाण इव वनदेवताभिः, अभिमुखागतैरुन्मिषत्तरुपुष्पप्रकर मकरन्द बिन्दुवर्षवाहिभिर्वन विनाशशङ्कितैरर्घ्यमिवोपपादयद्भिरुपरुध्यमान इव वनमरुतैः, उन्निद्रसान्द्रकुसुम केसराङ्कुरजालजटिलाभिर्भयादुद्गतरोमाञ्चप्रपञ्चाभिरिवोद्भ्रान्त-भृङ्गरवगद्गदरुदितेन निषिध्यमान इव वनवीरुद्भिः, उद्भिन्नभास्वदमन्दकन्दलावलोकनेनानन्द्यमानः श्वानुगतो प्यश्वानुगतः सगजमप्यगजं तद्वनमाससाद.

आरुह्य च क्रमेण कार्दमिक कर्पटावनद्ध मूर्धजैः दण्डखण्डपाणिभिः क्रूरकर्म उचिताकारैः वागुरावाहिभिः अनन्तैः कृतान्त दूतैः इव पाशहस्तैः पापर्द्धिकैः अनुगम्यमानः

कार्दमिक మురికిగాఉన్న

कर्पट బట్టతో, अवनद्ध కప్పబడిన

मूर्धजैः = తలవెంట్రుకలతో (మురికిగాఉన్న బట్టను తలపాగాగా చుట్టుకున్న),

दण्डखण्ड पाणिभिः = కర్రలను ధరించిన చేతులతో,

क्रूर कर्म उचित आकारैः = తమ క్రూరకర్మలకు తగిన ఆకారాలతో

वागुरावाहिभिः अनन्तैः = వలలను పట్టుకున్న అనేకమందితో,

कृतानतदूतैः इव = యమదూతలవలె

In Public domain. Digitization Muthulakshmi Research Academy

पाशहस्तैः = పాశాలను ధరించిన చేతులతో,

पापर्द्धिकैः = అతిపాపకర్ములచే

अनुगम्यमानः అనుసరించబడినవాడై,

दूरात् उन्नमित कन्धरैः तथा ऊर्ध्वकर्णसंपुटैः अकाण्डोड्डीन प्राणैः इव वनप्राणिभिः आकर्ण्यमान

हर्षित हयहेषारवः हर्षित हय हेषारवः ఉత్సాహంతోఉన్న తన అశ్వాల ఘీంకారాలను, दूरात् आकर्ण्यमान = దూరం నుండి విన్నవై

उन्नमित कन्धरैः = పైకెత్తిన భుజములతో,

तथा ऊर्ध्वकर्णसंपुटैः = అలాగే రిక్కించిన చెవులతో

अकाण्ड उड्डीन प्राणैः इव = తమప్రాణాలు అమాంతం ఎగసిపోతున్నట్లుగా తలపోస్తున్న

वनप्राणिभिः = వన్యప్రాణులతో,

पवनकम्पित तरुशाखाग्र पल्लव व्याजेन दूरात् एव उत्क्षिप्त हस्ताभिः उड्डीः उड्डीयमान शकुनिकुल कोलाहल छलेन भयान् निवार्यमाण इव वनदेवताभिः

पवनकम्पित = గాలిచే కంపింపజేయబడిన

तरुशाखाग्र पल्लव व्याजेन = చెట్ల చిటారుకొమ్మలపై లేత ఆకులు అని భ్రమింపజేసేలా , दूरात् एव దూరం నుండే

उत्क्षिप्त हस्ताभिः పైకెత్తిన చేతులతో

उड्डीयमान शकुनि कुल कोलाहल छलेन = ఎగిరిపోతున్న పక్షులగుంపుల కొలాహలమనే మిషతో

भयात् निवार्यमाणः इव वनदेवताभिः భయంతో వనదేవతలచే అడ్డగింపబడినట్లు,

अभिमुखागतैः उन्मिषत्तः उपुष्पप्रकर मकरन्द बिन्दुवर्षवाहिभिः वनविना शशकितैः अर्घ्यम् इव उपपादयद्भिः उपरुध्य मान इव वनमरुतैः

In Public domain. Digitization Muthulakshmi Research Academy

अभिमुख आगतैः = ఎదురుగా వస్తున్నవారితో

उन्मिषत् तरुपुष्प प्रकर मकरन्द बिन्दु वर्ष वाहिभिः = వికసిస్తున్న తరుపుష్పాల మకరంద బిందువుల వర్షాన్ని వహిస్తూ,

वनविनाशशङ्कितैः = వనవినాశనాన్ని శంకిస్తున్న వారితో

अर्घ्यम् इव उपपादयद्भिः = సమర్పిస్తున అర్ఘ్యాలతో,

वनमारुतैः = అటవీగాలులతో

उपरुध्यमानः इव = అడ్డగింపబడినటుల

उन्निद्र सान्द्र कुसुम केसराङ्कुरजाल जटिलाभिः भयात् उद्गत रोमाञ्च प्रपञ्च अभिरिवोद्भ्रान्त भृङ्गरव गद्गद रुदितेन निषिध्यमान इव वनवीरुद्भिः

उन्निद्र सान्द्र कुसुम केसर अङ्कुर जाल అంకురిస్తున్న కేసరాలతో ఒత్తుగా వికసిస్తున్న పుష్పాల వలలు,

जटिलाभिः = ఒత్తుగా పెరిగిన

भयात् उद्गत रोमाञ्चप्रपञ्चाभिः इव భయంతో నిక్కబొడుచుకున్న రోమాలతో వలె, उद्भ्रान्त भृङ्गरव ఆందోళనచెందిన భృంగాల ఝుంకారాలు,

गद्गद रुदितेन निषिध्यमानः इव = గద్గదమైన స్వరంతోడి రోదనలచేనిషేధింపబడినట్లు

वनवीरुद्भिः = వనలతలచే

उद्भिन्न भास्वद मन्दकन्दलावलोकनेन आनन्द्यमानः श्वानुगतः अपि अश्वानुगतः सगजम् अपि अगजं तद् वनम् आससाद

उद्भिन्न भास्वद अमन्द कन्दल अवलोकनेन వికసించిన భాసిస్తున్న చురుకైన క్రొత్తగా వస్తున్న కొమ్మలను చూస్తూ

आनन्द्यमानः = అమితానందమును పొందిన

श्व अनुगतः अपि = శునకాలచే అనుసరింపబడి,

अश्वानुगतः सगजम् अपि = అశ్వాలచే అనుసరింపబడి, గజములచే కూడా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

अग जम् = గజములు లేక / పర్వతప్రాంతాల్లో కనుగొన్న

तद्वनम् ఆ వనమును, आरुह्य च क्रमेण = అశ్వాన్నధిరోహించి క్రమంగా

आससाद = చేరెను.

భావం : మురికిగాఉన్న బట్టతో కప్పబడిన తలవెంట్రుకలతో (మురికిగాఉన్న బట్టను తలపాగాగా చుట్టుకున్న), కర్రలను ధరించిన చేతులతో, తమ క్రూరకర్మలకు తగిన ఆకారములతో వలలను పట్టుకున్న అనేకమందితో, యమదూతలవలె పాశములను ధరించిన చేతులతో, అతిపాపకర్ములైన వారిచే అనుసరించబడినవాడై, ఉత్సాహంతోఉన్న తన అశ్వాల ఘీంకారాలను దూరం నుండి విన్నవై పైకెత్తిన భుజములతో, అలాగే రిక్కించిన చెవులతో తమప్రాణాలు అమాంతం ఎగసిపోతున్నట్లుగా తలపోస్తున్న వన్యప్రాణులతో, గాలిచే కంపింపజేయబడిన చెట్ల చిటారుకొమ్మలపై లేత ఆకులు అని భ్రమింపజేసేలా దూరం నుండే పైకెత్తిన చేతులతో, ఎగిరిపోతున్న పక్షులగుంపుల కొలాహలమనే మిషతో భయంతో వనదేవతలచే అడ్డగింపబడినట్లు, ఎదురుగా వస్తున్నవారితో వికసిస్తున్న తరుపుష్పముల మకరంద బిందువుల వర్షాన్ని వహిస్తూ, వనవినాశనాన్ని శంకిస్తున్న వారితో సమర్పిస్తున అర్ఘ్యాలతో, అటవీగాలులతో అడ్డగింపబడినటుల అంకురిస్తున్న కేసరాలతో, ఒత్తుగా వికసిస్తున్న పుష్పాల వలలు ఒత్తుగా పెరిగిన భయంతో నిక్కబొడుచుకున్న రోమములతో వలె ఆందోళనచెందిన భృంగాల ఝుంకారాలు గద్గదమైన స్వరంతోడి రోదనలచేనిషేధింపబడినట్లు వనలతలచే, వికసించిన భాసిస్తున్న చురుకైన క్రొత్తగా వస్తున్న కొమ్మలను చూస్తూ అమితానందాన్ని పొంది, శునకాలచే అనుసరింపబడి (అనుసరింపబడక), అశ్వాలచే, గజాలచే కూడా అనుసరింపబడి, పర్వతప్రాంతాల్లో కనుగొన్న ఆ వనాన్ని అశ్వాన్నధిరోహించి క్రమంగా చేరెను.

వ్యాఖ్య – कृतान्तदूतैरिव వంటి ప్రయోగాల్లో ఉత్ప్రే క్షాలంకారం ప్రయోగించబడింది.श्वानुगतः अपि अश्वानुगतः - శునకాలచే అనుసరింపబడి, అనుసరింపబడక కూడ (విరోధం), శునకములచే అనుసరింపబడి, అశ్వములచే అనుసరింపబడి (పరిహారం)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सगजम् अपि अगजं   గజములచే అనుసరింపబడి, అనుసరింపబడక కూడ (విరోధం)

గజములచే అనుసరింపబడి, పర్వతప్రాంతాల్లో కనుగొన్న (పరిహారం)

ఈ గద్యంలో రాజు వస్తున్న తీరును చూసిన, తద్వారా వనానికి సంభవించే వినాశనాన్ని శంకించిన వనలతలు, వనదేవత, వన వాయువులు అనునయంగా, వినయంగా రాజును ఎలా అడ్డగిస్తున్నాయో కవి మనోహరమైన కల్పన ద్వారా వర్ణన చేసాడు. అక్కడ సూకరానికీ, రాజుకీ మధ్య జరగబోయే జగడాన్ని ఆపటానికన్నట్లు దూరం నుంచే వనదేవత వృక్షాలపల్లవాలను తన చేతులుగా పైకెత్తి ఊపుతూ వారిస్తూంది. అలాగే పక్షుల కోలాహలం ద్వారా కూడా వారిస్తూంది. వాయువు పుష్పసుగంధాలు మొదలైన వాటితో అర్ఘ్యం సమర్పించి ప్రార్థనతో వారిస్తున్నట్లుంది. వనలతలకైతే భయంతో దేహం రోమాంచితమై, భ్రమరనాదమే తన రోదనగా వారించే ప్రయత్నం చేస్తూంది.

గద్యం   ततश्च केचिदुद्यत्परश्वधा गणपतयः, केऽपि दृष्टसिंहिकासुतविक्रमाः शशधराः, केऽपि पाशपाणयो जम्बुकदिक्पालाः, केऽपि हरिमर्गानुसारिणो बलभद्राः, केऽपि चक्रपाणयो मधुसूदनाः, केऽपि शिवागमावर्तिनो रौद्राः, केऽप्याहिताग्नयो विप्रलोकाः, केऽपि खण्डिताञ्जनाधरप्रवालाः प्रभञ्जनाः, केऽप्युत्खातदन्तिदन्तमुषटयो निस्त्रिंशाः, तस्य पृथ्वीपतेराकुलितश्वापदाः पदातयो वनं रुरुधुः

उद्यात् परश्व धाः गणपतयः = కొందరు శివభటులు (హేరంబులు) గొడ్డళ్ళను ఎత్తిపట్టుకుని ఉన్నట్లు

ततः च केचित् उद्यत् पर श्व धाः गणपतयः = అప్పుడు వారిలో కొందరు గణపతులు పరుగులు తీయటానికి సిద్ధంగా ఉన్న గొప్ప శునకములను పట్టుకునియున్నారు

के अपि दृष्ट सिंहिकासुत विक्रमः शशधराः

के अपि दृष्ट सिंहिकासुत विक्रमः शशधराः = చంద్రుడు అనేకమార్లు రాహువు (సింహికపుత్రుడు) క్రూరత్వాన్ని చవిచూచినట్లు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

के अपि दृष्ट सिंहिकासुत विक्रमः शशधराः = కొందరు సింహపుపిల్లల పరాక్రమమును చూచినవారు కుందేళ్ళను చేతబట్టుకుని కనుపిస్తున్నారు

के अपि पाशपाणयः जम्बुक दिक्पालाः

पाशपाणयः जम्बूक-दिक्-पालाः = పశ్చిమదిశ పాలకుడైన వరుణనివలె (పశ్చిమ దిశ పాలకుడైన వరుణుడు పాశములను పట్టుకుని ఉంటాడు).

के अपि पाशपाणयः जम्बूक-दिक्-पालाः కొందరు పాశములను చేతబూని నక్కలు వచ్చే దిక్కులవైపు చూస్తున్నారు

के अपि हरिमर्गानुसारिणः बलभद्राः

हरिमर्गानुसारिणः बलभद्राः = శ్రీకృష్ణుని మార్గాన్ననుసరించే బలరాములవలె

के अपि हरिमर्गानुसारिणः बलभद्राः = కొందరు బలవంతులైన వారు సింహపు మార్గాన్ని అనుసరిస్తున్నారు.

के अपि चक्रपाणयः मधुसूदनाः

चक्रपाणयः मधुसूदनाः = చక్రపాణి (విష్ణుమూర్తి) మధుసూదనుడైనట్లు (మధు రాక్షసుని సంహరించినట్లు)

के अपि चक्रपाणयः मधुसूदनाः = కొందరు చక్రములను చేతులతో పట్టుకుని. తేనెపట్లనుండి తేనెను సంగ్రహణం చేస్తున్నారు.

के अपि शिवा आगम आवर्तिनः रौद्राः

शिव आगम आवर्तिनः रौद्राः = శైవ ఆగమమును అనుసరించే రౌద్రుల వలె

के अपि शिवा आगम आवर्तिनः रौद्राः = కొందరు ఆడనక్కల మార్గమునందు భయంకరమైన రూపములతో నిలబడియున్నారు

के अपि आहिताग्नयः विप्रलोकाः

आहिता अग्नयः विप्र-लोकाः = హోమాగ్నులను రగిలించే బ్రాహ్మణులవలె

के अपि आहिता अग्नयः वि-प्रलोकाः = కొందరు అగ్నిని రగిలించి తాపనీ అనే అనుష్ఠానం చేస్తూ పక్షులను అందు తపింపజేస్తున్నారు.

के अपि खण्डिताञ्जनाधरप्रवालाः प्रभञ्जनाः

In Public domain. Digitization Muthulakshmi Research Academy

खणिडत अञ्जना-अधरप्रवालाः प्रभञ्जनाः = అంజనాదేవి లేతచిగురు వంటి క్రింది పెదవిని పానం చేసే వాయుదేవునివలె

के अपि खणिडत अञ्जन अधरप्रवालाः प्रभञ्जनाः = కొందరు అంజనపక్షులయొక్క తోకభాగములను త్రెంపి వేస్తూ విధ్వంసుకులవలె ఉన్నారు.

के अपि उत्खात दन्तिदन्तमुषटयः निस्त्रिंशाः

उत्खात दन्ति-दन्त मुष्टयः निस्त्रिंशाः = ఖడ్గములు ఏనుగు దంతములతో చేయబడిన పిడులను కల్గియున్నట్లు

के अपि उत्खात दन्ति दन्त मुष्टयः निस्त्रिंशाः = కొందరు తాము పెకలించిన ఏనుగు దంతములను పిడికిళ్ళతో ఎత్తిపట్టుకున్న దుష్టులు

तस्य पृथ्वीपतेः आकुलितश्वापदाः पदातयः वनं रुरुधुः

तस्य पृथ्वीपतेः = ఆ రాజుయొక్క, पदातयः = పదాతిదళములు,

आकुलित श्वा-पदाः = జంతువులకు భయోత్పాతాన్నీ, సంశయాన్నీ కలుగ జేస్తూ , वनं रुरुधुः = అడవిని అడ్డగించాయి.

భావం - కొందరు శివభటులు (హేరంబులు) గొడ్డళ్ళను ఎత్తిపట్టుకుని ఉన్నట్లు అప్పుడు వారిలో కొందరు గణపతులు పరుగులు తీయటానికి సిద్ధంగా ఉన్న గొప్ప శునకములను పట్టుకునియున్నారు

చంద్రుడు అనేకమార్లు రాహువు (సింహికపుత్రుడు) క్రూరత్వాన్ని చవిచూచినట్లు కొందరు సింహపుపిల్లల పరాక్రమమును చూచినవారు కుందేళ్ళను చేతబట్టుకుని కనుపిస్తున్నారు. పశ్చిమదిశ పాలకుడైన వరుణనివలె (పశ్చిమ దిశ పాలకుడైన వరుణుడు పాశములను పట్టుకుని ఉంటాడు) కొందరు పాశములను చేతబూని నక్కలు వచ్చే దిక్కులవైపు చూస్తున్నారు. శ్రీకృష్ణుని మార్గాన్ననుసరించే బలరాములవలె కొందరు బలవంతులైన వారు సింహపు మార్గాన్ని అనుసరిస్తున్నారు. చక్రపాణి (విష్ణుమూర్తి) మధుసూదనుడైనట్లు (మధు రాక్షసుని సంహరించినట్లు) కొందరు చక్రములను చేతులతో పట్టుకుని . తేనెపట్లనుండి తేనెను సంగ్రహణం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

చేస్తున్నారు. శైవ ఆగమమును అనుసరించే రౌద్రుల వలె కొందరు ఆడనక్కల మార్గమునందు భయంకరమైన రూపములతో నిలబడియున్నారు. హోమాగ్నులను రగిలించే బ్రాహ్మణులవలె కొందరు అగ్నిని రగిలించి తాపనీ అనే అనుష్ఠానం చేస్తూ పక్షులను అందు తపింపజేస్తున్నారు. అంజనాదేవి లేతచిగురు వంటి క్రింది పెదవిని పానం చేసే వాయుదేవునివలె కొందరు అంజనపక్షులయొక్క తోకభాగములను త్రెంపి వేస్తూ విధ్వంసుకులవలె ఉన్నారు. ఖడ్గములు ఏనుగు దంతములతో చేయబడిన పిడులను కల్గియున్నట్లు కొందరు తాము పెకలించిన ఏనుగు దంతములను పిడికిళ్ళతో ఎత్తిపట్టుకున్న దుష్టులు. ఆ రాజుయొక్క పదాతిదళములు జంతువులకు భయోత్పాతాన్నీ, సంశయాన్నీ కలుగ జేస్తూ అడవిని అడ్డగించాయి.

విశ్లేషణ అహితాగ్ని - బోయవారు వృక్షాలపైనున్న పక్షులను గ్రహించేటందుకు ఆ చెట్ల క్రింద అగ్నిని రగిలింపజేసి తాపనీ అనే అనుష్ఠానం చేస్తారు. ఈ గద్యంలో కవి అభంగ, సభంగ శ్లేషప్రయోగం చేసాడు. పదాతి దళాలని గణపతులతో పోల్చటంలో అతిశయోక్తి ప్రయోగం కూడా కనుపిస్తుంది.

గద్యం - ततश्च तैः क्रियन्ते विकलभा वननिकुञ्जाः कुञ्जराश्च, ध्रियन्तेऽनेकधारयतिपातिनः खडगाः खड्गिनश्च, कृष्यन्ते कूजन्तः कोद्दण्डदण्डा गण्डकाश्च, विक्षिप्यन्ते परितः शराः शरभाश्च, भज्यन्ते तरवस्तरक्षवश्च

ततः च तैः = అప్పుడు ఆ వ్యాధులచే

क्रियन्ते विकलभा वननिकुञ्जाः कुञ्जराश्च

वननिकुञ्जाः विकल-भाः क्रियन्ते = వన నికుంజములు నిస్తేజము చెయ్యబడ్డాయి

कुञ्जराश्च वि-कलभाः क्रियन्ते = ఏనుగులు కూడా పిల్లలులేకుండా చెయ్యబడ్డాయి.

ध्रियन्ते अनेकधारयतिपातिनः खडगाः खड्गिनः च

खड्गाः अनेकधारया अतिपातिनः ध्रियन्ते ఇరువైపులా (అనేక వైపుల)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పదునుగల్గిన ఖడ్గములు ధరించబడ్డాయి

खड्गिनः अनेकधा रय अतिपातिनः ध्रियन्ते ఆనేక విధాలుగా వచ్చే పోయే వారిపైకి లంఘించే ఖడ్గమృగాలు పట్టుకోబడ్డాయి.

कृष्यन्ते कूजन्तः कोद्दण्डदण्डा गण्डकाः च

कूजन्तः कोदण्डदण्डाः कृष्यन्ते = ధ్వనులు చేస్తూ ధనుస్సులయొక్క దండములు వంచబడుతున్నాయి

कूजन्तः गण्डकाः च कृष्यन्ते = ధ్వని చేస్తున్న ఖడ్గమృగపు పిల్లలు పట్టుకోబడుతున్నాయి

विक्षिप्यन्ते परितः शराः शरभाश्च

विक्षिप्यन्ते परितः शराः = అన్నివైపులా బాణాలు విసరబడుతున్నాయి

विक्षिप्यन्ते परितः शरभाश्च = శరభమృగాలు నలుదెసలా పరుగులు తీస్తున్నాయి.

भज्यन्ते तरवः तरक्षवः च = చెట్లు, తోడేళ్ళు నరకబడ్డాయి,

భావం - అప్పుడు ఆ వ్యాధులచే వన నికుంజములు నిస్తేజము చెయ్యబడ్డాయి. ఏనుగులు కూడా పిల్లలులేకుండా చెయ్యబడ్డాయి. ఇరువైపులా (అనేక వైపుల) పదునుగల్గిన ఖడ్గములు ధరించబడ్డాయి. ఆనేక విధాలుగా వచ్చే పోయే వారిపైకి లంఘించే ఖడ్గమృగాలు పట్టుకోబడ్డాయి. ధ్వనులు చేస్తూ ధనుస్సులయొక్క దండములు వంచబడుతున్నాయి. ధ్వని చేస్తున్న ఖడ్గమృగపు పిల్లలు పట్టుకోబడుతున్నాయి. అన్నివైపులా బాణాలు విసరబడుతున్నాయి. శరభమృగాలు నలుదెసలా పరుగులు తీస్తున్నాయి. చెట్లు, తోడేళ్ళు నరకబడ్డాయి. .

విశ్లేషణ బలిష్ఠమైన ఎనిమిది పాదాల శరభమనే మృగ వర్ణన సాహిత్యగ్రంథాల్లో కనుపిస్తుంది. ఈ గద్యంలో శ్లేష, అనుప్రాసాలంకారాలు ప్రయోగించబడ్డాయి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

గద్యం – क्षणेन च पतन्ति पीवरा वराहाः, सीदन्ति दन्तिनः, विरसं रसन्ति सातङ्काः रङ्कवः, प्रकाशैलं शैलं भयादारोहन्ति रोहिताः, शरसंघातघूर्णिता यान्ति महीं महिषाः, दुर्गसंश्रयं श्रयन्ते तरलितनेत्राश्चित्रकाः, त्वरिततरं तरन्तीवोत्पतन्तो नभसि निजजवनिर्जिततुरंगाः कुरङ्गाः।

क्षणेन च पतन्ति पीवरा वराहाः = క్షణాల్లో బలిసిన వరాహాలన్నీ పడిపోతున్నాయి.

सीदन्ति दन्तिनः = ఏనుగులు కూలబడిపోతున్నాయి.

विरसं रसन्ति सातङ्काः रङ्कवः = భయపడిన మృగాలు జాలిగా ఆక్రందిస్తున్నాయి.

प्रकाशैलं शैलं भयात् आरोहन्ति रोहिताः = మృగాలు భయంతో ఏలకులలతలతో ప్రకాశిస్తున్న పర్వతాలపైకి ఎగబ్రాకుతున్నాయి.

शरसंघातघूर्णिता यान्ति महीं महिषाः = శరాఘాతములతో మూర్ఛిల్లిన మహిషాలు భూమిపై పడిపోతున్నాయి.

दुर्गसंश्रयं श्रयन्ते तरलितनेत्राः चित्रकाः = భయంతో చంచలమైన నేత్రములు కల్గిన చిరుతలు గుహలలోకి దూరిపోతున్నాయి.

त्वरिततरं तरन्ति इति उत्पतन्तो नभसि निज जव निर्जित तुरंगाः कुरङ्गाः = తమ వేగంతో గుఱ్ఱాలను ఓడించిన లేళ్ళు ఆకాశంలో ఈదుతున్న విధంగా అత్యంత వేగంతో దూకుతున్నాయి.

భావం - క్షణాల్లో బలిసిన వరాహాలన్నీ పడిపోతున్నాయి. ఏనుగులు కూలబడిపోతున్నాయి. భయపడిన మృగాలు జాలిగా ఆక్రందిస్తున్నాయి. లేళ్ళు భయంతో ఏలకులలతలతో ప్రకాశిస్తున్న పర్వతాలపైకి ఎగబ్రాకుతున్నాయి. శరాఘాతములతో మూర్ఛిల్లిన మహిషాలు భూమిపై పడిపోతున్నాయి. భయంతో చంచలమైన నేత్రములు కల్గిన చిరుతలు గుహలలోకి దూరిపోతున్నాయి. తమ వేగంతో గుఱ్ఱాలను ఓడించిన లేళ్ళు గాలిలో ఈదుతున్న విధంగా అత్యంత వేగంతో దూకుతున్నాయి.

విశ్లేషణ ఈ గద్యంలో सीदन्ति दन्तिनः, सातङ्काः रङ्कवः, प्रकाशैलं शैलं,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

आरोहन्ति रोहिताः, महीं महिषाः, नेत्राश्चित्रकाः, तुरङ्गाः कुरङ्गाः మొదలైన ప్రయోగాల్లో అనుప్రాసాలంకారం ప్రయోగించబడింది.

तत्र च व्यतिकरे

48. जाताकस्मिक-विस्मयैः; किमिदमित्याकर्ण्यमानः सुरैः
संत्रासोज्झितकर्णतालचलनन् दिग्दन्तिनः कम्पयन् ।
जन्तूनां जनितज्वरः स मुगयाकोलाहलः कोऽप्यभूद्-
येनेदं स्फुटतीव निर्भ्र्र-भृतं ब्रह्माण्ड-भांडोदरम् ।।

तत्र च व्यतिकरे = అదే సమయంలో

पदविभागः जात आकस्मिक विस्मयैः; किम् इदम् इति; आकर्ण्यमानः; सुरैः; संत्रास; उज्झित; कर्णतालचलनान्; दिग्दन्तिनः कम्पयन् ; जन्तूनाम्; जनितज्वरः; सः; मुगया कोलाहलः; कः; अपि; अभूत्; येन; इदम्; स्फुटति; इव; निर्भ्र्र भृतम्; ब्रह्माण्ड भांड उदरम्

कः अपि अभूत्	వర్ణింపనలవికానిది
सः मुगया कोलाहलः	ఆ వేట కోలాహలం
सुरैः	దేవతలచే
किम् इदम् इति	ఇది ఏమై ఉండవచ్చును అని
जात आकस्मिक विस्मयैः	ఆకస్మికంగా జనించిన విస్మయంతో
आकर्ण्यमानः	గ్రహింపబడింది.
संत्रास	భయంతో
उज्झित कर्णतालचलनान्	తమ కర్ణముల లయబద్ధమైన చలనాన్ని విడిచిన
दिग्दन्तिनः कम्पयन्	దిగ్గజాలు కంపించాయి.
जन्तूनाम् जनितज्वरः	జంతువులకు వ్యాకులత కల్గజేయబడింది.
येन	దీనిచే
निर्भ्र्र भृतम्	పూర్తిగా నిండియున్న

In Public domain. Digitization Muthulakshmi Research Academy

इदम् ब्रह्माण्ड भांड उदरम् — ఈ బ్రహ్మాండము యొక్క ఉదరము
स्फुटति इव — బ్రద్దలౌతున్నట్లుగా ఉంది.

భావం ఈ విధంగా వేట సాగుతుండగా, ఈ వర్ణింపనలవికాని కోలాహలమును "ఇది ఏమై ఉండవచ్చును?" అని ఆకస్మికంగా జనించిన విస్మయంతో దేవతలు వింటున్నారు. భయంతో దిగ్గజాలు తమ కర్ణముల లయబద్ధమైన చలనమును విడచి కంపించిపోయాయి. జంతువులకు వ్యాకులత కల్గింపబడింది. ఈ కోలాహలంతో పూర్తిగా నిండిపోయిన బ్రహ్మాండముయొక్క ఉదరము బ్రద్దలైపోయేటట్లుగా ఉంది.

విశ్లేషణ ఇక్కడ వేట యొక్క తీవ్రత వర్ణించబడింది.

శార్దూలవిక్రీడితం ఛందస్సు.

గద్యం – राजाप्येकशरप्रहारपातितमत्तमातङ्गः सर्वतो विहारिहरिहरिणशशक शम्बरवराहहननहेलया, विचरन्नितस्ततस्तरुणतरतमालमञ्जरी जालनीलोद घुषितस्कन्धकेसरम् ऊर्ध्वस्तब्धकर्णपुटम् अश्वचक्राय क्रुध्यन्तम् अघूर्णितघोणम् अनवरतकृतघनघोरघर्घररवम् उत्क्षिप्त पुच्छगुच्छम् अभिमुखमेकस्मिन्नति सान्द्रद्रमुस्ता स्तम्बभाजि पङ्किलपल्वलप्रदेशे तं शूरशूकरमपरमिव दवदहनदग्धाद्रिमद्राक्षीत्।

राजा अपि एक शरप्रहार पातित मत्तमातङ्गः सर्वतः विहारि हरि हरिण शशक शम्बर वराह हनन हेलया

राजा अपि = రాజుకూడా, एक शर प्रहार = ఒకే బాణ ప్రహారముతో

मत्तमातङ्गः = మత్తెక్కిన ఏనుగులను, पातित = పడగొడుతున్నాడు.

सर्वतः विहारि = అన్నివైపులా సంచరిస్తున్న

हरि हरिण शशक शम्बर वराह = సింహాలు, లేళ్ళు, కుందేళ్ళు, శంబరమృగాలు, అడవిపందుల

हनन हेलया = వధ క్రీడలో

विचरन् इतः ततः तरुणतर तमाल मञ्जरी जाल नील उदघुषित स्कन्ध केसरम्

In Public domain. Digitization Muthulakshmi Research Academy

इतः ततः = అక్కడక్కడ, विचरन् = తిరుగుతుండగా

तरुणतर = అతి మృదువైన

तमालमञ्जरी जाल = తమాలపత్రాల గుత్తుల గుంపుల వలె

नील = నీలంగా ఉన్న

उदघुषित स्कन्ध-केसरम् = పైకి లేచిన భుజాలమీది వెంట్రుకలు,

ऊर्ध्व स्तब्ध कर्णपुटम् अश्वचक्राय क्रुध्यन्तम् अघूर्णित घोणम्

ऊर्ध्व स्तब्ध कर्णपुटम् = ఎత్తయిన, నిశ్చలమైన కర్ణపుటాలు,

अश्वचक्राय = అశ్వాల సమూహాలపై

क्रुध्यन्तम् = క్రోధాన్ని పొంది

अघूर्णित-घोणम् = అనేక వంపులు తిరిగిన ముక్కుతో

अनवरत कृत घन घोर घर्घर रवम्

अनवरत = ఎల్లప్పుడూ, कृत = చేయబడిన

घन = పెద్దవైన, घोर = భయంకరమైన

घर्घर रवम् = ఘర్ఘరధ్వనులతో (మేఘములవలె)

उत्क्षिप्त पुच्छगुच्छम् अभिमुखम् एकस्मिन् अतिसान्द्र भद्र मुस्ता स्तम्ब भाजि पङ्किल पल्वल प्रदेशे तं शूरशूकरम् अपरम् इव दव दहन दग्ध अद्रिम् अद्राक्षीत्.

उत्क्षिप्त = విదిలిస్తున్న, पुच्छगुच्छम् = ఒత్తయిన వెంట్రుకలు కల్గిన తోకతో

अभिमुखम् = (రాజుకు) ఎదురుగా

एकस्मिन् = ఒకదానిలో

अतिसान्द्र = చిక్కనైన, भद्र = ఉత్తమమైన

मुस्ता = ముస్తాగడ్డి, स्तम्ब = కాండములు

भाजि = విశ్రాంతి పొందుతున్న, पङ्किल = బురదతో కూడియున్న

In Public domain. Digitization Muthulakshmi Research Academy

पल्वल प्रदेशे = చిన్న నీటి సరస్సులో

तम् शूरशूकरम् = ఆ శూరశూకరం

दव दहन दग्ध = వనాగ్నిచే కాల్చివేయబడిన

अपरम् अद्रिम् इव = మరొక పర్వతము వలె

अद्राक्षीत् = కనపడుచుండెను.

భావం - రాజుకూడా ఒకే బాణ ప్రహారంతో మత్తెక్కిన ఏనుగులను పడగొడుతున్నాడు. అన్నివైపులా సంచరిస్తున్న సింహాలు, లేళ్ళు, కుందేళ్ళు, శంబరమృగాలు, అడవిపందుల హననక్రీడలో అక్కడక్కడ తిరుగుతుండగా, అతి మృదువైన తమాలపత్రాల గుత్తుల గుంపులవలె నీలంగా ఉన్న వీరసూకరాన్ని చూచాడు. పైకి లేచిన భుజాలమీది వెంట్రుకలు, ఎత్తయిన, నిశ్చలమైన పైకెత్తిన కర్ణపుటాలు, అశ్వాల సమూహాల పట్ల క్రోధాన్ని ప్రకటిస్తూ అనేక వంపులు తిరిగిన ముక్కుతో, ఆపకుండా బిగ్గరగా, భయంకరమైన ఘుర్ఘురధ్వనులు చేస్తూ, పైకి లేచిన తోకపైన ఒత్తయిన వెంట్రుకలను విదిలిస్తూ, చిక్కనైన ఉత్తమమైన ముస్తాగడ్డికాండములతో నిండి బురదతో కూడియున్న ఒక చిన్న నీటి సరస్సులో, విశ్రాంతి పొందుతున్న రాజుకు అభిముఖంగా, వనాగ్నిచే దగ్ధం చేయబడిన మరొక పర్వతంలా ఆ వీరశూకరం కనబడింది.

విశ్లేషణ ఈ గద్యంలో భయంకర సూకర రూపం వర్ణించబడింది.

గద్యం दृष्ट्वा च रचितशरसन्धानलाघवो राघव इव राक्षसेश्वरस्य तस्योपरि परिणद्धविविधपत्त्रैः पतत्रिभिरभ्यवर्षत्. तंत्र व्यतिकरे

दृष्ट्वा च = దానిని చూసి

रचित शरसन्धान लाघवः = బాణాలను సంధించటంలో నిపుణుడు (నలుడు)

राक्षसेश्वरस्य = రాక్షసేశ్వరుని (రావణుని) పై

राघव इव = శ్రీరామునివలె, तस्य उपरि = ఆ సూకరంపై

In Public domain. Digitization Muthulakshmi Research Academy

परिणद्ध विविधपत्त्रैः = వివిధాలైన పక్షుల ఈకలతో కట్టబడిన

पतत्रिभिः = బాణాలతో,   अभ्यवर्षत = వర్షం కురిపించెను

तत्र व्यतिकरे = ఆ సమయంలో

భావం - దానిని చూసి, బాణాలను సంధించటంలో నిపుణుడు (నలుడు) రాక్ష సేశ్వరుని (రావణుని) పై శ్రీరామునివలె ఆ సూకరముపై వివిధములైన పక్షుల ఈకలతో కట్టబడిన బాణాలతో వర్షం కురిపించెను. ఆ సమయంలో

49. किमश्वः पार्श्वेषु प्लवनचतुरः किं नु नुपतिः
शरान्मुञ्चन् उच्चैश्चलतरकराकृष्टधनुषा ।
किमालोलः कोलः परिहृतशरः शौर्यरसिको
ने जानीमस्तेषां क इह परमो वर्ण्यत इति।।

पदविभागः किमश्वः, पार्श्वेषु, प्लवनचतुरः, किं नु, नुपतिः, शरान्, मुञ्चन्, उच्चैः, चलतर, कराकृष्ट, धनुषा, किम्, आलोलः, कोल , परिहृतशरः, शौर्यरसिकः, न जानीमः, तेषां, क इह, परमः, वर्ण्यते, इति

पार्श्वेषु	అన్నివైపులకూ
प्लवनचतुरः	ఉరుకులుపరుగులతో చరించగల
किमश्वः	అశ్వమా?
किं नु	లేక
धनुषा	ధనుస్సునుండి
शरान्	బాణాలను
मुञ्चन्	సంధిస్తున్నపుడు
उच्चैः	ఎత్తుగా
चलतर	అనిశ్చలంగా కదులుతున్న
कर आकृष्ट	చేతులతో లాగుతున్న
नुपतिः	నృపతియా?
किम् आलोलः	లేక అనిశ్చితంగా వస్తున్న

In Public domain. Digitization Muthulakshmi Research Academy

परिहृतशरः — బాణాలనుండి తప్పించుకుంటున్న
शौर्यरसिकः — శౌర్యాన్ని ఇష్టపడే
कोल — శూకరమా?
तेषां क इह परमः — వారిలో ప్రస్తుతం ఎవరు గొప్ప
वर्ण्यते इति — అని వర్ణించాలో
न जानीमः — మనకి తెలియటం లేదు.

భావం అన్నివైపులకూ ఉరుకులుపరుగులతో చరించగల అశ్వమా? లేక ధనుస్సునుండి బాణములను సంధిస్తున్నపుడు ఎత్తుగా అనిశ్చలంగా కదులుతన్న చేతులతో లాగుతున్న నృపతియా? లేక అనిశ్చితంగా వస్తున్న బాణాలనుండి తప్పించుకుంటున్న శౌర్యాన్ని ఇష్టపడే శూకరమా? వారిలో ప్రస్తుతం ఎవరు గొప్ప అని వర్ణించాలో మనకి తెలియటం లేదు.

విశ్లేషణ సందేహాలంకారం ప్రయోగింపబడింది. విశేషణాల ప్రయోగాన్ని గమనిస్తే పరికరాలంకారం కూడ ఉపయోగించినట్లు గ్రహించవచ్చు. శిఖరిణీ వృత్తమ్. లక్షణం- రసై రుద్రైశ్ఛిన్నా యమనసభలా గః శిఖరిణీ

अपि च,

50. अजनि जनितपृथ्वीमण्डलोत्पादकम्पं
किमपि चलितशैलं द्वन्द्वयुद्धं तयोस्तत् ।
स्खलिततुरगवेगो विस्मयेनेष यस्मिन्
दिनपतिरपि शोर्याश्चर्यसाक्षी बभूव ।।

पदविभागः अजनि, जनित, पृथ्वीमण्डल, उत्पाद कम्पम्, किमपि, चलितशैलम्, द्वन्द्वयुद्धं, तयोः, तत्, स्खलित, तुरगवेगः, विस्मयेन, एषः, यस्मिन्, दिनपतिः, अपि शोर्य, आश्चर्यसाक्षी, बभूव

तयोः तत् द्वन्द्वयुद्धम् — వారి ఆ ద్వంద్వయుద్ధం
पृथ्वीमण्डल — పృథ్వీ మండలంపై
उत्पाद कम्पम् — ప్రకంపనలు కల్గించింది.
किमपि — ఒక విధమైన

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

चलितशैलम् अपि	చలనాన్ని పర్వతాల్లో కూడా
अजनि	జనింపజేసింది.
एषः दिनपतिः विस्मयेन	ఈ సూర్యుడు కూడా విస్మయంతో
यस्मिन् स्खलित तुरगवेगः	తన తురగాల వేగాన్ని మందగింపజేయటం
शोर्य आश्चर्यसाक्षी बभूव	వారి ఆశ్చర్యజనకమైన శౌర్యానికి సాక్షి అయింది.

భావం – వారి ఆ ద్వంద్వయుద్ధం పృథ్వీ మండలంపై ప్రకంపనలు కల్గించింది. ఒక విధమైన చలనాన్ని పర్వతాల్లో కూడా జనింపజేసింది. సూర్యుడు కూడా విస్మయంతో తన తురగాల వేగాన్ని మందగింపజేయటం వారి ఆశ్చర్యజనకమైన శౌర్యానికి సాక్షి అయింది.

విశ్లేషణ . సాధారణంగా మధ్యాహ్న సమయంలో అశ్వాల వేగం కొంత మందగించటం సహజం. దీనిని కవి రాజు, సూకరాల ద్వంద్వయుద్ధానికి విస్మయపడి తన అశ్వాలవేగాన్ని తగ్గించినట్లుగా వర్ణించటం అతిశయోక్తిగా గ్రహించవచ్చు. మాలినీ ఛందస్సు.

51. अथ कथमपि नाथं प्रोथियूथस्य जित्वा
ज्वरित इव विशालं सालसः सालमूले ।
सुखमभजत राजा राजमानः श्रमाम्भः
कणकलितकपोलालोललीलालकेन।।

पदविभागः अथ, कथम्, अपि, नाथम्, प्रोथियूथस्य, जित्वा, ज्वरित इव, विशालम्, सालसः, सालमूले, सुखम् अभजत, राजा, राजमानः, श्रमाम्भः, कणकलित, कपोल, आलोल, लीला अलकेन

अथ	అప్పుడు
कथम् अपि	ఏదోవిధంగా
प्रोथियूथस्य	సూకరసమూహం యొక్క
विशालम् नाथम्	బలిష్టుడైన నాయకుని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

जित्वा	జయించి
सालसः राजा	అలసటచెందిన రాజు
ज्वरित इव	జ్వరం వచ్చినట్లు
श्रमाम्भः कण	శ్రమ వలన కలిగిన స్వేదజలపుకణాలతోనూ
आलोल लीला अलकेन	నర్తిస్తున్న చంచలమైన ముంగురులు
राजमानः कपोल कलित	ప్రకాశిస్తున్న కపోలంతోనూ కూడి
सालमूले	సాలవృక్షపు ఛాయలో
सुखम् अभजत	సుఖాన్ని ఆస్వాదిస్తున్నాడు.

భావం – అప్పుడు ఏదోవిధంగా సూకరసమూహం యొక్క బలిష్టుడైన నాయకుని జయించి అలసటచెందిన రాజు జ్వరం వచ్చినట్లు, శ్రమవలన కల్గిన స్వేదజలపుకణాలతోనూ, నర్తిస్తున్న చంచలమైన ముంగురులు ప్రకాశిస్తున్న కపోలంతోనూ కూడి సాలవృక్షపు ఛాయలో సుఖాన్ని ఆస్వాదిస్తున్నాడు. మాలినీ ఛందస్సు.

గద్యం तत्र च स्थितं श्रममुकुलितनयनारविन्दम्, आन्दोलयन्तः कुसुमिततरून् , तरलयन्तः शिखिशिखण्डमण्डलानि, ताण्डवयन्तस्तनुलतापल्लवनिवहान्, वहन्तो वहन्निर्भरजलशिशिरशीकरनिकरान्, करालयन्तः कुटज-कुड्मलानि, मकरन्द्बिन्दुमुचों मन्द्मानन्द्यामासुः कम्पितनीपवनाः पवनाः.

आन्दोलयन्तः कुसुमिततरून् = పుష్పించిన తరువులను కదిలిస్తూ,

तरलयन्तः शिखिशिखण्डमण्डलानि = మయూరాల పింఛములయందలి ఈకలను నెమ్మదిగా కదిలింపజేస్తూ,

ताण्डवयन्तः तनुलता पल्लव निवहान् = లతలయొక్క లేత ఆకులను, రెమ్మలను నర్తింపజేస్తూ,

वहन्तः वहन् निर्झर जल शिशिर शीकर निकरान् = ప్రవహిస్తున్న కొండవాగుల

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

(జలపాతాల) చల్లని నీటి కణాల జల్లులను సేకరించి వహిస్తూ,

करालयन्तः कुटज-कुड्मलानि = కూటజపుష్పాల మొగ్గలను వికశింపజేస్తూ,

मकरन्द्बिन्दुमुचः मन्दम् = పరాగబిందువులను నెమ్మదిగా వర్షింపజేస్తూ,

कम्पितनीपवनाः = కదంబవనాలను కంపింపజేస్తున్న

पवनाः = గాలులు

श्रम मुकुलित नयनारविन्दम् = అలసటతో నిమీలితాలైన అరవిందాలవంటి కన్నులతో

तत्र च स्थितम् = అక్కడ స్థితమైయున్న (రాజును)

आनन्दयामासुः = మెల్లమెల్లగా ఆనందింపజేయసాగాయి.

భావం - పుష్పించిన తరువులను కదిలిస్తూ, మయూరాల పింఛములయందలి ఈకలను నెమ్మదిగా కదిలింపజేస్తూ, లతలయొక్క లేతలఆకులను, రెమ్మలను నర్తింపజేస్తూ, ప్రవహిస్తున్న కొండవాగుల (జలపాతాల) చల్లని నీటి కణాల జల్లులను సేకరించి వహిస్తూ, కూటజపుష్పాల మొగ్గలను వికశింపజేస్తూ, పరాగబిందువులను నెమ్మదిగా వర్షింపజేస్తూ, కదంబవనాలను కంపింపజేస్తున్న గాలులు అలసటతో నిమీలితాలైన అరవిందాలవంటి కన్నులతో అక్కడ స్థితమైయున్న (రాజును) మెల్లమెల్లగా ఆనందింపజేయసాగాయి.

గద్యం — अनन्तरमनवरतकरालकाककौलेयककुलकवलनाकुलितकोलकरि कुरङ्गकण्ठीरवकिशोरदुषत्पृष्ठधाविते परितः परिजने, जनितविविधमृगवधू वधव्याधीन्व्याधान् निवारयितुमिवान्तरन्तरा प्रसारित करे मध्यस्थतां गतवति गभस्तिमालिनि, सहसंवर्धित मृग विनाशशोकभरादिव वनवीरुधां पतत्सु पुष्पलोचनेभ्यो बाष्पेष्विव मध्याह्नोष्णविलीनमकरन्द्बिन्दुषु, श्रूयमाणेषु वनदेवतानां वनविमर्दोपालम्भेष्विव तरुखण्डोड्डीन् विविधविहङ्गविरुतेषु, विघाट्टिताभकर्कुरङ्ग कुटुम्बिनी करुणकूजित व्याजेनान्यायमिव फूत् कुर्वतीषु वन-राजिषु, इतस्ततः सञ्चारच्चटुलतर, तुरङ्ग खुरशिखरशिखोत्खात घरशणि

In Public domain. Digitization Muthulakshmi Research Academy

म्रण्डलात् वनविनाशवार्ता गगनचरेभ्यः कथयितुमिवोत्पतितेऽम्बरतलम्, अकृतपरित्राणे च मूर्छित इव पुनः पुनः पतति भुवि भवन पारावतपतत्रिपत्रधुसरे धूलिपटले, सकम्पकपिकलापोललन लुलित तरुतरुण मञ्जरी पुञ्जनिनिकुञ्जात् उद्वेजिते मञ्जु गुञ्जति वनान्तरमपरमुच्चलिते, चञ्चल चञ्चरीक चक्रवाले, चङ्क्रमण क्रमेण च संपन्ने ससैन्यस्थ श्रमावसरे तस्यैव सरससरलशाल दुमस्याधस्तान्निषण्णो श्रमभ्राजि राजनि.

अनन्तरम् अनवरत कराल काक कौलेयक कुल कवलन आकुलित कोल करि कुरङ्ग कण्ठीरव किशोर दुषद् पृष्ठ धाविते परितः परिजने

अनन्तरम् अनवरत = తరువాత నిరంతరం

काक = కాకులు, कौलेयक = కుక్కల

कुल = సమూహాలను, कराल = భయంకరమైన

कोल = సూకరాలూ, करि = ఏనుగులు

कुरङ्ग = లేళ్ళు, कण्ठीरव = సింహాల

किशोर = పిల్లలు, कवलन = తినేస్తాయని

आकुलित = వ్యాకులతచెందిన, परिजने = పరిజనులు

दृषद्पृष्ठ = బలిష్ఠమైనవాటి వెనుక

परितः = అంతటా, धाविते = పరుగెడుతున్నారు.

जनित विविध मृगवधू वध व्याधीन् व्याधान् निवारयितुम् इव अन्तरन्तरा प्रसारित करे मध्यस्थतां गतवति गभस्ति मालिनि

विविध = వివిధములైన, मृगवधू = ఆడమృగాల

वध = వధ, व्याधीन् जनित = అనే వ్యాధిగ్రస్తులైన

व्याधान् = వేటగాళ్ళను

निवारयितुमिव = నివారించేటందుకు వలె

गभस्तिमालिनि = సూర్యుడు

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

मध्यस्थतां गतवति = మధ్యస్థుని రూపంలో

अन्तरान्तरा = అచ్చటంతటా

प्रासारित करे = తన కిరణములను ప్రసరింపజేసాడు.

सहसंवर्धित मृग विनाश शोकभरादिव वनवीरुधां पतत्सु पुष्पलोचनेभ्यः बाष्पेषु इव मध्याह्न उष्ण विलीन मकरन्द्बिन्दुषु

मृग विनाश सह-संवर्धित = మృగాల వినాశంతో బాటు పెరిగిన

शोक भरात् इव = శోకంతో నిండిన

वनवीरुधां = అడవి పొదలు, లతలు

मध्याह्न उष्ण = మధ్యాహ్నపువేడికి

विलीन = కరిగిన

मकरन्द्बिन्दुषु = మకరందబిందువులను

बाष्पेषु इव = కన్నీటివలె

पुष्पलोचनेभ्यः = తమ పుష్పలోచనములతో

पतत्सु = రాల్చాయి

श्रूयमाणेषु वनदेवतानां वनविमर्द उपालम्भेषु इव तरुखण्ड उड्डीन् विविध विहङ्ग विरुतेषु,

तरु खण्ड = చెట్లకొమ్మలనుండి

उड्डीन = ఎగిరిపోతున్న, विविध = వివిధములైన

विहङ्ग = పక్షుల, रुतेषु = కూజితాలు

वनविमर्द = వనాన్ని ధ్వంసం చేయటం వలన

वनदेवतानां = వనదేవతలయొక్క

उपालम्भेषु इव = శాపముల వలె

श्रूयमाणेषु = వినబడుతున్నాయి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

विघट्टित अर्भक कुरङ्ग कुटुम्बिनी करुण कूजित व्याजेना अन्यायम् इव फूत् कुर्वतीषु वन-राजिषु,

विघट्टित = నాశనం చేయబడిన

अर्भक = పిల్లల కొరకు (విలపిస్తున్న)

कुरङ्ग कुटुम्बिनी = ఆడలేళ్ళ యొక్క

करुण = వ్యధాభరిత   कूजित व्याजेन = ఆక్రందనమనే మిషతో

वन-राजिषु = వృక్షాల పంక్తులు

अन्यायमिव = అన్యాయమని (మృగాలకు జరుగుతున్న)

पूत्कुर्वतीषु = ధిక్కరిస్తున్నాయి.

इतः ततः सञ्चार चटुलतर, तुरङ्ग खुर शिखर शिख उत्खात धरणि मण्डलात् वनविनाश वार्ता गगनचरेभ्यः कथयितुम् इव उत्पतिते अम्बरतलम्, अकृत परित्राणे च मूर्छित इव पुनः पुनः पतति

इतः ततः = అక్కడక్కడ,   सञ्चरत् = సంచరిస్తున్న

चटुलतर = అనిశ్చలమైన

तुरङ्ग खुर शिखर शिखा = అశ్వముల గిట్టల కొసలచే

उत्खात = పెళ్ళగించబడిన

भवन पारावत पतत्रि = పెంపుడు పావురాల

पत्र = ఈకల వంటి, धूसरे = ఊదారంగు

धूलिपटले = ధూళి తెరలు

धरणि मण्डलात् = భూతలమునుండి

वन विनाश वार्ताम् = వనవినాశపు వార్తను

गगनचरेभ्यः = గగనచరులకు,   कथयितुम् इव = చెప్పేటందుకై

अम्बर तलम् = ఆకాశం పైకి,   उत्पतिते = లంఘించి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

अकृत परित्राणे च = అక్కడ కూడ రక్షణ లేక

मूर्छित इव = మూర్ఛిల్లినట్లు, पुनः पुनः = పదేపదే

भुवि = భూమిపై, पतति = పడుతున్నాయి.

भुवि भवन पारावत पतत्रिपत्र धुसरे धूलिपटले, सकम्पक पिकलापोल्लन लुलित तरुतरुण मञ्जरी पुञ्जनि निकुञ्जात् उद्वेजिते मञ्जु गुञ्जति वनान्तरम् अपरम् उच्चलिते, चञ्चल चञ्चरीक चक्रवाले, चङ्क्रमण क्रमेण च संपन्ने ससैन्यस्थ श्रमावसरे तस्य एव सरस सरल शालदुमस्य अधस्तात् निषण्णे श्रमभ्राजि राजनि.

सकम्प = చంచలమైన, कपि कलाप = కోతులగుంపుల

उल्ललन = గంతులతో,

लुलित तरु = కంపింపచేయబడిన వృక్షముల

तरुण मञ्जरी पुञ्ज = లేతకొమ్మలపుంజముల

निकुञ्जात् = పూపొదలనుండి , उद्वेजिते = ఆందోళితమై

मञ्जु = మధురమైన, गुञ्जति = గానాలుచేస్తూ

चञ्चल चञ्चरीक चक्रवाले = చంచలమైన మధుపముల శ్రేణులు

अपरम् वनान्तरम् = ఇతరమైన మరొక వనానికి

मुच्चलिते = తరలిపోతున్నాయి.

चङ्क्रमण क्रमेण च = క్రమబద్ధమైన కదలికలతో శ్రమపడ్డ

सैन्यस्य = సేనకు, श्रमावसरे संपन्न = విరామ సమయం వచ్చింది.

तस्य एव सरस सरल = ఆ చల్లగా, తేమగా, చదునుగా ఉన్న

शालद्रुमस्य अधस्तात् = సాలవృక్షము క్రిందనే

श्रमभ्राजि राजनि = అలసటచెందిన రాజు

निषण्णः = ఆసీనుడైయున్నాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

భావం - తరువాత నిరంతరం కాకులు, కుక్కల సమూహాలను భయంకరమైన సూకరాలూ, ఏనుగులు, లేళ్ళు, సింహాలపిల్లలు తినేస్తాయని వ్యాకులతచెందిన పరిజనులు బలిష్ఠమైనవాటి వెనుక అటూ ఇటూ పరుగెడుతున్నారు. వివిధములైన ఆడమృగాల వధ అనే వ్యాధిగ్రస్తులైన వేటగాళ్ళను నివారించేటందుకు వలె సూర్యుడు మధ్యస్థుని రూపంలో అచ్చుటంతటా తన కిరణములను ప్రసరింపజేసాడు. మృగాల వినాశంతో బాటు పెరిగిన శోకంతో నిండిన అడవి పొదలు, లతలు మధ్యాహ్నపువేడికి కరిగిన మకరందబిందువులను కన్నీటివలె తమ పుష్పలోచనములతో రాల్చాయి. చెట్లకొమ్మలనుండి ఎగిరిపోతున్న వివిధములైన పక్షుల కూజితాలు, వనాన్ని ధ్వంసం చేయటం వలన వనదేవతల యొక్క శాపముల వలె వినబడుతున్నాయి. నాశనం చేయబడిన పిల్లల కొరకు (విలపిస్తున్న) ఆడలేళ్ళ యొక్క వ్యథాభరిత ఆక్రందన రూపంలో వృక్షాల పంక్తులు అన్యాయమని (మృగాలకు జరుగుతున్న) ధిక్కరిస్తున్నాయి. అక్కడక్కడ సంచరిస్తున్న అనిశ్చలమైన అశ్వాల గిట్టల కొసలచే పెళ్ళగించబడిన పెంపుడు పావురాల ఈకల వంటి ఊదారంగు ధూళి తెరలు భూతలాన్నుండి వనవినాశపు వార్తను గగనచరులకు చెప్పేటందుకై ఆకాశం పైకి లంఘించి, అక్కడ కూడ రక్షణ లేక మూర్ఛిల్లినట్లు పదేపదే భూమిపై పడుతున్నాయి. చంచలమైన కోతులగుంపుల గంతులతో కంపింపచేయబడిన వృక్షాల లేతకొమ్మలపుంజాలు, పూపొదలనుండి ఆందోళితమైన చంచలమైన మధుపాల శ్రేణులు మధురమైన గానాలుచేస్తూ ఇతరమైన మరొక వనానికి తరలిపోతున్నాయి. క్రమబద్ధమైన కదలికలతో శ్రమపడ్డ సేనకు విరామ సమయం వచ్చింది. ఆ చల్లగా, తేమగా, చదునుగా ఉన్న సాలవృక్షము క్రిందనే అలసటచెందిన రాజు ఆసీనుడైయున్నాడు.

వ్యాఖ్య - ఈ గద్యంలో ఉత్ప్రే క్షాలంకార విస్తృతంగా ప్రయోగించబడింది. ఈ గద్యం మొత్తంలో సతీసప్తమీ ప్రయోగాన్ని ఉపయోగించారు.

अकस्मात् कुतोऽपि

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

52. वल्लीवलकपिनद्धधूसरशिराः स्कन्धे दधद्दणडक
ग्रीवालम्बितमृन्मणिः परिकुथत् कौपीनवासाः कृशः।
एकः कोऽपि पटच्चरं चरणयोर्बद्ध्वाऽध्वगः श्रान्तवा
नायातः क्रमुकत्वचा विरचितां भिक्षापुटीमुद्वहन् ।।

पदविभागः वल्ली, वलक, पिनद्ध, धूसरशिराः, स्कन्धे, दणडक, दधत्, ग्रीवालम्बित, मृन्मणिः, परिकुथत्, कौपीनवासाः, कृशः, एक को पि, पटत् चरं चरणयोः, बद्ध्वा, अध्वगः, श्रान्तवान्, आयातः, क्रमुकत्वचा, विरचिताम्, भिक्षापुटीम्, उद्वहन्

अकस्मात् कुतः अपि	అకస్మాత్తుగా ఎక్కణ్ణుంచో
वल्ली वलक पिनद्ध	లతావల్కలములతో కట్టబడిన
धूसरशिराः	ధూళినిండిన శిరస్సుతో,
स्कन्धे दणडक दधत्	భుజాలపై దండమును ధరించి,
ग्रीवालम्बित मृद् मणिः	ఒక గాజుపూస మెడలో వ్రేలాడుతుండగా,
परिकुथत्	శిథిలం కావటానికి సిద్ధంగా ఉన్న
कौपीनवासाः	కౌపీనమును ధరించి
कृशः	కృశించియున్న,
चरणयोः पटत् चरम् बद्ध्वा	పాదాలకు చిరిగిన బట్టను చుట్టుకున్న
एक को पि	ఒకానొక
श्रान्तवान् अध्वगः	అలిసినట్లున్న బాటసారి
क्रमुकत्वचा विरचिताम् भिक्षापुटीम्	పోకచెట్ల ఆకులతో చేసిన భిక్షాపాత్రను
उद्वहन्	పట్టుకుని
आयातः	వచ్చెను.

భావం – అకస్మాత్తుగా ఎక్కణ్ణుంచో లతావల్కలములతో చుట్టబడిన ధూళినిండిన శిరస్సుతో, భుజాలపై దండమును ధరించి, ఒక గాజుపూస మెడలో వ్రేలాడుతుండగా, శిథిలం కావటానికి సిద్ధంగా ఉన్న కౌపీనమును

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ధరించి, పాదాలకు చిరిగిన బట్టను చుట్టుకున్న ఒకానొక కృశించియున్న, అలిసినట్లున్న బాటసారి పోకచెట్ల ఆకులతో చేసిన భిక్షాపాత్రను పట్టుకుని వచ్చెను. శార్దూలవిక్రీడితం ఛందస్సు

आगत्य च राजानमवलोक्य सविस्मयमेष चिन्तयांचकार

53. अब्जश्री सुभगं युग नयनयोर्मौलिर्महोष्णीषवा-
नूर्णारोमसखं मुखं च शशिनः पूर्णस्य धत्ते श्रियम् ।
पद्मं पाणितले गले च सदृशं शङ्खस्य रेखात्रयं
तेजोऽप्यस्य यथा तथा सजलधेः कोऽप्येष भर्ता भुवः ।।

पदविभागः –अब्जश्री, सुभगम्, युग, नयनयोः, मौलिः, महा उष्णीषवान्, ऊर्णारोमसखम्, मुखम्, च, शशिनः, पूर्णस्य, धत्ते, श्रियम्, पद्मम्, पाणितले, गले च, सदृशम्, शङ्खस्य, रेखात्रयम्, तेजः, अपि, अस्य, यथा तथा, सजलधेः, कः अपि, एषः, भर्ता, भुवः.

आगत्य च	వచ్చిన తరువాత
राजानम् अवलोक्य	రాజును చూసి
सविस्मयम् एषः	ఆశ్చర్యంతో అతడు
चिन्तयांचकार	యోచించటం ప్రారంభించాడు.
नयनयोः युग	(ఆతడి) నయనద్వయం
अब्जश्री सुभगम्	కమలాల వలె సుందరంగా ఉన్నాయి.
मौलिः	శిరస్సు
महा उष्णीषवान्	పెద్ద కిరీటాన్ని కలిగియుంది.
मुखम् च	ముఖం కూడ
ऊर्णारोमसखम्	ఊర్ణభాగం రోమాలతో స్నేహం చేస్తున్నట్లుంది.
पूर्णस्य शशिनः	(ముఖం) పూర్ణచంద్రునియొక్క
धत्ते श्रियम्	శోభను ధరించింది.
पद्मम् पाणितले	అరచేతుల్లో పద్మం గుర్తు ఉంది.
शङ्खस्य सदृशम् रेखात्रयम् गले	శంఖమును పోలిన మూడురేఖలు మెడపై

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

च	ఉన్నాయి.
अस्य तेजः अपि	ఆతడి తేజస్సు కూడా
यथा तथा	అచ్చంగా
सजलधेः भुवः	సాగరపత్యంత భూమికి
कः अपि एषः भर्ता	ఆతడు ఒకానొక రాజు కావచ్చునా అనిపిస్తూంది.

భావం – వచ్చిన తరువాత రాజును చూసి ఆశ్చర్యంతో అతడు యోచించటం ప్రారంభించాడు. (రాజు) నయనద్వయం కమలాల వలె సుందరంగా ఉన్నాయి. శిరస్సు పెద్ద కిరీటాన్ని కల్గియుంది. ముఖం కూడ ఊర్ణభాగం రోమాలతో స్నేహం చేస్తున్నట్లుంది. (ముఖం) పూర్ణచంద్రునియొక్క శోభను ధరించింది. అరచేతుల్లో పద్మం గుర్తు ఉంది. శంఖమును పోలిన మూడురేఖలు మెడపై ఉన్నాయి. ఆతడి తేజస్సు కూడా అచ్చంగా సాగరపర్యంత భూమికి ఆతడు ఒకానొక రాజు కావచ్చునా అన్నట్లుంది.

విశ్లేషణ – ఈ శ్లోకంలో రాజుకు ఉండవలసిన శుభలక్షణాలన్నిటినీ సూచించాడు కవి. ఊర్ణమంటే రెండుకనుబొమల మధ్యభాగం. ఇక్కడ కూడ రోమాలుండటం చక్రవర్తిలక్షణం. అలాగే అరచేతుల్లో పద్మం గుర్తు, మెడపై మూడురేఖలు ఉండటం వంటివి రాజుల లక్షణాన్ని సూచిస్తాయి. ఈ శ్లోకంలో ఉపమా, నిదర్శనా, సందేహాలంకారాలు ప్రయోగించబడ్డాయి. శార్దూలవిక్రీడితం ఛందస్సు.

గద్యం – **तदेवंविधाः खलु महनीया महानुभावा भवन्ति इत्येवमवधार्य समुपसृत्य 'स्वस्ति स्वकान्तिनिर्जितमकरध्वजाय तुभ्यम् इत्यवादीत्**

तद् एवंविधाः खलु = ఈ విధంగా ఉండేవారు నిజంగా

महनीयाः = మహనీయులు

महानुभावाः भवन्ति = మహాశక్తిమంతులు అయి ఉంటారు.

इति एवम् अवधार्य = అని తలచి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

समुपसृत्य = ఆతని సమీపించి

स्वकान्ति मकरध्वजाय निर्जित = మీ స్వయం తేజస్సుతో మన్మధుని పరాజయిం పాలుజేసే

तुभ्यम् स्वस्ति = మీకు స్వస్తి!

इति अवादीत् = అని పలికాడు.

భావం - ఈ విధంగా ఉండేవారు నిజంగా మహనీయులు, మహాశక్తిమంతులు అయి ఉంటారు అని తలచి, ఆతని సమీపించి, మీ స్వయం తేజస్సుతో మన్మధుని సైతం పరాజయిం పాలుజేసే మీకు స్వస్తి! అని పలికాడు.

గద్యం – **राजापि सविस्मयमनाः मनागुन्नमितमस्तकः स्वागतप्रशनेनाभिनन्द्य 'तीर्थयात्रिक, कुतः प्रष्ठव्योऽसि, । क्व च कियच्चाद्यापि गन्तव्यम्। उपविश। विश्रम्य कथय काञ्चिद्पूर्वां किंवदन्तीम्। अनेकदेशदृश्वानः किलाश्चर्यदर्शिनो भवन्तीति । न चाकस्मिकं दर्शनमपूर्वः परिचयः स्वल्पा प्रीतिरित्येकमप्याशङ्कनीयम् । अपूर्वदर्शनेऽपि न जात्या मणयः स्वच्छतामपह्नुवते । तदेहि । मुहूर्तमेकत्र गोष्ठीसुखमनुभवावः इत्येवमवादीत्**

राजा अपि = రాజు కూడా

सविस्मयमनाः = విస్మయంతో కూడినవాడై

मनाग् उन्नमितमस्तकः = కొద్దిగా తలను పైకెత్తి

स्वागतप्रशनेन = స్వాగతప్రశ్నలతో

अभिनन्द्य = అభినందించి

तीर्थयात्रिक = ఓ తీర్థయాత్రికా! कुतः = ఎక్కడనుండి?

प्रष्ठव्यः असि = అడగవలసి ఉంది , अद्य अपि = నేటినుంచి ఇంకా

क्व च = ఎక్కడికి, कियत् च = ఎంతసేపు

गन्तव्यम् = వెళ్ళవలసి ఉంది? उपविश = ఆసీనుడు కమ్ము

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

विश्रम्य कथय = విశ్రమించిన తరువాత చెప్పు

कां चित् अपूर्वाम् = ఏవైనా క్రొత్త విషయాలు

किं वदन्तीम् = ఏమి చెపుతావు?

अनेकदेशदृश्वानः = అనేక ప్రదేశాలు చూసేవారు

किल आश्चर्यदर्शिनः भवन्ति इति = తప్పక ఆశ్చర్యజనకమైన విశేషాలను దర్శించి ఉంటారు.

न च आकस्मिकं दर्शनम् = ఆకస్మికంగా కలిశామని కాని,

अपूर्वः परिचयः = పూర్వపరిచయం లేదని కాని

स्वल्पा प्रीतिः = కొద్దిపాటి పరిచయమేనని కాని

इति एकम् अपि = ఇలా ఏ ఒక్కటి

आशङ्कनीयम् = సంకోచించవద్దు.

अपूर्वदर्शने अपि = పూర్వం చూడనివే అయినప్పటికీ

जात्या मणयः = జాతిరత్నాలు

स्वच्छताम् न अपह्नुवते = తమ స్వచ్ఛతను దాచియుంచవు.

तद् एहि मुहूर्तम् = అందువల్ల వెంటనే, **एकत्र** = ఇక్కడే

गोष्ठीसुखम् = మన కలయికలోని ఆనందాన్ని

अनुभवावः = అనుభవిద్దాము

इति एनम् अवादीत् = అని అతడికి చెప్పాడు.

భావం - రాజు కూడా విస్మయంతో కూడినవాడై కొద్దిగా తలను పైకెత్తి స్వాగతప్రశ్నలతో అభినందించి ఓ తీర్థయాత్రికా! ఎక్కడనుండి? అడగవలసి ఉంది. నేటినుంచి ఇంకా ఎక్కడికి ఎంతసేపు వెళ్ళవలసి ఉంది? ఆసీనుడు కమ్ము. విశ్రమించిన తరువాత చెప్పు. ఏవైనా క్రొత్త విషయాలు. ఏమి చెపుతావు? అనేక ప్రదేశాలు చూసేవారు తప్పక ఆశ్చర్యజనకమైన విశేషాలను దర్శించి ఉంటారు. ఆకస్మికంగా కలిశామని కాని, పూర్వపరిచయం లేదని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కాని, కొద్దిపాటి పరిచయమేనని కాని ఇలా ఏ ఒక్కటి సంకోచించవద్దు. పూర్వం చూడనివే ఐనప్పటికీ జాతిరత్నాలు తమ స్వచ్ఛతను దాచియుంచవు. అందువల్ల వెంటనే ఇక్కడే మన కలయికలోని ఆనందాన్ని అనుభవిద్దాము అని అతడికి చెప్పాడు.

వ్యాఖ్య - రాజు తనకు తారసపడిన బాటసారి పేదవాడే అయినప్పటికీ అతడు పలకరించిన తీరుతో అతడు మంచి సంస్కారవంతుడని గ్రహించి అతణ్ణి సముచితంగా పలకరించి ఒక రాజుగా క్రొత్త విషయాలు తెలుసుకోవటంలో తన ఉత్సుకతని వెల్లడించాడు.

గద్యం — **असावपि अपूर्वकौतुककथाकर्णनरसिक, श्रुयतां यद्येवम्! इत्यभिधाय सुखोपविष्टस्थास्य समीपे स्वयमुपविश्य कथयितुमारभत**

असौ अपि = అతడు కూడా

अपूर्व कौतुक कथा आकर्णन रसिक! = క్రొత్త విషయాలను వినటంలో రశికుడవైన, ఉత్సుకత కల్గిన ఓ రాజా!

यदि एवम् = అలాగైనట్లయితే ,**श्रूयताम्** = వినండి!

इति अभिधाय = అని విన్నవించి

सुख उपविष्टस्य अस्य समीपे = సుఖాసీనుడైన రాజు సమీపంలో

स्वयम् उपविश्य = తాను స్వయంగా కూర్చుని

कथयितुं आरभत = చెప్పటం ప్రారంభించాడు.

భావం - అతడు కూడా క్రొత్త విషయాలను వినటంలో రశికుడవైన, ఉత్సుకత కల్గిన ఓ రాజా అలాగైనట్లయితే వినండి అని విన్నవించి, సుఖాసీనుడైన రాజు సమీపంలో తాను స్వయంగా కూర్చుని చెప్పటం ప్రారంభించాడు.

54. अस्ति स्वर्ग समः समस्तजगतां सेव्यत्वसंख्याग्रणी
देशो दक्षिणदिङ्ग्मुखस्य तिलकः स्त्रीपुंसरत्नाकरः।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

यस्मिंस्त्यागमहोत्सव्यसनिभिर्धन्यैरशून्या जनै

रुद्देशाः स्पृहणीयभावभरिताः कं नोत्सुकं कुर्वते।।

पदविभागः – अस्ति, सवर्ग समः, समस्तजगताम्, सेव्यत्व, संख्या, अग्रणीः, देशः, दक्षिण दिक् मुखस्य, तिलकः, स्त्रीपुंसरत्नाकरः, यस्मिन्, त्याग, महोत्सव, व्यसनिभिः, धन्यैः, अशून्याः, जनैः, उद्देशा, स्पृहणीय भाव भरितैः, कम्, न, उत्सुकम्, कुर्वते

समस्तजगताम्	జగత్తంతటిలో
सेव्यत्व संख्या	గొప్పగా గణింపతగిన
दक्षिण दिक् मुखस्य तिलकः	దక్షిణదిశానాయిక ముఖ తిలకంగా,
स्त्रीपुंसरत्नाकरः	స్త్రీ పురుష రత్నాల సాగరంగా,
त्याग महोत्सव	త్యాగాన్ని మాత్రమే మహోత్సవంగా భావించే
व्यसनिभिः	వ్యసనపరులతో,
अशून्याः	ఏమీ లేనివారుగా ఉండని
जनैः धन्यैः	ధన్యులైన జనులతో,
यस्मिन् उद्देशा	ఎందలి స్థానాలు
स्पृहणीय भाव	కోరుకోతగిన భావాలతో
भरितैः	నిండియున్నదో అట్టి
सवर्ग समः	స్వర్గంతో సమానమైన
अग्रणीः देशः अस्ति	అగ్రగణ్యమైన దేశం ఉన్నది. (విదర్భ - అట్టి దేశం)
कम् उत्सुकम्	ఎవరిని ఉత్సుకతతో నిండినవారిగా
न कुर्वते	చేయదు

భావం – జగత్తంతటిలో గొప్పగా గణింపతగిన దక్షిణదిశానాయిక ముఖ తిలకంగా, స్త్రీ పురుష రత్నాల సాగరంగా, త్యాగాన్ని మాత్రమే మహోత్సవంగా భావించే వ్యసనపరులతో, ఏమీ లేనివారుగా ఉండని ధన్యులైన జనులతో, ఎందలి స్థానాలు కోరుకోతగిన భావాలతో నిండియున్నవో అట్టి స్వర్గంతో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సమానమైన అగ్రగణ్యామైన దేశం ఉన్నది. (విదర్భ - అట్టి దేశం) ఎవరిని ఉత్సుకతతో నిండినవారిగా చేయదు

విశ్లేషణ – విదర్భ దేశం విశిష్టంగా వర్ణించబడింది. దేశం కోసం త్యాగం చేయటమే వ్యసనమని ఆ దేశవాసుల దేశభక్తిని వర్ణించటం జరిగింది. ఏమీ లేనివారుగా ఉండని జనులు అనటంలో అక్కడ కల్గినవారందరూ దానశీలురిగా తెల్పటం జరిగింది. त्यागमहोत्सवम् అనటంలో రూపకాలంకారం ప్రయోగింపబడింది. कम् उत्सुकं न कुर्वते? అన్న ప్రయోగంలో అర్థాపత్తి అలంకార ప్రయోగాన్ని గమనించవచ్చు. स्वर्ग समः అని ఉపమాలంకార ప్రయోగం కూడా చేయబడింది. శార్దూలవిక్రీడితం ఛందస్సు .

గద్యం – **कथं चासौ न प्रशस्यते. यत्र त्रिपुरपुरन्ध्रिरोध्रतिलकहारिणा हरिविरिञ्चि चूडामणिमरीचिचक्रचकोरचुम्बितचरणनखचन्द्ररुचि निचयेन भगवता सेव्यते सेव्यतयाऽपहसित कैलासश्रीः श्रीशैलः शूलपाणिना.**

यत्र = ఎక్కడైతే

कैलासश्रीः अपहसित = కైలాసపర్వత శోభను అపహాస్యం చేసే

श्रीशैलः = శ్రీశైలం

सेव्यतया = అద్భుతమైన ఆశ్రయమైనదో,

त्रिपुर पुरन्ध्रि = త్రిపురాసురుని భార్యల

रोध्र तिलक = ఎర్రని తిలకమును, **हारिणा** = హరించిన

भगवता शूलपाणिना = శూలపాణియైన భగవానునిచే

सेव्यते = అలంకరింపబడిందో,

चरण नख चन्द्र रुचि निचयेन = ఎవరి పాదాలగోళ్ళ చంద్రకాంతుల పుంజాలను

हरि विरिञ्चि चूडामणि मरीचि चक्र = విష్ణువు, బ్రహ్మల శిరోభూషణాల

In Public domain. Digitization Muthulakshmi Research Academy

चकोर चुम्बित = చకోరాలవలె చుంబిస్తూ ఉంటుందో,

कथं च असौ न प्रशस्यते = ఆ దేశం ఏ విధంగా ప్రశంసనీయం కాదు?

భావం – ఎక్కడైతే, కైలాసపర్వతపు శోభను అపహాస్యం చేస్తున్న శ్రీశైలం అద్భుతమైన ఆశ్రయమైనదో, త్రిపురాసురుని భార్యల ఎర్రని తిలకమును హరించిన శూలపాణియైన భగవానునిచే (శంకరునిచే) అలంకరింపబడిందో, ఎవరి (ఆ శంకరుని) పాదాలగోళ్ళ చంద్రకాంతుల పుంజాలను విష్ణువు, బ్రహ్మల శిరోభూషణాల కిరణసముదాయం చకోరంవలె చుంబిస్తూ ఉంటుందో, ఆ దేశం ఏ విధంగా ప్రశంసనీయం కాదు?

వ్యాఖ్య – విష్ణువు, బ్రహ్మలు కూడా శంకరుని పాదాలకి నమస్కరిస్తారని సూచించబడింది. శ్రీశైలం అప్పటికాలంలో విదర్భప్రాంతంలోనిదని కూడా తెలుస్తూంది.

గద్యం – यत्र च विकचविविधवनविहार सुरभिसमीरणान्दोलित कदलीदलव्यजन-वीज्यमाननिधुवनविनोदखेदविद्रणनिद्रालु द्रविडमिथुनसनाथपरिसराः सरसघननिचुलतलचलञ्चकोर चक्रवाककुलकपिञ्जलमयूरहारिणयो नाकलोककमनीयतां कलयन्ति कलमकेदारसाराः सरससहकारकारस्कराः कावेरीतीरभूमयः.

यत्र च = ఎక్కడైతే, विकच = వికసించిన

विविध वन विहार = వివిధములైన వనాలలో విహరించే

सुरभि समीरणा = సుగంధభరిత వాయువులచే

आन्दोलित कदलीदल = కదల్చబడిన అరటి ఆకుల

व्यजन वीज्यमान = విసనకర్రలచే వీయబడిన

निधुवन विनोद खेद = రతిక్రీడా వినోదంతో సొమ్మసిల్లి

विद्रण = కోలుకున్న, निद्रालु = నిద్ర వస్తున్నట్లున్న

द्रविड मिथुन = ద్రవిడ జంటలతో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सनाथ परिसराः = పరిసరాలన్నీ నిండియున్నాయి.

सरस घन निचुल तल = రసభరితాలైన, ఘనమైన నిచుల (ఎర్రగన్నేరు) వృక్షాల క్రింద

चलत् चकोर चक्रवाक कुल कपिञ्जल मयूर हारिणयः = సంచరిస్తున్న చకోర, చక్రవాక, కపింజల (కవుజు/తిత్తిరి), నెమళ్ళు వంటి పక్షులు మనస్సును దోచుకుంటున్నాయి

नाकलोक कमनीयताम् = స్వర్గలోకపు సౌందర్యాన్నీ,

कलम केदारसाराः = కలమ ధాన్యాన్ని పండించే మహత్వపూర్ణమైన పంటభూములనూ,

सरस सहकार = రసభరిత మధుర మామిడి, **कारस्कराः** = వృక్షాలనూ

कावेरी तीरभूमयः = కావేరీతీర భూములు , **कलयन्ति** = సృష్టిస్తున్నాయి.

భావం – ఎక్కడైతే వికసించిన వివిధములైన వనాలలో విహరించే సుగంధభరిత వాయువులచే కదల్చబడిన అరటి ఆకుల విసనకర్రలచే వీయబడిన రతిక్రీడావినోదంతో సొమ్మసిల్లి కోలుకున్న నిద్ర వస్తున్నట్లున్న ద్రవిడ జంటలతో పరిసరాలన్నీ నిండియున్నాయి. రసభరితాలైన, ఘనమైన నిచుల (ఎర్రగన్నేరు) వృక్షాల క్రింద సంచరిస్తున్న చకోర, చక్రవాక, కపింజల (కవుజు/తిత్తిరి), నెమళ్ళు వంటి పక్షులు మనస్సును దోచుకుంటున్నాయి. స్వర్గలోకపు సౌందర్యాన్నీ, కలమ ధాన్యాన్ని పండించే మహత్వపూర్ణమైన పంటభూములనూ, రసభరిత మధుర మామిడి వృక్షాలనూ కావేరీతీర భూములు సృష్టిస్తున్నాయి.

किं बहुना

> **55. अस्तु स्वस्ति समस्तरत्ननिधये श्रीदक्षिणस्यै दिशे**
> **स्वर्गस्पर्धिसमृद्धये हृदय हृद्य गोदावरीरोधसे |**
> **यत्र त्रस्तकुरङ्गकार्भकदृशः संभोगलीलाभुवः**
> **सौख्यस्यायतनं भवन्ति रसिकाः कंदर्पशस्त्रं स्त्रियः।।**

पदविभागः – **अस्तु, स्वस्ति, समस्तरत्ननिधये, श्रीदक्षिणस्यै दिशे,**

In Public domain. Digitization Muthulakshmi Research Academy

स्वर्गस्पर्धिसमृद्धये, हृदय हृद्, गोदावरीरोधसे, यत्र, त्रस्त, कुरङ्गक, अर्भक, दृशः, संभोगलीलाभुवः, सौख्यस्य आयतनम्, भवन्ति, रसिकाः, कंदर्पशस्त्रम्, स्त्रियः.

किं बहुना	ఎక్కువ ఏమున్నది
यत्र कुरङ्गक अर्भक	ఎక్కడ లేడిపిల్లలవంటి
त्रस्त दृशः	భయవిహ్వలనేత్రాలు కల్గి
संभोगलीलाभुवः	సంభోగలీలను ఉత్పత్తిచేసే భూమియో,
रसिकाः स्त्रियः	రశికులైన స్త్రీలు
सौख्यस्य आयतनम्	సకలసౌఖ్యాలకూ ఆలవాలము,
कंदर्पशस्त्रम् भवन्ति	మన్మధశస్త్రా లు అవుతారో (అట్టి)
स्वर्गस्पर्धिसमृद्धये	సమృద్ధిలో స్వర్గంతో పోటీపడే
हृदय हृद् गोदावरीरोधसे	హృద్యమైన గోదావరీతటాలతో ఉన్న
श्रीदक्षिणस्यै दिशे	దక్షిణ దిశకు
स्वस्ति अस्तु	మంగళమగుగాక

భావం – ఇంకా ఎక్కువ ఏమున్నది ఎక్కడ లేడిపిల్లలవంటి భయవిహ్వలనేత్రాలు కల్గి సంభోగలీలను ఉత్పత్తిచేసే భూమియో, రశికులైన స్త్రీలు సకలసౌఖ్యాలకూ ఆలవాలము, మన్మధశస్త్రా లు అవుతారో, (అట్టి) సమృద్ధిలో స్వర్గంతో పోటీపడే హృద్యమైన గోదావరీతటాలతో ఉన్న దక్షిణ దిశకు మంగళమగుగాక శార్దూలవిక్రీడితం ఛందస్సు.

గద్యం – तत्र प्रणतसुरासुरशिरःशोणमरीचिचयबहलकुङ्कुमानुलेप पल्लवितपादारविन्दद्वयस्य क्रौञ्चभिदो भगवतः सुगन्धिगन्धमादनाधिवासिनस्कन्द्देवस्य दर्शनार्थमितो गतवानस्मि. तस्माच्च निवर्तमानेन क्वचिदेकस्मिन्नध्वरोधिनि न्यग्रोधपादप तले दीर्घाध्वश्रान्तेन विश्राम्यता मया श्रूयतां यदाश्चर्यमालोकितम्।

इतः = ఇక్కణ్ణుంచి

सुगन्धि गन्धमादनाधिवासिनः = సుగంధభరిత గంధమాదనపర్వతవాసియైన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

क्रौञ्चभिदः = క్రౌంచపర్వతాన్ని చేదించిన

भगवतः स्कन्देवस्य दर्शनार्थम् = భగవానుడు కార్తికేయుని దర్శనార్థం

गतवान् अस्मि = వెళ్ళి ఉన్నాను.

तत्र = అక్కడ,   प्रणत = సాష్టాంగప్రణామం చేస్తుండగా

पल्लवित = లేత ఆకులవంటి

पादारविन्दद्वयस्य = పాదారవిందద్వయంపై

सुर असुर शिरः = సురాసురుల శిరస్సులనుండి

शोण मरीचिचय = ఎర్రని కాంతిపుంజములు

बहल कुङ्कमानुलेप = చిక్కని కుంకుమాలేపనం చేసాయి.

तस्मात् च निवर्तमानेन = అక్కణ్ణుంచి తిరిగివస్తున్నపుడు

क्वचित् = ఒకానొక ప్రదేశంలో

अध्वरोधिनि = మార్గానికి అవరోధంగా ఉన్న

एकस्मिन् न्यग्रोधपादपतले = ఒక వటవృక్షం క్రింద

दीर्घाम् अध्व श्रान्तेन = దూరమార్గం వలన కల్గిన అలసటతో

विश्राम्यता मया = విశ్రమిస్తున్న నాచేత

यद् आश्चर्यम् आलोकितम् = ఏ ఆశ్చర్యకరమైన విశేషం అవలోకించబడిందో

श्रूयताम् = వినండి.

భావం — ఇక్కణ్ణుంచి సుగంధభరిత గంధమాదనపర్వతవాసియైన, క్రౌంచపర్వతాన్ని చేదించిన కార్తికేయుని దర్శనార్థం వెళ్ళి ఉన్నాను. అక్కడ సాష్టాంగప్రణామం చేస్తుండగా లేత ఆకులవంటి పాదారవిందద్వయంపై సురాసురుల శిరస్సులనుండి ఎర్రని కాంతిపుంజములు చిక్కని కుంకుమాలేపనం చేసాయి. అక్కణ్ణుంచి తిరిగి వస్తున్నపుడు ఒకానొక ప్రదేశంలో మార్గానికి అవరోధంగా ఉన్న ఒక వటవృక్షం క్రింద దూరమార్గం వలన కల్గిన అలసటతో విశ్రమిస్తున్న నాచేత ఏ ఆశ్చర్యకరమైన విశేషం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అవలోకించబడిందో వినండి.

వ్యాఖ్య ఎర్రని కిరణాలు కుంకుమలేపనంగా ఆరోపించటం రూపకాలంకారప్రయోగం.

గద్యం — अतिललितपदविन्याससारसाधुसिन्धुरवधूस्कन्धमधिरुढा, प्रोढ्सखीसहायप्राया, प्रान्तपतच्चारुचामरमरुन्नर्तितालकवल्लरी, कर्णकुवलयालंकारघारिणी, रुचिररुचिमच्चरणनुपूरा, पुरः सरसरागगान्धर्विक कण्ठकन्दरविनिःसश्त्सरसगीतप्रेङ्खोलनप्रयोगेषु दत्तावधाना, नेत्रे मनाङ्ग्मीलयन्ती ध्रियमाणमायूरातपत्र मण्डला, मण्डलितमदनचाप चक्रवक्रभ्रूः, भूपालपुत्रिका कापि क्वापि कुतोऽप्युच्चलिता तदेव न्यग्रोधपादप च्छायामण्डपमशिश्रियत्।

अति ललित पदविन्यास सार = అతి మృదువైన పదవిన్యాస సారంతో

साधु = చక్కగా శిక్షణనందిన, सिन्धुर वधू = ఆడ ఏనుగు

स्कन्धम् अधिरुढा = వీపుపై అధిరోహించి ఉంది.

प्रोढ्सखी = ప్రౌఢవయస్కులైనవారు

सहाय प्राया = సహాయకులుగా ఉన్నారు.

चारु चामर मरुत् = సుందరమైన చామరాలతో వీస్తున్న గాలికి

प्रान्त पतत् = నొసటిపై పడుతున్న

नर्तित अलकवल्लरी = ముంగురులు నాట్యం చేస్తున్నాయి.

कर्ण कुवलय अलङ्कार घारिणी = కర్ణాలకు నీలికలువలను అలంకారంగా ధరించినది.

रुचिर रुचिमत् चरण नुपूरा = పాదభూషణాలు అందంగానూ, ప్రకాశవంతంగానూ ఉన్నాయి.

पुरःसर सराग = మధురమైన స్వరాలతో గానం చేస్తున్న

गान्धर्विक = గంధర్వ సంగీతకారుల

In Public domain. Digitization Muthulakshmi Research Academy

कण्ठकन्दर विनिःसरत् = గళసీమనుండి వెలువడుతున్న

सरस सङ्गीत प्रेङ्खोलन प्रयोगेषु = సరస సంగీతలహరుల ప్రయోగములందు

दत्त अवधाना = ఏకాగ్రత ఉంచినదై

नेत्रे मनाक् मीलयन्ती = నేత్రాలను అర్ధనిమీలితం చేసింది.

मायूर आतपत्रमण्डला = నెమలి ఈకలతో చేసిన గొడుగును

ध्रियमाण = పట్టుకుని ఉంది.

मदनचापचक्र = మన్మధుని చాపము వలె

मण्डलित = వంపు తిరిగిన , वक्रभ्रूः = కనుబొమలను కల్గియుంది.

कुतः अपि = ఎక్కణ్ణుంచో , क्वा अपि = ఎక్కడికో

उच्चलिता = బయల్దేరిన, कापि भूपालपुत्रिका = ఎవరో రాజకుమారి

तदेव न्यग्रोध पादपच्छाया मण्डपम् = అదే వటవృక్షపు నీడలోని మంటపాన్ని

अशिश्रियत् = ఆశ్రయించింది.

భావం – ఎక్కణ్ణుంచో ఎక్కడికో బయల్దేరిన ఎవరో రాజకుమారి అదే వటవృక్షపు నీడలోని మంటపాన్ని ఆశ్రయించింది. ఆమె అతి మృదువైన పదవిన్యాస సారంతో చక్కగా శిక్షణనందిన ఆడ ఏనుగు వీపుపై అధిరోహించి ఉంది. ప్రౌఢవయస్కులైనవారు ఆమె సహాయకులుగా ఉన్నారు. సుందరమైన చామరాలతో వీస్తున్న గాలికి నొసటిపై పడుతున్న ముంగురులు నాట్యం చేస్తున్నాయి. కర్ణాలకు నీలికలువలను అలంకారంగా ధరించినది. పాదభూషణాలు అందంగానూ, ప్రకాశవంతంగానూ ఉన్నాయి. మధురమైన స్వరాలతో గానం చేస్తున్న గంధర్వ సంగీతకారుల గళసీమనుండి వెలువడుతున్న సరస సంగీతలహరుల ప్రయోగములందు ఏకాగ్రత ఉంచినదై నేత్రాలను అర్ధనిమీలితం చేసింది. నెమలి ఈకలతో చేసిన గొడుగును పట్టుకుని ఉంది. మన్మధుని చాపము వలె వంపు తిరిగిన కనుబొమలను కల్గియుంది.

तां चालोक्य चिन्तितवानस्मि विस्मितमनाः

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

56. किं लक्ष्मीः स्वयमागता मुररिपोर्देवस्य वक्षस्थला-
त्कोपात्पत्युरुतावतारमकारोद्देवी भवानी भुवि ।
श्यामाम्भोजसदृक्ष पक्ष्मलचलन्नेत्रामिमं पश्यतो
धातस्तात करोषि किं न बदने चक्षुःसहस्रं मम।।

पदविभागः – किम् लक्ष्मीः स्वयम् आगता मुररिपोः देवस्य वक्षस्थलात् कोपात् पत्युः उत अवतारम् अकारोत् देवी भवानी भुवि श्याम अम्भोज सदृक्ष पक्ष्मल चलन्नेत्राम् इमां पश्यतः धातः तात करोषि किं न वदने चक्षुः सहस्रम् मम.

तां च आलोक्य	ఆమెను చూసి
विस्मितमनाः	విస్మయం చెందిన మనస్సుతో
चिन्तितवान् अस्मि	ఆలోచించటం ప్రారంభించాను.
मुररिपोः देवस्य वक्षस्थलात्	భగవన్ మురారి వక్షస్థలం నుండి
स्वयम् लक्ष्मीः	స్వయంగా లక్ష్మీదేవియే
आगता किम्	వచ్చినదా
देवी भवानी	పార్వతీదేవి
पत्युः कोपात् उत	ఒకవేళ భర్తపై కోపంతో
भुवि	భూమిపైకి
अवतारम् अकारोत्	దిగివచ్చిందా
श्याम अम्भोज सदृक्ष पक्ष्मल	నీలికలువల వంటి కనుబొమలతో
चलत् नेत्राम्	చంచలమైన నేత్రాలను కల్గియున్న
इमां पश्यतः	ఈమెను చూడటానికి
धातः तात	ఓ సృష్టికర్తా తండ్రీ
मम वदने चक्षुः सहस्रम्,	నా వదనంలో వేయి నేత్రాలను
किं न करोषि	ఎందుకు సృష్టించలేదు

భావం – ఆమెను చూసి విస్మయం చెందిన మనస్సుతో ఆలోచించసాగాను. భగవన్ మురారి వక్షస్థలం నుండి స్వయంగా లక్ష్మీదేవియే వచ్చినదా పార్వతీదేవి ఒకవేళ భర్తపై కోపంతో భూమిపైకి దిగివచ్చిందా నీలికలువల

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వంటి కనుబొమలతో చంచలమైన నేత్రాలను కలిగియున్న ఈమెను చూడటానికి ఓ సృష్టికర్తా తండ్రీ నా వదనంలో వేయి నేత్రాలను ఎందుకు సృష్టించలేదు

వ్యాఖ్య రాజకుమారిని లక్ష్మీదేవి, పార్వతీదేవిలతో పోలుస్తూ వారేనా అని సందేహపడినట్లు చేసిన ప్రయోగం ఉపమా, సందేహ అలంకారాల సంకర ప్రయోగంగా గుర్తించవచ్చు. కనుక సందేహాలంకారం. శార్దూలవిక్రీడితం ఛందస్సు.

अपि च

57.इन्दोः सौन्दर्यमास्यं कलयति कमलस्पर्धिनी नेत्रपत्रे
कालिन्द्याः कुन्तलाली तुलयति विभवं भव्यभङ्गैस्तरङ्गैः।
तस्याः किं श्लाघ्यतेऽन्यत्सुभगगुणनिधेः काप्यपूर्वैव यस्याः
पुष्पेषोर्वैजयन्ती जयति युवजनोन्मादिनी यौवनश्रीः।।

पदविभागः – इन्दोः सौन्दर्यम् आस्यम् कलयति कमलस्पर्धिनी नेत्रपत्रे कालिन्द्याः कुन्तलाली तुलयति विभवम् भव्यभङ्गैस्तरङ्गैः तस्याः किं श्लाघ्यते अन्यत् सुभगगुणनिधेः कापि अपूर्वं इव यस्याः पुष्पेषोः वैजयन्ती जयति युवजन उन्मादिनी यौवनश्रीः

अपि च	ఇంకా
आस्यम्	ఆమె వదనం
इन्दोः सौन्दर्यम् कलयति	చంద్రుని సౌందర్యాన్ని పొందియున్నది.
कमलस्पर्धिनी नेत्रपत्रे	కనురెప్పలు కమలాలతో పోటీపడుతున్నాయి.
भव्यभङ्गैः कुन्तलाली	వంపులు తిరిగిన కురులు
कालिन्द्याः तरङ्गैः	యమునానదీ తరంగాలయొక్క
विभवम् तुलयति	వైభవంతో తులతూగుతున్నాయి.
युवजन उन्मादिनी	యువజనులను ఉన్మాదులను చేయటంలో
पुष्प ईषोः वैजयन्ती इव	పుష్పబాణునియొక్క పతాకం వలె
जयति	జయాన్ని పొందుతోంది.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

कापि अपूर्व	అంత అపూర్వమైన
यस्याः यौवनश्रीः	ఆమె యౌవనసంపదను
किं श्लाघ्यते अन्यत्	మరే విధంగా శ్లాఘించగలం

భావం – ఇంకా, ఆమె వదనం చంద్రుని సౌందర్యాన్ని పొందియున్నది. కమలాలతో పోటీపడుతున్న కనురెప్పలు రెపరెప కొట్టుకుంటున్నాయి. వంపులు తిరిగిన కురులు యమునానదీ తరంగాలయొక్క వైభవంతో తులతూగుతున్నాయి. యువజనులను ఉన్మాదులను చేయటంలో పుష్పబాణునియొక్క పతాకం వలె జయాన్ని పొందే అంత అపూర్వమైన ఆమె యౌవనసంపదను మరే విధంగా శ్లాఘించగలం

వ్యాఖ్య – इन्दोः सौन्दर्यम् आस्यम् कलयति అనటంలో నిదర్శనాలంకారం, యౌవనశ్రీ మన్మధుని పతాకమనే అభేద వర్ణనలో రూపకాలంకార ప్రయోగం చేయబడ్డాయి. స్రగ్ధరా ఛందస్సు. లక్షణం- మ్రభ్నైర్యాణాం త్రయేణ త్రిమునియతియుతా స్రగ్ధరా కీర్తితేయమ్

अपि च

58. आकारः स मनोहरः स महिमा तद्वैभवं तद्वयः
सा कान्तिः स च विश्वविस्मयकरः सौभाग्यभाग्योदयः।
एकैकस्य विशेषवर्णनविधौ तस्याः स एव क्षमो
यस्यास्मिन्नुरगप्रभोरिव भवेज्जिह्वासहस्रद्वयम्।।

पदविभागः – आकारः स मनोहरः स महिमा तत् वैभवम् तद्वयः सा कान्तिः स च विश्वविस्मयकरः सोभाग्यभाग्योदयः एकैकस्य विशेषवर्णनविधौ तस्याः स एव क्षमः यस्य अस्मिन् उरगप्रभोः इव भवेत् जिह्वासहस्रद्वयम्.

अपि च	ఇంకా
आकारः स मनोहरः	ఆ మనోహరమైన ఆకృతి
स महिमा	ఆ ఉన్నతత్వం
तत् वैभवम्	ఆ వైభవం
तद्वयः	ఆ వయస్సు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सा कान्तिः = ఆ ప్రకాశం
स च विश्वविस्मयकरः = నిజంగా విశ్వాన్ని విస్మయపరచే
तस्याः सौभाग्य भाग्योदयः = ఆమెయొక్క ఉదయించే ఈ సౌభాగ్యాలు
एकैकस्य = వీటిలో ఒక్కొక్కదానినీ
विशेषवर्णनविधौ = విశేషంగా వర్ణించాలంటే
यस्य अस्मिन् उरगप्रभोः इव = ఎవరికైతే సర్పరాజువలె
जिह्वासहस्रद्वयम् भवेत् = రెండువేల నాలుకలు ఉంటాయో
स एव क्षमः = అతడు మాత్రమే సమర్థుడు.

భావం – ఇంకా ఆ మనోహరమైన ఆకృతి, ఆ ఉన్నతత్వం, ఆ వైభవం, ఆ వయస్సు, ఆ ప్రకాశం, నిజంగా విశ్వాన్ని విస్మయపరచే ఆమెయొక్క ఉదయించే ఈ సౌభాగ్యాలు - వీటిలో ఒక్కొక్కదానినీ విశేషంగా వర్ణించాలంటే ఎవరికైతే సర్పరాజువలె రెండువేల నాలుకలు ఉంటాయో అతడు మాత్రమే సమర్థుడు.

వ్యాఖ్య – जिह्वासहस्रद्वयम् भवेत् అన్నచోట సంభావనాలంకారం, उरगप्रभोः इव అన్నచోట ఉపమాలంకారం ప్రయోగం కనిపిస్తుంది. ఈ రెంటినీ కలిపి చూస్తే ఇది సంకరాలంకారంగా కూడ గమనించవచ్చు. శార్దూలవిక్రీడితం ఛందస్సు.

గద్యం – सापि यथा त्वमिदानीं मामिह पृच्छसि तथार्धपथमिलितं कञ्चिदुदीचीनमध्वगं दक्षिणस्यां दिशि प्रस्थितमादरेण पृच्छन्ती मुहूर्तमिव तत्रैव विश्रमितुमारभत. श्रुतश्चायं मयापि तेन तस्याः पुरः कस्यचिदुदीच्यनरपतेः श्लाघ्ययमानकथावशेषालापः।

सा अपि = ఆమెకూడా

यथा त्वम् इदानीम् = ఏవిధంగా ఇప్పుడు నీవు

माम् इह पृच्छसि = నన్ను ఇక్కడ అడుగుతున్నావో,

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

तथा अर्धपथ मिलितम् = అదేవిధంగా మార్గమధ్యంలో కలిసిన

दक्षिणस्यां दिशि प्रस्थितम् = దక్షిణదిశకు ప్రయాణిస్తున్న

कम् चित् उदीचीनम् = ఒకానొక ఉత్తరప్రాంతవాసియైన

अध्वगम् = యాత్రికుని

आदरेण पृच्छन्ती = ఆదరంగా అడుగుతూంది.

तत्र एव = అక్కడే, मुहूर्तम् इव = ముహూర్తకాలం పాటు

विश्रमितुम् आरभत = విశ్రమించటం ప్రారంభించింది.

तस्याः पुरः = ఆమె సముఖంలో , श्लाघ्यमान = శ్లాఘింపతగిన

कस्य चित् = ఒకానొక

उदीच्य नरपतेः = ఉత్తరప్రాంతపు రాజుగురించి

तेन = ఆ ఉత్తరప్రాంత యాత్రికుని చేత

अयं कथा अवशेष आलापः = చెప్పబడుతున్నఆ కథలోని మిగిలినభాగం

मया अपि = నాచే కూడా , श्रुतः च = వినబడింది.

భావం – ఆమెకూడా ఏవిధంగా ఇప్పుడు నీవు నన్ను ఇక్కడ అడుగుతున్నావో, అదేవిధంగా మార్గమధ్యంలో కలిసిన దక్షిణదిశకు ప్రయాణిస్తున్న ఒకానొక ఉత్తరప్రాంతవాసియైన యాత్రికుని ఆదరంగా అడుగుతూంది. అక్కడే ముహూర్త కాలం పాటు విశ్రమించటం ప్రారంభించింది. ఆమె సముఖంలో శ్లాఘింపతగిన ఒకానొక ఉత్తరప్రాంతపు రాజుగురించి ఆ ఉత్తరప్రాంత యాత్రికుని చేత చెప్పబడుతున్న ఆ కథలోని మిగిలినభాగం నాచే కూడా వినబడింది.

59. तस्मिन्स्मितमुखे यूनि यूपदीर्घभुजद्वये।
ते धन्या न्यपतन्येषां कन्दर्पसदृशे दृशः।।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

पदविभागः –तस्मिन् स्मित मुखे यूनि यूपदीर्घ भुजद्वये ते धन्या न्यपतन् एषाम् कंदर्पसदृशो दृशः

कंदर्पसदृशो	మన్మథ సదృశమైన
तस्मिन् यूनि	ఆ యువకుని
स्मित मुखे	చిరునవ్వు ముఖమునందు,
यूपदीर्घ भुजद्वये	యూపస్తంభములవంటి పొడవైన భుజద్వయముపైన
एषाम् दृश	ఎవరి దృష్టి
न्यपतन्	పడుతుందో
ते धन्या	వారు ధన్యులు.

భావం – మన్మథ సదృశమైన ఆ యువకుని చిరునవ్వు ముఖమునందు, యూపస్తంభములవంటి పొడవైన భుజద్వయముపైన ఎవరి దృష్టి పడుతుందో వారు ధన్యులు.

किं बहुना

60. सा त्वं ग्रन्मथमञ्जरी स च युवा भृङ्गस्तवैवोचितः
श्लाघ्यं तद्भवतोः किमन्यदपरं किं त्वेतदाशास्महे ।
भाग्यैर्योग्यसमागमेन युवयोर्मानुष्यमाणिक्ययोः
श्रेयानस्तु विधेर्विचित्ररचनासङ्कल्पशिल्पश्रमः।।

पदविभागः –सा त्वं ग्रन्मथमञ्जरी स च युवा भृङ्गः तव एव उचितः श्लाघ्यम् तद् भवतोः किम् अन्यत् अपरम् किम् तु एतद् आशास्महे भाग्यैः योग्य समागमेन युवयोः मानुष्य माणिक्ययो श्रेयं अस्तु विधेः विचित्र रचना संकल्प शिल्पश्रमः.

किं बहुना	ఇంతకు మించి ఏమున్నది
सा त्वम्	నీవు (ఉత్తరప్రాంత యాత్రికుడు రాజకుమారితో)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

म्रन्मथमञ्जरी	మన్మథమంజరివి.
स च युवा भृङ्गः	ఆ యువకుడు తుమ్మెద.
तव एव	నీకుమాత్రమే
उचितः	ఉచితమైనవాడు.
तद् भवतोः	మీ ఇరువురి గురించి
किम् अन्यत् अपरम्	వేరే విధంగా ఇక ఏమని
श्लाघ्यम्	శ్లాఘింపగలం?
किं तु एतद् आशास्महे	కాని ఇంత మాత్రం ఆశిద్దాము.
भाग्यैः	భాగ్యవశాత్తూ
मानुष्य माणिक्ययो	మనుష్యులలో మాణిక్యముల వంటి
युवयोः	మీ ఇరువురి
योग्य समागमेन	యోగ్యమైన సమాగమంతో
विधेः विचित्र रचना	బ్రహ్మదేవుని అద్భుతమైన సృష్టిచేయాలనే
संकल्प शिल्पश्रमः	సంకల్పంతో ఆ శిల్పసిద్ధికై పడిన శ్రమ
श्रेयान् अस्तु	ఫలించి శుభమగుగాక

భావం – ఇంతకు మించి ఏమున్నది (ఉత్తరప్రాంత యాత్రికుడు రాజకుమారితో) నీవు మన్మథమంజరివి. ఆ యువకుడు తుమ్మెద. నీకుమాత్రమే ఉచితమైనవాడు. మీ ఇరువురి గురించి వేరే విధంగా ఇక ఏమని శ్లాఘింపగలం? కాని ఇంత మాత్రం ఆశిద్దాము. భాగ్యవశాత్తూ మనుష్యులలో మాణిక్యముల వంటి మీ ఇరువురి యోగ్యమైన సమాగమంతో బ్రహ్మదేవుని అద్భుతమైన సృష్టిచేయాలనే సంకల్పంతో ఆ శిల్పసిద్ధికై పడిన శ్రమ ఫలించి శుభమగుగాక శార్దూలవిక్రీడితం ఛందస్సు.

గద్యం **तन्न जाने स कः सुकृती तेन तस्याः श्रवणादेवोल्लसद्बहुलपुलकाङ्कुरोत्तम्भितांशुकायाः पुरो विस्तरेणैवं वर्णितः. न च मयापि विस्मयविस्मृतविवेकेन केयं कस्येयं कुत्र कुतो वा प्रस्थितेति प्रश्नाग्रह कृतः । केवलमदृष्टपूर्वरूपोत्पन्नाकस्मिकंकौतुकातिरेकास्तमित**

In Public domain. Digitization Muthulakshmi Research Academy

समस्तान्यव्यापारेणैकाग्रतया ग्रहनिरुद्धेनेवान्धेनेव मूकेनेव मूर्छितेनेव विषविघूर्णितेनेव स्तोभस्तम्भितेनेव गतायामपि तस्यां तेनाध्वनीनेन सह तत्रैव न्यग्रोधतरुतले सुचिरमासितमासीत्।

सः कः सुकृती = ఆ అదృష్టవంతుడెవరు

तत् न जाने = అన్నది నాకు తెలియదు.

तेन = అతడిచే (ఉత్తరప్రాంత యాత్రికుడు)

तस्याः पुरः = ఆమె సముఖంలో

विस्तरेण एवं वर्णितः = మొత్తం ఎంత సవిస్తరంగా వర్ణించబడిందంటే

श्रवणात् एव उल्लसत् बहुल पुलकाङ्कुरः = విన్నంతనే అనేక విధాలుగా పరచుకున్న పులకాంకురాల వలన

उद् स्तम्भित अंशुकायाः = ఆమె దుస్తులు పైకి లేచి ఉండిపోయాయి.

मया अपि च = నాచేత కూడా

विस्मय विस्मृत विवेकेन = విస్మయంతో నశించిన వివేకంతో

का इयम् = ఈమె ఎవరు?

कस्य इयम् = ఈమె ఎవరికి సంబంధించినది?

कुत्र कुतः वा प्रस्थिता = ఎక్కడికి ఎక్కణ్ణుంచి ప్రయాణిస్తూంది?

इति प्रश्न आग्रहः = అనే ప్రశ్నలు ప్రత్యేకించి

न कृतः = అడగబడలేదు.

केवलम् अदृष्ट पूर्व रूपा उत्पन्ना = కేవలం పూర్వం చూడని అద్భుతమైన రూపం కావటం చేత ఉత్పన్నమైన

आकस्मिक कौतुक अतिरेक = ఆకస్మికమైన అతి కుతూహలం చేత

अस्तामित = మాయమైపోయిన

समस्त अन्य व्यापारेण = అన్ని ఇతర వ్యాపారాలతో (చర్యలతో)

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

एकाग्रतया = ఏకాగ్రత చేత

ग्रह निरुद्धेन इव = దుష్టశక్తులు ఆవహించినట్లు,

अन्धेन इव = అంధుని వలె, मूकेन इव = మూగవాని వలె,

मूर्छितेन इव = మూర్ఛిల్లినవాని వలె,

विष विघूर्णितेन इव = విషప్రయోగంతో నిలకడ కోల్పోయినవాని వలె,

स्तोभ स्तम्भितेन इव = కట్టెలా స్తంభించినవాని వలె,

गतायाम् अपि तस्याम् = ఆమె వెళ్ళిపోయినా కూడ

तेन अध्वनीनेन सह = ఆ యాత్రికునితో

तत्र एव न्यग्रोध तरु तले = అక్కడే వటవృక్షం క్రిందనే

सुचिरम् आसितम् आसीत् = చాలాసేపు కూర్చుండిపోయాను.

భావం – ఆ అదృష్టవంతుడెవరు అన్నది నాకు తెలియదు. అతడిచే (ఉత్తరప్రాంత యాత్రికుడు) ఆమె సముఖంలో మొత్తం ఎంత సవిస్తరంగా వర్ణించబడిందంటే, విన్నంతనే అనేక విధాలుగా పరచుకున్న పులకాంకురాల వలన ఆమె దుస్తులు పైకి లేచి ఉండిపోయాయి. నాచేత కూడా విస్మయంతో నశించిన వివేకంతో ఈమె ఎవరు? ఈమె ఎవరికి సంబంధించినది? ఎక్కడికి ఎక్కణ్ణుంచి ప్రయాణిస్తూంది? అనే ప్రశ్నలు ప్రత్యేకించి అడగబడలేదు. కేవలం పూర్వం చూడని అద్భుతమైన రూపం కావటం చేత ఉత్పన్నమైన ఆకస్మికమైన అతి కుతూహలం చేత మాయమైపోయిన అన్ని ఇతర వ్యాపారాలతో (చర్యలతో) ఏకాగ్రత చేత దుష్టశక్తులు ఆవహించినట్లు, అంధుని వలె, మూగవాని వలె, మూర్ఛిల్లినవాని వలె, విషప్రయోగంతో నిలకడ కోల్పోయినవాని వలె, కట్టెలా స్తంభించినవాని వలె, ఆమె వెళ్ళిపోయినా కూడ ఆ యాత్రికునితో కూడి అక్కడే వటవృక్షం క్రిందనే చాలాసేపు కూర్చుండిపోయాను.

గద్యం – तदायुष्मन्नेष कथितः स्ववृत्तान्तः. तस्यां दिशि तया सकलजगत्

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ज्योत्स्नया, अस्मिन्नपि देशे निःशेषजननयनकुमुदेन्दुना त्वया दृष्टेन, दृष्टं यद् द्रष्टव्यम्, अभूच्च मे शलाध्यं जन्म | जाते कृतार्थे चक्षुषी । संपन्नः सफलः परिभ्रमणप्रयासः. तदिदानीं किमन्यत्, अनुमन्यस्व स्वविषयगमनाय माम् इत्यभिधाय व्यरंसीत्।

तद् आयुष्मन् = కనుక ఓ ఆయుష్మంతుడా!

एष कथितः स्ववृत्तान्तः = నా స్వంత వృత్తాంతమంతా చెప్పాను.

तस्यां दिशि = ఆ దిశలో

सकल जगत् ज्योत्स्नया तया = సకల జగత్తుకీ వెన్నెల అయిన ఆమెచే

अस्मिन् अपि देशे = ఇప్పుడు ఈ ప్రాంతంలో

निःशेष जन नयन कुमुदेन्दुना त्वया दृष्टेन = సకల జనుల నయనాలకీ నీలికలువలకు చంద్రుని వంటి నిన్ను చూడటం చేత

यद् द्रष्टव्यम् दृष्टम् = ఏదైతే చూడవలసియున్నదో అది చూడబడింది.

मे जन्म शलाध्यम् अभूत् च = నా జన్మ చరితార్థమయింది.

चक्षुषी कृतार्थे जाते = నా కళ్ళు కూడ సార్థకమయ్యాయి.

संपन्नः सफलः परिभ्रमण प्रयासः = యాత్రలకై పడిన ప్రయాస సంపన్నం, సఫలం అయింది.

तत् इदानीं किम् अन्यत् = ఇంతకంటె ఇంకేమి కావాలి?

स्वविषय गमनाय = నా స్వంతఊరికి వెళ్ళటానికి

माम् अनुमन्यस्व = నాకు అనుమతినివ్వండి.

इति अभिधाय व्यरंसीत् = అని చెప్పి నిశ్శబ్దం వహించాడు.

భావం — కనుక ఓ ఆయుష్మంతుడా! నా స్వంతవృత్తాంతమంతా చెప్పాను. ఆ దిశలో సకల జగత్తుకీ వెన్నెలఅయిన ఆమెనూ, ఇప్పుడు ఈ ప్రాంతంలో సకల జనుల నయనాలకీ నీలికలువలకు చంద్రుని వంటి నిన్ను చూడటం చేత ఏదైతే చూడవలసియున్నదో అది చూడబడింది. నా జన్మ చరితార్థమయింది.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

నా కళ్ళు కూడ సార్థకమయ్యాయి. యాత్రలకై పడిన ప్రయాస సంపన్నం, సఫలం అయింది. ఇంతకంటె ఇంకేమి కావాలి? నా స్వంతఊరికి వెళ్ళటానికి నాకు అనుమతి నివ్వండి. అని చెప్పి నిశ్శబ్దం వహించాడు.

राजाप्येतदाकर्ण्य चिन्तितवान्

61. स्त्रीमाणिक्यमहाकरः स विषयः पान्थोऽप्ययं तथ्यवा-
ग्व्यापारोऽपि विधेर्विचित्ररचनस्तत्किं न संभावयते ।
किं त्वाश्चर्यमदृष्टरूपविभवाप्याकर्ण्यमाना सती
कान्तेत्युन्नतचेतसोऽपि कुरुते नाम्नैव निम्नं मनः।।

पदविभागः – स्त्री माणिक्य महा आकरः स विषयः पान्थः अपि अयम् तथ्यवाक् व्यापारः अपि विधेः विचित्र रचनः तत् किं न संभावयते. किं तु आश्चर्यम् अदृष्ट रूप विभवा अपि आकर्ण्यमाना सती कान्ता इति उन्नत चेतसः अपि कुरुते नाम्ना एव निम्नं मनः.

राजा अपि एतद् आकर्ण्य	రాజు కూడ ఇది విని
चिन्तितवान्	ఆలోచించసాగాడు
स विषयः.	ఆ దేశం
स्त्री माणिक्य महा आकरः	మాణిక్యాలవంటి స్త్రీలకు మహానిలయం.
अयम् पान्थः अपि तथ्यवाक्	ఈ బాటసారి కూడ సత్యమే పలికేవాడు
विधेः व्यापारः अपि	సృష్టికర్తయొక్క చేష్ట కూడ
विचित्र रचनः	అద్భుతాలని సృష్టించటమే
तत् किं न संभावयते	అది ఎందుకు సంభవం కాదు
किं तु आश्चर्यम्	కాని ఆశ్చర్యం
अदृष्ट रूप विभवा अपि	ఆమె రూప వైభవం చూడబడనప్పటికీ
कान्ता इति नाम्ना एव आकर्ण्यमाना सती	ఆ కాంత పేరు విన్నంతమాత్రాన్నే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

उन्नत चेतसः अपि	ఉన్నతమైన చిత్తం అయనప్పటికీ
मनः निम्नं कुरुते	మనస్సుని కృంగదీస్తూంది.

భావం – రాజు కూడ ఇది విని ఆలోచించసాగాడు. ఆ దేశం మాణిక్యాలవంటి స్త్రీలకు మహానిలయం. ఈ బాటసారి కూడ సత్యమే పలికేవాడు. సృష్టికర్తయొక్క చేష్ట కూడ అద్భుతాలని సృష్టించటమే అయినప్పుడు అది ఎందుకు సంభవం కాదు కాని ఆశ్చర్యం రూప వైభవం చూడబడనప్పటికీ ఆ కాంత పేరు విన్నంతమాత్రాన్నే ఉన్నతమైన చిత్తం అయనప్పటికీ మనస్సుని కృంగదీస్తూంది. శార్దూలవిక్రీడితం ఛందస్సు

तथा हि

62. नो नेत्राञ्जलिना निपीतमसकृत्तस्याः स्वरुपामृतं
नो नामान्वयपल्लवोऽपि च मया कर्णावतंसीकृतः।
चित्रं चुम्बति चुम्बकाश्मकमयो यद्वद्बलाद्दूरत-
स्तद्वत्तर्जितधैयमेतद्पि मे तसयां मनो धावति ।।

पदविभागः – नो नेत्राञ्जलिना निपीतम् असकृत् त्तस्याः स्वरुपामृतम् नो नाम अन्वय पल्लवः अपि च मया कर्णा अवतंसीकृतः चित्रं चुम्बति चुम्बकाश्मकम् अयः यद्वत् बलात् दूरतः तद्वत् तर्जित धैयम् एतद्पि मे तसयां मनः धावति

तथा हि	అలాగే
त्तस्याः स्वरुपामृतम्	ఆమె అమృతరూపం
नेत्राञ्जलिना असकृत्	నా నేత్రాంజలులతో అనేకమార్లు
नो निपीतम्	గ్రోలబడలేదు.
नाम अन्वय पल्लवः अपि	లేచివురాకు వంటి పేరు కూడ
नो च मया कर्णा अवतंसीकृतः	నా కర్ణములచేత అలంకరింపబడలేదు
चित्रं	ఆశ్చర్యం
यद्वत् चुम्बकाश्मकम्	ఏ విధంగా అయస్కాంతం
बलात् दूरतः	దూరంనుంచే బలంగా
चुम्बति अयः	ఇనుమును ఆకర్షిస్తుందో
त्द्वत् तर्जित धैयम्	అదేవిధంగా ధైర్యాన్ని (స్థిమితాన్ని)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కోల్పోయిన

एतद्विप मे मनः — ఈ నా మనస్సు

तसयां धावति — ఆమెవైపే పరుగులు తీస్తూంది.

భావం – అలాగే ఆమె అమృతరూపం నా నేత్రాంజలులతో అనేకమార్లు గ్రోలబడలేదు. లేచివురాకు వంటి పేరు కూడ నా కర్ణములచేత అలంకరింపబడలేదు. ఆశ్చర్యం ఏ విధంగా అయస్కాంతం దూరంనుంచే బలంగా ఇనుమును ఆకర్షిస్తుందో, అదేవిధంగా ధైర్యాన్ని (స్థిమితాన్ని) కోల్పోయిన ఈ నా మనస్సు ఆమెవైపే పరుగులు తీస్తూంది.

వ్యాఖ్య – स्वरुपामृतम्, नेत्राञ्जलि, नामान्वयपल्लवः అనే ప్రయోగాల్లో రూపకాలంకారం ఉపయోగించబడింది. ఆమెను గురించి తెలుసుకోవాలనే ఆతృతతో మనస్సు ఆమెవైపు పరుగులు తీస్తూందనే భావంలో విభావనాలంకారప్రయోగముంది. అయస్కాంతం ఇనుమును ఆకర్షించటంతోపోలిక చెప్పటంలో ఉపమాలంకార ప్రయోగం ఈ రెండూ కలిపి భావిస్తే సంకరాలంకార ప్రయోగంగానూ గమనించవచ్చు. . శార్దూలవిక్రీడితం ఛందస్సు

గద్యం - सोऽयं दुर्लभेष्वनुरागः पुंसाम्, अज्वरमस्वास्थ्यम् , अदौर्गत्यं दौःस्थयम् , अविषास्वादनमाघूर्णनम् , असाध्वसं कम्पनम् , अनात्मविक्रयं पारवस्यम्, अजरं जाडयम् , अनिन्धनं ज्वलनम्, अलग्नग्रहमुन्मादनम् , अवात्यघातमुद्भ्रमणम्, अमौनं मोक्यम् , अहीनश्रुति बाधिर्यम् , अनष्टदृष्टिकमन्धत्वम् , अस्खलितमनोरथं मनःस्तम्भनम् , अमन्त्र आवेशः सर्वथा नमः सुस्थितजनदुर्जनाय मनोजन्मने, यस्यायमेवंविधो व्यापारः.

पुंसाम् = పురుషులకు

दुर्लभेषु = దుర్లభమైన విషయాలపై

सः अयं अनुरागः = అనురాగం ఇలాంటిది.

अज्वरम् अस्वास्थ्यम् = జ్వరం లేకుండానే అస్వస్థత,

अदौर्गत्यं दौःस्थयम् = పేదరికం లేకనే దుస్థితి,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

अविषास्वादनम् आघूर्णनम् = విషాస్వాదనం చేయకనే తలతిరగటం,

असाध्वसम् कम्पनम् = భయం లేకుడానే శరీరం కంపించటం,

अनात्म विक्रयम् पारवस्यम् = తనను విక్రయించుకోకనే పరులకు వశం కావటం,

अजरम् जाडयम् = వార్ధక్యం లేకనే మందత్వం,

अनिन्धनम् ज्वलनम् = ఇంధనం లేకనే జ్వలించటం,

अलग्नग्रहम् उन्मादनम् = దుష్టశక్తులు ఆవహించకనే ఉన్మాదనం,

अवात्यघातम् उद्भ्रमणम् = సుడిగాలి తగలకనే గింగిరాలు తిరగటం,

अमौनं मोक्यम् = మౌనం పాటించకనే మూగగా ఉండిపోవటం,

अहीनश्रुति बाधिर्यम् = వినికిడి హీనం కాకనే బధిరత్వం,

अनष्टदृष्टिकम् अन्धत्वम् = దృష్టికోల్పోకనే అంధత్వం,

अस्खलितमनोरथं मनःस्तम्भनम् = మనోరథం నెరవేరకపోవటం లేకున్నా మనోస్తంభనం,

अमन्त्र आवेशः = మంత్రప్రయోగం జరగకనే భూతాలావహించటం,

सुस्थित जन दुर्जनाय = సవ్యంగా స్థితమైయున్న జనులను దుర్జనులుగా

यस्य अयम् एवम् विधः व्यापारः = ఈ విధంగా చేయటం ఎవరి వ్యాపారమో

मनोजन्मने सर्वथा नमः = అట్టి మన్మధునికి (మనస్సులో జన్మించినవాడు) అన్నివిధాలా నమస్కారం.

భావం — పురుషులకు దుర్లభమైన విషయాలపై అనురాగం ఇలాంటిది. జ్వరం లేకుండానే అస్వస్థత, పేదరికం లేకనే దుస్థితి, విషాస్వాదనం చేయకనే తలతిరగటం, భయం లేకుడానే శరీరం కంపించటం, తనను విక్రయించుకోకనే పరులకు వశం కావటం, వార్ధక్యం లేకనే మందత్వం, ఇంధనం లేకనే జ్వలించటం, దుష్టశక్తులు ఆవహించకనే ఉన్మాదనం, సుడిగాలి తగలకనే గింగిరాలు తిరగటం, మౌనం పాటించకనే మూగగా ఉండిపోవటం,

 In Public domain. Digitization Muthulakshmi Research Academy
వినికిడి హీనం కాకనే బధిరత్వం, దృష్టికోల్పోకనే అంధత్వం, మనోరథం నెరవేరకపోవటం లేకున్నా మనోస్తంభనం, మంత్రప్రయోగం జరగకనే భూతాలావహించటం, సవ్యంగా స్థితమైయున్న జనులను దుర్జనులుగా మార్చటం, ఈ విధంగా చేయటం ఎవరి వ్యాపారమో
అట్టి మన్మధునికి (మనస్సులో జన్మించినవాడు) అన్నివిధాలా నమస్కారం.

గద్యం - **इत्यवधारयन्नवतार्य सर्वाङ्गेभ्यो भूषणानि तस्मै सदयमदात्. तैस्तैरालापैः स्थित्वा च कंचित्समयमिममथ यथाप्रस्थितं पान्थं कथमपि प्रेषयामास. स्वयमपि तत्कालान्तराल मिलितैर्नक्षत्रैरिव सार्द्रमृगशिरोहस्तैः सश्रवणचित्रकृत्तिकोपस्करवाहिभिः पापर्द्धिकप- रिजनैरनुगम्यमानो राजा निजावासमयासीत्।**

इति अवधारयन् अवतार्य = ఈ విధమైన ఆలోచనలను చేస్తూ

सर्वाङ्गेभ्यः भूषणानि = తన సర్వాంగభూషణాలనీ

तस्मै सदयमदात् = అతడికి ఎంతో దయతో ఇచ్చివేసాడు.

तैः तैः आलापैः च = ఆయా ప్రసంగాలతో

कंचित् समयम् = కొంత సమయం, **स्थित्वा** = ఉండిపోయి

इमम् पान्थम् अथ = అప్పుడు ఆ పథికుని

यथाप्रस्थितम् = ఆతడు బయల్దేరిన విధంగానే

कथम् अपि = ఏదోవిధంగా

प्रेषयामास = స్వయంగానే పంపించివేసాడు.

स्वयम् अपि = తాను స్వయంగా,

तत् काल अन्तराल = ఆ మధ్యకాలంలో

मिलितैः = (వేటాడి) పొందిన

स आर्द्र मृगशिरो = (రక్తంతో) తడిసిన మృగాల శిరస్సులను /

In Public domain. Digitization Muthulakshmi Research Academy

स आर्द्र मृगशिरो हस्तैः = ఆరుద్ర, మృగశిర, హస్త నక్షత్రాలతో

सश्रवण चित्र कृत्तिका उपस्कर = చెవులతో కూడిన విచిత్రమైన రంగులున్న చర్మాల వేట ఉపకరణాలను,

स श्रवण चित्र कृत्तिका उपस्कर = శ్రవణం, చిత్ర, కృత్తిక అనే ఆరు నక్షత్రాల సముదాయాలతో

हस्तैः वाहिभिः = చేతులతో మోసుకొస్తున్న

पापार्द्धिक परिजनैः = అధికపాపులయిన పరిజనులతో

नक्षत्रैः इव = నక్షత్రాలవలె, अनुगम्यमानः = అనుసరింపబడినవాడై

राजा निज आवासम् = రాజు తన ఆవాసానికి

अयासीत् = చేరుకున్నాడు.

భావం – ఈ విధమైన ఆలోచనలను చేస్తూ తన సర్వాంగభూషణాలనీ అతడికి ఎంతో దయతో ఇచ్చివేసాడు. ఆయా ప్రసంగాలతో కొంత సమయం ఉండిపోయి, అప్పుడు ఆ పథికుని ఆతడు బయల్దేరిన విధంగానే ఏదోవిధంగా పంపించివేసాడు. తాను స్వయంగా, ఆ మధ్యకాలంలో వేటాడి పొందిన (రక్తంతో) తడిసిన మృగాల శిరస్సులను, చెవులతో కూడిన విచిత్రమైన రంగులున్న చర్మాల వేట ఉపకరణాలను చేతులతో మోసుకొస్తున్న అధికపాపులయిన పరిజనులతో అనుసరింపబడినవాడై రాజు తన ఆవాసానికి చేరుకున్నాడు.

వ్యాఖ్య पापस्य ऋद्धिः पापार्द्धि (పాపాలసముదాయం). శబ్దసమానత్వం ఆధారంగా వేట ఉపకరణాలు, వేటాడిన మృగాల తలలను, నక్షత్రాలను స్ఫురింపజేయటం ద్వారా ఆ వ్యాధజనంతో అనుసరింపబడుతున్న రాజు నక్షత్రాలచే అనుసరింపబడుతున్న చంద్రునిలా ఉన్నాట్లు చమత్కరించబడింది. చంద్రునితోబాటు నక్షత్రగమనం సాధారణవిషయమే.

ततः प्रभृति च

63. हृद्योद्यानमरुत्तरङ्गितसरित्तीरे तरुणामध-

In Public domain. Digitization Muthulakshmi Research Academy

स्तल्पेऽनल्पसरोजिनीनवदलप्रायेऽपि खिन्नात्मनः।
धीरस्यापि मनाङ्ग्मनस्तृणकुटीकोणान्तराले बला-
ल्लग्नोऽस्येति विभाव्यते परवशैरङ्गैरनङ्गानलः।।

पदविभागः – हृद्य उद्यान मरुत् तरङ्गित सरित् तीरे तरुणाम् अधः तल्पे अनल्प सरोजिनी नवदलप्राये अपि खिन्न आत्मनः धीरस्य अपि मनाक् मनः तृणकुटी कोण अन्तराले बलात् लग्नः अस्य इति विभाव्यते परवशैः अङ्गैः अनङ्ग अनलः

ततः प्रभृति च	అప్పట్నుంచి,
हृद्य उद्यान मरुत्	హృద్యమైన ఉద్యానపు గాలుల వలన కదిలే
तरङ्गित सरित् तीरे	తరంగాలతో నిండిన నదీ తీరంలో
तरुणाम् अधः	వృక్షాలక్రింద
अनल्प सरोजिनी नवदलप्राये	అనేకమైన కమలదళములు
अपि	
तल्पे	పరచిన తల్పముపై
खिन्न आत्मनः	ఖిన్న మనస్కుడై ఉన్న,
धीरस्य अपि	ధీరుడైనప్పటికీ
परवशैः अङ्गैः	పరవశమైన అంగములచేత
अस्य मनः तृणकुटी	అతడి తృణకుటీరం వంటి మనస్సు
कोण अन्तराले	ఏదో ఒక మూలలో
मनाक्	ఒకించుక
अनङ्ग अनलः बलात् लग्नः	బలమైన కామాగ్ని రగుల్కొని ఉన్నది
इति विभाव्यते	అన్న భావన కలుగుతూంది.

భావం – అప్పట్నుంచి, హృద్యమైన ఉద్యానపు గాలుల వలన కదిలే తరంగాలతో నిండిన నదీ తీరంలో వృక్షాలక్రింద అనేకమైన కమలదళములు పరచిన తల్పముపై ఖిన్న మనస్కుడై ఉన్న, ధీరుడైనప్పటికీ పరవశమైన అంగములచేత అతడి తృణకుటీరం వంటి మనస్సు ఏదో ఒక మూలలో ఒకించుక బలమైన కామాగ్ని రగుల్కొని ఉన్నది అన్న భావన కలుగుతూంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వ్యాఖ్య – **मनस्तृणकुटी** ఇక్కడ రూపకాలంకరప్రయోగం చూడవచ్చు. . శార్దూలవిక్రీడితం ఛందస్సు.

एवमस्य

64. पुनरपि तद्भिज्ञान्पृच्छतः पान्थसार्थान्
प्रतिपथमथ यूनो यान्ति तस्य क्रमेण।
हरचरणसरोजद्वन्द्वमुद्राङ्कमौले
र्मदनमदनिवासा वासराः प्रावृषेण्याः।।

पदविभागः – पुनः अपि तद् अभिज्ञान् पृच्छतः पान्थ सार्थान् प्रतिपथम् अथ यूनः यान्ति तस्य क्रमेण। हर चरण सरोज द्वन्द्व मुद्रा अङ्क मौलेः मदन मदनिवासा वासराः प्रावृषेण्याः

एवम् अस्य	అతడి స్థితి ఇది
हर चरण सरोज द्वन्द्व मुद्रा	ఈశ్వరుని పాదారవింద ద్వయ చిహ్నం
अङ्क मौलेः	ముద్రితమైన శిరస్సు కల్గిన
तद् यूनः	ఆ యువకునియొక్క
मदन मदनिवासा	కామోద్రేకానికి నివాసమనే
प्रावृषेण्याः वासराः	వర్షాకాలపు రోజులు
प्रतिपथम्	ప్రతిమార్గంలోనూ
तद् अभिज्ञान्	ఆమెను తెలిసిన
पान्थ सार्थान्	యాత్రికుల సమూహాలని
पुनः अपि पृच्छतः	పదే అదే అడుగుతూనే
क्रमेण	క్రమంగా
यान्ति	గడచిపోతున్నాయి.

భావం – అతడి స్థితి ఇది. ఈశ్వరుని పాదారవింద ద్వయ చిహ్నం ముద్రితమైన శిరస్సు కల్గిన ఆ యువకునియొక్క కామోద్రేకానికి నివాసమైన వర్షాకాలపు రోజులు ప్రతిమార్గంలోనూ ఆమెను తెలిసిన యాత్రికుల సమూహాలని పదే పదే అడుగుతూనే క్రమంగా గడచిపోతున్నాయి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వ్యాఖ్య –త్రివిక్రమభట్టు ఈశ్వరభక్తుడు. हर चरण सरोज द्वन्द्वम् అనేది ఆయన ముద్ర. ఆయన తన ఈ ముద్రను ప్రతి ఉచ్ఛ్వాసాంతంలోనూ ఉపయోగిస్తారు. మాలినీ ఛందస్సు.

* * * * * * *

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Nalachampu – Annexure

శ్లోకాల్లో ఉపయోగించిన ఛందస్సు వివరాలు

వ. సం.	వృత్తం	లక్షణం	శ్లోకసంఖ్యలు
1	మాలినీ	न न म य य युतेयं मालिनी भोगि लोकैः	1, 2, 32, 0, 1, 6 .
2	అనుష్టుప్		3 to 1 , 1 , 1 , 20 to 2 , 33, 36, 2, .
3	శార్దూలవిక్రీడితం	सूर्याश्वैर्मसजस्तताःसगुरवः शार्दूलविक्रीडितम्	1 , 3 , 3 , 0, 1, to , 2 to 6, , 60 to 63.
	మందాక్రాంతా	मन्दाक्रान्ता जलधि षडगैर्म्भौ नतौ ताद् गुरू चेत्	1
	ఆర్యా		2 , 30, 31.
6	ఉపజాతి	अनन्तरोदीरित लक्ष्मभाजौ पादौ यदीयावुपजातयस्ताः	3 , 3 .
	శాలినీ	शालिन्युक्ता म्तौ त गौ गोब्धि लोकैः	3 .
	ద్రుతవిలంబితం	द्रुतविलंबितमाह नभौ भरौ	3.
	శిఖరిణీ	रसैरुद्रैश्छिन्ना य म न स भलागः शिखरिणी	.
10	స్రగ్ధర	म्रभ्नैर्यानां त्रयेण त्रिमुनि यतियुता स्रग्धरा कीर्तितेयम्	.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనుష్టుప్ సామాన్యలక్షణము -

1. "पञ्चमं लघु सर्वत्र सप्तमं द्विचतुर्थयोः गुरु षष्ठं च पादानाम् चतुर्णां स्यादनुष्टुभिः "

2. "श्लोके षष्ठं गुरुज्ञेयं सर्वत्र लघु पञ्चमम् द्विचतुः पादयोर्ह्रस्वं सप्तमं दीर्घमन्ययोः"

ఆర్యా సామాన్యలక్షణము

लक्ष्मैतत् सप्तगणा गोपेता भवति नेह विषमे जः।
षष्ठोऽयं नलघू वा प्रथमेऽर्धे नियतमार्यायाः ॥1॥

षष्ठे द्वितीयलात् परके न्ले मुखलाच्च सयतिपदनियमः।
चरमेऽर्धे पञ्चमके तस्मादिह भवति षष्ठो लः ॥2॥

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Name : Josyula Gangadhara Prasada Rao

Academic Qualifications :

M.Sc (Nuclear Physics, Andhra University, Vishakha)

Post M.Sc. Dip. In Electronics and Radiophysics

(Andhara University, Vishakha)

M.A (Sociology, Nagarjuna University, Guntur).

M.A (Sanskrit, PSTU, Hyderabad)

Residence :Saketh Mithila, Kapra, Hyderabad.

Service :Retired as Director of Works Accounts,

Govt. of Andhra Pradesh (compound State) in March2008,

under finance Department, Govt. of AP, Hyderabad.

Books Published :Shrimad Bhagavadgita

Nalachampu

సంస్కృత అకాడమీ

(కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయము,

న్యూఢిల్లీ ద్వారా మాన్యతపొందిన ఆదర్శశోధసంస్థ)

ఉస్మానియా విశ్వవిద్యాలయము, హైదరాబాద్

9789380171807